'సంక్షేమ పథకాల అమలే సర్కారు పని తీరుకు కొలమానం'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14 వెల: ₹ 6.50

సంపుటి: 19 సంచిక: 39

శుక్రవారం 1-5-2026

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ADMISSIONS OPEN 2026-27

Nursery to Grade X

BHASHYAM BLOOMS® school

TELANGANA | ANDHRA PRADESH | KARNATAKA

AP SSC-2026

ప్రతి ఫలితంలో విజయం
ప్రతి విజయంలో "భాష్యం"

భాష్యం® ఒక గొప్ప ఎంపిక

STATE TOP MARK

598 / 600

G. Dinesh
H.T 2614105264

597 — K.Sai Karthik H.T 2604115190
597 — N.V Sri Shravya H.T 2604115963
597 — T. Lokesh H.T 2604117786
596 — B.E Sharvi H.T 2614100081
596 — B. Veda Yashasree H.T 2614103387
596 — M. Manojna H.T 2614105868
596 — G. Lohitha Sree H.T 2619124606
596 — J.S. Sai Aditya H.T 2604104593
596 — K. Lasya H.T 2610102115

AP SSC-2026 ఫలితాలలో అత్యుత్తమ మార్కులు సాధించిన మా "భాష్యం" విద్యార్థులు

Marks	Name	H.T
595	B. Moksha Sri	2614105652
595	Y. Harika	2614104359
595	T.L. Amrutha	2614104022
595	S. Divya Bhavani	2614105158
595	K. Revanth	2614102753
595	G.T. Chaitanya	2614104144
595	B. Kruthika	2612124912
595	V. Tejaswi	2612124077
595	P.S.S. Manaswini	2615101011
595	K. Moksha	2618105011
595	Y. Poojitha	2621102830
595	M. Ritita	2604116975
595	K. V. Varshini	2604117248
595	P. Dheekshitha	2604118279
595	R. Varshith Kumar	2607103416
595	N. Karthik	2607127137
595	R. Likitha Sri	2610114703
594	P. Harsha Sri	2614103017
594	G.S. Charishma	2614107270
594	T. Vedaswi	2613110688
594	R.Md. Irfan	2617111870
594	K. Sahithi	2617112798
594	K. Naga Sri Sindhu	2619121739
594	V. Udaya Hasini	2604117742
594	D. Sahithi	2604106400
594	V. Siri Sanjana	2601100989
594	R. Vamsi	2607103414
594	Ch. Teja Switha	2607121460
594	M.S.Vasuki Sri	2609121516
594	G.Sowmya Sree	2609103099
594	D. Sri Chaitra	2610113776
594	I.L. Prasanna	2610105579
593	K.R. Priyanka	2614103401
593	B. P. Meghana	2614107198
593	K. Harish	2614102699
593	P. Hetvika	2614104852
593	V. Hemang	2614101658
593	A.L. Sharmila	2614101662
593	V. Mokshitha	2614105615
593	G. Varsha	2614101244
593	L. Veda Siri	2614104968
593	B. Hrudhay	2614107737
593	R. Dakshatha	2614101693
593	Ch. Sanjay	2614103369
593	M. Harsha	2614110957
593	A. Varshita	2613110526
593	M. Lohitha	2614125472
593	T. Tejaswini	2617112884
593	G. Lohith Sai	2604117418
593	R. Harshika	2604117867
593	S. Hruthi	2604118939
593	K. Kusuma Priya	2606100923
593	P. Varun Teja	2602114436
593	S. Vagdevi	2601100405
593	V.V.D. Akshaya Sri	2607102912
593	M. Chinnu	2607121316
593	T.Yeswanth Chowdary	2607101528
593	G.S. Nihilendra	2607101520
593	D. Jashmitha	2608101805
593	I. Gayathri	2607128352
593	K. Aditya Kumar	2607126157
593	P.D.S. Saranya	2609123634
593	K.P. Ramya	2609104364
593	P. Nitya Sri	2610101135
593	N. Laasya Sai Sri	2609122370
593	N.L. Lakshmi Priya	2610123242
592	A. Chakradhar	2614105800
592	M. Divya Hasini	2614104573
592	M. Joshika	2614103385
592	M. Mohith Naidu	2614103971
592	B. Revanth	2614102439
592	G. Riya	2614102435
592	A. Sanjana	2614101930
592	A. Shanmukha Priya	2614101388
592	B. Nayana	2614102414
592	T. Vijitha	2614105254
592	Sk.Tanaz	2614108491
592	A.R. Iswarya	2614110190
592	M. Tulasi	2613112195
592	P. Hemalatha	2613106935
592	P.S. Deekshitha	2614124259
592	P. Jagadishwari	2617124108
592	P. Samantha	2619121705
592	N. Manaswini	2618104769
592	P. Geetika	2604117436
592	G. Roja	2604119037
592	V. Tejasri	2606101561
592	B. Bhavya	2606100413
592	J. Indhu	2606106715
592	K.S.R Kalyan	2602103347
592	M. Deeraj Kumar	2603100630
592	A. Reshma Meenu	2601101021
592	M. Sana Sulthana	2601101871
592	Y. Teja	2607103422
592	S.B Habibunnisa	2607103106
592	O.M Satya Sri	2607117843
592	K. Varshitha	2610114111

ఇంకా మరెన్నో...

ప్రతి ముగ్గురిలో ఇద్దరికి 500 ఆ పైగా మార్కులు

'భాష్యం' విద్యార్థుల మార్కుల అనాలసిస్

మార్కులు	సాధించినవారు
590 ఆ పైగా మార్కులు సాధించినవారు	214
580 ఆ పైగా మార్కులు సాధించినవారు	1108
570 ఆ పైగా మార్కులు సాధించినవారు	2293
550 ఆ పైగా మార్కులు సాధించినవారు	4253
500 ఆ పైగా మార్కులు సాధించినవారు	7515

	100కు 100 మార్కులు సాధించినవారు	100కు 95 ఆ పైగా మార్కులు సాధించినవారు	100కు 90 ఆ పైగా మార్కులు సాధించినవారు
మ్యాథ్స్ అనాలసిస్	1753	4824	6494
సైన్స్ అనాలసిస్	464	3673	5966

ఈ ఘన విజయాలు సాధించిన మా విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు.
సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బందికి,
మిత్రులకు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు.
- భాష్యం రామకృష్ణ, ఛైర్మన్

BHASHYAM EDUCATIONAL INSTITUTIONS

BHASHYAM®

మా పూర్తి ఫలితాలు www.bhashyam.in లో చూడగలరు

హాస్టల్ వసతి : గుంటూరు : 98485 36951, 98485 36970 | హైదరాబాద్ : 88866 68985 / 86 | వైజాగ్ : 98488 84697 | తిరుపతి : 99488 55592

BHASHYAM
INTERNATIONAL SCHOOL
CROWNED WITH KNOWLEDGE · SINCE 1993
CAMBRIDGE
UNIVERSITY PRESS & ASSESSMENT
Centre of Excellence
Cambridge & CBSE Integrated Curriculum
Early Years - Grade XII
BHASHYAM INTERNATIONAL SCHOOL
A New Era of World-Class Education
Admissions Open 2026-27
Early Years - Grade 8
CONTACT: 96664 14689
S.No. 147, Near Bhashyam Aditya Campus,
GORANTLA, GUNTUR - 522 034, A.P.
Scan to Locate Us

Nurturing Minds, Shaping Futures
Growing & Glowing CBSE stream with 24 branches in South India
WHAT MAKES US DIFFERENT
STATE-OF-THE-ART INFRASTRUCTURE
A modern learning environment with air-conditioned smart classrooms.
ACADEMIC EXCELLENCE
A CBSE curriculum enriched with modern pedagogy & real-world applications.
TECHNOLOGY INTEGRATED
Advanced digital tools, enhancing interactive and future-ready learning skills.
HOLISTIC DEVELOPMENT
Focus on academics, sports, arts, life skills and values.
GLOBAL PERSPECTIVE
Preparing students to be confident, responsible global citizens.
SAFE & NURTURING ENVIRONMENT
A secure, caring and inclusive campus where every child thrives.
Secondary Campus
Kindergarten Campus
Primary Campus
ADMISSIONS OPEN 2026-27
Nursery to Grade X
BHASHYAM
BLOOMS
the global school
ANDHRA PRADESH | TELANGANA | KARNATAKA
Globally Recognized by
TRINITY
CAMBRIDGE
Central Office : Ring Road, GUNTUR : Mobile : 98485 36968
Website : www.bhashyamblooms.com / www.bhashyamblooms.in
E-mail : blooms@bhashyam.in / Instagram : bhashyamblooms.guntur

శుక్రవారం 1-5-2026

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14 వెల: ₹ 6.50

సంపుటి: 19 సంచిక: 39

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

'ప్రతిపల్లెలోనూ అందరికీ గ్యాస్ సరఫరా, ప్రతి మహిళకూ ఆర్థిక భరోసా నా ధ్యేయం'

గుజరాత్ ప్రతీకార విజయం

ఆర్‌సీబీపై 4 వికెట్లతో గెలుపు.. రాణించిన హోల్డర్, గిల్, రషీద్ -8లో

25 శాతం జరిమానా

'వేపింగ్' చేసిన రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌పై బీసీసీఐ చర్య -8లో

ఆ చట్టాన్ని సవరించండి

అత్యాచార బాధిత బాలికల గర్భవిచ్ఛిత్తికి సంబంధించిన కేసులపై సుప్రీంకోర్టు అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది.

వివరాలు 6లో ▸

బెంగాల్ కిరీటం బీజేపీదే!

బెంగాల్‌లో 192కిపైగా స్థానాలు గెలిచి బీజేపీ స్పష్టమైన మెజార్టీతో అధికారంలోకి రాబోతున్నట్లు 'టుడేస్ చాణక్య' స్పష్టంచేసింది.

వివరాలు 6లో ▸

'క్యూఆర్' గుర్తింపు కార్డులు

ఓట్ల లెక్కింపులో పారదర్శకతకు, భద్రతకు పెద్దపీట వేస్తూ సీఈసీ క్యూఆర్ ఆధారిత ఫొటో గుర్తింపు కార్డులను జారీ చేయనుంది.

వివరాలు 6లో ▸

మిమ్మల్ని జలసమాధి చేస్తాం

పర్షియన్ గల్ఫ్‌లో చిల్లర పనులు చేస్తున్న 'గ్రహాంతర వాసులను' జలగర్భంలోకి పంపిస్తామని ఇరాన్ లీడర్ మొజ్తబా హెచ్చరించారు.

వివరాలు 6లో ▸

అమరావతి భవనాల అద్దాలకు రూ.2,540 కోట్లు

అసెంబ్లీ భవనానికి స్పైర్, పార్కింగ్ రింగ్, అప్రోచ్ బ్రిడ్జిలకు మరో రూ.798 కోట్లు

పరిపాలన అనుమతిస్తూ లంప్సమ్ కాంట్రాక్టు టెండర్లకు చంద్రబాబు సర్కార్ అనుమతి

ప్రభుత్వ కొత్త మెడికల్ కాలేజీలు పూర్తి చేసేందుకు ఏడాదికి కేవలం రూ.వెయ్యి కోట్ల వ్యయానికి డబ్బుల్లేవ్

అమరావతిలో భవనాల నగిషీలు, సోకులకు రూ.వేల కోట్ల ఖర్చుపై విస్తుపోతున్న అధికారులు

ఆరు జిల్లాల్లో టీడీపీ కార్యాలయాల కోసం ప్రభుత్వ స్థలాలు 33 ఏళ్ల లీజుకు కేటాయించేందుకు పచ్చజెండా

రాజధానిలో వైఎస్ జగన్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇళ్ల స్థలాలు వెనక్కి

రెవెన్యూ శాఖ నుంచి తిరిగి సీఆర్‌డీఏకి స్థలాలు అప్పగింతకు ఆమోదం

కేబినెట్ నిర్ణయాలను మీడియాకు వెల్లడించిన మంత్రి పయ్యావుల

సాక్షి, అమరావతి: రాజధాని అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణాల పేరుతో అంచనాలను భారీగా పెంచేసి ఇప్పటికే భారీ దోపిడీకి గేట్లు తెరిచిన చంద్రబాబు సర్కారు అది చాలదన్నట్లుగా ఆ భవనాలకు నగిషీలు, అద్దాల అలంకరణలు, సోకుల పేరుతో మరో గోల్‌మాల్‌కు పచ్చజెండా ఊపింది! ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన గురువారం సచివాలయంలో జరిగిన మంత్రివర్గ సమావేశం నిర్ణయం తీసుకుంది. అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్‌లో సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాల్లో అద్దాల అలంకరణతో పాటు స్తంభాలను అందంగా తీర్చిదిద్దడం లాంటి సోకుల కోసం ఏకంగా రూ.2,540 కోట్లతో లంప్సమ్ కాంట్రాక్టు ఇచ్చేందుకు కేబినెట్ పరిపాలన ఆమోదం ఇచ్చింది. అలాగే శాసనసభ భవనానికి నగిషీల కోసం మరో రూ.798 కోట్లతో లంప్సమ్ కాంట్రాక్టుకు పరిపాలన ఆమోదం తెలిపింది. వైఎస్సార్‌సీపీ హయాంలో

మిగతా 2వ పేజీలో ▶

పేదలపై బాబు సర్కారు కక్ష!

- రాజధానిలో వారికి చోటేలేదని కేబినెట్ సాక్షిగా స్పష్టీకరణ
- వైఎస్ జగన్ ఇచ్చిన 50 వేల ఇళ్ల స్థలాలు రద్దు
- సీఆర్‌డీఏ తీర్మానంతో రద్దు చేసేందుకు ఆమోదం
- సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని సరికొత్త భాష్యం
- చంద్రబాబు సర్కారు నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహం

2లో

టెన్త్ ఉత్తీర్ణత 85.25 శాతం

6,18,131 మంది విద్యార్థుల్లో 5,26,954 మంది పాస్

వీరిలో బాలికలు 87.90 శాతం, బాలురు 82.68 శాతం

2,161 స్కూళ్లల్లో 100%, 16 పాఠశాలల్లో సున్నా ఫలితాలు

టాప్‌లో పార్వతీపురం మన్యం, అట్టడుగున ఏఎస్సార్ జిల్లా

మే 25 నుంచి జూన్ 4 వరకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

సాక్షి, అమరావతి: గతనెలలో జరిగిన పదోతరగతి పబ్లిక్ పరీక్షల్లో ఫలితాలు గతేడాది కంటే కాస్త మెరుగుపడ్డాయి. ఉత్తీర్ణత గతేడాది కంటే 4.11 శాతం పెరిగింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా ఉత్తీర్ణత 2024లో వచ్చిన 86.69 శాతాన్ని దాటలేకపోయింది. పదో తరగతి పరీక్ష ఫలితాలను గురువారం విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఉండవల్లిలోని క్యాంపు కార్యాలయం నుంచి ఆన్‌లైన్‌లో విడుదల చేశారు. 2025–26 విద్యా సంవత్సరంలో 6,18,131 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 5,26,954 మంది (85.25 శాతం) ఉత్తీర్ణులయ్యారు. ఉత్తీర్ణులైన వారిలో బాలికలు 2,67,321 మంది (87.90 శాతం), బాలురు 2,59,633 మంది (82.68 శాతం) ఉన్నారు. ఈ ఏడాది

మిగతా 12వ పేజీలో ▶

న్యూస్‌రీల్

మునగపాక ఎంపీపీ స్థానం వైఎస్సార్‌సీపీదే

అనకాపల్లి జిల్లా మునగపాక ఎంపీపీ, వైస్ ఎంపీపీలుగా వైఎస్సార్‌సీపీకి చెందిన అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపీపీగా మొల్లేటి కృష్ణవేణి, వైస్ ఎంపీపీలుగా కర్రి సంజీవిని, మళ్ల కాశీ సురేష్ ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు.

5లో

భగ్గుమన్న భానుడు

12లో

రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతోంది. నెల్లూరు జిల్లా గూడూరులో గురువారం అత్యధికంగా 45.8 డిగ్రీలు, పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 45.2, మార్కాపురం జిల్లా నందనమారెళ్లలో 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పలు ప్రాంతాల్లో నేడు తేలిక పాటి వర్షాలు కురిసే అవకాశం ఉంది.

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹75

ఫారం దగ్గర లైవ్ బర్డ్ 113 కిలో

రిటైల్ లైవ్ బర్డ్ 140 కిలో

డ్రెస్డ్ స్కిన్‌తో 203 కిలో

స్కిన్ లెస్ 231 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

మన మేనిఫెస్టోలో అమలు చేయని సూపర్ సిక్స్, ఇతర హామీలన్నీ ఆన్‌లైన్ చేయమంటారా సార్!

'ముఖ్య'నేత సన్నిహితుల లేఅవుట్‌లకు రైట్ రైట్..

'పూలింగ్'.. పక్కా ప్లానింగ్!

రాజధాని రెండో విడత భూసమీకరణలో మాయాజాలం

- ముఖ్యనేతకు సన్నిహితులైన ప్రజాప్రతినిధులు, నేతలకు లబ్ధి
- భూసమీకరణ నుంచి తమను మినహాయించేలా పక్కా స్కెచ్
- ల్యాండ్ పూలింగ్ స్కీం 2025 విధి విధానాలను 2025 జూలై 1న జారీ చేసిన సర్కార్
- ఏడు గ్రామాల్లో 20,494 ఎకరాల భూసమీకరణకు అనుమతిస్తూ 2025 డిసెంబర్ 2న ఉత్తర్వులు
- ఆ మేరకు పెదపరిమిలో భూసమీకరణకు ఏప్రిల్ 13న నోటిఫికేషన్ ఇచ్చిన సీఆర్‌డీఏ
- అంతకు వారం ముందే.. పెదపరిమిలో లేఅవుట్లకు అనుమతి ఇచ్చేస్తూ ఉత్తర్వులు జారీ
- సమీకరణ కింద ఇస్తే ప్రయోజనం స్వల్పమే.. అదే పూలింగ్ నుంచి మినహాయిస్తే భారీ లబ్ధి
- ల్యాండ్ పూలింగ్ స్కీం పదో నిబంధన ప్రకారం.. లేవుట్‌లకు సమీకరణ నుంచి మినహాయింపు
- తద్వారా ముఖ్యనేతకు సన్నిహితుడైన కార్పొరేట్ ఎమ్మెల్యే బృందానికి భారీ ఎత్తున ప్రయోజనం
- తమకో న్యాయం.. టీడీపీ ప్రజాప్రతినిధుల సన్నిహితులకో న్యాయమా? అంటూ మండిపడుతున్న రాజధాని రైతులు

5లో

బాబు సర్కార్ మళ్లీ అప్పు

రూ.3,61,055 కోట్లకు చేరనున్న చంద్రబాబు ప్రభుత్వం అప్పు



సాక్షి, అమరావతి: చంద్రబాబు సర్కారు మంగళవారం... మంగళవారం అప్పుల పరంపరను కొనసాగిస్తోంది. ఇందులో భాగంగా వచ్చే మంగళవారం మరో రూ.4,400 కోట్లు అప్పు చేయనుంది. ప్రభుత్వ సెక్యూరిటీల వేలం ద్వారా ఈ మొత్తం అప్పును రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) సమీకరించి రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వనుంది. ఈ మేరకు ఆర్‌బీఐ గురువారం నోటిఫై చేసింది. ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం ఏప్రిల్ నెలలోనే చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటికే బడ్జెట్ పరిధిలో రూ.9,000 కోట్లు అప్పు చేసింది. మే ఐదో తేదీ (మంగళవారం) మరో రూ.4,400 కోట్లు అప్పు చేయనుంది. దీంతో చంద్రబాబు ప్రభుత్వం 23 నెలల్లోనే చేసిన అప్పు రూ.3,61,055 కోట్లకు చేరనుంది. ఈ ప్రభుత్వం నెలకు సగటున రూ.15,698 కోట్లు, రోజుకు సగటున రూ.523 కోట్లు అప్పు చేస్తోంది.

23 నెలల్లో చంద్రబాబు సర్కారు చేసిన అప్పు ▼

రూ.3,61,055 కోట్లు

సగటున నెలకు చేసిన అప్పు ▼

రూ.15,698 కోట్లు

సగటున రోజుకు చేస్తున్న అప్పు ▼

రూ.523 కోట్లు

ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలి

- పార్టీలో బూత్ కమిటీలది కీలకపాత్ర
- ఎస్ఐఆర్‌పై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలి.. ప్రస్తుతం ఉన్నవి, సానుభూతిపరుల ఓట్లు కాపాడుకోవాలి
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు

12లో

77,000 దిగువకు సెన్సెక్స్

24,000 కిందికి నిఫ్టీ.. భగ్గుమన్న క్రూడాయిల్ ధరల ప్రభావం

అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూలతలు

రూ.5 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

8లో

కుప్పం కోర్టు బెయిల్..

గుంటూరు పోలీసులు అరెస్ట్

- మూడోసారి పూడి శ్రీహరి అక్రమ అరెస్టు
- చంద్రబాబు ప్రభుత్వ రెడ్‌బుక్ అరాచకాల్లో తాజా అంకం
- రెండోసారి శ్రీహరికి కుప్పం కోర్టు బెయిల్
- బెయిల్ వస్తుందని ముందే గ్రహించిన ప్రభుత్వం
- దీంతో గుంటూరు కొత్తపేట పీఎస్‌లో మరో అక్రమ కేసు
- బెయిల్ లభించిన వెంటనే మళ్లీ అదుపులోకి శ్రీహరి

3లో

విద్యుత్ కోతలు స్టార్ట్

అనధికార కోతలను బయటపెట్టిన మంత్రులు

ఆక్వాకు రోజూ రెండు గంటలు సరఫరా కట్

గృహ విద్యుత్ వినియోగదారులకు పవర్ కష్టాలు

'ఆర్డీఎస్ఎస్' పనుల పేరుతో విద్యుత్ సరఫరాలో కోతలు

సాక్షి, అమరావతి: చంద్రబాబు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ప్రజలపై వరుసగా ఇంధన కష్టాలు దాడి చేస్తున్నాయి. గ్యాస్ కష్టాలు, పెట్రోల్, డీజిల్ కొరతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న జనాలకు ఇప్పుడు విద్యుత్ కోతలు తోడయ్యాయి. ఓ వైపు అనధికార విద్యుత్ కోతలు విధిస్తూ, మరోవైపు నిరంతరం సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నది అబద్ధమని సాక్షాత్తూ మంత్రులే బయటపెట్టడం విశేషం. డీజిల్ సరఫరాలో విఫలమైన చంద్రబాబు సర్కారు దాని నుంచి బయటపడేందుకు రాష్ట్రంలో విద్యుత్ కోతలు విధిస్తున్నట్లు

మిగతా 3వ పేజీలో ▶

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా.. మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 2125 9899

క్లుప్తంగా...

ప్రజాకవి శ్రీశ్రీకి వైఎస్ జగన్ ఘన నివాళి

సాక్షి, అమరావతి: మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు(శ్రీశ్రీ) జయంతి సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఘన నివాళులర్పించారు. ''అణగారిన వర్గాల వేదనను అక్షర రూపంలో జ్వాలగా మలిచి విప్లవానికి నాంది పలికిన మహాకవి శ్రీరంగం శ్రీనివాసరావు. 'నేను సైతం.. నేను సైతం ప్రపంచాగ్నికి సమిధనొక్కటి ఆహుతిచ్చాను' అంటూ సామాన్యుల్లోనూ అభ్యుదయ భావాన్ని నింపిన అక్షర శిల్పి శ్రీశ్రీ. నిద్రావస్థలో ఉన్న సమాజాన్ని 'మహాప్రస్థానం'తో తట్టి లేపి.. చైతన్యాన్ని తీసుకువచ్చిన ప్రజాకవి జయంతి సందర్భంగా నివాళులర్పిస్తున్నాను'' అంటూ వైఎస్ జగన్ గురువారం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

జీఎన్ నాయుడు మృతిపై వైఎస్ జగన్ సంతాపం

సాక్షి,అమరావతి: ప్రముఖ పారిశ్రామికవేత్త, రీజెన్సీ గ్రూప్ అధినేత జీఎన్ నాయుడు మృతి పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. ఈ క్లిష్ట సమయంలో జీఎన్ నాయుడు కుటుంబసభ్యులకు ధైర్యం కలగాలని వైఎస్ జగన్ ఆకాంక్షించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

యువత నైపుణ్యాలపై ఆడిట్ నిర్వహించాలి

విద్యాశాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు

సాక్షి, అమరావతి: యువత నైపుణ్యాలపై ర్యాండమ్ స్కిల్ ఆడిట్ నిర్వహించాలని సీఎం చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. 20 లక్షల మందికి పూర్తి నైపుణ్యంతో ఉద్యోగాలు కల్పిస్తామని.. గడిచిన 22 నెలల్లో ఏడు లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయని.. స్వయం ఉపాధితో పాటు ఎంఎస్ఎంఈల ద్వారా కూడా ఉపాధి వచ్చిందని ఆయన చెప్పారు. పాఠశాల, ఇంటర్, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధిపై గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాల్లోని కోర్సులను రీస్ట్రక్చర్ చేయాలని అధికారులను ఆదేశించారు.

కష్టం గ్రామ సర్వేయర్లది.. విందులు మండల సర్వేయర్లకా?

సాక్షి, అమరావతి: ప్రభుత్వం గురువారం నిర్వహించిన డిన్నర్ విత్ విన్నర్ కార్యక్రమంలో పాల్గొనే వారిని ఎంపిక చేసిన ప్రక్రియపై సర్వే శాఖలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రీసర్వే పనంతా క్షేత్రస్థాయిలో గ్రామ సర్వేయర్లు తమ భుజస్కంధాలపై వేసుకుని పూర్తి చేస్తుంటే, అసలు అర్హత లేని వారిని ముఖ్యమంత్రితో విందుకు ఆహ్వానించడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. ముఖ్యంగా మల్టీ జోన్-1 పరిధిలో ఎఫ్ లైన్ దరఖాస్తులు, రీసర్వే బాగా చేశారని 10 మంది మండల సర్వేయర్లను ఆహ్వానించడం విడ్డూరంగా మారింది. అసలు మండల సర్వేయర్లకు ఎఫ్ లైన్ సర్వీసులే లేవని, అయినప్పటికీ వారిని ఏ ప్రాతిపదికన ఎంపిక చేశారని క్షేత్రస్థాయి సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. రీ సర్వేకు జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ వస్తే ఆ క్రెడిట్ మొత్తం రెవెన్యూ శాఖకు, ఉన్నతాధికారులు తీసుకుంటున్నారని, తప్పులు జరిగితే మాత్రం గ్రామ సర్వేయర్లనే బాధ్యులను చేసి బలిపశువులను చేస్తున్నారనే ఆందోళన వ్యక్తమవుతోంది.

గ్రూప్-1పై నివేదిక సమర్పణకు మరో రెండు నెలల గడువు

సాక్షి, అమరావతి: గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనం కేసులో దర్యాప్తు పూర్తి చేసి నివేదిక సమర్పించడానికి సీఐడీకి హైకోర్టు మరో 2 నెలలు గడువునిచ్చింది. ఏ కారణం చేత కూడా తదుపరి గడువును పొడిగించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పింది. తదుపరి విచారణను జూన్ 29కి వాయిదా వేసింది. ఈ మేరకు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్, జస్టిస్ అవధానం హరిహరనాథ శర్మ ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకనం వ్యవహారంలో అక్రమాలు జరిగాయన్న ఆరోపణలు వెల్లువెత్తిన నేపథ్యంలో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు హైకోర్టు సీఐడీ విచారణకు ఆదేశించిన విషయం తెలిసిందే. ధర్మాసనం ఆదేశాల మేరకు సీఐడీ సిట్ గురువారం నివేదికను కోర్టు ముందుంచాల్సి ఉంది. అయితే సిట్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) మెండ లక్ష్మీనారాయణ తుది నివేదికను సమర్పించేందుకు రెండు నెలల సమయం కావాలని అభ్యర్థించారు. అభ్యర్థనపై అసంతృప్తిని వ్యక్తం చేసిన ధర్మాసనం.. సిట్ అధిపతి, సభ్యులతో తామే నేరుగా మాట్లాడుతామని, మధ్యాహ్నం వారిని తమ ముందు హాజరయ్యేలా చూడాలని లక్ష్మీనారాయణకు స్పష్టం చేసింది. దీంతో సిట్ అధిపతి, సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్, ఇతర సభ్యులు ధర్మాసనం ఎదుట హాజరయ్యారు. వారి వివరణపై సంతృప్తి వ్యక్తం చేసిన ధర్మాసనం గడువును పొడిగించింది.

అమరావతి భవనాల అద్దాలకు రూ.2,540 కోట్లు

కేబినెట్ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి, మంత్రులు

▶ మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వ రంగంలో చేపట్టిన మెడికల్ కాలేజీల నిర్మాణం పూర్తి చేయడానికి డబ్బుల్లేవంటూ పీపీపీ పేరుతో ప్రైవేట్‌పరం చేస్తున్న చంద్రబాబు సర్కారు.. రాజధానిలో భవనాల సోకులు, నగిషీల కోసం భారీ ఎత్తున వ్యయం చేయడంపై అధికార యంత్రాంగం విస్తుపోతోంది. కొత్త మెడికల్ కాలేజీలకు ఏడాదికి రూ.1,000 కోట్లు చొప్పున ఐదేళ్లలో రూ.5,000 కోట్లు వ్యయం చేస్తే నిర్మాణాలు పూర్తి అయ్యేవని, వాటిని చేపట్టకుండా రాజధాని భవనాలకు లగ్జరీ సోకుల కోసం అదనంగా ఏకంగా రూ.3,338 కోట్ల వ్యయానికి పరిపాలన ఆమోదం ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకోవడం పట్ల ఉన్నతాధికార వర్గాలు విస్మయం వ్యక్తం చేస్తున్నాయి. కేబినెట్ నిర్ణయాలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ మీడియాకు వెల్లడించారు.

- అమరావతి ప్రభుత్వ కాంప్లెక్స్‌లో ఇంటిగ్రేటెడ్ ఆంధ్రప్రదేశ్ సచివాలయం, శాఖాధిపతుల కార్యాలయాల టవర్లకు గ్లాస్ క్లాడింగ్, క్రౌన్, అట్రియం, కెనోపీ స్కైలైట్, కాలమ్ క్లాడింగ్, పీవీ ప్యానెల్స్, బీఎంయూ పనుల కోసం రూ.2,540 కోట్లతో పరిపాలన అనుమతికి ఆమోదం. మూడు ప్యాకేజీలుగా లంప్సమ్ కాంట్రాక్టు విధానంలో టెండర్లు ఆహ్వానించేందుకు అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీకి అనుమతి.
- శాసనసభ భవనానికి స్పైర్, పార్కింగ్ రింగ్, రూఫ్ అండ్ అప్రోచ్ బ్రిడ్జెస్ ఓవర్ పాలవాగు లాంటి సివిల్ స్ట్రక్చర్ పనులకు రూ.798 కోట్ల పరిపాలన అనుమతికి ఆమోదం. లంప్సమ్ కాంట్రాక్టు విధానంలో టెండర్లు ఆహ్వానించేందుకు అమరావతి గ్రోత్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎండీకి అనుమతి.

- విజయనగరం జిల్లా విజయనగరం మండలంలో రెండు ఎకరాలు, కర్నూలు జిల్లా కర్నూలు మండలంలో 1.50 ఎకరాలు, ప్రకాశం జిల్లా ఒంగోలు మండలంలో రెండు ఎకరాలు, తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరం అర్బన్ మండలంలో రెండు ఎకరాలు, ఏలూరు జిల్లా ఏలూరు టౌన్‌లో 1.61 ఎకరాలు, పార్వతీపురం మన్యం జిల్లా పార్వతీపురం మండలంలో రెండు ఎకరాల ప్రభుత్వ భూమి తెలుగు దేశం పార్టీ కార్యాలయాల నిర్మాణం కోసం టీడీపీ జిల్లా అధ్యక్షుడి పేరిట కేటాయింపు. 33 సంవత్సరాల పాటు లీజు పద్ధతిలో ఎకరాకు ఏడాదికి రూ.1000 చొప్పున లీజు.

- రాజధానిలో వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో పేదల ఇళ్ల స్థలాలకు కేటాయించిన భూములు రద్దు. ఆ భూములు రెవెన్యూ శాఖ నుంచి తిరిగి సీఆర్‌డీఏకి అప్పగించాలని నిర్ణయం. ఆర్ ఎఫ్-5లో పేదల ఇళ్ల స్థలాల కోసం 09-05-2023న జారీ చేసిన జీవో 59 ద్వారా రెవెన్యూ శాఖ చేసిన కేటాయింపులు సీఆర్‌డీఏ తీర్మానం మేరకు రద్దు చేసేందుకు ఆమోదం.
- అమరావతిలో కృష్ణా కుడి గట్టు వరద నిరోధక నిర్మాణం కోసం రూ.443.26 కోట్లతో కరకట్ట బలోపేతం, విస్తరణకు ఆమోదం. రూ.149.82 కోట్లు, రూ.146.47 కోట్లు, రూ.146.97 కోట్లతో మూడు ప్యాకేజీలుగా పరిపాలన అనుమతి మంజూరు. గతంలో కాంక్రీట్ వాల్ నిర్మాణానికి రూ.1304.89 కోట్లతో ఇచ్చిన పరిపాలన అనుమతి రద్దు.
- అమరావతి క్వాంటమ్ వ్యాలీలో ట్విన్ ఆఫీస్ రెండు టవర్ల నిర్మాణానికి రూ.1,208 కోట్లకు పరిపాలన అనుమతికి ఆమోదం.
- అమరావతిలో జోన్--11 పరిధిలో ఉండవల్లిలో ల్యాండ్ పూలింగ్ స్కీము కింద మౌలిక సదుపాయాల పనులకు రూ.580 కోట్లకు పరిపాలన అనుమతికి ఆమోదం.
- అమరావతిలో కొన్ని కూడళ్లలో మిగిలిన పనులకు గతంలో ఇచ్చిన రూ.1082 కోట్ల పరిపాలన అనుమతి వ్యయాన్ని రూ.1180 కోట్లకు పెంచేందుకు ఆమోదం.
- రాజధాని ల్యాండ్ పూలింగ్ స్కీములో సవరణలకు ఆమోదం. యాన్యుటీ పెంపు, అప్పు మాఫీ కట్ ఆఫ్ తేదీ సరళీకరణకు సవరణలు. సీఆర్‌డీఏలో వివిధ సంస్థలకు భూముల కేటాయింపునకు ఆమోదం.
- రామాయపట్నం గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్ నిర్మాణం ప్రాజెక్టుకు సంబంధించిన వ్యత్యాస పనులకు ఆమోదం. అదనంగా రూ.354 కోట్ల వ్యయానికి ఆమోదం.
- ఢిల్లీలో 11.536 ఎకరాల భూమిలో కొత్తగా ఏపీ భవన్ నిర్మాణానికి ఆమోదం. రూ.124.50 కోట్ల అంచనా వ్యయంతో డిజైన్, నిర్మాణ పనులు నేషనల్ బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్‌బీసీసీ)కు అప్పగించేందుకు అనుమతి.
- పోలవరం నిర్వాసిత కుటుంబాలకు వన్‌టైమ్ సెటిల్‌మెంట్ కింద ఇళ్ల నిర్మాణానికి యూనిట్ ధర రూ.2.85 లక్షల నుండి రూ.3.57 లక్షలకు పెంచడానికి ఆమోదం.
- సహాయ పునరావాస కాలనీ కాకుండా వేరే చోట ఇల్లు నిర్మించుకుంటే ఇళ్ల స్థలం విలువ రూ.లక్ష నుంచి రూ.2 లక్షలకు పెంచడానికి ఆమోదం.
- పుష్కర ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువలో 525 మీటర్లు పొడవున ఎస్కేప్ చానల్ తవ్వకం అదనపు పనులు నామినేషన్‌పై అప్పగించేందుకు ఆమోదం.
- శ్రీసత్యసాయి జిల్లా హంద్రీ నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు ఫేజ్-11 పరిధిలో పుంగనూరు బ్రాంచ్ కెనాల్ 26 కిలోమీటర్ల నుంచి 75 కిలోమీటర్ల వరకు సిమెంట్ కాంక్రీట్ లైనింగ్‌తో ఆధునీకరించే పనికి సవరించిన అంచనా రూ.309 కోట్లకు పరిపాలన ఆమోదం.
- శ్రీకాకుళం జిల్లాలోని బుడగట్ల పాలెం, అనకాపల్లి జిల్లాలోని పూడిమడక, ప్రకాశం జిల్లాలోని కొత్తపట్నంలో మూడు ఫిషింగ్ హార్బర్ల నిర్మాణానికి తాజాగా రూ.1586.69 కోట్లతో పరిపాలన అనుమతికి ఆమోదం.

పెట్రోల్, డీజిల్ సమస్య మన వల్ల రాలేదని చెప్పండి

- మంత్రులకు చంద్రబాబు దిశానిర్దేశం
- రాజధాని కాంట్రాక్టర్ల కోసం రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టిన అంశంపై చర్చ
- ఇతర రాష్ట్రాల్లోనూ ఆయిల్ కొరత ఉందని ప్రచారం చేయాలని సూచన
- ఆయిల్ కంపెనీలకు రాసిన లేఖలు, కేంద్రం ఆదేశాలు బయటకు ఎలా వచ్చాయని మల్లగుల్లాలు
- గూగుల్ డేటా సెంటర్ క్రెడిట్ మొత్తం మనకే దక్కేలా మీడియా సమావేశాల్లో చెప్పాలని సూచన

సాక్షి, అమరావతి : రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ సంక్షోభానికి ప్రభుత్వమే కారణమన్న వాస్తవం ప్రజల్లోకి బలంగా వెళ్లడంతో ప్రభుత్వం దాన్నుంచి తప్పించుకొనేందుకు మల్లగుల్లాలు పడుతోంది. రాజధాని కాంట్రాక్టర్లకు కోట్లాది రూపాయలు మేలు చేసేలా చంద్రబాబు ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల కారణంగానే దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేనివిధంగా రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత వచ్చిందన్న విషయం కేంద్ర ప్రభుత్వ లేఖలతో బయటపడింది. వారం రోజులుగా రాష్ట్ర ప్రజలను అతలాకుతలం చేస్తున్న పెట్రోల్ డీజిల్ కొరత వెనుక ప్రభుత్వ కుట్ర ఉందని ఊరూవాడా తెలిసిపోయింది. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడ చూసినా ఇదే చర్చ జరుగుతోంది. దీంతో ప్రభుత్వం ఇరకాటంలో పడింది. గురువారం రాష్ట్ర మంత్రివర్గ సమావేశం తర్వాత మంత్రులతో చంద్రబాబు ఎప్పటి మాదిరిగానే రాజకీయ అంశాలపై మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రస్తుతం రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ కొరత పెద్ద అంశంగా మారిందని, ఉన్నట్టుండి ఈ సమస్య రావడానికి ప్రభుత్వమే కారణమనే అభిప్రాయం ప్రజల్లోకి వెళ్లిందని పలువురు మంత్రులు ప్రస్తావించినట్లు సమాచారం. రాజధాని పనులు చేసే కాంట్రాక్టర్లకు రిటైల్ ధరలో బల్క్‌గా ఆయిల్ సరఫరా చేయాలని కంపెనీలను ఒత్తిడి చేయడం ద్వారా ప్రభుత్వమే ఈ సమస్య సృష్టించిందని ప్రజల్లో విస్తృతంగా జరుగుతున్న చర్చను కొంతవరకైనా నివారించాలంటే మంత్రులు మాట్లాడాలని చంద్రబాబు చెప్పినట్లు తెలిసింది. పెట్రోల్, డీజిల్ సమస్య ప్రభుత్వం వల్ల రాలేదని చెప్పాలని మంత్రులకు సూచించినట్లు సమాచారం. ఆయిల్ కంపెనీల వల్లే ఈ సమస్య వచ్చిందని, ఇందులో ప్రభుత్వం తప్పు లేదని విస్తృతంగా ప్రచారం చేయాలని కోరినట్లు తెలిసింది. ఇతర రాష్ట్రాల్లో కూడా ఆయిల్ కొరత ఉందని బలంగా ప్రచారం చేయాలని, అప్పుడే ప్రజలు కొంత శాంతిస్తారని చెప్పినట్లు సమాచారం. రాజధాని పనులకు అవసరమైన ఆయిల్ సరఫరా చేయాలని కేంద్రానికి రాసిన లేఖలు, అక్కడి నుంచి వచ్చిన ఆదేశాలు, ఆయిల్ కంపెనీలకు ప్రభుత్వం రాసిన లేఖల వివరాలు బయటకు ఎలా వెళ్లాయనే అంశంపైనా చర్చ జరిగింది. ఈ వివరాలన్నీ బయటకు వెళ్లడం వల్ల ఇబ్బంది వచ్చిందని, ఇలాంటి సమాచారం బయటకు వెళ్లకుండా చూడాలని చంద్రబాబు ఉన్నతాధికారులకు చెప్పినట్లు సమాచారం. 9 మంది మంత్రులు ఒకేసారి సింగపూర్ పర్యటనకు వెళ్లడం, విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు, రాజధాని నిర్మాణాలకు అంచనాలకు మించి భారీ రేట్లతో పనులు చేస్తున్న అంశాలపై మంత్రులు స్పందించాలని చెప్పినట్లు తెలిసింది. ఎంత చెప్పినా కొందరు మంత్రులు ఇలాంటి విషయాలపై మాట్లాడటంలేదని చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. విశాఖలో గూగుల్ డేటా సెంటర్ తమ వల్లే వచ్చిందని వైఎస్సార్‌సీపీ చెబుతోందని, దాని క్రెడిట్ మొత్తం టీడీపీకే దక్కేలా మీడియా సమావేశాలు ఏర్పాటు చేసి చెప్పాలని చంద్రబాబు మంత్రులకు సూచించారు.

మంత్రులు, అధికారులు, ఉద్యోగులే నిజమైన విజేతలు: సీఎం

టీమ్ ఏపీ పనితీరు వల్లే తనకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025 అవార్డు వచ్చిందని, మంత్రులు, అధికారులు, ఉద్యోగులే నిజమైన విజేతలని సీఎం చంద్రబాబు అన్నారు. బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు వచ్చిన సందర్భంగా చంద్రబాబు గురువారం మంత్రులు, సీఎస్, డీజీపీ, సెక్రటరీలు, హెచ్‌వోడీలకు ఆత్మీయ విందు ఇచ్చారు. వివిధ శాఖల్లో మంచి పనితీరు కనబరిచిన జిల్లా, మండల స్థాయి ఉద్యోగులను కూడా విందుకు ఆహ్వానించారు. తొలుత మంత్రులు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం సమావేశమై రానున్న రోజుల్లో ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, చేరుకోవాల్సిన లక్ష్యాలు, అనుసరించాల్సిన వ్యూహాలు, విధానాలపై చర్చించారు.

కోర్టుకెళ్తే మీ బండారం బయట పెడతా

తిరుపతి జిల్లా పాకాల మండలంలో పేకాట ఆడుతూ పట్టుబడిన నిందితుల్లో చంద్రబాబు సన్నిహితుడు ప్రదీప్

చంద్రబాబుతో ప్రదీప్ (ఫైల్)

- పోలీసులకు సీఎం సన్నిహితుడి బెదిరింపు
- పేకాట ఆడిస్తూ అడ్డంగా దొరికి దబాయింపు
- స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపిన వైనం

సాక్షి టాస్క్‌ఫోర్స్: తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల మండలంలో పేకాట ఆడిస్తూ పట్టుబడిన సీఎం చంద్రబాబు నాయుడు సన్నిహితుడు ప్రదీప్‌రెడ్డి పోలీసులను బెదిరించారు. కేసు పెట్టి కోర్టుకు తీసుకెళ్తే మీకు (పోలీసులకు, ఎమ్మెల్యేకు) క్రమం తప్పకుండా ఇస్తున్న మామూళ్ల సంగతి కూడా చెబుతానని హెచ్చరించారు. పాకాల మండలం చెన్నుగారిపల్లి అటవీ ప్రాంతంలో బుధవారం రహస్యంగా పేకాట ఆడుతున్నట్టు డ్రోన్ కెమెరాల ద్వారా బట్టబయలైంది. తిరుపతి ఎస్పీ కార్యాలయం ఆధీనంలోని కమాండ్ కంట్రోల్ సిబ్బంది అప్రమత్తమై స్పెషల్ పార్టీ పోలీసులకు ఆ డ్రోన్ వీడియోలు, లొకేషన్ పంపించారు. వాటి ఆధారంగా స్పెషల్ పార్టీ పోలీసులు పేకాట శిబిరంపై దాడి చేసి 15 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ప్రదీప్‌రెడ్డి అనే వ్యక్తి సీఎం చంద్రబాబుకు సన్నిహితుడు. మరో ఇద్దరు ఎమ్మెల్యే నానికి అత్యంత సన్నిహితులు. వీరి ఆధ్వర్యంలోనే పేకాట సాగుతోంది. ఈ క్రమంలో వీరిని ఎలాగైనా తప్పించాలని ఎమ్మెల్యే నాని పోలీసులపై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. అయితే అప్పటికే విషయం మీడియాకూ తెలియడంతో పోలీసులు కేసులు నమోదు చేశారు. దీంతో ప్రదీప్‌రెడ్డి పోలీసులను బెదిరించారు. పై నుంచి కూడా ఒత్తిడి పెరగడంతో పోలీసులు సదరు నిందితులకు రాచమర్యాదలతో స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారు.

పేదలపై బాబు సర్కారు కక్ష!

- రాజధానిలో వారికి చోటులేదని కేబినెట్ సాక్షిగా స్పష్టీకరణ
- వైఎస్ జగన్ ఇచ్చిన 50 వేల ఇళ్ల స్థలాలు రద్దు
- సామాజిక సమతుల్యత దెబ్బతింటుందని సరికొత్త భాష్యం
- చంద్రబాబు సర్కారు నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహం

ఆర్-5 జోన్‌లో పేదల ఇళ్లకు శంకుస్థాపన సందర్భంగా పైలాన్ ఆవిష్కరించిన వైఎస్ జగన్ (ఫైల్)

సాక్షి, అమరావతి: సామాజిక సమతూకం.. స్థానికులకు ప్రాధాన్యం.. మహిళా సాధికారత.. పేదల సొంతింటి కలను నెరవేరుస్తూ రాజధాని అమరావతిలో పేదలకు వైఎస్ జగన్ ఇచ్చిన ఇళ్ల స్థలాలను చంద్రబాబు ప్రభుత్వం కుట్ర పూరితంగా రద్దు చేసింది. తద్వారా పేదలకు రాజధానిలో ఉండే అర్హత లేదని తేల్చి చెప్పింది. రాజధాని అంటే కొంత మందికి మాత్రమే సొంతమని స్పష్టం చేసింది. ఇందులో భాగంగా పేదలకు కేటాయించిన భూమిని వెనక్కు తీసుకునేందుకు గురువారం కేబినెట్ పచ్చ జెండా ఊపింది. పేదలకు కేటాయించిన భూములు రెవెన్యూ శాఖ నుంచి తిరిగి సీఆర్‌డీఏకి అప్పగించాలని నిర్ణయించింది. ఆర్ఎఫ్-5లో పేదల ఇళ్ల స్థలాల కోసం 09-05-2023న జారీ చేసిన జీవో 59 ద్వారా రెవెన్యూ శాఖ చేసిన కేటాయింపులు సీఆర్డీఏ తీర్మానం మేరకు రద్దు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలపడంపై సర్వత్రా విస్మయం వ్యక్తమవుతోంది. ఓ వైపు పేదల గూటి కలలను కూల్చి వేస్తూ.. మరో వైపు రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రధాన పట్టణాల్లో టీడీపీ కార్యాలయాల నిర్మాణం కోసం మాత్రం కారుచౌకగా భూ కేటాయింపులు చేసింది. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని ప్రాంతం కేవలం బడా బాబులకే సొంతమనే రీతిలో వ్యవహరిస్తూ పేదలను గెంటేసేలా నిర్ణయం తీసుకుంటున్నారనేందుకు సర్కారు తాజా నిర్ణయమే తార్కాణమని రాజకీయ పరిశీలకులు పేర్కొంటున్నారు. ప్రత్యామ్నాయంగా కనీసం వారికి ఇళ్ల స్థలాలు ఎక్కడిస్తారో కూడా చెప్పకుండా ఏకపక్షంగా వ్యవహరించడం విస్మయం కలిగిస్తోందంటున్నారు. రాజధానిలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇస్తే సామాజిక సమతుల్యత దెబ్బ తింటుందని సర్కారు సరికొత్త భాష్యం చెప్పడం దారుణమంటున్నారు. రాజధాని సహా రాష్ట్రంలో ఎక్కడా పేదలకు ఒక్క గజం కూడా భూమి ఇవ్వని చంద్రబాబు.. గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలను సైతం రద్దు చేయడం గమనార్హం. రాజధానిలో బడుగు, బలహీన వర్గాల కోసం వైఎస్సార్ సీపీ ప్రభుత్వం 900 ఎకరాలతో ఆర్-5 జోన్‌ను ఏర్పాటు చేసింది. అందులో కృష్ణా, గుంటూరు జిల్లాలకు చెందిన 50 వేల మందికిపైగా నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేసి పట్టాలు ఇచ్చింది. దానిని భారీ లేవుట్‌గా అభివృద్ధి చేశారు.

రికార్డు స్థాయిలో 31.19 లక్షల ఇళ్ల పట్టాలు

అక్క చెల్లెమ్మల సొంతింటి కలను సాకారం చేస్తూ మాజీ సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వం 31.19 లక్షల మందికి ఇళ్ల పట్టాలను ఇచ్చింది. సంపద సృష్టిస్తూ.. విలువైన ఆస్తిని మహిళల చేతికి అందించింది. పేదల ఇళ్ల కోసం రాష్ట్రవ్యాప్తంగా 78 వేల ఎకరాలకుపైగా భూమిని సేకరించింది. ఏకంగా 17 వేలకుపైగా కాలనీలు రూపుదిద్దుకున్నాయి. 19 లక్షలకుపైగా ఇళ్ల నిర్మాణాలు ప్రారంభమయ్యాయి. ఒకేసారి వందల ఇళ్ల నిర్మాణంతో ఆయా చోట్ల కొత్త గ్రామాలే ఆవిష్కృతమయ్యాయి. ఇందులో భాగంగానే రాజధాని ప్రాంతంలో పేదలకు సైతం చోటు ఉండాలని, సామాజిక న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఆర్ 5 జోన్‌ను ప్రకటిస్తూ గత ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఇది ఏమాత్రం గిట్టని చంద్రబాబు సర్కారు పేదలపై కక్ష కట్టి తన తీరును మరోమారు చాటుకుంది. సర్కారు నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది.

నేటి నుంచి ఇంటింటికి వెళ్లి ఇళ్ల జాబితా సేకరణ

- ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగింపు
- స్వీయ గణన ఇప్పటివరకు 9,20,000 కుటుంబాలు వినియోగం
- రాష్ట్రంలో జనగణన నోడల్ అధికారి రావత్ సమీక్ష

సాక్షి, అమరావతి: జనాభా గణన-2027లో భాగంగా శుక్రవారం నుంచి రాష్ట్రంలో ఇంటింటికి వెళ్లి ఇళ్ల జాబితా సేకరణ ప్రారంభం కానుందని, ఈ కార్యక్రమం ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని జనాభా గణన రాష్ట్ర నోడల్ అధికారి ఎస్.ఎస్. రావత్ తెలిపారు. ఇళ్ల జాబితా స్వీయ గణన, ఇంటికి వెళ్లి వివరాల సేకరణపై గురువారం రావత్ ఉన్నతాధికారులతో సమీక్షించారు. శుక్రవారం నుంచి సిబ్బంది ఇంటింటికి వెళ్లి గృహాల వివరాలు, పరిస్థితి, గృహోపకరణాలు, సామగ్రికి సంబంధించిన సమగ్ర సమాచారం సేకరిస్తారని తెలిపారు. ఈ సందర్భంగా 33 ప్రశ్నలు అడుగుతారని, కచ్చితమైన సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జనాభా గణన మొదటి దశలో జరిగిన స్వీయ గణనలో రాష్ట్రంలో 9,20,000కు పైగా కుటుంబాలు వివరాలు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు.

కవిత పార్టీ కొత్త పేరు.. 'తెలంగాణ రక్షణ సేన'

సాక్షి, న్యూఢిల్లీ/హైదరాబాద్: కల్వకుంట్ల కవిత కొత్త రాజకీయ పార్టీ పేరును 'తెలంగాణ రక్షణ సేన' పేరిట రిజిస్ట్రేషన్ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) పచ్చజెండా ఊపింది. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951, సెక్షన్ 29ఎ కింద పార్టీ నమోదు కోసం దాఖలు చేసిన దరఖాస్తును పరిశీలించిన ఈసీ.. నిబంధనల ప్రకారం పత్రికల్లో పబ్లిక్ నోటీసు జారీ చేయడానికి అనుమతి ఇచ్చింది. ఈ మేరకు ఏప్రిల్ 28న కవితకు ఈసీ లేఖ పంపింది. బంజారాహిల్స్ చిరునామాతో ఉన్న 'తెలంగాణ ప్రజా జాగృతి'ని రాజకీయ పార్టీగా మార్చేందుకు ఏప్రిల్ 23న కవిత ఈసీకి దరఖాస్తు చేశారు. ఎన్నికల సంఘం.. దరఖాస్తులో ప్రతిపాదించిన 'తెలంగాణ రక్షణ సేన' పేరుపై బహిరంగ ప్రకటన ఇచ్చేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు ఉద్యోగులు రోజు కూలీలా?

- ఇతర శాఖల్లో డెప్యుటేషన్లు వెంటనే రద్దు చేయాలి
- స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కమిటీ

సాక్షి, అమరావతి: ''స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు శాఖలో పని చేస్తున్న వారు ప్రభుత్వ ఉద్యోగులా లేక రోజుకూలీలా?'' అంటూ స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు ఉద్యోగుల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇతర శాఖల్లో వేసిన డెప్యుటేషన్లు వెంటనే రద్దు చేసి, అర్హతలను బట్టి ఉద్యోగులను సరైన ప్రాతిపదికన ఆయా శాఖల్లో విలీనం చేయాలని డిమాండ్ చేసింది. ఉద్యోగులకు పదోన్నతులు, నోషనల్ ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరింది. రేషనలైజేషన్ పేరుతో పని భారం పెంచే ప్రక్రియ వెంటనే ఆపాలని డిమాండ్ చేసింది. ఒకే జీతంతో రెండు పనులు చేయించడం అన్యాయమైన చర్యగా పేర్కొంది. వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహిళా పోలీసులకు స్పష్టమైన ప్రమోషన్ ఛానల్ ఇవ్వాలని డిమాండ్ చేసింది. పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలోని వార్డు సచివాలయాల్లో ఆరు విభాగాల ఉద్యోగుల్లో ఒక్కరికీ పదోన్నతి కల్పించకుండా తాత్సారం చేయడం అన్యాయమని మండిపడింది., ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరింది. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ మొహమ్మద్ జాని పాషా, ప్రధాన కార్యదర్శి బత్తుల అంకమ్మరావు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు.

వాణిజ్య పన్నుల శాఖలో 32 మందికి ఇంక్రిమెంట్ కట్

వన్‌టౌన్ (విజయవాడ పశ్చిమ): వాణిజ్య పన్నుల శాఖ ఉమ్మడి కృష్ణా జిల్లాలో పని చేస్తున్న 32 మంది ఉద్యోగులకు ఒక ఇంక్రిమెంట్‌ను కట్ చేశారు. గతంలో రాష్ట్ర స్థాయి అధికారిని ఆయన చాంబర్‌లో ఉద్యోగులు చుట్టుముట్టి నిరసన తెలిపారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలోని మూడు డివిజన్ కార్యాలయాల పరిధిలో పని చేస్తున్న ఉద్యోగులతో పాటుగా గుంటూరు జిల్లాలో పని చేసే సిబ్బంది కలిసి మొత్తం 72 మంది పాల్గొన్నారు. దానిపై ఉన్నతాధికారులు విచారణ చేపట్టి 32 మంది ఉద్యోగులు నిరసనలో పాల్గొన్నట్లు గుర్తించి వారి ఒక ఇంక్రిమెంట్ కట్ చేస్తున్నట్లు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. దీనిని ఉద్యోగ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

ఐపీఎంలో నలుగురిపై సస్పెన్షన్ వేటు

సాక్షి, అమరావతి: ఇనిస్టిట్యూట్ ఆఫ్ ప్రివెంటివ్ మెడిసిన్(ఐపీఎం) రాష్ట్ర కార్యాలయంలో పనిచేసే నలుగురు పరిపాలన అధికారులు, సిబ్బందిపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు ఐపీఎం కమిషనర్ వీరపాండియన్ ఉత్తర్వులు జారీ చేశారు. సస్పెన్షన్‌కు గురైన వారిలో ముగ్గురు సీనియర్ అసిస్టెంట్‌లు, ఒక ఆఫీసర్ సూపరింటెండెంట్ ఉన్నారు. పలుమార్లు హెచ్చరించినా విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారనే కారణంతో వీరిని సస్పెండ్ చేసినట్టు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విద్యుత్ కోతలు స్టార్ట్

▶ మొదటి పేజీ తరువాయి

ఒప్పుకోవాల్సి వచ్చింది. 'ఆర్డీఎస్ఎస్' పనుల పేరుతోనూ కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారు.

మంత్రి అచ్చెన్నాయుడు బయటపెట్టిన నిజం

కొద్ది రోజులుగా రాష్ట్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు విపరీతంగా ఏర్పడుతున్నాయి. రాయలసీమ థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం, దామోదరం సంజీవయ్య థర్మల్ విద్యుత్ కేంద్రంలో సాంకేతిక లోపాలతో ఉత్పత్తి నిలిచిపోతోంది. జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల్లో ఉత్పత్తి భారీగా పడిపోయింది. దీంతో విద్యుత్ కొరత ఏర్పడి కోతలు అనివార్యమవుతున్నాయి. దీనిని ప్రభుత్వంగానీ, ఇంధన శాఖ అధికారులుగానీ బయటకు చెప్పడం లేదు. రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవని, సరిపడా విద్యుత్ అందుబాటులో ఉందని బుకాయిస్తున్నారు. కానీ ''ఆక్వా కల్చర్ రంగానికి రోజుకి సగటున 2గంటలు విద్యుత్ కోత ఉంది'' అని సాక్షాత్తూ కూటమి ప్రభుత్వంలోని వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు తాజాగా వెల్లడించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. రాష్ట్రంలో అనధికార విద్యుత్ కోతలు విధిస్తున్నామని స్వయంగా మంత్రులే వెల్లడించడం పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది.


తెలిపారు. విద్యుత్ అంతరాయం ఉన్న సమయంలో రైతులు డీజిల్ జనరేటర్లపై ఆధారపడుతున్నారని చెప్పారు. ప్రస్తుతం రోజుకు సగటున 2 గంటల విద్యుత్ కోత ఉన్నట్లు అంచనా వేస్తూ, ఒక హెక్టారుకు రోజుకు సుమారు 5 లీటర్ల డీజిల్ అవసరం అవుతోందని వివరించారు. వారానికి ఒక హెక్టారుకు 40 లీటర్ల డీజిల్ అవసరం

ఆక్వాకు రోజుకు సగటున 2 గంటలు విద్యుత్ కోత విధిస్తున్నట్లు మంత్రి అచ్చెన్న చేసిన ప్రకటన

ఆక్వాతోపాటు గృహాలకూ పవర్ కట్

మంత్రి చెప్పినట్లు ఆక్వా రంగానికి రోజుకు సగటున రెండు గంటలు కాదు అంతకు మించి కోత విధిస్తున్నారు. గృహ విద్యుత్ వినియోగదారులు రోజులో కనీసం 2 నుంచి 4 గంటలు కరెంట్ కట్ చేస్తున్నారు. ప్రధానంగా పీక్ అవర్స్‌లో అంటే విద్యుత్ డిమాండ్ అధికంగా ఉండే సమయాల్లో పవర్ గ్రిడ్‌పై తీవ్ర ఒత్తిడి పడుతోంది. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో కోతలు విధిస్తున్నారు. వినియోగదారులు అధికారులకు ఫోన్లు చేసి అడిగితే థర్మల్ విద్యుత్ ఉత్పత్తి తగ్గిందని, రీవాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్డీఎస్ఎస్)లో విద్యుత్ లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, స్తంభాలు వంటివి మారుస్తున్నందున ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని చెబుతున్నారు. ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలోని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఎస్పీడీసీఎల్) పరిధిలో ఈ సమస్య అత్యధికంగా ఉంది.

కొరతను దాచేందుకు కాకి లెక్కలు

రాష్ట్రంలో ప్రస్తుతం రోజుకి 270.578 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం జరుగుతోంది. గరిష్ఠ డిమాండ్ 13,793 మెగావాట్లకు చేరింది. థర్మల్ విద్యుత్ ఉత్పత్తి గతంలో 120 మిలియన్ యూనిట్ల వరకూ ఉండగా, ఇప్పుడు 91.944 మిలియన్ యూనిట్లు మాత్రమే జరుగుతోంది. జల విద్యుత్ కేవలం 5.516 మెగావాట్లు వస్తోంది. అధికారికంగా లోడ్ రిలీఫ్ లేదంటూనే అనధికార కోతలు విధిస్తూ డిమాండ్‌కు తగ్గట్లు సరఫరా చేస్తున్నట్లు లెక్కలు చూపిస్తున్నారు. విద్యుత్ కొరత ప్రభావంతో బహిరంగ మార్కెట్‌లో రాష్ట్ర అవసరాలకు రోజూ 38.750 మిలియన్ యూనిట్లు కొంటున్నారు. ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్‌లో రాత్రిపూట విద్యుత్ ధర యూనిట్‌కు రూ.10కి చేరింది. దీంతో రాత్రి వేళ మన రాష్ట్రం కొనడం లేదు. పగటి వేళ మాత్రం యూనిట్ రూ.4 చొప్పున కొంటున్నారు. దీని కోసం రోజూ రూ.8.355 కోట్లు వెచ్చిస్తున్నారు.

మరోసారి చంద్రబాబు డైవర్షన్ డ్రామా

వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీమంత్రి జోగి రమేష్

సాక్షి, అమరావతి: కృత్రిమ ఇంధన కొరత గురించి ప్రజలు ప్రశ్నిస్తుంటే దానికి సమాధానం చెప్పుకోలేక జగనన్న కాలనీల్లో నిలువెత్తు దోపిడీ అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనాడు ద్వారా మరో డైవర్షన్ డ్రామాకు తెరదీశాడని వైఎస్సార్‌సీపీ నాయకుడు, మాజీ మంత్రి జోగి రమేష్ విమర్శించారు. ఆయన గురువారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈనాడు కిరణ్ తమతో వస్తే వైఎస్సార్‌సీపీ హయాంలో కట్టించిన ఇళ్లను, పంపిణీ చేసిన ఇళ్ల పట్టాలను చూపిస్తామని చెప్పారు. చంద్రబాబు జీవితంలో పేదలకు ఒక్క సెంటు స్థలం కూడా ఇవ్వలేదన్నారు. రెండేళ్లుగా జగనన్న కాలనీలకు రోడ్లు, మౌలిక వసతులు ఎందుకు కల్పించలేదని చంద్రబాబుని ఈనాడు నిలదీయాలని సూచించారు. పేదలకు ఇళ్లు ఇవ్వాలన్నా, ఇళ్ల పట్టాలు పంపిణీ చేయాలన్నా తండ్రీకొడుకులు వైఎస్సార్, వైఎస్ జగన్‌లకే సాధ్యమైందని చెప్పారు. వైఎస్ జగన్ సీఎంగా 31 లక్షలమంది అక్కచెల్లెమ్మలకు లబ్ధి చేకూర్చేలా ఇళ్ల పట్టాలు అందజేశారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 17,005 జగనన్న కాలనీలు రూపుదిద్దుకున్నాయని గుర్తుచేశారు. రెండేళ్లలో పేదలకు ఒక్క సెంటు భూమి ఇచ్చావా.. ఒక్క ఇల్లయినా కట్టించావా చంద్రబాబూ అని ఈనాడు ప్రశ్నించాలని సూచించారు. చంద్రబాబు వైఎస్సార్‌సీపీ హయాంలో పూర్తయిన ఇళ్లకు రిబ్బన్ కత్తిరించి క్రెడిట్ చోరీకి పాల్పడ్డాడని ఎద్దేవా చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలోనే ఇంధన కొరత రావడానికి చంద్రబాబు బినామీలే కారణమని ఆయన చెప్పారు.

ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

ఆర్థిక మంత్రిని కోరిన ఏపీ జేఏసీ (అమరావతి) ప్రతినిధులు

గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఆర్థిక, ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి తక్షణమే మంత్రివర్గ ఉప సంఘ సమావేశం ఏర్పాటు చేయాలని ఏపీ జేఏసీ (అమరావతి) ప్రభుత్వాన్ని కోరింది. పెండింగ్‌లో ఉన్న అంశాలపై చర్చించి స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవాలని జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. 2004కు ముందు నోటిఫికేషన్ ఇచ్చి ఎంపికైన ఉద్యోగులందరికీ ద్వారా ఓపీఎస్ అమలు చేయాలని కోరారు. పబ్లిక్ సెక్టార్, గురుకులాలు, సొసైటీ సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కూడా ఉద్యోగ విరమణ వయసును 62 సంవత్సరాలకు పెంచాలని, కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీకరించాలని, డిమాండ్ చేశారు.

కుప్పం కోర్టు బెయిల్.. గుంటూరు పోలీసులు అరెస్ట్

మూడోసారి పూడి శ్రీహరి అక్రమ అరెస్ట్

సాక్షి, అమరావతి/కుప్పం రూరల్: చంద్రబాబు ప్రభుత్వ రెడ్‌బుక్ అరాచకం మరో అంకానికి చేరింది. సోషల్ మీడియా పోస్టుల పేరిట అక్రమ కేసులో వైఎస్సార్‌సీపీ ప్రధాన కార్యదర్శి (మీడియా వ్యవహారాలు) పూడి శ్రీహరికి కుప్పం న్యాయస్థానం గురువారం ఇలా బెయిల్ ఇవ్వగానే.. గుంటూరు పోలీసులు వచ్చి మళ్లీ అరెస్టు చేశారు. తొలుత ఈ కేసులో ఏప్రిల్ 16న ఆయనతోపాటు ఏ1గా ఉన్న అనంతపురం జిల్లా రాప్తాడుకు చెందిన గిరీశ్ కుమార్‌ను కుప్పం మేజిస్ట్రేట్ ముందు హాజరుపరిచారు. అయితే వీరికి రిమాండ్ విధించడానికి మేజిస్ట్రేట్ తిరస్కరించారు. దీనిని సవాల్ చేస్తూ పోలీసులు హైకోర్టును ఆశ్రయించారు. 'రిమాండ్‌ను తిరస్కరిస్తూ కుప్పం కోర్టు ఇచ్చిన ఆదేశాల' అమలును హైకోర్టు నిలిపివేసింది. అయితే శ్రీహరిని పోలీసులు మళ్లీ అరెస్ట్ చేస్తారన్న న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి ఆందోళనలకు హైకోర్టు స్పందిస్తూ, 'కుప్పం కోర్టు ఆదేశాల అమలును మాత్రమే నిలుపుదల చేశాం తప్ప, వాటిని రద్దు చేయలేదు.

శ్రీహరిని గురువారం అర్ధరాత్రి గుంటూరు కొత్తపేట పోలీస్‌స్టేషన్‌కు తీసుకొస్తున్న దృశ్యం

అందువల్ల శ్రీహరిని అరెస్ట్ చేస్తారన్న ఆందోళన అవసరం లేదు' అని పునరుద్ఘాటించింది. దీంతో అరెస్ట్ భయాలతో శ్రీహరి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. కేసు విచారణ హైకోర్టు పరిధిలో ఉన్నందున కలుగజేసుకోలేమని సుప్రీం తెలిపింది. అయితే హైకోర్టు వ్యాఖ్యలను బేఖాతరు చేస్తూ శ్రీహరిని బుధవారం బెంగుళూరులో అక్రమంగా అదుపులోకి తీసుకున్నారు. గురువారం కుప్పం కోర్టులో హాజరుపరిచారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన న్యాయస్థానం శ్రీహరికి రెండో సారి బెయిల్ మంజూరు చేసింది. శ్రీహరికి నోటీసు ఇచ్చి పంపాలని కుప్పం పోలీసులను ఆదేశించింది. శ్రీహరికి బెయిల్ వస్తుందని ముందే గ్రహించిన ప్రభుత్వం ఆయనపై గుంటూరు కొత్తపేట పోలీస్ స్టేషన్‌లో మరో అక్రమ కేసు నమోదు చేయించింది. ఆ కుట్రలో భాగంగానే గుంటూరు పోలీసులు గురువారం ఉదయానికే కుప్పం చేరుకున్నారు. కుప్పం పోలీసులు శ్రీహరికి అలా నోటీసులు అందజేశారోలేదో.. గుంటూరు పోలీసులు ఆయనకు నోటీసులు ఇచ్చి అదుపులోకి తీసుకున్నారు. బలవంతంగా వాహనంలోకి ఎక్కించి గురువారం అర్ధరాత్రి గుంటూరుకు తీసుకొచ్చారు.

నాపై కేసులను కొట్టేయండి

తనపై గుంటూరు జిల్లా నల్లపాడు, కొత్తపేట పోలీసు స్టేషన్లలో నమోదు చేసిన కేసులను కొట్టేయాలని కోరుతూ శ్రీహరి హైకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యాలు తేలేంత వరకు ఆ కేసుల్లో తదుపరి చర్యలన్నీ నిలిపేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని కోరుతూ ఆయన గురువారం పిటిషన్లు దాఖలు చేశారు. 'ఒకే అంశానికి సంబంధించి బహుళ ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడానికి వీల్లేదని తెలిసినా పోలీసులు కావాలనే కేసులు పెట్టారు. ఎవరో సోషల్ మీడియాలో పోస్టులు పెడితే అందుకు నన్ను బాధ్యుడిని చేయడం తగదు' అని శ్రీహరి తన వ్యాజ్యాల్లో పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా కూలుస్తాం

- ఎన్ని కేసులు పెట్టినా, జైళ్లకు పంపించినా ధైర్యంగా పోరాడతాం
- మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రావాలనేదే ఏకైక ధ్యేయం
- అవసరమైతే పోలీసు, తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలబడతాం
- వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద ప్రతిజ్ఞ చేసిన మాజీ మంత్రి అంబటి రాంబాబు

వైఎస్ రాజశేఖరరెడ్డి సమాధి వద్ద నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి అంబటి రాంబాబు, నాయకులు

వేంపల్లె/పులివెందుల: రాష్ట్ర ప్రజలను మోసం చేసిన చంద్రబాబు కూటమి ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా కూలుస్తామని వైఎస్సార్‌సీపీ గుంటూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు చెప్పారు. టీడీపీ నాయకులు పెట్టిన అక్రమ కేసుల్లో ఆయన గురువారం వైఎస్సార్ కడప జిల్లా వేంపల్లె, పులివెందుల పోలీస్ స్టేషన్‌లలో విచారణకు హాజరయ్యారు. ముందుగా గండి వీరాంజనేయస్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్‌ను సందర్శించి దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సమాధి వద్ద పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వాన్ని కూలుస్తామని, వైఎస్ జగన్‌ని మళ్లీ సీఎంను చేయడమే ధ్యేయంగా పోరాడుతామని, ఇందుకోసం తుపాకీ గుండ్లకు కూడా ఎదురొడ్డి నిలబడతామని వైఎస్సార్ సమాధి వద్ద ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.

కుట్రలు, దాడులు, కేసులు, జైళ్లకు వెనకాడం

రాష్ట్రంలో చంద్రబాబు కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు, దాడులు చేసినా, కేసులు పెట్టి జైళ్లకు పంపించినా వెనకడుగు వేసే ప్రసక్తే లేదని చెప్పారు. చంద్రబాబు, ఇతర కూటమి నేతలు అసత్యపు, అలవికాని వాగ్దానాలు చేసి ప్రజలను మోసం చేసి ఓటు వేయించుకున్నారని తెలిపారు. ఓటింగ్‌లో చాలా అవకతవకలు జరిగాయని, అవి కూడా బయటకు వస్తున్నాయని అన్నారు. వైఎస్సార్‌సీపీని రాజకీయంగా ఎదుర్కోలేక తప్పుడు కేసులు, పోలీసు లాఠీని ఉపయోగించి పార్టీ శ్రేణులను అణచివేసేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇలాంటి అణచివేతకు లొంగకుండా తామందరం కార్యోన్ముఖులమై ధైర్యంగా ఎదుర్కోవాలనే ఉద్దేశంతో ఉన్నామన్నారు. మోసపూరితంగా అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా కూల్చే వరకు పోరాటం ఆగదన్నారు. పోలీసు తుపాకీ గుండ్లకు ఎదురొడ్డి నిలబడి పోరాటం చేసే ధైర్యాన్ని వైఎస్సార్ కల్పించాలని కోరుకుంటూ ఆయన సమాధి సాక్షిగా ప్రతిజ్ఞ చేస్తున్నానని తెలిపారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు, దాడులు చేసినా, కేసులు పెట్టి జైళ్లకు పంపినా ధైర్యంగా పోరాడుతామని తెలిపారు. వైఎస్సార్‌సీపీ శ్రేణులన్నీ కూడా చంద్రబాబు కూటమి ప్రభుత్వాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా కూల్చి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని అధికారంలోకి తీసుకురావాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు కదులుతున్నాయని తెలిపారు. కార్యక్రమంలో వేంపల్లె, చక్రాయపేట జెడ్పీటీసీ సభ్యులు ఎం.రవి కుమార్‌రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ చంద్ర ఓబుల్ రెడ్డి, రాష్ట్ర ప్రచార సంయుక్త కార్యదర్శి నిస్సార్ భాష పాల్గొన్నారు.

B.Com+CMA/CA
MPC,MEC,CEC (CA/CMA FOUNDATION, CLAT)
CMA/CA INTER / FINAL
MODERN ACADEMY
• B.Com (Fin, Tax, Comp) • BBA • B.Sc (Data Sc.) with Hostel Facility
VIJAYAWADA. Ph:0866-2480592 Cell:94401 90494

ఈనాడు, ఆంధ్రజ్యోతి, టీడీపీ నేతలకు లీగల్ నోటీసులు

పంపించిన వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

కడప కార్పొరేషన్: తన పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగేలా కథనాలు ప్రచురించినందుకుగాను ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలు, పలువురు టీడీపీ నేతలకు వైఎస్సార్‌సీపీ మాజీ ఎమ్మెల్యే, పార్టీ వైఎస్సార్ కడప జిల్లా అధ్యక్షుడు పి.రవీంద్రనాథ్‌రెడ్డి గురువారం లీగల్ నోటీసులు పంపారు. పెద్ద దస్తగిరి హత్య కేసులో సాక్ష్యాధారాలు లేకుండా తనపై ఆరోపణలు చేసి తన పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించినందుకు ఈనాడు, ఆంధ్రజ్యోతి పత్రికలకు, అందులోని కథనాలను ఉటంకిస్తూ తనపై ఆరోపణలు చేసినందుకు రాష్ట్ర మంత్రి సవితకు నోటీసులు పంపారు. ఈ మేరకు ఈనాడు ఎడిటర్, పబ్లిషర్, ప్రింటర్, ది రిపోర్టర్, కరస్పాండెంట్‌లకు, ఆంధ్రజ్యోతి ఎడిటర్, పబ్లిషర్‌లకు, వైఎస్సార్ కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి, ఎమ్మెల్సీ రాంభూపాల్‌రెడ్డి, టీడీపీ నేతలు హరిప్రసాద్, గోవర్ధన్‌రెడ్డిలకు నోటీసులు ఇచ్చారు. 15 రోజుల్లో తనకు బహిరంగ క్షమాపణ చెప్పకపోతే మంత్రి సవిత, మరో ముగ్గురు రూ.5 కోట్లు, చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మరో ఏడుగురు రూ.10 కోట్లు పరువు నష్టం కింద చెల్లించాలని అందులో పేర్కొన్నారు.

176 రకాల మందులు సరఫరా చేయలేకపోతున్నాం

- మరో 178 రకాల మందులు నెల రోజులకే వస్తాయి
- వైద్యశాఖ మంత్రికి ఏపీఎంఎస్ఐడీసీ వెల్లడి

సాక్షి, అమరావతి : ప్రభుత్వాస్పత్రులకు 712 రకాల మందులకుగానూ 176 రకాల మందులను సరఫరా చేయలేకపోతున్నామని ఏపీ వైద్యసేవలు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ(ఏపీఎంఎస్ఐడీసీ) అధికారులు వైద్యశాఖ మంత్రి సత్యకుమార్‌కు తెలిపారు. సరఫరా చేయలేకపోతున్న వాటిలో కంటి, చర్మ సంబంధిత సమస్యల్లో వాడే మందులు, క్రీమ్‌లు, స్టెరాయిడ్ ఇంజెక్షన్లు ఉన్నాయన్నారు. అలాగే, సరఫరా చేస్తున్న మందుల్లో 178 రకాల మందుల నిల్వలు కేవలం నెల రోజులకు సరిపోయేలా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వాస్పత్రులకు మందుల సరఫరాపై సచివాలయంలో గురువారం మంత్రి సమీక్ష నిర్వహించారు. జాతీయ ఆరోగ్య కార్యక్రమాల కింద వినియోగించే మందుల సరఫరాలో జాప్యం జరగకుండా చూడాలన్నారు. వైద్యశాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్ మాట్లాడుతూ.. వైద్యులు రోగులకు రాసే ప్రిస్క్రిప్షన్‌లోని మందుల గురించి ఆడిటింగ్ జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. సమీక్షలో ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, సెకండరీ హెల్త్ డైరెక్టర్ చక్రధర్‌బాబు పాల్గొన్నారు.

రుణ ఎగవేత కేసులో రఘురామకు బెయిల్

- రూ. 50 వేల పూచీకత్తుతో మంజూరు చేసిన రౌస్ అవెన్యూ కోర్టు
- మరో నలుగురు నిందితులకూ ఊరట

సాక్షి, న్యూఢిల్లీ: బ్యాంకులకు భారీ రుణ ఎగవేత కేసులో రెండో నిందితుడు (ఏ–2), ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ఊరట లభించింది. ఆయనకు గురువారం న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. దర్యాప్తు సమయంలో రఘురామను సీబీఐ అరెస్టు చేయని విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న కోర్టు.. రూ. 50 వేల పూచీకత్తు సమర్పించాలన్న షరతుతో బెయిల్ ఇచ్చింది. ఆయనతో పాటు కేసులో నిందితులుగా ఉన్న మరో నలుగురికి కూడా న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. కోర్టు ఆదేశాల మేరకు రఘురామ కృష్ణరాజు విచారణకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఈ కేసులో సీబీఐ ఏకంగా 15 వేల పేజీల చార్జిషీటును దాఖలు చేసింది. ఈ పత్రాలను పరిశీలించేందుకు గడువు కావాలని నిందితుల తరఫు న్యాయవాదులు కోరడంతో కోర్టు తదుపరి విచారణను జూలై 6వ తేదీకి వాయిదా వేసింది. అలాగే, ఈ కేసులో నిందితులుగా ఉన్న కంపెనీల లిక్విడేషన్ (ఆస్తుల విక్రయ ప్రక్రియ) ఏ దశలో ఉందో పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని సంబంధిత అధికారులను న్యాయస్థానం ఆదేశించింది.

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED
ఫ్లిప్‌కార్ట్ హోల్‌సేల్‌లో ఉద్యోగ అవకాశాలు
ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ నెలకు 16K-22K సంపాదించుకునే అవకాశం.
ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ అభ్యర్థులు క్రింది నెంబర్స్ సంప్రదించండి.
9959693438

WALK – IN -INTERVIEW

POST	SALARY
Vice Principal - P.G. B.Ed. with 5 years Teaching experience.	₹60,000 to ₹75,000 + Perks
Expertised Maths faculty for IIT Foundation	₹80,000 to ₹1,50,000

Walk in for an Interview with original Certificates
Interview Dates : 2nd May to 10th May, 2026.
Timings : 9.00 a.m. to 4.00 p.m. at school campus.
VISWABHARATI
Estd: 1968
ENGLISH MEDIUM HIGH SCHOOL
IIT/ MEDICAL FOUNDATION
Gudivada, Krishna Dist., A.P
Phone : +91 81257 35666
Email: viswabharathiiit@gmail.com

TIRUMALA ENGINEERING COLLEGE
(Autonomous)
WALK - IN - INTERVIEWS
A premier promoter of discipline and quality education in palnadu region, which takes care of its employees in all situations, left its mark since the inception by retaining unparalleled excellence in academics, sports, cultural and placement which invites you to match your talents **with the best and highest packages.** Eligible candidates can attend the interviews as per the given schedule.

Post	Dept	Qualification	Dates
Asst./Assoc./ Professor	ECE, EEE, CSE, IT, AIML, DS	M.Tech/ Ph.D	02/05/2026, 03/05/2026 & 16/05/2026, 17/05/2026
Asst./Assoc./ Professor	Maths/Physics/ Chemistry/English	M.A./M.Sc./ M.Phil/ Ph.D	
Lab Technicians /DTP Operators	ECE, CSE, IT, AIML, DS,	MCA/ ITI/ Diploma	
Aptitude, Communication & Technical Trainers	T & P	Minimum 3 Years	

Qualifications witll be as per AICTE norms. Higher Salary will be given for deserving candidates & it is negotiable. Original certificates, marks memos, Experience certificates and one set of Xerox copies are to be brought for verification along with copy of Aadhar Card, Pan Card & 2 Passport size photos.
Dr. Y.V. Narayana, Principal
Sri R. Satyanarayana, Secretary & Correspondent

APPOINTMENTS
SAKSHI
SAKSHI DIGITAL

అల్లాహ్ అనుగ్రహం కోసం తమ సంపాదనను వినియోగించు వారి స్థితి ఎత్తయిన ప్రదేశమునందున్న ఉద్యానం వంటిది. పెనువాన కురిసినప్పుడు ఆ తోట రెండింతల ఫలములను అందించును.

– ఇస్లాం ధర్మం

సాక్షి

శుక్రవారం, 1 మే 2026

బీటలువారిన ఒపెక్!

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఒకటి తలిస్తే జరిగేది ఎప్పుడూ మరోటి. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై క్షిపణుల వర్షం కురిపిస్తే అది నాలుగురోజుల్లో పాదాక్రాంతమవుతుందని అంచనావేసుకుని ప్రారంభించిన యుద్ధం కాస్తా వికటించి ఆయన ఆ ఊబిలో కూరుకుపోయారు. దాన్నుంచి ఎలా బయటపడాలో తెలియని తరుణంలో పశ్చిమాసియాలో ఆయన ఉద్దేశించని పరిణామం సంభవించింది. మే 1 నుంచి పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ (ఒపెక్)నుంచి తప్పుకోవాలని నిర్ణయించినట్టు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రకటించింది. దాన్నుంచి మాత్రమే కాదు... 2016లో ఏర్పడిన 'ఒపెక్ ప్లస్'నుంచి కూడా వైదొలగనున్నట్టు తెలిపింది. ఒపెక్‌లో సభ్యత్వం తీసుకోని రష్యావంటి ఇతర చమురు ఉత్పత్తి దేశాలతో ఈ గ్రూప్ ఏర్పడింది. ఒపెక్ ప్రపంచ చమురు ఉత్పత్తుల పరిమాణాన్నీ, ఎగుమతుల్నీ, వాటి ధరల్నీ నిర్దేశిస్తున్న కీలక సంస్థ. ప్రపంచ ఆర్థికవ్యవస్థ తీరుతెన్నులు దానిపైనే ఆధారపడతాయి. ప్రపంచ పెట్రో ఉత్పత్తుల్లో ఒపెక్ వాటా మూడోవంతుకన్నా ఎక్కువ. ఒపెక్ నుంచి తప్పుకోవాలన్న యూఏఈ ఆలోచన చాలా పాతది. కానీ ఎప్పటికప్పుడు వాయిదా వేసుకుంటూ వచ్చింది. కానీ ఇరాన్ యుద్ధంతో అది తుది నిర్ణయానికొచ్చింది.

ఒపెక్ సంస్థ ఆవిర్భావానికీ, విస్తరణకూ పాశ్చాత్య బహుళజాతి సంస్థల నిర్వాకం కారణం. చమురు దేశాలు ఎంత ఉత్పత్తి చేయాలో, ఏ ధర నిర్ణయించాలో అవి నిర్దేశించేవి. వాటి చెప్పుచేతల్లో ఉండటం ఇక సాధ్యంకాదన్న నిర్ణయానికొచ్చిన చమురు దేశాలు 1960 సెప్టెంబర్‌లో బాగ్దాద్‌లో సమావేశమై ఒపెక్ ఏర్పాటుకు తీర్మానించాయి. ఇరాన్, కువైట్, ఇరాక్, సౌదీ అరేబియా, వెనెజులా దేశాలు ఇందులో భాగస్వాములు. 1967లో యూఏఈ చేరింది. 1973లో అరబ్–ఇజ్రాయెల్ యుద్ధంలో ఇజ్రాయెల్‌ను వెనకేసుకొస్తున్న అమెరికా, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, పోర్చుగల్ తదితర దేశాల వైఖరిపై ఆగ్రహించిన ఒపెక్... చమురు ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తూ, ఆ దేశాలకు ఎగుమతుల్ని నిషేధించింది. దాంతో పెను సంక్షోభం ఏర్పడింది. అనంతరకాలంలో ఈ దేశాలన్నీ అమెరికాకు సాగిలబడ్డాయి. అది వేరే కథ!

ఒపెక్‌లో రాజుకుంటున్న అసంతృప్తికి సౌదీ పెద్దన్న పాత్ర పోషిస్తుండటం ఒక కారణం. ఏ దేశం ఎంత ఉత్పత్తి చేయాలో అదే నిర్ణయించటంవల్ల తమకు అన్యాయం జరుగుతున్నదని సభ్యదేశాల్లో ఎప్పటినుంచో అసంతృప్తి ఉంది. అందుకే 2019లో ఖతార్, ఆ మరుసటి ఏడాది ఈక్వెడార్, 2024లో అంగోలా సంస్థనుంచి వైదొలగాయి. ఆ వరసలో యూఏఈ నాలుగో దేశం. అంతర్జాతీయ చమురు ధరల్ని బట్టి ఉత్పత్తిని నియంత్రించుకుంటూ, అది కోరుకున్న ధరలో ఉండేలా చూసుకోవటం ఒపెక్ అలవాటు. తన తొలి ఏలుబడిలో ఒపెక్ దేశాలపై ట్రంప్ తీవ్రంగా విరుచుకుపడిన సందర్భాలున్నాయి. చమురు ధరలు పెంచుతూ ప్రపంచ ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్థం చేస్తున్నాయన్నది ఆయన ఆరోపణ. అయితే 2020లో కోవిడ్ సమయంలో పాతాళానికి పడిపోయిన చమురు ధరలతో దివాలా స్థితికి చేరిన అమెరికన్ సంస్థల్ని కాపాడుకునేందుకు ఉత్పత్తిని తగ్గించమని ఒపెక్‌ను వేడుకున్నది కూడా ఆయనే.

సౌదీ తీరుపై యూఏఈ ఆగ్రహంతో ఉండటానికి కారణం ఉంది. అది ప్రస్తుతం రోజుకు 35 లక్షల బ్యారెళ్ల చమురు ఉత్పత్తి చేస్తోంది. తనకున్న సామర్థ్యంతో అంతకన్నా ఎక్కువ చేయగలిగినా, సౌదీ అరేబియా నిర్దేశిస్తున్న కోటా ఆటంకంగా ఉంది. వచ్చే ఏడాదికల్లా దాన్ని 50 లక్షల బ్యారెళ్లకు పెంచాలంటే తప్పుకోవటమే ఉత్తమమని అది భావిస్తోంది. ఈలోగా ఇరాన్ యుద్ధం దాని సమస్యల్ని పెంచింది. గల్ఫ్ దేశాల్లో ఇరాన్ దాడుల్లో ఆ దేశమే అధికంగా నష్టపోయింది. కనుకనే ఈ బాదరబందీని వదుల్చుకోవాలని నిర్ణయించుకుంది. పర్యవసానంగా వెనువెంటనే అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధర మూడు శాతం పెరిగిన మాట వాస్తవమే అయినా, దీర్ఘకాలంలోగానీ దాని అసలు ప్రభావం కనబడదు. యూఏఈ మిత్రదేశంగా భారత్‌కు ఈ పరిణామం లాభదాయకమే. కానీ ఒపెక్ ఎలాంటి ఆంక్షలు పెడుతుందో చూడాలి. మొత్తానికి ఇన్నాళ్లూ కలిసికట్టుగా ఉన్నట్టు కనబడిన గల్ఫ్, ఒపెక్ బీటలువారుతున్నాయి. ఈ పరిణామం పశ్చిమాసియాలో అమెరికా పలుకుబడిని తగ్గిస్తుంది. ఇరాన్ పాదాక్రాంతం మాటేమో గానీ... అమెరికాకు ముందుందు ఇది సమస్యాత్మకం.

గ్రహం అనుగ్రహం

శ్రీ పరాభవనామ సంవత్సరం, ఉత్తరాయణం, వసంత ఋతువు, వైశాఖ మాసం; **తిథి:** పౌర్ణమి రా.9.28 వరకు, తదుపరి బహుళ పాడ్యమి; **నక్షత్రం:** స్వాతి రా.3.26 వరకు, తదుపరి విశాఖ; **వర్జ్యం:** ఉ.7.37 నుండి 9.21 వరకు; **దుర్ముహూర్తం:** ఉ.8.10 నుండి 9.00 వరకు, తదుపరి ప.12.22 నుండి 1.12 వరకు; **అమృత ఘడియలు:** సా.5.56 నుండి 7.10 వరకు; వైశాఖ పౌర్ణమి

సూర్యోదయం : 5.39
సూర్యాస్తమయం : 6.15
రాహుకాలం : ఉ.10.30 నుండి 12.00 వరకు
యమగండం : ప.3.00 నుండి 4.30 వరకు

సోషల్ టాక్

మనస్సాక్షి

నిజాయితీగా ఉండటం వల్ల కొన్నిసార్లు మీ జీవితం దుర్భరం కావచ్చు. కానీ అది ఎంత డబ్బుతోనూ కొనలేని నిర్మలమైన మనస్సాక్షిని ఇస్తుంది. వ్యవస్థ మిమ్మల్ని మార్చనివ్వకండి. వ్యవస్థే పునరాలోచనలో పడేలా మీరు మీ కర్తవ్యాన్ని నిర్వహించండి.

– అశోక్ ఖేమ్కా, రిటైర్డ్ ఐ.ఏ.ఎస్. అధికారి

రెండింతలు

రాజకీయాల్లోకి వచ్చే మహిళ తనను తాను నిరూపించుకోవటానికి రెండింతలు కష్టపడాల్సి ఉంటుంది. కానీ, ఆ కష్టమే ఆమెను సమర్థత గల ప్రజా నాయకురాలిగా తీర్చిదిద్దుతుంది. మహిళలకు నేను చెప్పేదొక్కటే, పక్కన నిలబడకండి. ముందుకు రండి.

– రాజకుమారి రత్నసింగ్, మాజీ ఎంపీ

కోచ్

మా ఊరిలోని బురద నేలే నా అకాడమీ. నిన్నటి కంటే ఈరోజు మెరుగ్గా ఉండాలనే నా కోరికే నా కోచ్. మీరు ఒక చిన్న పట్టణం నుంచి వచ్చినట్లయితే, మీరు కేవలం మీ కోసం మాత్రమే ఆడరు. ప్రతిభకు ఒక నిర్దిష్ట చిరునామా ఉండదని నిరూపించటానికి ఆడతారు.

– ఎన్.పి. ప్రదీప్, మాజీ ఫుట్‌బాలర్

నాయకత్వం

పదవులు వస్తూ పోతూ ఉంటాయి. కానీ ప్రజలతో బంధం శాశ్వతంగా ఉంటుంది. మీరు అధికారంలో లేనప్పుడు కూడా ప్రతి గ్రామంలో మీ పనే మీ గురించి మాట్లాడే విధంగా పని చేయండి. నాయకత్వం అంటే మీరు పదవిలో లేకున్నా, ప్రజలతో ఉండటం.

– హరీష్ రావత్, ఉత్తరాఖండ్ మాజీ ముఖ్యమంత్రి

బిజినెస్

సాధారణంగా జరిగే పెద్ద పొరపాటు ఏమిటంటే, బిజినెస్‌లో మనకిక అంతా అర్థమైపోయిందని ఊపిరి పీల్చుకోవటం. అందుకే ప్రతి ఆర్నెల్లకొకసారి మిమ్మల్ని మీరు అనుభవం లేని వారిగా భావించుకోండి. తిరిగి ప్రారంభం నుంచి ఆలోచించటం మొదలుపెట్టండి.

– లలిత్ కెష్రే, 'గ్రో' సీఈవో

ఒకరికొకరు

విపత్తు, లేదా యుద్ధం మధ్యలో కూడా ప్రజలు ఎలా ఒకరికొకరు సహాయం చేసుకుంటారో గమనించండి. ఆ మనుగడ స్ఫూర్తే మీరు తీసే ఫొటోకు అసలైన కథ. కేవలం క్లిక్ చేయకండి. కెమెరాకు అవతలి వైపు ఉన్న వారి బాధ్యతను ప్రపంచం స్వీకరించేలా తీయండి.

– బుర్హాన్ కినూ, ఫొటో జర్నలిస్ట్

జలసంధిలో చట్టాల ఉల్లంఘన!

విశ్లేషణ



గురజాల శ్రీనివాసరావు

ప్రపంచమంతా ఇరాన్ యుద్ధంలో పాకిస్తాన్ మధ్యవర్తిత్వం, కాల్పుల విరమణ, యుద్ధ విరమణ గురించి ఉత్కంఠగా పరిశీలిస్తున్నది. విచిత్రమయిన, ఆశ్చర్యకరమైన విషయమేమిటంటే, ఈ యుద్ధంలో న్యాయాన్యాయాలు, ధర్మాధర్మాలు, మధ్యవర్తి అర్హతల గురించిన చర్చ మచ్చుకు కూడా లేదు. యుద్ధంలో భాగస్వాములు కాని అరబ్ దేశాల అవస్థల గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. అందరి దృష్టీ కేవలం హోర్ముజ్ జలసంధిని ఒకవైపు ఇరాన్, మరోవైపు పరోక్షంగా అమెరికా దిగ్బంధించడం మీదనే ఉన్నది. ఎందుకంటే హోర్ముజ్ గుండా చమురు, గ్యాస్ నిరాటంకంగా రవాణా జరిగితే చాలు, మిగతా విషయాలు మాకేమిటనే ధోరణిలో ప్రపంచ దేశాలు ఉన్నాయి. అంతర్జాతీయ చట్టాలు, ఒప్పందాల ఉల్లంఘన గురించి ఎవరూ పట్టించుకోవడం లేదు. 'బలవంతుడి మాటే చట్టం' అని ప్రపంచ దేశాలు రాజీ పడినట్టుగా కనిపిస్తున్నది. అంతర్జాతీయ చట్టాల అమలుకు బాధ్యత తీసుకోవాల్సిన ఐక్యరాజ్య సమితి కోమాలో ఉన్నట్టుగా తోస్తున్నది.

మౌనం దాల్చిన ప్రపంచ దేశాలు!

పాకిస్తాన్ మధ్యవర్తిత్వంలో జరుగుతున్న శాంతి చర్చలలో ప్రతిష్టంభనకు రెండు ప్రధాన పీటముడులు ఉన్నాయి. ఒకటి, హోర్ముజ్ దిగ్బంధనం; రెండు, ఇరాన్ అణు కార్యక్రమం. హోర్ముజ్ జలసంధిని పూర్తిగా నియంత్రించే అధికారం తనకున్నదని ఇరాన్ వాదిస్తున్నది. మొదటి విడత చర్చల తర్వాత ఇరాన్ కాస్త మెత్తబడి హోర్ముజ్ నుండి అన్ని నౌకల రవాణాకు సహకరించడానికి ముందుకొచ్చింది. కానీ, ఇరాన్ రేవు పట్టణాల నుండి వచ్చే నౌకలను, ఇరాన్ రేవులకు వెళ్లే నౌకలను అడ్డగిస్తామని అమెరికా మంకుపట్టు పట్టడంతో కథ మళ్లీ మొదటికొచ్చింది. ఈ సందర్భంగా అంతర్జాతీయ చట్టాల ప్రకారం ఇరాన్, అమెరికాలకు ఈ రకంగా ప్రపంచ వాణిజ్యాన్ని అడ్డుకొనే హక్కు ఉందా అని ప్రపంచ దేశాలు ప్రశ్నించాల్సింది పోయి, నోరు మెదపకుండా కూర్చోవడం శోచనీయం.

సన్నని జలసంధులు, సముద్ర మార్గాల గుండా సరుకుల రవాణాను నియంత్రించడానికి రెండు ప్రధాన అంతర్జాతీయ చట్టాలున్నాయి. 1. యుఎన్ కన్వెన్షన్ ఆన్ ది లా ఆఫ్ ది సీ (యు.ఎన్.సి.ఎల్.ఓ.ఎస్), 2. శాన్ రెమో మాన్యువల్. యు.ఎన్.సి.ఎల్.ఓ.ఎస్. రెండు రకాల జలసంధి రవాణా మార్గాలను గుర్తించింది. అవి : 1. ఇన్నోసెంట్ పాసేజ్, 2. ట్రాన్సిట్ పాసేజ్. తీరం నుంచి 12 నాటికల్ మైళ్ల దూరం లోపు నౌకల రవాణా జరిగితే ఆ మార్గాన్ని ఇన్నోసెంట్ పాసేజ్‌గా పరిగణిస్తారు. యు.ఎన్.సి.ఎల్.ఓ.ఎస్. ఆర్టికల్ 19 కింద తీరదేశాల భద్రతకు ముప్పు లేకుండా నౌకలు ప్రయాణించవచ్చు. ఆర్టికల్ 25 (3) ప్రకారం తీర దేశం ఇన్నోసెంట్ ప్యాసేజ్ గుండా నౌకల రవాణాను తన దేశ భద్రత దృష్ట్యా తాత్కాలికంగా నిలిపివేయవచ్చు.

◆ మధ్యవర్తిత్వాలు విఫలం అవటం అటుంచితే, అంతర్జాతీయ చట్టాల ప్రకారం అసలు ఇరాన్, అమెరికాలకు ప్రపంచ వాణిజ్యాన్ని అడ్డుకొనే హక్కు ఉందా అని ప్రపంచ దేశాలు ప్రశ్నించాల్సింది పోయి, మౌనంగా ఉండటం ఆశ్చర్యానికి గురి చేస్తోంది!

భౌగోళిక రాజకీయ వ్యూహాలు

12 నాటికల్ మైళ్లకు ఆవల ఉండే జలమార్గాలను ట్రాన్సిట్ ప్యాసేజ్‌గా పరిగణిస్తారు. యు.ఎన్.సి.ఎల్.ఓ.ఎస్. ఆర్టికల్ 44 ప్రకారం తీరదేశాలు ట్రాన్సిట్ ప్యాసేజ్ గుండా నౌకల రవాణాను అడ్డుకోవడం నిషేధం. ఇరాన్–ఒమన్ తీరాలను విభజించే హోర్ముజ్ జలసంధి వెడల్పు కనిష్ఠంగా 21 నాటికల్ మైళ్లు. ఒమన్, ఇరాన్ సార్వభౌమ సముద్ర జలాలు (టెరిటోరియల్ వాటర్స్) చెరొక 12 నాటికల్ మైళ్లకు విస్తరిస్తే మొత్తం 24 నాటికల్ మైళ్లు. కానీ జలసంధి 21 నాటికల్ మైళ్లు మాత్రమే. అంటే నౌకలు ఇరాన్ సార్వభౌమ సముద్ర జలాల గుండా ప్రయాణించాల్సి ఉంటుంది. అందుకే ఇరాన్ హోర్ముజ్‌ను ఇన్నోసెంట్ పాసేజ్‌గా పరిగణిస్తూ, తన భద్రత దృష్ట్యా మూసివేస్తానని వాదిస్తున్నది. ఇక అమెరికా హోర్ముజ్ జలసంధి గుండా ఇరానియన్ రేవు పట్టణాలకు నౌకల రవాణాను అడ్డుకోవడం యు.ఎన్.సి.ఎల్.ఓ.ఎస్ నిబంధనలను, యుఎన్ ఛార్టర్, హై సీస్ ఫ్రీడమ్ యాక్ట్ నిబంధనలను అతిక్రమించడమే.

1908లో ఇరాన్‌లో చమురు నిల్వలు కనుగొన్నప్పటి నుంచి మధ్యప్రాచ్యం... యూకే, ఫ్రాన్స్, జర్మనీ, రష్యా; అనంతరం అమెరికాల జియోపొలిటికల్ వ్యూహంలో పావుగా మారింది. యూకే, ఫ్రాన్స్, డచ్, జర్మన్, యూఎస్‌ఏల చమురు కంపెనీలు, రాత్స్‌చైల్డ్ వంటి యూదుల ప్రైవేట్ బ్యాంకులు చక్రం తిప్పాయి. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత ఒట్టమాన్ సామ్రాజ్యాన్ని ఫ్రాన్స్, బ్రిటన్, రష్యా పంచుకున్నాయి. టర్కీ, ఇరాన్, ఇరాక్, సిరియా, లెబనాన్‌ల సరిహద్దులను తమ ఇష్టానుసారం చమురు నిల్వల ప్రయోజనాల ఆధారితంగా నిర్ధారించాయి. వలస పాలకులు, చమురు కంపెనీల వారు సరిహద్దులను గీయటం, మధ్యప్రాచ్యంలో సున్నీ–షియా–కుర్ద్ –యూదుల మధ్య వైషమ్యాలు తీవ్రరూపం దాల్చటం... ప్రస్తుత రావణకాష్టానికి కారణం. షియాల ప్రాబల్యమున్న ఇరాన్–ఇరాక్‌ల నుంచి రక్షణ కోసం అరబ్ దేశాలు అమెరికా పంచన చేరాయి. అమెరికా ఈ దేశాలలో సైనిక స్థావరాలను ఏర్పాటు చేసి, రక్షణ కవచాన్ని ఏర్పాటు చేసింది. పెట్రో డాలర్ బూమ్‌తో అరబ్ దేశాలు బలమైన ఆర్థిక శక్తులుగా తయారయ్యాయి. కానీ పొరుగున పాలస్తీనా (గాజా), సిరియా, లెబనాన్, ఇరాన్, ఇరాక్‌లలో అనిశ్చితి కొనసాగుతున్నది. ఈ ప్రాంతీయ అనిశ్చిత స్థితి తమ ఆర్థిక, రాజకీయ స్థిరత్వానికి ముప్పు అని గుర్తించి అరబ్ దేశాలు క్రమంగా ఇజ్రాయిల్‌తో మైత్రికి ముందుడుగు వేశాయి. ఇజ్రాయిల్‌తో సంబంధాలను మెరుగుపరచుకున్నాయి.

ఇరాన్ మంత్రి రష్యా పర్యటన!

2020 కల్లా చైనా, రష్యా, భారత్‌లు అమెరికాకు ప్రత్యామ్నాయ శక్తులుగా ఆవిర్భవించాయి. 2023లో చైనా మధ్యవర్తిత్వంలో సౌదీ అరేబియా ఇరాన్‌తో సంబంధాల పునరుద్ధరణకు ప్రయత్నాలు చేసింది. భారత్ ప్రతిపాదించిన ఐమెక్ (ఇండియా మిడిల్ ఈస్ట్ యూరప్ ఎకనామిక్ కారిడార్)లో యూఏఈ, సౌదీ చేరాయి. అమెరికా–ఐరోపాల ఆధిపత్యానికి వ్యతిరేకంగా ఏర్పాటయిన బ్రిక్స్ (బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, సౌతాఫ్రికా) కూటమిలో సౌదీ, యూఏఈలు 2024లో సభ్యులుగా చేరడం అరబ్ దేశాల నూతన వ్యూహాన్ని బలపరుస్తున్నది. డాలర్‌కు ప్రత్యామ్నాయంగా యూఏఈ, సౌదీలు 'పెట్రో యువాన్'ను బలపరచటానికి తోడ్పడుతున్నాయి. భారత్–యూఏఈలు డాలర్‌లో కాకుండా స్థానిక కరెన్సీలలో వాణిజ్యానికి ఒప్పందం చేసుకున్నాయి. యూఎస్‌ఏ నాయకత్వంలోని పశ్చిమ దేశాల స్విఫ్ట్ వ్యవస్థకు ప్రత్యామ్నాయంగా యూఏఈ, సౌదీ, చైనా, హాంకాంగ్‌లు ఎం–బ్రిడ్జ్ ప్రాజెక్టును పరీక్షిస్తున్నాయి. డాలర్లకు బదులుగా ఖతర్, సౌదీలు బంగారంలో పెట్టుబడులను అధికం చేస్తున్నాయి. మరోవైపు అరబ్ దేశాలు గత దశాబ్దకాలంగా చైనా, భారత్, రష్యాలతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంపొందించుకుంటున్నాయి. భారత్ అనుసరిస్తున్న మల్టీ అలైన్‌మెంట్ విధానం అరబ్ దేశాలకు కూడా అనుసరణీయంగా కన్పిస్తున్నది. ఈ నేపథ్యంలో, ఇరాన్–అమెరికాల మధ్య శాంతి చర్చల సమన్వయ ప్రయత్నాలలో భాగంగా ఇరాన్ విదేశాంగ మంత్రి జరిపిన రష్యా పర్యటన క్రమంగా ప్రాధాన్యత సంతరించుకుంటోంది. ఇరాన్ యుద్ధంలో రష్యా ప్రత్యక్ష పాత్రకు బహుశా ఇది నాంది కావచ్చు.

వ్యాసకర్త అడిషనల్ రిజిస్ట్రార్ (రిటైర్డ్); సివిల్స్, గ్రూప్–1 పోటీ పరీక్షల నిపుణులు

సిద్ధార్థుడి నుంచి బుద్ధుడి దాకా

సందర్భం

ప్రొ॥ దేవరాజు మహారాజు

మనిషిలోని క్రోధం, లోభం, మదం, మాత్సర్యం, భయం వంటి దుర్గుణాలను ప్రోత్సహిస్తున్న కొద్దీ అవి పేట్రేగి పోతుంటాయి. వాటిని అదుపు చేయడానికి ధ్యానం ఒక మార్గం. ధ్యానమంటే మనలోకి మనం ప్రయాణించడం. మన గురించి మనం ఆలోచించుకోవడం. మంచి మనిషిగా బతుకుతూ మనుషులందరినీ సమానత్వ భావనతో ప్రేమించడం.

పాప ప్రక్షాళన ఎలా సాధ్యం?

ఒక పండితుడు తెల్లవారు జామున చలికాలంలో నదిలో మళ్ళీ మళ్ళీ మునుగుతున్నాడు. వణికిపోతూ కూడా మునిగి లేస్తున్నాడు.

బుద్ధుడు: అంతగా వణికి పోతున్నారు. అలా నీళ్ళలో మునుగుతూ ఉంటే జబ్బు పడతారుకదా?

పండితుడు: నేను తెలియక చాలా పాపాలు చేశాను. ఈ పవిత్ర గంగలో 108 సార్లు మునిగితే, పాపాలు ప్రక్షాళనమవుతాయి. చేసిన పాపాలకు పరిహారం చేసుకుంటున్నాను.

బుద్ధుడు: పాప ప్రక్షాళన తర్వాత, ముందు జబ్బు పడి మంచాన పడతారు. అయినా, మీ కాలి కింద కప్ప ఉంది. చూసుకున్నారా? దాన్ని చంపుతూ పాపాలు ఎలా కడుక్కుంటారూ?

పండితుడు: అయ్యో చూసుకోలేదు మహాత్మా! – అంటూ, కాలు తీసి పక్కకు జరిగాడు.

బుద్ధుడు: పాప ప్రక్షాళన మీరు చెప్పినట్టే జరిగితే, గంగలో ఉండే చేపలు, తాబేళ్ళూ వంటి నీటి జంతువులకు ఎప్పుడో మోక్షం దొరికేది కదా? మీ వివేకాన్ని తట్టి లేపండి! మీరు ఏమి తప్పులు చేశారో తెలుసుకుని, వాటిని సరిదిద్దుకోండి! అంతే!! సమస్య ఎక్కడ ఉందో పరిష్కారం అక్కడే వెతకాలి! నీటిలో మీరు ఎన్నిసార్లు మునిగి లేచినా, మీరు చేసిన తప్పులు ఒప్పులు కావు. తప్పు జరిగిన చోటే సరి చేసుకునే మార్గముంటుంది. దాన్ని అన్వేషించండి.



పండితుడు: మహాత్మా! నిజమే మీరు చెప్పిన విధంగా చేస్తాను. నా కళ్ళు తెరిపించారు. మీకు నమస్సులు.

బుద్ధుడు: అన్ని అనర్థాలకు అజ్ఞానమే కారణం. పూజల వల్ల, వ్రతాల వల్ల, ఉపవాసాల వల్ల, బలుల వల్ల అజ్ఞానం దూరం కాదు. మనిషి, తనలోని వివేచనను తట్టి లేపాలి. అప్పొ దీపోభావ! మనిషి తనకుతాను దీపంగా వెలిగితే, అజ్ఞానాంధకారం దరిదాపుల్లోకి రాదు.

దైవ ప్రార్థన దేనికీ?

వేద వేదాంగాలు మధించిన ఒక రుషి పుంగవుడు బుద్ధుణ్ణి సూటిగా ఒక ప్రశ్న అడిగాడు. 'పూజలు, నోములు, ప్రార్థనలకు ఫలితం ఏమీ ఉండదని చెపుతున్నారట. ఇది అన్యాయం కదా బుద్ధా!'

బుద్ధుడు పక్కన ఉన్న నది వైపు తిరిగి ఇలా అన్నాడు– 'మనం నదికి ఇటువైపు ఒడ్డున ఉన్నాం. అటువైపు ఒడ్డుకు చేరాలంటే ఏం చేయాలో చెప్పండి' అన్నాడు.

రుషి: నదిలో నీళ్ళు తక్కువగా ఉంటే, నడిచిపోవచ్చు. లోతుగా ఉంటే ఈదుతూ వెళ్ళొచ్చు. లేదా పడవతో నది దాటొచ్చు.

బుద్ధుడు: సరే మీరు అన్నట్టు ఒకతను ఉన్నాడనుకోండి. అతను అంత దూరం నడవలేడు. ఈత రాదు. సమయానికి పడవ కూడా లేదు. అప్పుడు, దైవ ప్రార్థన మొదలు పెట్టి, ఆ అవతల ఒడ్డే తన దగ్గరికి రావాలని మనస్ఫూర్తిగా వేడుకున్నాడనుకోండి. ఫలితం ఉంటుందా చెప్పండి?

రుషి: ఫలితం ఎలా ఉంటుంది? వాడంతటి మూర్ఖుడు మరొకడు ఉండడని అర్థం! ఎలాగో ప్రయత్నించి నది దాటడానికి ఉపాయం ఆలోచించాలి తప్ప, అలాంటి సమయంలో దైవప్రార్థన ఎందుకు పనికొస్తుంది?

బుద్ధుడు: అయితే, ఇందాక మీరు అడిగిన ప్రశ్నను మరొకసారి గుర్తు చేసుకోండి.

రుషి: అవును బుద్ధా! నిజమే – మీరు చెప్పిన విషయం ఆలోచిస్తే నాకు సమాధానం దొరుకుతూ ఉంది. ప్రార్థనలతో, విశ్వాసాలతో పని జరగదు. పని జరగడానికి ఏది చేయాలో అది చేయకుండా ఊరికే చేసే దైవ ప్రార్థనలతో ఏ పనీ జరగదు. నన్ను వాస్తవంలోకి తీసుకొచ్చినందుకు ఇవే నా నమస్సులు!

వ్యాసకర్త సాహితీవేత్త, జీవశాస్త్రవేత్త

కార్మికులు ఒక్కటవ్వాలి!

ఇన్ బాక్స్

ఎనిమిది గంటల పని దినం అమలు చేయాలనీ, పనికి తగిన ప్రతిఫలం ఇవ్వాలనీ, పని స్థలాల్లో మెరుగైన పరిస్థితులు కావాలనీ, పెట్టుబడిదారుల శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన రోజు మే డే. 1886లో మే 1న చికాగో లోని హే మార్కెట్ వద్ద జరిగిన ఆందోళనపై పోలీసులు విరుచుకుపడడంతో 8 మంది కార్మిక నాయకులు మరణించారు. ఆ రోజుకు గుర్తుగా ప్రతి ఏడాదీ మే మొదటి తేదీన ప్రపంచం అంతా కార్మికులు మే డే జరుపుకుంటున్నారు. ఆ పోరాట ఫలితమే ప్రపంచవ్యాప్తంగానే నేడు 8 గంటల పని దినం అమలు అవుతున్నది. ఆ పోరాట స్ఫూర్తిని తీసుకుని నేడు కార్మిక వర్గంపై ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న పని భారానికీ, పని గంటల పెంపుకీ, శ్రమ దోపిడీకీ వ్యతిరేకంగా ఉద్యమించాలి.

మనదేశంలో కూడా సాఫ్ట్‌వేర్ రంగంలో, పరిశ్రమల్లో, షాపింగ్ మాల్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు, ఇతర అన్ని రంగాల్లో పనిచేస్తున్న శ్రమజీవులచే 10 గంటలు పని చేయించుకోవచ్చు అనే చట్ట సవరణను కేంద్ర ప్రభుత్వం చేపట్టింది. వేతనాల్లో తగ్గింపు, ఉద్యోగ భద్రత లేకపోవడం, సామాజిక భద్రత లేని స్థితిలో కార్మికులు ఉన్నారు. ఇటీవల మానేసర్, నోయిడా, పానిపట్, రాజస్థాన్, గుజరాత్ తదితర ప్రాంతాల్లో జరిగిన కార్మిక పోరాటాలు ఈ పరిస్థితులకు వ్యతిరేకంగా జరిగినవే.

ఇక అంతర్జాతీయంగా చూస్తే... ఇజ్రాయిల్–అమెరికా, ఇరాన్‌ల మధ్య యుద్ధం పశ్చిమ ఆసియాలోని ప్రజల, కార్మికుల బతుకులను బుగ్గిపాలు చేసింది. అనేక పరిశ్రమల మూసివేతకు తెరలేపింది. కాబట్టి 'యుద్ధం వద్దు! ప్రపంచ శాంతి కావాలి' అని కార్మిక వర్గం నినదించాలి. మన కేంద్ర ప్రభుత్వం యుద్ధాన్ని సాకుగా చూపించి గ్యాస్, పెట్రోల్, నిత్యావసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి కార్మిక వర్గంపై పెనుభారాన్ని మోపుతున్నది.

భారతదేశం కూడా అమెరికా సామ్రాజ్యవాద కుయుక్తులకు లొంగుతూ ఈ దేశ కార్మిక వర్గాన్ని మరింత దోపిడీకి గురి చేసే వాణిజ్య ఒప్పందాలను చేసుకున్నది. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకువచ్చింది. కార్మికులపై మరింత పని భారాన్ని పెంచుతూ, ప్రశ్నించే హక్కును, నిరసనలు తెలిపే హక్కును కాలరాస్తున్న సందర్భంలో భారతదేశ కార్మిక వర్గం ఐక్యమై 4 లేబర్ కోడ్స్‌ను రద్దు చేసే వరకు పోరాడదామని ప్రతిజ్ఞ పూనుదాం.

– ఎస్.ఎల్. పద్మ; ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి

ప్రజా రవాణా వ్యవస్థలో టాప్-10

డేటా పాయింట్

యాభై కంటే ఎక్కువ దేశాలలోని నగరాలలో, ప్రజా రవాణా సర్వీసును వినియోగించే వారిలో అత్యధిక శాతం మంది తమ రవాణా నెట్‌వర్క్ బాగుందని, లేదా అద్భుతంగా ఉందని చెప్పారు. గ్లోబల్ మీడియా సంస్థ 'టైమ్ అవుట్' ఆయా దేశాల నగరాలలో 8,500 మందిపై జరిపిన ఈ సర్వేలో హాంగ్‌కాంగ్ మొదటి స్థానంలో ఉండగా, ముంబై 9వ స్థానంలో నిలిచింది.



కర్మఫలము

జ్యోతిర్మయం

బౌద్ధం కూడా గత జన్మలనూ, కర్మసిద్ధాంతాన్నీ అంగీకరిస్తుంది. ఒకసారి కోసల రాజు ప్రసేనజిత్తు గౌతమ బుద్ధుడిని కలిసి 'విద్యా చరణ సంపన్నా! ఇక్కడ శ్రావస్తిలో ఒక కోటీశ్వరుడు మరణించాడు. అతనికి సంతానం ఎవరూ లేని కారణంగా అతని ఆస్తినంతా రాజప్రాసాదానికి చేర్చి వస్తున్నాను. కోట్ల విలువ చేసే బంగారం, వెండి అతనికి ఉండేది, అయినా అతడు పిసినారియై ఎవరికీ పిడికెడు అన్నం పెట్టేవాడు కాదు. తానే చిరిగిన గుడ్డలు ధరించి, పులిసిన గంజి తాగేవాడు. అంత సంపద అతనికి ఉండటమేమిటి? దాన్ని ఆయన ఉపయోగించ లేక పోవటమేమిటి? దయచేసి తెలియచేయండి' అని కోరాడు ముకుళిత హస్తాలతో!

అప్పుడు గౌతమ బుద్ధుడు కొన్ని నిమిషాలు కళ్ళు మూసుకొన్న తరువాత కళ్లు తెరచి చెప్పాడు– 'ఓ రాజా! అతడు ముందరి జన్మలో 'తగరసిఖీ' అనే ప్రత్యేక బుద్ధునికి భిక్ష ఇచ్చాడు. తర్వాత చింతిస్తూ, 'ఎందుకు ఇచ్చాను? నా సేవకులకు ఇచ్చి ఉంటే బాగుండేది, నా పని మనుషులకు ఇచ్చినా బాగుండేది' అని అనుకొన్నాడు. అంతేకాక ఆస్తి కోసం తన సోదరుని ఏకైక పుత్రుడిని చంపాడు. ఈతడు తగరసిఖీ ప్రత్యేక బుద్ధునికి భిక్ష ఇచ్చిన కారణంగా ఏడు సార్లు దివ్యానంద స్థితుల్లో జన్మించాడు. ఆ చేసిన మంచి పని కారణంగా ఈ శ్రావస్తిలోనే ఏడు సార్లు కోటీశ్వరుడుగా జన్మించాడు. అయితే అతడు దానంచేసి ఆ తర్వాత దాన్ని గూర్చి చింతించిన ఫలితంగా ఎంతో ధనమున్నా మంచి దుస్తులు ధరించటంలోగాని, మంచి ఆహారం తినటంలోగాని ఆసక్తి ఉండేది కాదు. ఇక ఆస్తికోసం తన సోదరుని ఏకైక కుమారుని చంపటంవల్ల ఆరు జన్మల్లో పిల్లలు కల్గలేదు, ఈ ఏడో జన్మలో కూడా సంతానం లేదు. అతడు ఎంతో బాధపడాల్సి వచ్చింది. అతని ఆస్తి అంతా రాజు గారి (ఖజానా) బొక్కసానికి చేరింది' అని వివరించాడు.

(పుటలు 241–242– బుద్ధ దర్శనం– అన్నపరెడ్డి వెంకటేశ్వరరెడ్డి). అందుకే సత్కర్మలు, సత్సాంగత్యం ఎంతో విలువైనవనీ, జనసేవే జనార్దన సేవ అనీ, నరసేవే నారాయణుని సేవ అనీ, సనాతన ధర్మం చెబుతుంది. దీనినే 'విరాట్పూజ' అంటాడు స్వామి వివేకానందుడు.

– రాచమడుగు శ్రీనివాసులు

‘ముఖ్య’నేత సన్నిహితుల లేఅవుట్‌లకు రైట్ రైట్..

‘పూలింగ్’... పక్కా ప్లానింగ్!

రాజధాని రెండో విడత భూసమీకరణలో మాయాజాలం

రాజధాని నిర్మాణానికి అదనంగా భూసమీకరణ కోసం ల్యాండ్ పూలింగ్ స్కీం(భూసమీకరణ పథకం) – 2025 విధి విధానాలను 2025 జూలై 1న ప్రభుత్వం జారీ (జీవో ఎంఎస్ నెంబరు 118) చేసింది.

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT
Municipal Administration & Urban Development Department – The Andhra Pradesh Capital Region Land Pooling Scheme (Formulation and Implementation) Rules, 2025 – Notification – Issued.
MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (CRDA) DEPARTMENT
G.O.Ms.No.118 Dated:01.07.2025

పల్నాడు జిల్లాలో అమరావతి మండలం వైకుంఠపురం, పెదమద్దూరు, ఎండ్రాయి, కర్లపూడి.. గుంటూరు జిల్లాలో తుళ్లూరు మండలం వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాల్లో 20,494 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ స్కీం–2025 విధి విధానాల ప్రకారం సమీకరించేందుకు సీఆర్‌డీఏ కమిషనర్‌కు అనుమతి ఇస్తూ 2025 డిసెంబరు 2న ఉత్తర్వులు(జీవో ఎంఎస్ నెంబరు 252) జారీ చేసింది.

GOVERNMENT OF ANDHRA PRADESH
ABSTRACT
Municipal Administration & Urban Development Department – The Andhra Pradesh Capital Region Land Pooling Scheme (Formulation and Implementation) Rules, 2025 – Authorization to the Commissioner, Andhra Pradesh Capital Region Development Authority, to initiate Land Pooling Scheme in Seven (7) Villages, covering an extent of 16,665.57 Acres of land, within the Capital Region, under sub-section (2) of Section 55 of the APCRDA Act – Orders – Issued.
MUNICIPAL ADMINISTRATION & URBAN DEVELOPMENT (CRDA) DEPARTMENT
G.O.Ms.No. 252 Dated: 02-12-2025
Read the following:-

గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం పెదపరిమిలో భూసమీకరణ యూనిట్–1 కింద 3,072.23 ఎకరాలు.. భూసమీకరణ యూనిట్–2 కింద 3,056.72 ఎకరాలను సమీకరించేందుకు ఏప్రిల్ 13న సీఆర్‌డీఏ నోటిఫికేషన్ విడుదల చేసింది. కానీ..పెదపరిమి భూసమీకరణ నోటిఫికేషన్ జారీకి సరిగ్గా వారం ముందు అంటే ఏప్రిల్ 6న అదే గ్రామంలో సర్వే నెంబరు 447/1బీ(పీ), 447/1సీ(పీ), 447/2లో 9.798 ఎకరాలలో పుట్టి రామచంద్రరావు వేసిన లేఅవుట్‌కు.. సర్వే నెంబరు 82/బీ(పీ)లో 3.8301లో మల్లవరపు లక్ష్మి, మల్లవరపు సాల్మన్ రాజు నుంచి జీపీఏ తీసుకున్న సన్ సిరి ప్రాజెక్ట్స్ గ్రీన్ డిలైట్ కేపిటల్ మేనేజింగ్ పార్టనర్లు భాష్యం రాజేష్, కొడాలి నాగేశ్వరరావు వేసిన లేఅవుట్‌కు సీఆర్‌డీఏ కమిషనర్ అనుమతి ఇచ్చేశారు.

Andhra Pradesh Capital Region Development Authority
Proceedings Of The Commissioner
Present: Sri V. VIJAY RAMA RAJU I.A.S (COMMISSIONER)
File no. : 1108/0183/LP/THLR/2025 Date : 06 April, 2026
Approved – Additional information called for on : 06 April, 2026
Sub: Layout – Andhra Pradesh Capital Region Development Authority Gram Panchayat PEDAPARIMI VILLAGE in S.NO. 447/1B(P), 447/1C(P) and 447/2 of PEDAPARIMI locality/Village, Mandal THULLUR district, Guntur to an extent of 9.7980 Acres. Belongs to Sri / Smt Putti Ramachandra Rao Approval of Tentative Layout Plan – Orders – Issued – Reg.
Ref: 1) Your Layout Application Dated: 10 June, 2025
2) AP Land Development (Layout and Sub-division) Rules, 2017, and its amendments from time to time.

Andhra Pradesh Capital Region Development Authority
Proceedings Of The Commissioner
Present: Sri A. BHARGAV TEJA (ADDITIONAL COMMISSIONER)
File no. : 1108/0032/LP/THLR/2024 Date : 06 April, 2026
Approved – Additional information called for on : 06 April, 2026
Sub: Layout – Andhra Pradesh Capital Region Development Authority Gram Panchayat PEDAPARIMI VILLAGE in S.NO. 82/B[P] of PEDAPARIMI locality/village, Mandal THULLUR district, Guntur to an extent of 3.8301 Acres. Belongs to Sri / Smt Mallavarapu Lakshmi and Mallavarapu Solmon Raju & their D.A-Cum-G.P.A Holders, Sun Siri Projects Green Delight Capital, Represented by its Managing Partners, Bhashyam Rajesh and Kodali Nageswara Rao Approval of Tentative Layout Plan – Orders – Issued – Reg.
Ref: 1) Your Layout Application Dated: 28 March, 2024

సాక్షి, అమరావతి: రాజధాని రెండో విడత భూసమీకరణలో చంద్రబాబు సర్కార్ మాయాజాలానికి ఇదో తార్కాణం! 2015లో రాజధాని ప్రాంతంలో ఇన్‌సైడర్ ట్రేడింగ్‌కు పాల్పడి కారుచౌకగా రైతుల నుంచి భారీ ఎత్తున భూములను కాజేసిన పచ్చ ముఠా.. ఇప్పుడు రెండో విడత భూసమీకరణలోనూ అక్రమాలకు పాల్పడుతోందని రైతులు మండిపడుతున్నారు.

సమీకరణ కింద ఇస్తే ప్రయోజనం స్వల్పమే..

ఉమ్మడి గుంటూరు జిల్లాలో తుళ్లూరు, మంగళగిరి, తాడేపల్లి మండలాల్లో 29 గ్రామాల్లో 53,749.49 ఎకరాలను రాజధానిగా 2015లో చంద్రబాబు ప్రభుత్వం ప్రకటించింది. ఇందులో 37,941.58 ఎకరాలను రైతుల నుంచి సమీకరిస్తామని పేర్కొంది. అయితే 29 గ్రామాలకే పరిమితమైతే రాజధాని చిన్న మున్సిపాలిటీగా మిగిలిపోతుందంటూ మలి విడతలో మరో 44 వేల ఎకరాలను సమీకరిస్తామని చంద్రబాబు 2024లో లీకులు ఇచ్చారు. రైతుల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తం కావడంతో విడతల వారీగా సమీకరించాలని నిర్ణయించారు. అందులో భాగంగానే ఏడు గ్రామాల్లో 20,494 ఎకరాల సమీకరణకు 2025 డిసెంబరు 2న ఉత్తర్వులు జారీ అయ్యాయి. భూసమీకరణ కింద ఎకరం భూమి ఇస్తే.. మెట్ట భూమికైతే అభివృద్ధి చేసిన వెయ్యి గజాల నివాస స్థలం, 200 గజాల వాణిజ్య ప్లాటు.. అదే జరీబు భూమి అయితే వెయ్యి గజాల నివాస, 450 గజాల వాణిజ్య ప్లాటు సీఆర్‌డీఏ ఇస్తుంది.

10. Lands falling under layouts approved by erstwhile VGTM-UDA/CRDA or by the DTCP, and the layouts which have been subsequently regularized by appropriate authority shall be excluded from Land Pooling Scheme.

ల్యాండ్ పూలింగ్ స్కీం–2025 పదో నిబంధన ప్రకారం వీజీటీఎం, ఉడా, సీఆర్‌డీఏ, డీటీసీపీ నుంచి అనుమతి పొందిన లేఅవుట్‌లను భూసమీకరణ నుంచి మినహాయించారు. అంటే.. పుట్టి రామచంద్రరావు, భాష్యం రాజేష్, కొడాలి నాగేశ్వరరావులు వేసిన లేఅవుట్‌లకు సంబంధించిన 13.8301 ఎకరాలకు భూసమీకరణ నుంచి మినహాయింపు లభిస్తుంది. తద్వారా వారికి భారీ ఎత్తున ప్రయోజనం చేకూరుతుంది. ల్యాండ్ పూలింగ్ స్కీంను అమలు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశాక.. లేఅవుట్‌లకు అనుమతి ఇవ్వడం నిబంధనలకు విరుద్ధం. భూసమీకరణ నోటిఫికేషన్ జారీ చేయడానికి సరిగ్గా వారం ముందు లేఅవుట్‌లకు అనుమతి ఇవ్వడంపై రాజధాని రైతులు విస్తుపోతున్నారు. ముఖ్యనేతకు సన్నిహితుడైన కార్పొరేట్ ఎమ్మెల్యే సన్నిహితులకు ఒక న్యాయం.. తమకో న్యాయమా..! అంటూ రాజధాని రైతులు మండిపడుతున్నారు.

భూసమీకరణతో ప్రయోజనం స్వల్పమే.. అదే మినహాయింపు లభిస్తే భారీగా లబ్ధి పొందవచ్చు. దీంతో భూసమీకరణ పథకం నిబంధనలను అడ్డు పెట్టుకుని భారీ ఎత్తున ప్రయోజనం పొందేందుకు ముఖ్యనేతకు అత్యంత సన్నిహితులైన ప్రజాప్రతినిధులు, నేతలు లేఅవుట్‌లను తెరపైకి తెస్తున్నారు. మలి విడత భూసమీకరణ కోసం ల్యాండ్ పూలింగ్ స్కీం 2025 విధి విధానాలను 2025 జూలై 1న పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి జారీ చేశారు. ఆ విధి విధానాల ప్రకారం గుంటూరు, పల్నాడు జిల్లాల్లో ఏడు గ్రామాల పరిధిలో 20,494 ఎకరాలను సమీకరించడానికి సీఆర్‌డీఏ కమిషనర్‌కు అనుమతి ఇస్తూ 2025 డిసెంబరు 2న ఉత్తర్వులు జారీ చేశారు.

పూలింగ్ నుంచి మినహాయిస్తే భారీగా లబ్ధి..

అంటే.. అప్పటి ఆ గ్రామాల పరిధిలో లేఅవుట్‌లకు అనుమతి ఇవ్వకూడదని రెవెన్యూ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. కానీ.. ల్యాండ్ పూలింగ్ స్కీం–2025లోని పదో నిబంధనను అడ్డుపెట్టుకుని లేఅవుట్‌లకు మినహాయింపు పొందడం ద్వారా భారీ ఎత్తున ప్రయోజనం పొందేలా ముఖ్యనేత సన్నిహితులు పావులు కదుపుతున్నారు. ఈ క్రమంలో తుళ్లూరు మండలం పెదపరిమిలో 9.798 ఎకరాల్లో లేఅవుట్ వేయడానికి అనుమతి కోసం సమర్పించిన దరఖాస్తుపై ఆ గ్రామంలో భూసమీకరణ నోటిఫికేషన్ జారీ చేయడానికి వారం ముందు సీఆర్‌డీఏ కమిషనర్ ఆమోదించారు. లేఅవుట్‌కు ల్యాండ్ పూలింగ్ నుంచి మినహాయింపు ఇవ్వడం వల్ల.. ఆ లేఅవుట్‌లో ప్లాట్ల విస్తీర్ణం 21,623.12 చదరపు మీటర్లు(25,861.04 చదరపు గజాలు) పుట్టి రామచంద్రరావుకు వస్తుంది. ఒకవేళ అదే భూమిని ల్యాండ్ పూలింగ్ కింద ఇచ్చి ఉంటే.. ఆయనకు 9,798 గజాల ఇంటి స్థలం, 1,959.6 గజాల వాణిజ్య స్థలం, పదేళ్లపాటు కౌలు వస్తుంది. ఇక మల్లవరపు లక్ష్మి, మల్లవరపు సాల్మన్ రాజు నుంచి జీపీఏ పొందిన భాష్యం రాజేష్, కొడాలి నాగేశ్వరరావు పెదపరిమిలో 3.8301 ఎకరాల్లో లేఅవుట్ అనుమతి కోసం అందచేసిన దరఖాస్తుపై ఏప్రిల్ 6న సీఆర్‌డీఏ కమిషనర్ ఆమోదముద్ర వేశారు. దీనివల్ల వారికి 9,408.91 చదరపు మీటర్లు (11,252.97 చదరపు గజాలు) విస్తీర్ణం కలిగిన ప్లాట్లు అందుబాటులోకి వస్తాయి. అదే వారు భూసమీకరణ కింద సీఆర్‌డీఏకు అప్పగిస్తే.. 3,830.1 చదరపు గజాల ఇంటి స్థలం, 766 గజాల వాణిజ్య స్థలం, పదేళ్లపాటు కౌలు వచ్చేది.

వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి వసంతోత్సవాలు ప్రారంభం

నేడు స్వర్ణరథోత్సవం



చంద్రగిరి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి వార్షిక వసంతోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చన నిర్వహించారు. మధ్యాహ్నం 2 గంటలకు అమ్మవారి ఉత్సవర్లను ఆలయం నుంచి శుక్రవారపుతోటకు ఊరేగింపుగా తీసుకెళ్లారు. అనంతరం స్నపన తిరుమంజనం నిర్వహించారు. రాత్రి 7.30 నుంచ 8.30 గంటల వరకు అమ్మవారిని ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగించారు. వసంతోత్సవాల సందర్భంగా టీటీడీ ఉద్యానవన విభాగం ఆధ్వర్యంలో శుక్రవారపుతోటను పచ్చని చెట్లు, పుష్పాలు, జంతువుల ఆకృతులతో శేషాచలం అడవిని తలపించేలా తీర్చిదిద్దారు. అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సంగీత కార్యక్రమాలు జరిగాయి. శుక్రవారం ఉదయం 9.30 గంటలకు అమ్మవారి స్వర్ణ రథోత్సవం నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు పనబాక లక్ష్మి, ఆలయ డెప్యూటీ ఈవో హరీంద్రనాథ్, ఏఈవో దేవరాజులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

తిరుమలలో సినీ హీరో బెల్లంకొండ వివాహం

తిరుమల: సినీ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ బుధవారం రాత్రి తిరుమలలోని ఓ కల్యాణ మండపంలో కావ్య రెడ్డిని వివాహం చేసుకున్నారు. కుటుంబ సభ్యులు, ఆత్మీయుల సమక్షంలో ఈ వివాహం ఘనంగా జరిగింది. అనంతరం తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి గురువారం శ్రీవారిని దర్శించుకున్నారు.

సంక్షోభాన్ని డైవర్ట్ చేసేందుకే అక్రమ కేసులు

వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ అధ్యక్షుడు మలసాని

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో నెలకొన్న డీజిల్, పెట్రోల్ సంక్షోభం నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు చంద్రబాబు సర్కారు అక్రమ కేసులకు తెరలేపిందని వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మలసాని మనోహర్‌రెడ్డి మండిపడ్డారు. ఇందులో భాగంగానే సీనియర్ జర్నలిస్టు పూడి శ్రీహరిని అక్రమంగా అరెస్టు చేశారని ధ్వజమెత్తారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. పూడి శ్రీహరిపై ఒకే కంటెంట్‌తో వేర్వేరు ప్రాంతాల్లో కేసులు నమోదు చేశారని ఆక్షేపించారు. ఒకే రోజు, ఒకే విధంగా ఫిర్యాదులు ఇవ్వడం కుట్రపూరిత చర్య కాదా? అని నిలదీశారు. సోషల్ మీడియా కార్యకర్త కరీముల్లా తన మెకానిక్ షాప్ ముందు టీడీపీ బ్యానర్ కట్టొద్దన్నందుకు అతనిపై దాడిచేసి షాపును టీడీపీ గూండాలు ధ్వంసం చేశారన్నారు. ఫిర్యాదు చేసేందుకు కరీముల్లా పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా.. అక్కడా టీడీపీ కార్యకర్తలు విధ్వంసం సృష్టించారని చెప్పారు. చివరకు బాధితుడైన కరీముల్లాపైనే కేసు నమోదు చేయడం దుర్మార్గమన్నారు.

మునగపాక ఎంపీపీ స్థానం వైఎస్సార్‌సీపీదే

మునగపాక: అనకాపల్లి జిల్లా మునగపాక ఎంపీపీ, వైస్ ఎంపీపీలుగా వైఎస్సార్‌సీపీకి చెందిన అభ్యర్థులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉమ్మలాడ ఎంపీటీసీ సభ్యురాలు మొల్లేటి కృష్ణవేణి ఎంపీపీగా, పల్లపు ఆనందపురం ఎంపీటీసీ సభ్యురాలు కర్రి సంజీవిని, నాగులాపల్లి – 2 ఎంపీటీసీ సభ్యుడు మళ్ల కాశీ సురేష్ వైస్ ఎంపీపీలుగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మంజులావాణి తెలిపారు. గతంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మునగపాక మండలంలోని మొత్తం 16 ఎంపీటీసీ స్థానాలనూ వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వైఎస్సార్‌సీపీ నుంచి ముగ్గురు సభ్యులు జనసేనలో చేరారు. వైస్ ఎంపీపీలుగా ఉన్న బోజా లక్ష్మి, చిందాడ దేవీతోపాటు నాగవరం ఎంపీటీసీ సభ్యుడు పాలిపిని శ్రీనివాసరావు జనసేనలో చేరారు. ఈ క్రమంలో వారిపై ఇటీవల వైఎస్సార్‌సీపీ ఎంపీటీసీ సభ్యులు పెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గిన విషయం తెలిసిందే. దీంతో గురువారం ఎంపీపీ, వైస్ ఎంపీపీ స్థానాలకు ఎన్నిక నిర్వహించారు.

వేసవి సెలవులు ముగిసే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు ఉండవు

హైకోర్టుకు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో వేసవి సెలవులు ముగిసే వరకు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించబోమని రాష్ట్ర ప్రభుత్వం గురువారం హైకోర్టుకు నివేదించింది. రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నియామక ప్రక్రియ పూర్తయిందని తెలిపింది. బీసీల సామాజిక స్థితిగతులపై స్వర్ణ గ్రామ, వార్డు శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న సర్వే పూర్తి కావడానికి మరో నెల పడుతుందని, ఈ సర్వే వివరాల ఆధారంగా ఏకసభ్య కమిషన్ బీసీ రిజర్వేషన్లను ఖరారు చేస్తుందని తెలిపింది. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకున్న హైకోర్టు, తదుపరి విచారణను జూలై మొదటి వారానికి వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ లీసా గిల్, న్యాయమూర్తి జస్టిస్ రావు రఘునందన్‌రావు ధర్మాసనం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

భూమి పూజ కార్యక్రమం నిర్వహించుకోండి..

పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడులో నిర్మించతలపెట్టిన రామాలయ నిర్మాణానికి సంబంధించిన భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించుకునేందుకు ఆలయ అభివృద్ధి కమిటీకి హైకోర్టు అనుమతినిచ్చింది. ఆలయ నిర్మాణానికి అధికారులు అనుమతులు ఇచ్చిన నేపథ్యంలో భూమి పూజ కొనసాగించుకోవచ్చునంది. ఇదే సమయంలో ఆలయ నిర్మాణ అనుమతులు, ప్లాన్‌ను సవాలు చేసుకునేందుకు పిటిషనర్లకు హైకోర్టు వెసులుబాటునిచ్చింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

చెవులు లేకుండా ఆడ శిశువు జననం

స్కానింగ్ సెంటర్ వైఫల్యమేనని బాధితుల ఆందోళన

తణుకు అర్బన్: రెండు చెవులు లేని శిశువు జననం పశ్చిమ గోదావరి జిల్లా తణుకులో సంచలనం కలిగించగా.. స్కానింగ్ రిపోర్టులో వైకల్యం గుర్తించలేదంటూ బాధితులు సదరు సెంటర్ వద్ద ఆందోళనకు దిగడం ఉద్రిక్తతకు దారితీసింది. తూర్పు గోదావరి జిల్లా ఉండ్రాజవరానికి చెందిన మహిళ తణుకు జిల్లా కేంద్ర ఆస్పత్రిలో ఏప్రిల్ 28న ఆడ శిశువుకు జన్మనిచ్చింది. అయితే శిశువుకు రెండు చెవులు లేకపోవడంతో వైద్యవర్గాలు ఖంగుతిన్నాయి. బాధిత మహిళ మొదటి నుంచి తణుకులోని వేద హాస్పిటల్‌లో చూపించుకుని స్థానికంగా వేవ్ స్కానింగ్ సెంటర్‌లో మూడుసార్లు స్కానింగ్ చేయించుకున్నారు. అవయవ లోపాలను గుర్తించే టిఫా స్కానింగ్ కూడా అక్కడే చేశారు. అయితే స్కానింగ్ సెంటర్ వైద్యుడు మాత్రం లోపం లేనట్టుగా రిపోర్టులు ఇచ్చారు. ప్రైవేటు ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేయించుకోలేక తణుకు జిల్లా ఆస్పత్రిలో చేరారు. ప్రసవం అనంతరం శిశువును చూసిన బాధితులు ఆవేదనతో గురువారం వేద హాస్పిటల్, వేవ్ స్కానింగ్ సెంటర్లకు వెళ్లి ఆందోళన చేశారు. పోలీసులు, స్థానికులు సర్దిచెప్పడంతో పరిస్థితి చక్కబడింది. శిశువును మెరుగైన వైద్యసేవల కోసం కాకినాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కూలి పనులు చేసుకుని బతికే తమ కుటుంబం వైకల్యం ఉన్న శిశువును ఎలా సాకాలంటూ శిశువు తల్లిదండ్రులు బోరుమంటున్నారు.

నలుగురిని మింగేసిన లోయ

అదుపుతప్పి మీనకోట వద్ద బోల్తాపడిన ఆటో

పాలకొండ రూరల్ (పార్వతీపురం మన్యం): మన్యం జిల్లాలోని పాలకొండ మండలం జంపరకోట సమీపంలో మీనకోట వద్ద లోయలో ఆటో బోల్తా పడి నలుగురు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జంపరకోటకు చెందిన పలువురు సీతంపేట మండలం దోనుబాయి పరిధిలో గల పుబ్బాడ గ్రామంలో ఓ శుభ కార్యక్రమానికి గురువారం వెళ్లారు. తిరుగు ప్రయాణంలో జంపరకోట నుంచి మీనకోట మీదుగా వస్తుండగా ఆటో అదుపు తప్పి పక్కనే లోయలో పడిపోయింది. ప్రమాద సమయంలో ఆటోలో 11 మంది ప్రయాణిస్తున్నారు. ఈ ఘటనలో మండలంలోని డోలమడ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ అక్కుపల్లి రమణ(33), జంపరకోటకు చెందిన ఆరిక లక్ష్మి (55), ఊర్లక శాంతి (35), కొండగొర్రి శ్రావణి(30) మృతి చెందారు. కొండగొర్రి పద్మ, కొండగొర్రి మల్లమ్మ, రిషబ్(2), కొండగొర్రి మోనిక, కె.రిషికుమార్(8), హేమ(7) తదితరులు గాయాలపాలయ్యారు. విషయం తెలుసుకున్న పాలకొండ డీఎస్పీ ఎం.రాంబాబు, సీఐ ఆమిటి ప్రసాద్ ప్రమాద స్థలానికి చేరుకుని మృతదేహాలను గ్రామస్తుల సహకారంతో లోయ నుంచి బయటకు తీయించారు. క్షతగాత్రులను పాలకొండ ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఎస్పీ మాధవరెడ్డి, పాలకొండ సబ్ కలెక్టర్ స్వప్నిల్ పవార్ తదితరులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు పర్యవేక్షించారు.

ప్రజలను, ఉద్యోగులను ప్రభుత్వం వేధిస్తోంది

వైఎస్సార్‌సీపీ ఎంప్లాయీస్ వింగ్ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి

సాక్షి, అమరావతి: చంద్రబాబు సర్కారు అటు సామాన్య ప్రజలను, ఇటు ప్రభుత్వ ఉద్యోగులను తీవ్రంగా వేధిస్తోందని వైఎస్సార్‌సీపీ ఎంప్లాయీస్ అండ్ పెన్షనర్స్ వింగ్ అధ్యక్షుడు నలమారు చంద్రశేఖర్‌రెడ్డి ధ్వజమెత్తారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. వైఎస్ జగన్ ప్రభుత్వ హయాంలో నియమితులైన గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులపై చంద్రబాబు ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోందన్నారు. పుణ్యక్షేత్రాల్లో సచివాలయ సిబ్బందికి బాత్రూమ్ డ్యూటీలు వేయడం, డిప్యుటేషన్ల పేరుతో వేల మందిని వారికి సంబంధం లేని శాఖలకు పంపడం దుర్మార్గమన్నారు.

కుప్పం ఎయిర్‌పోర్టు భూసేకరణకు సుప్రీం గ్రీన్ సిగ్నల్

- హైకోర్టు తీర్పును సమర్థించిన అత్యున్నత న్యాయస్థానం
- చక్రధర్ రెడ్డి సహా 29 మంది పిటిషన్లు కొట్టివేత

సాక్షి, న్యూఢిల్లీ: చిత్తూరు జిల్లా కుప్పం విమానాశ్రయ నిర్మాణానికి ఉన్న న్యాయపరమైన అడ్డంకులు తొలిగిపోయాయి. ప్రతిపాదిత ఎయిర్‌పోర్టు కోసం 150 ఎకరాల భూమిని సేకరిస్తూ జిల్లా కలెక్టర్ జారీ చేసిన నోటిఫికేషన్లు చట్టబద్ధమేనని సుప్రీంకోర్టు గురువారం స్పష్టం చేసింది. ఈ భూసేకరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టివేసింది. విమానాశ్రయ నిర్మాణం ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశమన్న గత హైకోర్టు తీర్పుతో సర్వోన్నత న్యాయస్థానం ఏకీభవించింది. హైకోర్టు తీర్పులో జోక్యం చేసుకోవడానికి ఎలాంటి కారణాలు కనిపించడం లేదని జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ సతీష్ చంద్ర శర్మలతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా భూసేకరణ జరుగుతోందని చక్రధర్‌రెడ్డి సహా 29 మంది దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్లను (ఎస్‌ఎల్‌పీ) కొట్టివేస్తూ తీర్పునిచ్చింది.

రైల్లో వివాహితపై దారుణం

- ఏసీ కోచ్‌లోకి తీసుకెళ్లి లైంగిక దాడి
- కేసు నమోదు చేసిన జీఆర్‌పీ పోలీసులు

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): భర్తతో కలసి రైల్లో ప్రయాణం చేస్తున్న మహిళకు ఏసీ కోచ్‌లో బెడ్‌రోల్ అటెండర్‌గా పనిచేస్తున్న నిందితుడు మాయమాటలు చెప్పి ఏసీ కోచ్‌లోకి తీసుకెళ్లి లైంగికదాడి చేసిన ఘటనపై జీఆర్‌పీ పోలీసులు కేసు నమోదు చేశారు. విజయవాడ జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ జె.వి.రమణ కథనం మేరకు.. పల్నాడు జిల్లా, రెంటచింతల గ్రామానికి చెందిన భార్యాభర్తలు బతుకుతెరువు కోసం విశాఖలో నివసిస్తున్నారు. రెంటచింతలలోని ఒక శుభకార్యానికి హాజరయ్యేందుకు ఏప్రిల్ 26న రాత్రి విశాఖ ఎక్స్‌ప్రెస్ రైలులో బయలుదేరారు. రైలు రద్దీగా ఉండటంతో వారు బాత్‌రూమ్ దగ్గర కూర్చున్నారు. అదే రైలులో ఏసీ కోచ్‌లో బెడ్‌రోల్ అటెండర్‌గా పనిచేసే వ్యక్తి వారితో పరిచయం పెంచుకున్నాడు. బాత్‌రూమ్‌ల వద్ద ఎందుకు ఏసీ కోచ్‌లో ఒక బెర్త్ ఉందని, తనతో వస్తే సీటు ఇస్తానని నమ్మించాడు. దీంతో మహిళను అతితో పంపించిన భర్త సెల్‌ఫోన్‌లో క్రికెట్ మ్యాచ్‌లో చూడటంలో నిమగ్నమయ్యాడు. రైలు గుడివాడ–విజయవాడ మధ్యలో ఉన్న సమయంలో నిందితుడు వివాహితను హెచ్1 కోచ్‌లోకి తీసుకెళ్లి తలుపులు వేసి ఆమెపై లైంగికదాడికి పాల్పడ్డాడు. విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానంటూ బెదిరించాడు. దీంతో భయపడిన ఆ మహిళ విషయం భర్తకు కూడా చెప్పలేదు. తమ గమ్యస్థానం రాగానే రైలు దిగి వెళ్లిపోయారు. ఇంటికి వెళ్లిన తరువాత ఆమె జరిగిన దారుణాన్ని భర్త, కుటుంబ సభ్యులకు తెలపడంతో వారు మంగళవారం రెంటచింతల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి విజయవాడ జీఆర్‌పీ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. జీఆర్‌పీ ఇన్‌స్పెక్టర్ జె.వి.రమణ దర్యాప్తు కోసం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి నిందితుడి కోసం గాలింపు చేపట్టారు.

మత్స్యగెడ్డలో స్నానానికి దిగి బాలుడి మృతి

ముంచంగిపుట్టు : అల్లూరి జిల్లా ముంచంగిపుట్టు మండల దారెల పంచాయతీ పేటమాలిపుట్టు గ్రామ సమీపంలో మత్స్యగెడ్డలో స్నానానికి దిగి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. పేటమాలిపుట్టు గ్రామానికి చెందిన వంతాల లక్ష్మణ్(14) ముగ్గురు స్నేహితులతో కలిసి గురువారం మధ్యాహ్నం గ్రామ సమీపంలోని మత్స్యగెడ్డలో స్నానానికి వెళ్లారు. ఎండ వేడితో మత్స్యగెడ్డలో ఈత కొడుతూ చాలా సేపు గడిపారు. ఇంతలో లక్ష్మణ్ గెడ్డలో లోతు ఎక్కువగా ఉన్న ప్రదేశానికి వెళ్లి మునిగిపోతూ కనిపించాడు. మిగతా ముగ్గురు గెడ్డ నుంచి బయటకు వచ్చి పెద్దగా కేకలు వేస్తూ గ్రామం వైపు పరుగులు పెట్టారు. దీనిని గమనించిన పేటమాలిపుట్టు గ్రామ గిరిజనులు హుటాహుటిన మత్స్యగెడ్డకు వచ్చి చూసేసరికి బాలుడు గల్లంతయ్యాడు. నాటు పడవలతో గాలింపులు మొదలు పెట్టారు. ఈ విషయం తెలుసుకున్న తహసీల్దార్ ఎం.భాస్కరఅప్పారావు, ఎస్ఐ పి.నాని, ఆర్ఐ భాస్కర్‌లు సంఘటన స్థలానికి వెళ్లి గాలింపు చర్యలను పర్యవేక్షించారు. రెండు గంటల పాటు గాలించగా లక్ష్మణ్ మృతదేహం గెడ్డలో లభ్యమైంది. కుమారుడి మృతదేహాన్ని చూసిన తల్లి శ్రీలక్ష్మి, కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. లక్ష్మణ్ కిలగాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్నాడు. తండ్రి ఇప్పటికై మృతి చెందారు. ముగ్గురు ఆడ పిల్లలు, ఇద్దరు మగ పిల్లల్లో లక్ష్మణ్ ఇలా మత్స్యగెడ్డలో మునిగి మృతి చెండడంతో ఆ తల్లి రోదనను ఆపడం ఎవరి వల్ల కాలేదు.

కృష్ణా నదిలో దొరికిన శ్రీరాముని విగ్రహం

చందర్లపాడు (నందిగామ టౌన్): ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం గుడిమెట్ల గ్రామ సమీపంలోని కృష్ణా నదిలో శ్రీరాముని విగ్రహం దొరికింది. స్థానికుల కథనం మేరకు..ఇతర ప్రాంతాలకు చెందిన ఇద్దరు వ్యక్తులు, ఇద్దరు మహిళలు గ్రామంలో చీపుర్లు అమ్ముకునేందుకు గురువారం వచ్చారు. ఈ క్రమంలో వీరిలో ఓ వ్యక్తి స్నానం చేసేందుకు కృష్ణా నదిలోకి దిగాడు. అక్కడ కాలికి ఏదో తగిలినట్లు అనిపించి బయటకు తీశాడు. అది శ్రీరాముడి విగ్రహం కావడంతో భయపడి అక్కడే పడేసి గ్రామంలోకి వెళ్లి ఓ మహిళకు చెప్పాడు. గతంలో ఇక్కడ విలువైన విగ్రహాలు దొరికాయని ఆమె చెప్పడంతో మళ్లీ నది వద్దకు వెళ్లి విగ్రహాన్ని తీసుకువస్తుండగా.. గ్రామస్తులు అక్కడకు చేరుకున్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఆ విగ్రహాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఇది పంచలోహ విగ్రహమని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం అవుతోంది. కాగా, ఇదే గ్రామంలో గతంలో లక్ష్మీదేవి పంచలోహ విగ్రహం దొరికింది.

టీషర్టుల కంపెనీపై పిడుగు.. రూ.2 కోట్ల ఆస్తి నష్టం

విజయవాడలో రూరల్ మండలం నున్నలో ఘటన

విజయవాడ రూరల్ : విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలో గురువారం సాయంత్రం కురిసిన వర్షానికి పిడుగు పడి టీ షర్టులు తయారు చేసే ఇండస్ట్రీ పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.2 కోట్ల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని జిల్లా అగ్నిమాపక కేంద్రం అధికారి ఏవీఎస్ శంకర్‌రావు తెలిపారు. నున్న వికాస్ కాలేజీ రోడ్డులో తేజ్ ఇండస్ట్రీ ఉంది. ఇందులో టీషర్టులు తయారవుతాయి. వర్షానికి ఇండస్ట్రీ ప్రాంగణంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌పై పిడుగు పడింది. విద్యుత్ షార్టు సర్క్యూట్ ఏర్పడి మంటలు చెలరేగి కంపెనీలోని మిషనరీ, తయారైన టీషర్టులు, లోదుస్తులు, మెటీరియల్‌కు మంటలు అంటుకున్నాయి. ఆ సమయంలో ఇండస్ట్రీలో సిబ్బంది ఎవరూ లేకపోవడంతో విలువైన మిషనరీ, దుస్తులు మంటల్లో కాలిపోయాయి. సమాచారం అందుకున్న జిల్లా అగ్నిమాపక కేంద్రం అధికారి సిబ్బందితో చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు.

- జీఆర్‌టీ జ్యువెలర్స్ తమిళనాడు రాష్ట్రం కడలూరులోని ఇంపీరియల్ రోడ్‌లో తమ షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ సందర్భంగా బంగారు ఆభరణాల కొనుగోలుపై ప్రతి గ్రాముకు రూ.250 తక్కువ, పాత బంగారు ఆభరణాల మార్పిడిపై ప్రతి గ్రాముకు రూ.100 అదనంగా, సోలిటైర్లు మినహా వజ్రాలు, కట్ చేయని వజ్రాల విలువపై 12.5% తగ్గింపు, వెండి వస్తువుల వేస్టేజ్ పై 25% తగ్గింపు పొందవచ్చని తెలిపింది.

VISAKHAPATNAM INTERNATIONAL AIRPORT | GMR
NOTICE INVITING TENDER (NIT)
GMR Vishakhapatnam International Airport Ltd. (GVIAL) invites tender for Package, Hiring of Agency for Housekeeping and Maintenance Services of CISF Complex at Bhogapuram International Airport for a period of 3 years.
For details, the interested parties may download the Tender document free of charge from www.gmrvisakhapatnamairport.com/tender.aspx between 01.05.2026 to 08.05.2026.

బ్రహ్మాస్త్రం సిద్ధం!

యుద్ధ నౌక నుంచి లక్ష్యం వైపు దూసుకెళ్తున్న హూట్ రాకెట్ టార్పెడో

'హూట్ రాకెట్ టార్పెడో' సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ ప్రకటన

- త్వరలోనే శత్రువుపై ప్రయోగిస్తామని వెల్లడి
- సముద్ర గర్భంలో 360 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే ఆయుధం
- 15 కిలోమీటర్ల పరిధిలోని యుద్ధనౌకలు, జలాంతర్గాములను ధ్వంసం చేసే అవకాశం

అమెరికాతో రెండో విడత చర్చలు నిలిచిపోయిన నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. అమెరికాకు గుండెపోటు తెప్పించే రహస్య అస్త్రం సిద్ధంగా ఉందని తేల్చిచెప్పింది. దాని గురించి తెలిస్తే శత్రువులు భయకంపితులు కావడం తథ్యమని పేర్కొంది. ఇదొక 'సూపర్ వెపన్'అని ఇరాన్ నేవీ కమాండర్ షహ్రామ్ ఇరానీ తేల్చిచెప్పారు. శత్రువుపై త్వరలోనే ఈ కొత్త అస్త్రం ప్రయోగిస్తామని అన్నారు. రహస్య అస్త్రం ప్రస్తుతం శత్రువు పక్కనే ఉందని వెల్లడించారు. అది చూసి వారి(అమెరికా) గుండె పేలిపోదనే ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇరాన్ చెబుతున్న రహస్య ఆయుధం 'హూట్ రాకెట్ టార్పెడో'కావొచ్చని రక్షణ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది సముద్ర గర్భంలో తుపాకీ తూటాలాగా శరవేగంగా ప్రయాణిస్తూ శత్రు దేశాల యుద్ధ నౌకలు, జలాంతర్గాములను తుత్తునియలు చేసే ఆయుధం. అనుకూలతలే కాకుండా కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయని అంటున్నారు.

అసలేమిటి హూట్ టార్పెడో?

ఈ ఆయుధాన్ని తొలిసారిగా 2006లో ఇరాన్ రహస్యంగా పరీక్షించింది. అత్యంత వేగంగా ప్రయాణించడం ఈ టార్పెడో ప్రత్యేకత.

శత్రుదేశాలు ప్రతిస్పందించేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. దీని గురించి బయటి ప్రపంచానికి అంతగా తెలియదు. హూట్ అంటే పర్షియన్ భాషలో భారీ తిమింగలం. నీటి అడుగున అత్యంత వేగంగా దూసుకెళ్లే ఆయుధాల్లో హూట్ సైతం ఉన్నట్లు ఇరాన్ చెబుతోంది. కానీ, రష్యా వద్ద ఇంత కంటే మెరుగైన సూపర్–కావిటేటింగ్ టార్పెడో ఉంది. ఇది 1990వ దశకంలోనే రష్యా నావికాదళంలోకి ప్రవేశించింది. సంప్రదాయ టార్పెడోల కంటే సూపర్ టార్పెడోలు కొంత భిన్నమైనవి. ఇవి అండర్‌వాటర్ గైడెడ్ క్షిపణుల్లాంటివి. సముద్ర గర్భంలో గంటకు 60 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. కానీ, హూట్ టార్పెడో 360 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లగలదని ఇరాన్ చెప్పుకుంటోంది. అదే నిజమైతే మాత్రం ఇదొక గొప్ప ముందడుగు అవుతుంది. నీరు అత్యంత శక్తివంతమైన నిరోధకం. గాలి కంటే వెయ్యి రెట్లు ఎక్కువ సాంద్రత కలిగి ఉండటం వల్ల నీటి అడుగున ప్రయోగించిన ఆయుధాలు వాటి వేగాన్ని చాలావరకు కోల్పోతాయి. నీటిలో గంటకు 360 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఆయుధాన్ని అభివృద్ధి చేయడం సామాన్యమైన విషయం కాదు. నీటి అడుగున హూట్ చుట్టూ గ్యాస్ బుడగ ఏర్పడుతుంది. అది నీటి నిరోధకతను గణనీయంగా తగ్గిస్తుంది. దాంతో హూట్ వేగంగా ముందుకు సాగుతుంది.

- హూట్ రాకెట్ టార్పెడో 200 కిలోలకుపైగా వార్ హెడ్లను(శక్తివంతమైన పేలుడు పదార్థాలు) మోసుకెళ్లగలదు.
- హూట్ వేగమే దాని ప్రతికూలతగా చెప్పొచ్చు. అధిక వేగం కారణంగా ఇంధనం అత్యంత వేగంగా దహనమవుతుంది. దీనివల్ల టార్పెడో కేవలం 15 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉంటుంది. అంటే ప్రయోగించిన చోటునుంచి 15 కిలోమీటర్ల పరిధిలోని యుద్ధనౌకలు, జలాంతర్గాములను మాత్రమే ధ్వంసం చేయగలదు.
- సంప్రదాయ టార్పెడోలు సాధారణంగా 30 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉంటాయి.
- హూట్ అస్త్రాన్ని విజయవంతంగా పరీక్షించారే తప్ప ఏనాడూ యుద్ధక్షేత్రంలో ప్రయోగించలేదు. ఒకవేళ అమెరికా యుద్ధనౌకలు, విమాన వాహన నౌకలు, సబ్‌మెరైన్లను లక్ష్యంగా చేసుకొని ప్రయోగిస్తే ఎంతవరకు ఆశించిన ఫలితాలు వస్తాయో ఇరాన్ సైనికాధికారులు చెప్పలేకపోతున్నారు. ఇలాంటి సూపర్ టార్పెడోల వేగం, శబ్దం చాలా ఎక్కువ. కచ్చితంగా లక్ష్యాన్ని ఛేదించడం కష్టమని అంటున్నారు.
- అమెరికాకు చెందిన భారీ విమాన వాహక నౌక 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'ప్రస్తుతం ఇరాన్ సమీపంలోనే మోహరించి ఉంది. దీనికి అనేక అంచెల్లో బలమైన రక్షణ వ్యవస్థ ఉంది. హూట్ టార్పెడోతో ఢీకొట్టడం అంత సులువు కాదని అమెరికా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
- హూట్ టార్పెడోను సబ్‌మెరైన్లు, నౌకలు, స్పీడ్‌బోట్ల నుంచి ప్రయోగించవచ్చు.
- హూట్ రేంజ్ 15 కిలోమీటర్లే కాబట్టి దగ్గరగా వచ్చినప్పుడు శత్రుసైన్యం ముందుగానే కనిపెట్టి ప్రతిదాడి చేసేందుకు ఆస్కారం ఉంది.
- ఇరాన్ తన హూట్ సూపర్ టార్పెడోను ప్రయోగించగల ఏకైక ప్రదేశం హార్మూజ్ జలసంధి వంటి పరిమిత జలాల్లో మాత్రమే.
- ఇరాన్ చేతిలో ఆకస్మిక దాడికి గురవుతామన్న అంచనాతో అమెరికా విమాన వాహక నౌకలు హార్మూజ్‌కు దూరంగా ఉంటూ, సురక్షితమైన దూరాల నుంచే తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి.
- ఒకవేళ హూట్ టార్పెడో అద్భుతంగా పనిచేసి అమెరికా విమాన వాహక నౌకను తాకితే, అది గణనీయమైన నష్టాన్ని కలిగించగలదు. కానీ, అందుకు అవకాశాలు తక్కువేనని నిపుణులు పేర్కొంటున్నారు.

- సాక్షి, నేషనల్ డెస్క్

జలసమాధి చేస్తాం

- ఇరాన్ శత్రువులు ఉండాల్సిన చోటు అదే..
- అమెరికాకు ఇరాన్ సుప్రీంలీడర్ మొజ్తబా ఖమేనీ హెచ్చరిక
- గల్ఫ్ ప్రాంతాన్ని సురక్షితంగా మారుస్తామని ప్రకటన

టెహ్రాన్: శత్రువుల భారీ నుంచి గల్ఫ్‌ను కాపాడుతామని, ఈ ప్రాంతాన్ని సురక్షితంగా మారుస్తామని ఇరాన్ సుప్రీంలీడర్ మొజ్తబా ఖమేనీ అన్నారు. జలమార్గంలో శత్రు మూకల దురాగతాలను అంతం చేస్తామని తీవ్రంగా హెచ్చరించారు. పర్షియన్ గల్ఫ్‌లో చిల్లర పనులు చేస్తున్న 'గ్రహాంతరవాసులను'జలగర్భంలోకి పంపిస్తామని తేల్చిచెప్పారు. వారిని నీటిలోనే సమాధి చేస్తామని పరోక్షంగా స్పష్టం చేశారు. ఈ మేరకు ఖమేనీ విడుదల చేసిన లిఖిత సందేశాన్ని ఇరాన్ ప్రభుత్వ టీవీ చానల్‌లో గురువారం చదివి వినిపించారు. హార్మూజ్ జలసంధిలో ఇరాన్ ఓడరేవుల గుండా ప్రయాణించే నౌకలపై దిగ్బంధనాన్ని తక్షణమే ఎత్తివేయాలని ఇరాన్ డిమాండ్ చేయగా, అందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరస్కరించారు. ఈ నేపథ్యంలోనే మొజ్తబా ఖమేనీ హెచ్చరికలు జారీ చేశారు. గల్ఫ్‌తోపాటు హార్మూజ్‌కు సంబంధించి ఒక కొత్త అధ్యాయం రూపుదిద్దుకుంటోందని పేర్కొన్నారు. హార్మూజ్‌లో 'నూతన నిర్వహణ'అన్ని గల్ఫ్ దేశాలకు శాంతి, పురోగతి, ఆర్థిక ప్రయోజనాలను చేకూరుస్తుందని వెల్లడించారు. తద్వారా పొరుగు దేశాలకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. పర్షియన్ గల్ఫ్‌లో అభద్రతకు అమెరికా ఇక్కడ తిష్టవేయడమే ముఖ్య కారణమని ఖమేనీ ఆక్షేపించారు. గల్ఫ్‌లో సొంత స్థావరాలను కాపాడుకొనే సామర్థ్యం అమెరికాకు లేదన్నారు. అలాంటప్పుడు ఈ ప్రాంతంలోని ఆశ్రితులకు భద్రత కల్పిస్తుందన్న ఆశ అసలే లేదని ఉద్ఘాటించారు. వేల కిలోమీటర్ల దూరం నుంచి వచ్చి అక్కడ దురాశ, దురుద్దేశంతో ప్రవర్తించే ఇరాన్ శత్రువులకు నీటి అడుగున తప్ప మరెక్కడా స్థానం లేదని హెచ్చరించారు. సముద్ర గర్భంలో శత్రువును దెబ్బకొట్టడానికి రహస్య అస్త్రం సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ సైన్యం ప్రకటించిన తర్వాత మొజ్తబా ఖమేనీ అమెరికాకు ఈ హెచ్చరికలు జారీ చేయడం గమనార్హం. అమెరికా ప్రమేయం లేకపోతేనే గల్ఫ్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన వెల్లడించారు. అమెరికాతో స్నేహం వదులుకోవాలని గల్ఫ్ దేశాలకు పరోక్షంగా సూచించారు.

భయంకర భూతం అమెరికా

ఇరాన్ అణు, క్షిపణి సామర్థ్యాలను జాతీయ ఆస్తిగా పరిరక్షించుకుంటామని మొజ్తబా ఖమేనీ ప్రకటించారు. ఈ విషయంలో కఠిన వైఖరి అవలంబించక తప్పదని తెలిపారు. దేశంలోనూ, వెలుపల ఉన్న 9 కోట్ల మంది ఇరానీయన్లు నానోటెక్నాలజీ, బయోటెక్నాలజీ నుంచి అణు, క్షిపణి సామర్థ్యాల వరకు తమ ఆధ్యాత్మిక, మానవ, శాస్త్రీయ, పారిశ్రామిక, సాంకేతిక సామర్థ్యాలన్నింటినీ జాతీయ సంపదలుగా భావిస్తారని స్పష్టంచేశారు. వారు దేశ జలాలను, భూమిని, గగనతలాన్ని ఎలాగైతే కాపాడుకుంటారో.. అలాగే వీటిని కూడా భద్రంగా కాపాడుకుంటారని పేర్కొన్నారు. అమెరికాను 'గ్రేట్ సాతాను'గా ఖమేనీ అభివర్ణించారు. అదొక భయంకర భూతమని నిందించారు. పర్షియన్ గల్ఫ్‌లో అమెరికన్లకు ఏం పని అంటూ ప్రశ్నించారు. వారు ఇక్కడి వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం మానుకోవాలని హితవు పలికారు. హార్మూజ్ జలసంధిపై తమ నియంత్రణను వదులుకొనే ప్రసక్తే లేదన్నారు. హార్మూజ్‌పై ఇరాన్ నియంత్రణ ఉంటేనే గల్ఫ్ దేశాలు సురక్షితంగా ఉంటాయని స్పష్టంచేశారు.

హార్మూజ్‌పై ట్రంప్ కొత్త ప్లాన్

వాషింగ్టన్: హార్మూజ్ జలసంధిని తెరిపించడానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త ప్రణాళిక సిద్ధం చేశారని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ ప్రణాళికలో భాగంగా మిత్రదేశాలతో సమన్వయం చేసుకుంటూ, హార్మూజ్‌లో ఇరాన్ ఓడరేవులపై దిగ్బంధనాన్ని అమెరికా కొనసాగిస్తుందని ప్రభుత్వ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. జలసంధిలో స్వేచ్ఛాయుత ఇంధన రవాణాకు ఆటంకం కలిగిస్తున్న ఇరాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి పెంచడం, తద్వారా ఆ దేశం దిగొచ్చేలా చేయడమే అసలు ఉద్దేశమని పేర్కొన్నారు. హార్మూజ్‌పై ఇరాన్ పట్టును సడలించేలా ఒత్తిడి తెచ్చేందుకు ట్రంప్ పలు దౌత్య, విధానపరమైన మార్గాలను పరిశీలిస్తున్నారని తెలియజేశారు. మొత్తానికి ఇరాన్‌కు దారికి తీసుకురావడం, హార్మూజ్‌ను తెరిపించడం ట్రంప్ లక్ష్యమని స్పష్టంచేశారు.

'క్యూఆర్' గుర్తింపు కార్డులు

- మూడంచెల భద్రతా వ్యవస్థ
- 4న ఐదు రాష్ట్రాల ఓట్ల లెక్కింపునకు ఈసీ కీలక చర్యలు

సాక్షి, న్యూఢిల్లీ: ఓట్ల లెక్కింపు ప్రక్రియలో పారదర్శకతకు, భద్రతకు పెద్దపీట వేస్తూ కేంద్ర ఎన్నికల కమిషన్ పలు కీలక చర్యలు చేపట్టింది. ఓట్ల లెక్కింపు కేంద్రాల్లోకి అనధికార వ్యక్తుల ప్రవేశానికి అడ్డుకట్ట వేసేందుకు క్యూఆర్ కోడ్ ఆధారిత ఫొటో గుర్తింపు కార్డులను జారీ చేయనున్నట్లు తెలిపింది. ఇందుకు సంబంధించిన మాడ్యూల్‌ను ఈసీఐనెట్ వేదికగా ప్రవేశపెట్టినట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొంది. మే 4వ తేదీన అస్సాం, కేరళ, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికలతో పాటు, 5 రాష్ట్రాల్లోని 7 అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఉప ఎన్నికల కౌంటింగ్‌లోనూ ఈ విధానాన్ని తొలిసారిగా అమలు చేయనున్నట్లు వెల్లడించింది. ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద గుర్తింపు కార్డుల వెరిఫికేషన్ కోసం ఈసీ ప్రత్యేకంగా మూడంచెల భద్రతా యంత్రాంగాన్ని ఖరారు చేసింది. మొదటి రెండంచెల్లో రిటర్నింగ్ అధికారులు (ఆర్‌ఓ) జారీ చేసిన ఫొటో గుర్తింపు కార్డులను భద్రతా సిబ్బంది మాన్యువల్‌గా తనిఖీ చేస్తారు. మూడో అంచె, కౌంటింగ్ హాల్‌కు అతి సమీపంలో ఉండే ఈ కీలకమైన పాయింట్ వద్ద క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తారు. సాఫ్ట్‌వేర్ ద్వారా వెరిఫికేషన్ సక్సెస్ అయ్యాకే సంబంధిత వ్యక్తిని లోపలికి అనుమతిస్తారు. ఎన్నికల సంఘం అనుమతి పొందిన అన్ని విభాగాల వారికి అంటే.. రిటర్నింగ్ అధికారులు (ఆర్‌వో), అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు (ఏఆర్‌వో), కౌంటింగ్ సిబ్బంది, టెక్నికల్ టీమ్, ఎన్నికల్లో పోటీచేసిన అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, కౌంటింగ్ ఏజెంట్లకు ఈ కొత్త క్యూఆర్ కోడ్ కార్డులు తప్పనిసరి.

కౌంటింగ్ కేంద్రాల వద్ద మీడియా సెంటర్

జర్నలిస్టుల కోసం కౌంటింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా 'మీడియా సెంటర్'ఏర్పాటు చేయనున్నారు. మీడియా ప్రతినిధుల ప్రవేశం మాత్రం ప్రస్తుతమున్న నిబంధనల ప్రకారమే, ఈసీ జారీ చేసే అథారిటీ లెటర్ల ఆధారంగా కొనసాగుతుంది. కొత్త వ్యవస్థను పకడ్బందీగా అమలు చేసేందుకు అవసరమైన శిక్షణ పొందిన సిబ్బందిని నియమించాలని జిల్లా ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులను ఈసీ ఆదేశించింది. భవిష్యత్తులో జరగబోయే అన్ని లోక్‌సభ, అసెంబ్లీ సాధారణ, ఉప ఎన్నికల్లోనూ ఇదే విధానాన్ని అనుసరించనున్నట్లు స్పష్టం చేసింది. ఏడాది కాలంగా చేపట్టిన 30కి పైగా సంస్కరణల్లో భాగంగానే క్యూఆర్ కోడ్ ఐడీ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.

రూ.10 వేలు పెరిగిన హజ్ విమాన టిక్కెట్ ధర

న్యూఢిల్లీ: హజ్ విమాన ప్రయాణ టిక్కెట్ ధరను రూ.10వేల చొప్పున పెంచినట్లు భారత హజ్ కమిటీ తెలిపింది. పశ్చిమాసియా సంక్షోభంతో విమాన ఇంధన ధరలు ఒక్కసారిగా పెరగడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని కమిటీ వివరించింది. ఈ మేరకు గురువారం ఒక సర్క్యులర్ జారీ చేసింది. విమాన ప్రయాణ చార్జీల వ్యత్యాసం రూ.10 వేలను మే 15వ తేదీలోగా డిపాజిట్ చేయాల్సి ఉంటుందని, ఇది ఈ ఏడాది హజ్ ప్రయాణికులందరికీ వర్తిస్తుందని అందులో పేర్కొంది. విమానయాన సంస్థలు ఒక్కో ప్రయాణికుడి నుంచి కనీసం 400 డాలర్లు అదనంగా చార్జి చేయాలని డిమాండ్ చేసినప్పటికీ సుదీర్ఘ చర్చల అనంతరం 100 డాలర్ల మేర పెంచేందుకు అంగీకారం కుదిరిందని మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు తెలిపారు.

ఆ చట్టాన్ని సవరించండి

అత్యాచార బాధిత బాలిక గర్భ విచ్ఛిత్తిపై కేంద్రానికి సుప్రీం సూచన



న్యూఢిల్లీ: అత్యాచార బాధిత బాలికల గర్భవిచ్ఛిత్తికి సంబంధించిన కేసులపై సుప్రీంకోర్టు అత్యంత ముఖ్యమైన నిర్ణయం తీసుకుంది. మైనర్‌ను గర్భాన్ని మోయాలంటూ బలవంతం చేయజాలమని పేర్కొన్న అత్యున్నత న్యాయస్థానం.. బాధిత మైనర్ తన అవాంఛిత గర్భాన్ని 20 వారాలు దాటిన తర్వాత సైతం తొలగించుకునేందుకు అనుమతించేలా చట్టాన్ని సవరించాలని కేంద్రాన్ని కోరింది. ప్రధాన న్యాయమూర్తి(సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చిల ధర్మాసనం గురువారం వెలువరించిన ఈ నిర్ణయం అత్యాచార బాధితులు, ముఖ్యంగా చిన్నారుల ప్రాథమిక హక్కుల విషయంలో ఒక మైలురాయిగా మారనుంది. 15 ఏళ్ల అత్యాచార బాధితురాలి 30 వారాల గర్భాన్ని తొలగించాలంటూ ఏప్రిల్ 24వ తేదీన జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌ల ధర్మాసనం ఎయిమ్స్‌ను ఆదేశించడం తెల్సిందే. దీనిపై ఎయిమ్స్ వేసిన క్యూరేటివ్ పిటిషన్‌పై ధర్మాసనం గురువారం విచారణ చేపట్టింది. గర్భవిచ్ఛిత్తికి సంబంధించిన ఉత్తర్వులను రద్దు చేయాలన్న ఎయిమ్స్ వినతిపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. 'మారుతున్న కాలానికి అనుగుణంగా, పరిణామం చెందేలా చట్టాలు ఉండాలి. అత్యాచారం వంటి కారణాలతో గర్భం దాల్చినప్పుడు, దాన్ని తొలగించుకునేందుకు సమయ పరిమితి విధించడం సరికాదు. ఆ మేరకు చట్ట సవరణ చేయండి. ఇటువంటి కేసుల విచారణను వారంలోపే పూర్తి చేసేలా మార్పులు చేపట్టండి. విచారణ ఆలస్యంతో కలిగే మానసిక వేదనను ఆ చిన్నారి ఎందుకు అనుభవించాలి?'అని సీజేఐ ప్రశ్నించారు.

ఎయిమ్స్ వాదనను ఖండించిన ధర్మాసనం

ఇది చిన్నారికి, లోపలున్న పిండానికి సంబంధించిన సమస్య కాదని, చిన్నారికి మరో చిన్నారికి సంబంధించిన అంశమని ఎయిమ్స్ తరపున సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి తెలిపారు. 'ఇప్పటికే 30 వారాలు గడిచాయి కాబట్టి, గర్భస్థ శిశువు స్వతంత్రంగా జీవించగలిగే స్థితిలో ఉన్న ప్రాణం. ఒకవేళ ఇప్పుడు గర్భస్రావం చేస్తే, అది తీవ్ర వైకల్యాలతో కూడిన సజీవ శిశువు అవుతుంది. మరోవైపు, మైనర్ అయిన ఆ తల్లి జీవితాంతం ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంది. భవిష్యత్తులో ఆమె తిరిగి గర్భం దాల్చే అవకాశాన్ని కూడా కోల్పోవచ్చు'అని భాటి వివరించారు. స్పందించిన ధర్మాసనం..'అన్ని వివరాలను బాలిక తల్లిదండ్రులకు చూపించండి. వారు ఆ గర్భాన్ని ఉంచుకోవాలని నిర్ణయించుకుంటే, అలాగే కానివ్వండి. ఆ చిన్నారి మానసిక ఆరోగ్యం ప్రమాదంలో పడుతుందని వారు భావిస్తే, నిర్ణయం తీసుకునే అధికారం వారికే ఇవ్వండి. వారే క్యూరేటివ్ పిటిషన్ వేయాలి. ఒక సైకియాట్రిస్ట్‌ను, కౌన్సెలర్‌ను వారితో మాట్లాడించండి. అంతిమ నిర్ణయం వారిదే కావాలి'అని ధర్మాసనం స్పష్టం చేసింది. పౌరుల తరపున నిర్ణయాలు తీసుకోవడం ఎయిమ్స్ పని కాదని, వారు కేవలం వైద్య సేవలు మాత్రమే అందించాలని తేల్చిచెప్పింది.

స్కూలుకెళ్లే వయస్సు..

'ఇది చిన్నారిపై జరిగిన అత్యాచార ఉదంతం. గర్భ విచ్ఛిత్తికి అనుమతి ఇవ్వకపోతే, ఆ బాధితురాలి మనసుపై జీవితాంతం ఒక చెరగని మచ్చగా మిగిలిపోతుంది. ఆ చిన్నారికి ఎటువంటి శాశ్వత శారీరక వైకల్యం కలగనంత వరకు, గర్భస్రావం చేపట్టాల్సిందే. ఇష్టం లేని గర్భాన్ని బలవంతంగా రుద్దకూడదు. ఆమె ఒక చిన్న పిల్ల. స్కూలుకెళ్లి చదువుకోవాల్సిన వయస్సులో మనం ఆమెను తల్లిని చేయాలనుకుంటున్నాం. ఈ క్రమంలో ఆ చిన్నారి అనుభవిస్తున్న బాధను, అవమానాన్ని ఒక్కసారి ఊహించండి' అని ధర్మాసనం ఆవేదన వ్యక్తం చేసింది.

కౌంటింగ్ కేంద్రం నుంచి అంగుళం కూడా కదలొద్దు

టీవీకే అభ్యర్థులకు విజయ్ సూచన

చెన్నై: ఎన్నికల కౌంటింగ్ రోజు పార్టీ అభ్యర్థులంతా పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉండాలని తమిళగ వెట్రి కళగం(టీవీకే) అధినేత విజయ్ ఆదేశించారు. ఆయన గురువారం తమ పార్టీ అభ్యర్థులతో సమావేశమయ్యారు. సోమవారం కౌంటింగ్ ప్రారంభం కావడానికి ముందే కేంద్రాలకు చేరుకోవాలని, అక్కడి నుంచి అంగుళం కూడా కదలొద్దని సూచించారు. ఈ భేటీ అనంతరం ఆర్.కె.నగర్ నియోజకవర్గ టీవీకే అభ్యర్థి ఎన్.మేరీ విల్సన్ మీడియాతో మాట్లాడారు. కౌంటింగ్ రోజు ఉదయం 6 గంటలకే కేంద్రాలకు చేరుకోవాలని విజయ్ చెప్పారని వెల్లడించారు. అక్కడే కూర్చొని ఓట్ల లెక్కింపును ప్రతిక్షణం క్షుణ్నంగా పరిశీలించాలంటూ ఆదేశించారని అన్నారు. ఎన్నికల ప్రచారంలో తమకు ఎదురైన అనుభవాలను అభ్యర్థులు తమ అధినేత విజయ్‌కు తెలియజేశారు.

ఈవీఎం స్ట్రాంగ్ రూంల వద్ద టీఎంసీ ధర్నా

కోల్‌కతా: ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూంల వద్ద అప్రమత్తంగా ఉండాలంటూ టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ ఇచ్చిన పిలుపు మేరకు గురువారం ఆ పార్టీ అభ్యర్థులు కునాల్ ఘోష్, శశి పంజా గురువారం ధర్నాకు దిగారు. ఖుదీరాం అనుశీలన్ కేంద్రలోని స్ట్రాంగ్ రూంలో అవకతవకలు జరుగుతున్నాయని వారు ఆరోపించారు. ఇక్కడ బుధవారం రెండో విడత పోలింగ్ ముగియడం తెల్సిందే. 'స్ట్రాంగ్ రూం వద్ద బైటాయించిన తమను అధికారులు మధ్యాహ్నం అక్కడి నుంచి వెళ్లిపోవాలని కోరారు. సాయంత్రం 4 గంటలకు స్ట్రాంగ్‌రూంలను తిరిగి తెరుస్తామంటూ ఆ తర్వాత మాకు సమాచారమిచ్చారు'అని కునాల్ ఘోష్ తెలిపారు. 'దీంతో, మా కార్యకర్తలంతా వెళ్లిపోయారు. మళ్లీ తెరుస్తామని సమాచారమివ్వడంతో హడావుడిగా తిరిగి వచ్చేశాం. ఇప్పుడేమో మమ్మల్ని రానివ్వడం లేదు. బీజేపీ నేతలకు మాత్రం అనుమతిచ్చారు'అని ఆయన ఆరోపించారు. 'బ్యాలెట్ పేపర్లను లోపలకు తీసుకెళ్లారు. లైవ్‌లో ఇదంతా కనిపిస్తూనే ఉంది. అయినప్పటికీ, ఏమీ జరగడం లేదని సీఈవో అంటున్నారు'అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు.

భవానీపూర్ స్ట్రాంగ్‌రూంలో మమత

తన నియోజకవర్గం(భవానీపూర్) ఈవీఎంలను భద్రపరచిన షకావత్ స్కూల్ వద్దకు సీఎం మమత సాయంత్రానికల్లా చేరుకున్నారు. అవకతవకలు జరిగే ఆస్కారముందన్న అనుమానంతో తన ఎన్నికల ఏజెంట్ తోపాటు స్ట్రాంగ్‌రూంలోకి వెళ్లి అక్కడే కూర్చున్నారు.

సీనియర్ నేతలతో స్టాలిన్ సమీక్ష

చెన్నై: డీఎంకే తిరిగి అధికారంలోకి వస్తుందన్న ఎగ్జిట్ పోల్స్ అంచనాల నేపథ్యంలో తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ గురువారం పార్టీ సమీక్షా సమావేశం నిర్వహించారు. విజయావకాశాలను సమీక్షించేందుకు చెన్నైలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో డీఎంకే సీనియర్ నాయకులతో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో డీఎంకే ప్రధాన కార్యదర్శి దురై మురుగన్, ఎం.ఆర్.కె. పన్నీర్‌సెల్వం, ఈ.వి.వేలు తదితర మంత్రులు పాల్గొన్నారు. మే 4న ఓట్ల లెక్కింపు జరగనున్న దృష్ట్యా ప్రక్రియను పర్యవేక్షించనున్న పార్టీ బూత్ ఏజెంట్లకు ఇవ్వాల్సిన సూచనలు, అనుసరించాల్సిన వ్యూహంపై ఆయన నేతలతో చర్చించారు. ప్రతి ఓటును సరిగ్గా లెక్కించేలా, లెక్కింపు ప్రక్రియలో ఏజెంట్లు అప్రమత్తంగా ఉండేలా చూడాలని ఆయన నొక్కి చెప్పారు.

బెంగాల్ కిరీటం బీజేపీదే!

బీజేపీకి 192 | తృణమూల్‌కు 100 | 'టుడేస్ చాణక్య'ఎగ్జిట్‌పోల్ అంచనా

న్యూఢిల్లీ: పశ్చిమ బెంగాల్‌లో రాజకీయ మార్పునకు ప్రజలు పట్టం కట్టబోతున్నారని 'టుడేస్ చాణక్య'ఎగ్జిట్‌పోల్ స్పష్టం చేసింది. బెంగాల్ అధికార కిరీటం ఈసారి బీజేపీకి దక్కడం ఖాయమని అంచనా వేసింది. రాష్ట్రంలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 294 ఉండగా మెజార్టీ మార్కు 147 స్థానాలు. బీజేపీ 192కిపైగా స్థానాలు గెల్చుకొని స్పష్టమైన మెజార్టీతో అధికారంలోకి రాబోతున్నట్లు స్పష్టంచేసింది. చాణక్య ఎగ్జిట్‌పోల్ ఫలితాలు గురువారం వెల్లడయ్యాయి. అధికార తృణమూల్ కాంగ్రెస్ పార్టీ దాదాపు 100 సీట్లు గెల్చుకొనేందుకు ఆస్కారం ఉన్నట్లు తేలింది. ఇతరులు కేవలం 2 స్థానాలకే పరిమితం అవుతారని చాణక్య తెలియజేసింది. ఈ ఫలితాలు వాస్తవ రూపం దాలిస్తే పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో అది అతిపెద్ద మార్పు అవుతుందని రాజకీయ పండితులు చెబుతున్నారు. 15 ఏళ్లుగా నిరాటంకంగా సాగుతున్న తృణమూల్ కాంగ్రెస్ ఆధిపత్యానికి తెరపడినట్లేనని అంటున్నారు. బీజేపీకి అనుకూలంగా ప్రజల మద్దతు బలంగా ఏకీకృతం అవుతున్నట్లు గణాంకాలు సూచిస్తున్నాయి. ఇది ఓటర్ల ప్రాధాన్యతలో నిర్ణయాత్మక మార్పును తెలియజేస్తోంది. బెంగాల్‌లో ఇప్పటికే మెజార్టీ ఎగ్జిట్‌పోల్స్ బీజేపీ విజయం సాధిస్తుందని అంచనా వేశాయి. మరికొన్ని ఎగ్జిట్‌పోల్స్ తృణమూల్ కాంగ్రెస్ వైపే మొగ్గు చూపించాయి. మమతా బెనర్జీ పార్టీ వరుసగా నాలుగోసారి అధికారంలోకి రాబోతున్నట్లు వివరించాయి. మొత్తానికి ఈ ఎన్నికల్లో రెండు కీలకమైన పార్టీల మధ్య హోరాహోరీ పోరాటం సాగుతుందని పేర్కొన్నాయి. 2021 ఎన్నికల్లోనూ ఇలాంటి పరిణామాన్నే అంచనా వేసినప్పటికీ తృణమూల్ కాంగ్రెస్‌కు విజయం దక్కింది. ఆ పార్టీ 215 సీట్లు గెల్చుకుంది. బీజేపీ 77 స్థానాలు మాత్రమే దక్కించుకొని ప్రతిపక్ష పాత్రకు పరిమితమైంది.

తమిళనాట రెండో స్థానంలో విజయ్ పార్టీ

తమిళనాడులో దళపతి విజయ్ నిర్ణయాత్మక శక్తిగా అవతరించబోతున్నట్లు టుడేస్ చాణక్య స్పష్టంచేసింది. విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం (టీవీకే) ఈ ఎన్నికల్లో 30 శాతం ఓట్లతో దాదాపు 63 సీట్లు సాధించబోతున్నట్లు తెలియజేసింది. అధికార డీఎంకేకు 125 స్థానాలు, విపక్ష అన్నాడీఎంకేకు కేవలం 45 స్థానాలు దక్కే వీలున్నట్లు వివరించింది. విజయ్ పార్టీ రెండో స్థానంలో నిలవబోతున్నట్లు తెలిపింది. సామాజికవర్గాల పరంగా చూస్తే బీసీల్లో 29 శాతం మంది, అత్యంత వెనుకబడిన వర్గాల్లో 27 శాతం మంది, ఎస్సీలు, క్రైస్తవుల్లో 34 శాతం మంది విజయ్ పార్టీకి ఓటు వేసినట్లు తెలుస్తోంది. ముస్లింలు మాత్రం అధికార డీఎంకేకు మద్దతు పలికినట్లు స్పష్టమవుతోంది. యువతలో టీవీకేకు అమితాదరణ కనిపించింది. 30 ఏళ్లలోపు ఓటర్లు, ప్రధానంగా తొలిసారి ఓటు వేసినవారు, విద్యార్థులు నిరుద్యోగులు దళపతి పార్టీకి జైకొట్టారు. మరోవైపు మెజార్టీ ఎగ్జిట్‌పోల్స్ మళ్లీ డీఎంకే గెలుపు ఖాయమని తెలియజేశాయి. 'యాక్సిస్ మై ఇండియా'మాత్రమే విజయ్ పార్టీ జయకేతనం ఎగురవేయబోతున్నట్లు తేల్చిచెప్పింది.

కేరళలో యూడీఎఫ్‌కు విజయావకాశాలు

కేరళలో అధికార ఎల్డీఎఫ్, విపక్ష యూడీఎఫ్ మధ్య గట్టి పోటీ నెలకొన్నట్లు టుడేస్ చాణక్య ప్రకటించింది. అయితే, కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్‌కు విజయావకాశాలు ఉన్నట్లు తెలిపింది. 140 సీట్లకుగాను యూడీఎఫ్‌కు దాదాపు 69 సీట్లు రావొచ్చని అంచనా వేసింది. అస్సాంలో బీజేపీ స్పష్టమైన మెజార్టీ సాధిస్తుందని వెల్లడించింది. 126 సీట్లకుగాను బీజేపీ 50 శాతం ఓట్లతో ఏకంగా 102 సీట్లు గెల్చుకుంటుందని పేర్కొంది.

బెంగాల్ ఎగ్జిట్‌పోల్స్ ప్రకటించని 'యాక్సిస్ మై ఇండియా'

పశ్చిమ బెంగాల్ ఎగ్జిట్ పోల్స్‌ను 'యాక్సిస్ మై ఇండియా'ప్రకటించలేదు. బుధవారం ఇతర రాష్ట్రాల ఫలితాలను ప్రకటించినప్పటికీ బెంగాల్ విషయం ప్రస్తావించలేదు. గురువారం ప్రకటిస్తారని భావించగా.. అది సాధ్యం కాలేదు. బెంగాల్‌లో భయానక వాతావరణం నెలకొందని, ఇతరులతో మాట్లాడేందుకు ప్రజలు ఇష్టపడడం లేదని, శాంపిల్ సేకరించే పరిస్థితి కూడా లేదని 'యాక్సిస్ మై ఇండియా'అధినేత ప్రదీప్ గుప్తా చెప్పారు. అసంపూర్ణమైన సమాచారంతో ఎగ్జిట్ పోల్స్ ఫలితాలు ప్రకటించలేమని నిస్సహాయత వ్యక్తంచేశారు.

226 స్థానాల్లో గెలుస్తాం

మమత ధీమా

కోల్‌కతా: అసెంబ్లీ ఎన్నికల్లో తాము 226కు పైగా సీట్లలో విజయం సాధిస్తామని టీఎంసీ చీఫ్, పశ్చిమబెంగాల్ సీఎం మమతా బెనర్జీ ధీమా వ్యక్తం చేశారు. వివిధ సంస్థలు చేపట్టిన ఎగ్జిట్ పోల్స్ వెనుక బీజేపీ హస్తముందని, వాటిని తాము విశ్వసించలేమని ఆమె తెలిపారు. ఎగ్జిట్ పోల్స్ ఫలితాలతో తమ కార్యకర్తల నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకు కాషాయ పార్టీ ప్రయత్నిస్తోందని ఆరోపించారు. షేర్ మార్కెట్‌ను నిలకడగా ఉంచేందుకు బీజేపీ నేతలు చేసిన చిట్టచివరి ప్రయత్నం ఎగ్జిట్‌పోల్స్ అని ఆమె వ్యాఖ్యానించారు. ఈ మేరకు గురువారం సీఎం మమత సోషల్‌మీడియాలో ఒక వీడియో సందేశాన్ని పోస్ట్ చేశారు. బీజేపీ కార్యాలయం నుంచి వచ్చిన ఆదేశాల మేరకే టీవీ చానళ్లలో ఎన్నికల ఫలితాలపై ముందస్తు అంచనాలు వచ్చాయని ఆమె పేర్కొన్నారు. బెంగాల్ అసెంబ్లీలోని 294 స్థానాల్లో బీజేపీ మెజారిటీ సాధించనుందంటూ బుధవారం వెలువడిన మెజారిటీ ఎగ్జిట్ పోల్స్ జోస్యం చెప్పడం తెల్సిందే. 'బీజేపీ కార్యాలయం నుంచి 1.08 గంటలకు వచ్చిన ఆదేశాల ప్రకారమే టీవీ చానళ్లు చూపించాయి. అదంతా ప్రసారమయ్యేలా వాళ్లకు డబ్బు అందింది. దీనిపై నా వద్ద కచ్చితమైన సమాచారముంది. తాము చెప్పినట్లే చూపించాలని బీజేపీ నేతలు చానళ్లపై ఒత్తిడి తెచ్చారు'అని మమత ఆరోపించారు. '226కు పైగా సీట్లను గెల్చుకుంటాం. 230 వరకు కూడా రావచ్చు. ప్రజల తిరుగులేని తీర్పు మాపక్షానే ఉంటుంది' అని అన్నారు.



ఘనంగా కట్లమ్మ మహోత్సవాలు

వెల్లటూరు(భట్టిప్రోలు): వెల్లటూరు గ్రామంలోని కట్లమ్మ ఆలయ వార్షిక మహోత్సవాలలో భాగంగా గురువారం లక్ష మల్లెలతో పూజలు నిర్వహించారు.



నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్‌యార్డులో గురువారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.5500, గరిష్ట ధర రూ.9000, మోడల్ ధర రూ.6800 వరకు పలికింది.



పులిచింతల సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి నీరు రావడం లేదు. దిగువకు 400 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రస్తుత నిల్వ 33.9320 టీఎంసీలు.

న్యూస్‌రీల్

విజయకీలాద్రిపై నృసింహ జయంతి

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని సీతానగరంలో ఉన్న విజయకీలాద్రి దివ్య క్షేత్రంపై గురువారం నృసింహ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. జీయర్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ మేనేజర్ పురాణం వెంకటాచార్యులు మాట్లాడుతూ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్‌స్వామి మంగళాశాసనాలతో ఉదయం 9 గంటలకు దుష్ట గ్రహ నివారణ, ఆయురారోగ్యాభివృద్ధి కోసం లక్ష్మీ నారసింహ ఇష్టి కార్యక్రమం వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. సాయంత్రం లక్ష్మీనృసింహ స్వామి వారికి అభిషేకం, విశేష అలంకారం, లక్ష్మీ నృసింహస్వామి కల్యాణం, అష్టోత్తర శతనామార్చన, నివేదన, మంగళాశాసనం, తిరు నక్షత్ర సన్నిధి విన్నపం, తీర్థ ప్రసాద గోష్ఠి, వేద ఆశీర్వచనం, తదియారాధన కార్యక్రమాలు కనుల పండువగా నిర్వహించామని తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని లక్ష్మీ నరసింహ స్వామి వారి అనుగ్రహాన్ని పొందారని పేర్కొన్నారు.

తెనాలి వచ్చిన హైకోర్టు చీఫ్ జస్టిస్

తెనాలిరూరల్: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ లీసా గిల్ గురువారం రాత్రి తెనాలి వచ్చారు. తెనాలికి చెందిన హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప నూతనంగా నిర్మించిన ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ వేడుకకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి లీసా గిల్, కేంద్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ వి.రామసుబ్రమణియన్ సహా పలువురు హైకోర్టు, జిల్లా కోర్టుల న్యాయమూర్తులు హాజరయ్యారు.

టెన్త్‌లో బాలికలదే పైచేయి

- రాష్ట్రస్థాయిలో గతేడాది కంటే దిగజారిన జిల్లా స్థానం
- గుంటూరు జిల్లాలో 88.89 శాతం ఉత్తీర్ణత నమోదు
- ఫలితాల సాధనలో సత్తా చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు
- ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో వేల మందికి 550కు పైగా మార్కులు
- విద్యాశాఖ మంత్రి లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో దిగజారిన స్థానం

విజయచిహ్నం చూపిస్తున్న బాలికలు

గుంటూరు ఎడ్యుకేషన్ : గురువారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో బాలికలు పైచేయి సాధించారు. గత మార్చిలో జరిగిన పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు హాజరైన 27,012 మంది విద్యార్థుల్లో 24,011 మంది ఉత్తీర్ణులయ్యారు. గుంటూరు జిల్లాలో 88.89 శాతం ఉత్తీర్ణత నమోదైంది. గతేడాది 88.53 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలో 4వ స్థానంలో నిలిచినా ఇప్పుడు రాష్ట్ర స్థాయిలో 8వ స్థానానికి పరిమితమైంది. మూడేళ్లుగా 89 శాతానికి ఉత్తీర్ణత శాతం మించడం లేదు. బాలురు 14,377 మంది పరీక్షలకు హాజరు కాగా 12,607 మంది ఉత్తీర్ణులయ్యారు. బాలుర ఉత్తీర్ణత శాతం 87.69 శాతం నమోదైంది. బాలికలు 12,635 మంది పరీక్షలు రాయగా, వారిలో 11,404 మంది ఉత్తీర్ణులయ్యారు. 90.26 శాతం ఉత్తీర్ణత నమోదు చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యుత్తమ ఫలితాలు

పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలను సాధించారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ, జెడ్పీ, మున్సిపల్, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల నుంచి టెన్త్ పరీక్షలు రాసిన పేద కుటుంబాల విద్యార్థులు ప్రతిభావంతులుగా నిలిచారు. ప్రైవేటు, కార్పొరేట్‌తో పోటీ పడి రాష్ట్రస్థాయిలో అధిక మార్కులు సాధించడంతోపాటు జిల్లాలో టాపర్లుగా నిలిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో అత్యధిక శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణులు కావడంతోపాటు మార్కులు సాధించిన విద్యార్థులు వందల మంది ఉన్నారు. పేద, మధ్య తరగతి తల్లిదండ్రులు ఆనందోత్సాహాలతో ఉన్నారు.

ప్రథమ శ్రేణిలో 20,504 మంది ఉత్తీర్ణులు

అత్యధిక శాతం మంది ప్రథమశ్రేణిలో ఉత్తీర్ణులైవారే ఉన్నారు. పరీక్షలు రాసిన 27,012 మందిలో 24,011 మంది ఉత్తీర్ణత సాధించారు. వారిలో 20,807 మంది ప్రథమ శ్రేణి పొందారు. మిగిలిన వారిలో 2,430 మంది ద్వితీయ, 774 మంది తృతీయశ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు.

17 ప్రభుత్వ బడుల్లో వందశాతం ఉత్తీర్ణత..

జిల్లాలోని 186 ప్రభుత్వ పాఠశాలల్లో 17 పాఠశాలలు నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. అదే విధంగా 90 శాతానికి పైగా ఉత్తీర్ణత నమోదు చేసినవి 54 ఉన్నాయి. 50 శాతంలోపు నమోదు చేసిన పాఠశాలలు నాలుగు ఉన్నాయి. యాజమాన్యాల వారీగా ఏపీ రెసిడెన్షియల్ స్కూల్లో 97.67 శాతం, ప్రైవేటు పాఠశాలలు 95.51 శాతం, సోషల్ వెల్ఫేర్ 92.89, ట్రైబల్ వెల్ఫేర్ 78.94, జెడ్పీ 78.48, ఎయిడెడ్ 76.39, మున్సిపల్ 74.82, ప్రభుత్వ పాఠశాలల్లో 73.51 శాతం ఉత్తీర్ణత నమోదైంది.

■ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 550కుపైగా మార్కులు సాధించిన వేలాది మంది విద్యార్థులు గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో 550కుపైగా మార్కులు సాధించిన విద్యార్థులు వేల సంఖ్యలో ఉన్నారు. గతంతో పోల్చితే విద్యార్థులకు మార్కుల పరిధి విపరీతంగా పెరిగినట్టు కనిపిస్తోంది. వివిధ ప్రైవేటు పాఠశాలల్లో చదివిన విద్యార్థుల్లో గుంటూరు నగరంలోని పాతగుంటూరుకు చెందిన జి.దినేష్ 600 మార్కులకు 598 మార్కులు సాధించారు. అదే విధంగా గోరంట్లకు చెందిన పలకలూరి స్వేచ్ఛ 598, అమరావతికి చెందిన కె. ఇందువదన 598 మార్కులు సాధించారు. 597, 596 మార్కులతో పాటు 550 నుంచి 595 వరకు సాధించిన విద్యార్థులు వేలాదిగా ఉండటం గమనార్హం. ప్రభుత్వ పాఠశాలల్లో 586కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులు ఉన్నారు.

మంత్రి లోకేష్ జిల్లాలో దిగజారిన స్థానం

విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రాతినిధ్యం వహిస్తున్న గుంటూరు జిల్లా స్థానం రాష్ట్రస్థాయిలో దిగజారింది. మారుమూల ప్రాంతమైన పార్వతీపురం మన్యం జిల్లా 96.07 శాతం ఉత్తీర్ణతతో రాష్ట్రస్థాయిలో అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రానికి నడిబొడ్డున ఉన్న గుంటూరు జిల్లాలో 88.89 శాతంతో 8వ స్థానానికి పరిమితం కావడం గమనార్హం. విద్యాశాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లాలో టెన్త్‌లో ఉత్తీర్ణత 88.89 శాతానికి పరిమితం కావడంపై విద్యావేత్తలు, ఉపాధ్యాయులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

మెరిసిన మనోళ్లు

- రాష్ట్రస్థాయిలో 598 మార్కులు కైవసం
- భావి ఇంజినీర్లుగా ఎదగాలని ఆకాంక్ష

గుంటూరు ఎడ్యుకేషన్ : గురువారం విడుదలైన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 600 మార్కులకుగానూ గుంటూరు జిల్లా నుంచి అత్యధికంగా 598 మార్కులను సాధించిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటారు. టెన్త్‌లో టాప్ మార్కులు కైవసం చేసుకున్న విద్యార్థులు భవిష్యత్తులో ఇంజినీర్లుగా ఎదగాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు.

సామాన్య కుటుంబం నుంచి టాపర్

మా స్వస్థలం పాత గుంటూరులోని వినోభానగర్. నాన్న దుర్గారావు చిన్నతనంలోనే మరణించారు. అమ్మ స్వర్ణకుమారి ప్రైవేటు ఉద్యోగం చేస్తూ చదివిస్తున్నారు. ఇంగ్లిషులో రెండు మార్కులు తగ్గాయి. మిగతా అన్ని సబ్జెక్టుల్లో వంద మార్కుల చొప్పున వచ్చాయి. పాఠశాలలో ఉపాధ్యాయుల బోధనతో పాటు రోజువారీ పరీక్షల్లో ఎప్పటికప్పుడు తప్పులను సరిదిద్దుకుని మంచి ఫలితాల సాధన దిశగా ముందుకెళ్లాను. ముఖ్యంగా పాఠ్య పుస్తకాలను క్షుణ్ణంగా చదవడం ద్వారానే ఈ స్థాయిలో ఫలితాలు సాధించా.

– జి.దినేష్ (598 మార్కులు)

ఐఐటీలో సీటు సాధనే లక్ష్యం

మా స్వస్థలం గుంటూరు శివారులోని గోరంట్ల. నాన్న వెంకట్రావు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుడు. అమ్మ నాగలక్ష్మి వార్డు సచివాయంలో ఉద్యోగి. ఇంగ్లిషు, ఫిజికల్ సైన్సులో ఒక్కో మార్కు చొప్పున తగ్గాయి. ఇంటర్మీడియేట్‌లో ఎంపీసీ గ్రూపులో చేరి, ఐఐటీలో సీటు సాధించాలనే లక్ష్యంతో ఉన్నా.

– పలకలూరి స్వేచ్ఛ ప్రియదర్శిని (598 మార్కులు)

ప్రణాళికాబద్ధంగా చదివా...

మా స్వస్థలం అమరావతి. నాన్న శివప్రసాద్ వ్యవసాయం చేస్తున్నారు. అమ్మ విమలాదేవి గృహిణి. ఇంగ్లిషు, హిందీలో ఒక్కొక్క మార్కు చొప్పున తగ్గాయి. ప్రణాళికాబద్ధంగా చదవడం, ఉపాధ్యాయుల సలహాలు పాటిస్తూ, ఎప్పటికప్పుడు సందేహాలను నివృత్తి చేసుకోవడం ద్వారా అధిక మార్కుల సాధనకు దోహదపడింది.

– కె.ఇందువదన (598 మార్కులు)

మంగళగిరి విద్యార్థికి రాష్ట్ర స్థాయి ర్యాంకు

మంగళగిరి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన టెన్త్ ఫలితాల్లో మంగళగిరి శ్రీచైతన్య పాఠశాలలో చదివిన పి.సాయిహర్షకు 598 మార్కులు వచ్చాయి. చక్కగా చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచాడు. రాష్ట్ర స్థాయిలో రెండవ ర్యాంకు సాధించిన సాయిహర్షను యాజమాన్యం అభినందించింది.

రుణం ఇప్పిస్తానంటూ రూ.6.70 లక్షల మోసం

లక్ష్మీపురం: సోషల్ మీడియాలో ఓ గుర్తు తెలియని వ్యక్తి రూ.6.70 లక్షలు తీసుకుని మోసం చేసిన ఘటనపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గుంటూరు నగరంలోని పోస్టల్ కాలనీకి చెందిన పట్టపు శ్రీనివాసరావు అనే వ్యక్తి వ్యాపారం చేస్తున్నారు. పర్సనల్ లోన్ అవసరమై సోషల్ మీడియాలో లోన్ ఇప్పిస్తానంటూ వచ్చిన ఫోన్ నంబర్‌కు శ్రీనివాసరావు ఫోన్ చేసి సంప్రదించారు. అయితే గుర్తు తెలియని వ్యక్తి పర్సనల్ లోన్ కింద రూ.40 లక్షలు వరకు మంజూరు చేయిస్తానంటూ నమ్మబలికాడు. అయితే రూ.40 లక్షల లోన్ మంజూరు కావల్సిన పలు రకాల చార్జీల పేరుతో సుమారు రూ.6.70 లక్షల నగదు ఆన్‌లైన్ ద్వారా బదిలీ చేయించుకున్నాడు. లోన్ మంజూరు కాకపోగా ఇంకా అనేక ఖర్చులు ఉన్నాయంటూ అదనంగా డబ్బులు చెల్లించాల్సిందిగా డిమాండ్ చేయడం ప్రారంభించాడు. దీంతో శ్రీనివాసరావుకు అనుమానం కలిగి నిలదీయడంతో ఫోన్ లిఫ్ట్ చేయడం ఆపేశాడు. సైబర్ క్రైం అని గ్రహించి దిక్కుతోచక అరండల్‌పేట పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రికార్డు స్థాయిలో రూ. 69.27 కోట్లు వసూలు

నెహ్రూనగర్: గుంటూరు నగరంలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను ఏక మొత్తంగా ముందస్తు చెల్లించే వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన 5 శాతం రాయితీని నగర ప్రజలు సద్వినియోగం చేసుకున్నారని, మొత్తంగా రూ.69.27 కోట్ల ఆస్తి పన్ను వసూలైనట్లు నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పన్నులు చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో ముందస్తు పన్ను కింద రూ.56.27 కోట్లు వసూలు కాగా, ఈ ఏడాది ఆ రికార్డును బ్రేక్ చేస్తూ రూ.69.27 కోట్లు వసూలు చేసినట్లు తెలిపారు.

నేటి నుంచి ఇళ్ల గణన

- జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ
- వ్యక్తిగత సమాచారం చాలా సురక్షితం

గుంటూరు వెస్ట్: జనగణన 2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సి.ఎం.సాయికాంత్ వర్మ పిలుపునిచ్చారు. శుక్రవారం నుంచి ప్రారంభం కానున్న ఇళ్ల గణనపై అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 62,434 కుటుంబాలు స్వీయ గణనలో వివరాలు నమోదు చేసుకున్నాయని తెలిపారు. జనగణన పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరుగుతోందన్నారు. జిల్లాలో 3,803 హౌస్ లిస్టింగ్ బ్లాక్‌లను ఏర్పాటు చేశామన్నారు. 4,046 మంది ఎన్యుమరేటర్లను, 720 సూపర్ వైజర్లను, 23 మంది ఛార్జ్ అధికారులను నియమించామన్నారు. ఇందులో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బంది 3213, జూనియర్ సహాయకులు 383 మంది, సీనియర్ సహాయకులు 220 మంది, ఇతరులు 950 మంది ఉన్నారని తెలిపారు. సిబ్బంది అందరికీ శిక్షణ నిర్వహించామని చెప్పారు. ఎన్యుమరేటర్లకు జనగణనకు అవసరమయ్యే కిట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఎన్యుమరేటర్లు అంకితభావంతో పనిచేసి సరైన డేటా సేకరణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. స్వీయ గణన ఏప్రిల్ 16 నుంచి 30వ తేదీ వరకు అవకాశం కల్పించగా, ఇళ్ల గణన మే 1వ తేదీ నుంచి మే 30వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే ఎన్యుమరేటర్స్‌కి, సూపర్‌వైజర్లకు శిక్షణ ఇచ్చామని తెలిపారు. సమావేశంలో నగర పాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్.ఎస్.కె.ఖాజావలి, సీపీఓ పి.శేషశ్రీ, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్

మాట్లాడుతున్న కార్యదర్శి సయ్యద్ జియావుద్దీన్

గుంటూరు లీగల్: చట్టాలపై మహిళలకు అవగాహన అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ అన్నారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు గురువారం మహిళా ప్రాంగణంలోని వన్ స్టాప్ సెంటర్‌లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. మహిళా ప్రాంగణంలోని వన్ స్టాప్ సెంటర్‌లో ఉన్న బాధిత మహిళలతో ఆయన మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. న్యాయ పరమైన సలహాలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా వారికి అందే చట్టాల గురించి వివరించారు. కార్యక్రమంలో వన్ స్టాప్ సెంటర్ లీగల్ కౌన్సెలర్ శాంతకుమారి, సిబ్బంది పాల్గొన్నారు. ఐపీడీ కాలనీ, సాయికృష్ణ నగర్‌లోని ప్రజ్వల కమ్యూనిటీ డెవలప్‌మెంట్ సొసైటీ ఓల్డ్ ఏజ్ హోమ్‌ను సందర్శించి అక్కడ ఉన్న వృద్ధులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. చట్టాల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశ్రమం ప్రెసిడెంట్, ప్యానెల్ అడ్వకేట్ కట్టా కాళిదాసు, పారా లీగల్ వలంటీర్స్ పాల్గొన్నారు.

శేషవాహనంపై నారసింహుడు

మంగళగిరి టౌన్: గుంటూరు జిల్లా మంగళాద్రిలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో స్వామి వారి జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఆలయ ముఖ మండపంలో గురువారం ఉదయం విశేష అభిషేకం, విశేష అలంకరణ నిర్వహించారు. అనంతరం విష్వక్సేన పూజ, పుణ్యాహవచనం, పారమాత్మిక నారసింహ హోమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం స్వామి నామకరణ మహోత్సవం నిర్వహించారు. ఉత్సవ మూర్తులను శేష వాహనంపై అధిష్ఠింపజేశారు. ఉత్సవాల ఏర్పాట్లను ఆలయ కార్యనిర్వహణాధికారి కె.సునీల్‌కుమార్ పర్యవేక్షించారు.

సుబ్రహ్మణ్యస్వామిని సేవలో ఎన్‌హెచ్‌ఆర్‌సీ చైర్మన్

తెనాలి రూరల్: మండలంలోని పెదరావూరు గ్రామంలోగల అభయ హస్త సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో కేంద్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ వి.రామసుబ్రమణియన్ దంపతులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. విద్యా గణపతి, బాలాంబిక సమేత సర్వ హితేశ్వర స్వామి వార్లను దర్శించుకున్నారు. ఆలయ నిర్వాహకులు చింతపల్లి సుబ్రహ్మణ్య శర్మ, సహాయకుడు పోలేపెద్ది రామకృష్ణ, ఆలయ అర్చకుడు శుభం శర్మ, మార్కెట్ యార్డు వైస్‌చైర్మన్ పాలడుగు సురేంద్ర, కిక్కూరి శ్రీనివాసరెడ్డి తదితరులు జస్టిస్ రామసుబ్రమణియన్ దంపతులకు స్వాగతం పలికారు.

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్:- శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, నందలి సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేదీ 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిష్టర్డై ఉన్నాము. శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మరియు బ్రాంచ్ ఆఫీస్ : గుంటూరు 1 వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/సహ ఋణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు ఋణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువుకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖాదారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు	ఎన్‌పిఎ తేది 30-06-2014	డిమాండ్ నోటీసు తేది 15-04-2026
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. GUNBRTF1209290003, తేది.29-09-2012 1) చలవాది శంకర్, తండ్రి : మోహన్ రావు, వయస్సు సుమారు 33 సంవత్సరాలు, Occ: శ్రీ కార్తికేయ జ్యువెలర్స్, R/o హెచ్ నెం. 9-163, ఈస్ట్ బజార్, గోరంట్ల, గుంటూరు జిల్లా-522034. 2) చలవాది కోటేశ్వరరావు, తండ్రి : మోహన్ రావు, వయస్సు సుమారు 49 సంవత్సరాలు, Occ: R/o హెచ్ నెం.9-152, తూర్పు బజార్, గోరంట్ల, గుంటూరు జిల్లా-522034. 3) అమరావతి శరభలింగం, తండ్రి : ఆంజనేయులు, వయస్సు సుమారు 43 సంవత్సరాలు, Occ: Asm, సౌత్ సెంట్రల్ రైల్వే గుంటూరు, R/o హెచ్ నెం. 3-28-17/4, 28 బ్లాక్, 3-24-1 నుండి 3-28-18/53-7 వరకు, సోషల్ వెల్ఫేర్ బాయ్స్ హాస్టల్ నార్త్ సైడ్ హోల్ బీఆర్ గ్రౌండ్, గుంటూరు జిల్లా-522034.	ఋణం మొత్తం రూ.8,00,000/- (అక్షరాల ఎనిమిది లక్షల రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ. 29,17,842/- (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల పదిహేడు వేల ఎనిమిది వందల నలభై రెండు రూపాయలు మాత్రమే) తేది 15-04-2026 నాటికి

చలవాది శంకర్ గారికి చెందిన షెడ్యూల్ స్థిరాస్తి వివరములు:
గుంటూరు జిల్లా, కొరిటిపాడు సబ్-జిల్లా, గోరంట్ల గ్రామ పంచాయతీ పరిధి, గోరంట్ల గ్రామం, డి నెం.376/5 నందు మొత్తం ఎ. 0.26 సెంట్లు విస్తీర్ణం [illegible] 422.23 చ.మీటర్ల ఖాళీ స్థలం కలదు. హద్దులు: తూర్పు: ... - 83.9 అడుగులు, దక్షిణం: రోడ్డు - 43.1 అడుగులు, పడమర: ... - 72.7 అడుగులు, ఉత్తరం: ... - 45.6 అడుగులు.
పైన పేర్కొన్న విస్తీర్ణం 505 చ.గ.లు లేదా 422.23 చ.మీటర్ల ఖాళీ స్థలం మాత్రమే. (ఈ ఆస్తి S.R.O. కొరిటిపాడు యొక్క డాక్యుమెంట్ నెం.16/2012 కు సంబంధించినది).

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు ఇతర ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులను కోరడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు వర్తించే రూల్స్ క్రింద సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకొనుటకు చర్యలు తీసుకోబడును.

ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
నమోదిత కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032.
బ్రాంచ్ ఆఫీస్:- శ్రీరామ్ ఎన్‌క్లేవ్, అన్నపూర్ణ నగర్, 5వ లేన్, ఇన్నర్ రింగ్ రోడ్డు, గోరంట్ల, గుంటూరు-522034.

డిమాండ్ నోటీసు
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002, నందలి సెక్షన్ 13(2) అనుసరించి డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్" గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బ్రాంచ్-II చెన్నై, తేదీ 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీనాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిష్టర్డు కంపెనీ అయి ఉన్నాము మరియు నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిష్టర్డై ఉన్నాము. శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 వద్ద మరియు బ్రాంచ్ ఆఫీస్ : మంగళగిరి వద్ద కలిగి ఉన్న మేము ఈ దిగువ నోటీసును జారీచేయడమైనది. (ఇక పై కంపెనీ/ఋణదాతగా పిలువబడుతుంది).

దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/సహ ఋణగ్రహీతలు/గ్యారంటార్లు/శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్న సదరు ఋణగ్రహీతలు/గ్యారంటర్లు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3తో చదువుకోవల్సిన సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేదీ వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటు వంతున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, చార్జీలు వగైరాను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/గ్యారంటర్లు తనఖాదారుణగ్రస్తులను కోరుతూ SARFAESI చట్టం, 2002 లోని సెక్షన్ 13(2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు.

వారి చివరిగా తెలిసిన చిరునామాలోని వారికి జారీ చేయబడిన నోటీసులు అందచేయబడక తిరిగి వచ్చినందున సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన ద్వారా వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్- సెక్షన్ (8) లోని నిబంధనలను చూడవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/సహ-ఋణగ్రహీత(లు)/ హామీదారు(ల) పేరు	ఎన్‌పిఎ తేది 07-02-2026	డిమాండ్ నోటీసు తేది 14-04-2026
ఎంటర్‌ప్రైజ్ ఫైనాన్స్ లోన్ అగ్రిమెంట్ నెం. MANGLTF2501230004, తేది.24-01-2025 1) మట్టుపల్లి SVPR హరీష్, తండ్రి : హరి ప్రసాద్, ఫ్లాట్ నెం.102, 40/A లహరి వెంకట సాయి రెసిడెన్సీ, భవానీ నగర్ 1వ లైన్, యాదవుల దొంక దగ్గర, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు జిల్లా-522034. 2) మట్టుపల్లి హరి ప్రసాద్, తండ్రి : పాండురంగారావు, ఫ్లాట్ నెం.102, 40/A లహరి వెంకట సాయి రెసిడెన్సీ, భవానీ నగర్ 1వ లైన్, యాదవుల దొంక దగ్గర, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు జిల్లా-522034. 3) పోతూరి రంజిత్ కుమార్, తండ్రి : హరి నారాయణ, ఫ్లాట్ నెం. 302, శ్రీ సాయి సిరి సదన్, ఆకిరా రెస్టారెంట్ రోడ్ ఎదురుగా, ఇన్నర్ రింగ్ రోడ్, ఫేజ్-2, గోరంట్ల, గుంటూరు జిల్లా-522034.	ఋణం మొత్తం రూ.20,00,000/- (అక్షరాల ఇరవై లక్షల రూపాయలు మాత్రమే)	మొత్తం బకాయి: రూ. 22,37,793/- (అక్షరాల ఇరవై రెండు లక్షల ముప్పై ఏడు వేల ఏడు వందల తొంభై మూడు రూపాయలు మాత్రమే) తేది 14-04-2026 నాటికి

మట్టుపల్లి SVPR హరీష్ గారికి చెందిన షెడ్యూల్ స్థిరాస్తి వివరములు:
ఐటమ్ నెం.1: గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఫిరంగిపురం సబ్-జిల్లా, రేపూడి గ్రామ పంచాయతీ ఏరియా, రేపూడి గ్రామం, డి నెం.315-B2A నందు విస్తీర్ణం ఎ. 0.84 సెంట్లు వ్యవసాయేతర భూమిని ప్లాట్లుగా విభజించగా, అందులోని ప్లాట్ నెం.10 నందు విస్తీర్ణం 227.05 చ.గ.ల స్థలం కలదు. హద్దులు: తూర్పు: ఇతరుల భూమి - 45.2 అడుగులు, దక్షిణం: రోడ్డు - 47.11 అడుగులు, పడమర: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు - 45 అడుగులు, ఉత్తరం: ఫ్లాట్ నెం.9 లోని స్థలం - 45.5 అడుగులు.
పైన పేర్కొన్న ప్లాట్ నెం.10 నందు విస్తీర్ణం 227.05 చ.గ.ల స్థలం మాత్రమే. (ఈ ఆస్తి S.R.O. ఫిరంగిపురం యొక్క డాక్యుమెంట్ నెం.1782/2023 లోని ఐటమ్ నెం.1 కు సంబంధించినది).
ఐటమ్ నెం.2: గుంటూరు జిల్లా, గుంటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, ఫిరంగిపురం సబ్-జిల్లా, రేపూడి గ్రామ పంచాయతీ ఏరియా, రేపూడి గ్రామం, డి నెం.315-B2A నందు విస్తీర్ణం ఎ. 0.84 సెంట్లు వ్యవసాయేతర భూమిని ప్లాట్లుగా విభజించగా, అందులోని ప్లాట్ నెం.18 నందు విస్తీర్ణం 166.66 చ.గ.ల స్థలం కలదు. హద్దులు: తూర్పు: 30 అడుగుల వెడల్పు గల రోడ్డు - 30 అడుగులు, దక్షిణం: ప్లాట్ నెం.19 లోని స్థలం - 50 అడుగులు, పడమర: ఇతరుల భూమి - 30 అడుగులు, ఉత్తరం: ప్లాట్ నెం.17 లోని స్థలం - 50 అడుగులు.
పైన పేర్కొన్న ప్లాట్ నెం.18 నందు విస్తీర్ణం 166.66 చ.గ.ల స్థలం మాత్రమే. (ఈ ఆస్తి S.R.O. ఫిరంగిపురం యొక్క డాక్యుమెంట్ నెం.1782/2023 లోని ఐటమ్ నెం.2 కు సంబంధించినది).

పైన తెలిపిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు ఇతర ఛార్జీలతోపాటు పైన తెలిపిన బకాయి మొత్తాన్ని చెల్లించవలసిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు/హామీదారులను కోరడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(4) క్రింద మరియు వర్తించే రూల్స్ క్రింద సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకొనుటకు చర్యలు తీసుకోబడును.

ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

స్టాక్ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
583	180
76,913	23,998

విదేశీ సూచీలు

నాస్‌డాక్	24,730	▲	57
డోజోన్స్	49,519	▲	658
ఎఫ్‌టీఎస్‌ఈ 100	10,371	▲	158
డాక్స్	24,243	▲	288
షాంఘై	4,112	▼	5
నికాయ్	59,285	▼	633

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎస్‌బీఐ	93.08	96.12
£	బ్రిటన్ పౌండ్	ఎస్‌బీఐ	125.86	130.33
€	యూరో	ఎస్‌బీఐ	108.75	112.80
¥	జపాన్ యెన్ (100)	ఎస్‌బీఐ	58.00	58.70
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎస్‌బీఐ	65.36	62.00
S$	సింగపూర్ డాలర్	థామస్‌కుక్	72.08	75.86
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	24.33	25.96
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	24.95	26.23
¥	చైనా యువాన్	థామస్‌కుక్	13.03	14.85

వొడాఫోన్ ఐడియాకి భారీ ఊరట

ఏజీఆర్ బాకీల భారాన్ని 27% తగ్గించిన కేంద్రం

న్యూఢిల్లీ: టెలికం సంస్థ వొడాఫోన్ ఐడియాకి కేంద్రం భారీ ఊరటనిచ్చింది. ఏజీఆర్ (సవరించిన స్థూల ఆదాయం) బాకీలను పునఃసమీక్షించిన మీదట 27 శాతం మేర తగ్గించింది. దీనితో కంపెనీ కట్టాల్సిన బాకీ రూ. 64,046 కోట్లకు దిగివచ్చింది. దీన్ని చెల్లించేందుకు అయిదేళ్ల మారటోరియం కూడా లభించింది. అటుపైన పదేళ్ల వ్యవధిలో రెండు రకాలుగా చెల్లించాల్సి ఉంటుంది. 2031-32 నుంచి 2034-35 వరకు ఏటా కనీసం రూ. 100 కోట్లు చొప్పున కట్టాలి. ఆ తర్వాత మిగతా మొత్తాన్ని 2035-36 నుంచి 2040-41 మధ్య కాలంలో ఆరేళ్ల వ్యవధిలో ఏటా సమాన వాయిదాల్లో చెల్లించాలి. కంపెనీ కట్టాల్సిన బాకీలను కొన్నాళ్లు ఫ్రీజ్ చేస్తూ కేంద్ర క్యాబినెట్ 2025 డిసెంబర్ 31న ప్యాకేజీనిచ్చిన సంగతి తెలిసిందే. అప్పటికి సంస్థ కట్టాల్సిన మొత్తాన్ని రూ. 87,695 కోట్లుగా నిర్ణయించారు. అయితే, మరోసారి మదింపు చేసిన మీదట తుది మొత్తాన్ని నిర్ణయించే బాధ్యతను టెలికం శాఖకు (డాట్) కమిటీ అప్పగించారు. తాజాగా డాట్ కమిటీ ఈ మేరకు బాకీలను ఖరారు చేసినట్లు స్టాక్ ఎక్స్ఛేంజీలకు వొడాఫోన్ ఐడియా తెలియజేసింది.

యూజ్డ్ కార్లే ముద్దు

- రూ.6.58 లక్షల కోట్లకు మార్కెట్
- 2031 నాటికి దాదాపు రెట్టింపు
- రెడ్‌సీర్ సంస్థ అంచనాలు

ముంబై: యూజ్డ్ కార్ల (అప్పటికే మరొకరు వినియోగించిన) మార్కెట్ భారీగా విస్తరిస్తోంది. 2031 నాటికి 70 బిలియన్ డాలర్ల విలువకు (రూ.6.58 లక్షల కోట్లు) యూజ్డ్ కార్ల మార్కెట్ చేరుతుందని కన్సల్టెన్సీ సంస్థ రెడ్‌సీర్ తెలిపింది. ప్రస్తుతం ఈ మార్కెట్ పరిమాణం 35 బిలియన్ డాలర్లుగా ఉంది. కార్లను వేగంగా మార్చడం, ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీ, ఫీచర్లతో కొత్త కార్లు మార్కెట్ ప్రవేశం చేస్తుండడం, భద్రతా ప్రమాణాల్లో మార్పులు, వినియోగదారుల ప్రాధాన్యతలు, కొనుగోలు చేసే స్థాయిలో ధరలు (అందుబాటు) ఉండడం తదితర అంశాలతో అంతర్జాతీయంగా యూజ్డ్ కార్లకు భారత్ అత్యంత ఆకర్షణీయ మార్కెట్‌గా మారినట్టు రెడ్‌సీర్ నివేదిక పేర్కొంది. అంతర్జాతీయంగా యూజ్డ్ కార్లలో ప్రస్తుతం భారత్ ఐదో అతిపెద్ద మార్కెట్‌గా ఉంటే, ఈ దశాబ్దం చివరికి అమెరికా, చైనా తర్వాత మూడో స్థానానికి చేరుకోనుంది. 2030-31 సంవత్సరంలో రిటైల్ యూజ్డ్ కార్ల విక్రయాలు కోటి యూనిట్లుగా ఉంటాయని ఈ నివేదిక అంచనా. సగటున ఒక్కో కారు విక్రయ ధర రూ.6.5-6.9 లక్షలుగా ఉంటుందని రెడ్‌సీర్ పేర్కొంది.

4-5 ఏళ్లకే మార్చేస్తున్న వైనం..

దేశంలో పునర్వినియోగ కార్ల మార్కెట్ వృద్ధికి ఎన్నో అంశాలు మద్దతుగా నిలుస్తున్నాయి. 2020-21 నాటికి ఒక కారును 7-8 ఏళ్లు వినియోగించిన తర్వాతే కొత్త కారుకు అప్‌గ్రేడ్ అయ్యే వారు. 2030-31 నాటికి కార్లను మార్చే కాల వ్యవధి 4-5 ఏళ్లకు తగ్గిపోనుందని రెడ్‌సీర్ అంచనా. ముఖ్యంగా మెట్రోలు, టైర్-1 నగరాలు ఈ డిమాండ్‌ను నడిపిస్తున్నాయి. అసంఘటిత రంగం నుంచి.. నిర్మాణాత్మక, విశ్వసనీయ మార్కెట్‌గా ఇది మార్పు చెందుతోందని రెడ్‌సీర్ స్ట్రాటజీ కన్సల్టెంట్స్ అసోసియేట్ పార్ట్‌నర్ కుశాల్ భట్నాగర్ పేర్కొన్నారు. ఒకవైపు పెరుగుతున్న ఆదాయ స్థాయిలు, మరోవైపు యూజ్డ్ కార్లకు రుణ సదుపాయం లభిస్తుండడం డిమాండ్, సరఫరాను పెంచుతున్నాయని చెప్పారు. 2031 మార్చి నాటికి భారత్‌లో 28 కోట్ల గృహాలకు యూజ్డ్ కార్ల కొనుగోలు సామర్థ్యం ఉంటుందని ఈ నివేదిక అంచనా వేసింది. యూజ్డ్ కార్ల రుణ మార్కెట్ సైతం 30-40%కి పెరుగుతుందని పేర్కొంది. ప్రస్తుతం యూజ్డ్ కార్ల అమ్మకాల్లో 80% అసంఘటితంగానే జరుగుతున్నాయంటూ.. ఈ మార్కెట్ వృద్ధికి భారీ అవకాశాలున్నాయని తెలిపింది.

ఫోన్‌పే యూజర్లు @ 70 కోట్లు

న్యూఢిల్లీ: ఫిన్‌టెక్ సంస్థ ఫోన్‌పే యూజర్లు గణనీయంగా పెరుగుతున్నారు. 2026 ఏప్రిల్ 29 నాటికి తమ ప్లాట్‌ఫాంలో రిజిస్టర్ చేసుకున్న వారి సంఖ్య 70 కోట్లు దాటినట్లు సంస్థ తెలిపింది. తొలి 10 లక్షల మంది యూజర్ల స్థాయిని చేరడానికి 136 రోజులు పట్టగా, ప్రస్తుతం ప్రతి 6 రోజులకు ఈ మైలురాయిని దాటేస్తున్నామని పేర్కొంది. 2023-25 ఆర్థిక సంవత్సరాల మధ్య కాలంలో యూజర్ల సంఖ్య వార్షికంగా 56.25 శాతం వృద్ధి చెందినట్లు కంపెనీ వ్యవస్థాపకుడు, సీఈవో సమీర్ నిగమ్ తెలిపారు. మరిన్ని ఆర్థిక సాధనాలను అందుబాటులోకి తేవడంపై దృష్టి పెడుతున్నట్లు వివరించారు.

77,000 దిగువకు సెన్సెక్స్

ముంబై: క్రూడాయిల్ ధరలు భారీగా పెరగడం, విదేశీ ఇన్వెస్టర్ల వరుస విక్రయాలతో గురువారం దేశీయ స్టాక్ మార్కెట్ దాదాపు ఒక శాతం నష్టపోయింది. సెన్సెక్స్ 583 పాయింట్లు కోల్పోయి 76,913 వద్ద ముగిసింది. నిఫ్టీ 180 పాయింట్లు పతనమై 23,998 వద్ద నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాల ప్రభావంతో సూచీలు ఉదయమే బలహీనంగా మొదలయ్యాయి. జాతీయ, అంతర్జాతీయ బలహీనతల కారణంగా ప్రథమార్ధమంతా తీవ్ర అమ్మకాల ఒత్తిడికి లోనయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 1,238 పాయింట్లు పతనమై 76,258 వద్ద, నిఫ్టీ 381 పాయింట్లు కోల్పోయి 23,797 వద్ద ఇంట్రాడే కనిష్టాన్ని తాకాయి. అయితే మిడ్ సెషన్ నుంచి దిగువ స్థాయిల్లో 'వాల్యు బయింగ్'తో పాటు సంస్థాగత ఇన్వెస్టర్ల 'పార్టిసిపేషన్'తో సూచీల నష్టాలు సగానికి పైగా భర్తీ అయ్యాయి. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలోని మొత్తం కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ దాదాపు రూ.5 లక్షల కోట్లు హరించుకుపోయి రూ.463.29 లక్షల కోట్లకు దిగివచ్చింది.

మిశ్రమంగా అంతర్జాతీయ మార్కెట్లు

ఆసియా మార్కెట్లలో జపాన్ (-1.07%), హాంగ్‌కాంగ్ (-1.30%), ఇండోనేషియా (-2.08%), దక్షిణ కొరియా (-1.39%), తైవాన్ (-0.97%) నష్టపోగా... సింగపూర్ (1.05%), చైనా (0.11%) పెరిగాయి. యూరప్‌లో బ్రిటన్ (1.37%), జర్మనీ (0.60%) రాణించాయి. ఫ్రాన్స్ (-0.08%) స్వల్పంగా నష్టపోయింది. అమెరికా స్టాక్ మార్కెట్లు 1 శాతం లాభాల్లో ట్రేడవుతున్నాయి.

- మహారాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా నేడు(శుక్రవారం) స్టాక్, ఫారెక్స్ మార్కెట్లకు సెలవు. శని, ఆదివారాలు సాధారణ సెలవు దినాలు కావడంతో మార్కెట్లు సోమవారం తిరిగి ప్రారంభమవుతాయి.

మార్కెట్ పతనం ఎందుకంటే

ఇరాన్ అణు కార్యక్రమాన్ని కట్టడి చేసే చర్యల్లో భాగంగా ఆ దేశ ఓడరేవులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జారీ చేసిన 'దీర్ఘకాలిక దిగ్బంధం' హెచ్చరికలు ప్రపంచ మార్కెట్లను వణికించాయి. ఈ పరిణామంతో సరఫరాకు ఆటంకం కలుగుతుందనే ఆందోళనల నేపథ్యంలో ముడి చమురు ధరలు భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడ్ ధర బ్యారెల్‌కు 123 డాలర్లకు చేరడం ఇన్వెస్టర్ల సెంటిమెంట్‌ను దెబ్బతీసింది.అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచినప్పటికీ, ద్రవ్యోల్బణంపై 'హాకిష్' (కఠిన) వైఖరిని ప్రదర్శించడంతో యూఎస్ బాండ్లపై రాబడులు నెల గరిష్టానికి చేరాయి. పెరుగుతున్న చమురు ధరలు, విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్ల (ఎఫ్‌ఐఐల) విక్రయాలతో డాలర్ మారకంలో రూపాయి విలువ చరిత్రాత్మక కనిష్ట స్థాయి 95.34 వద్దకు పడిపోయింది. వరుసగా ఆరో రోజూ ఎఫ్‌ఐఐలు నికర విక్రయదారులుగా కొనసాగడం మార్కెట్ పతనానికి ప్రధాన కారణమైంది.

'సాక్షి ప్లస్' ఈ-పేపర్‌లో ..	
అదానీ పోర్ట్స్ లాభం ప్లస్	బంగారం రూ. 2,000 బౌన్స్

హెచ్‌యూఎల్ లాభం జూమ్

- క్యూ4లో రూ. 2,994 కోట్లు
- షేరుకి రూ. 22 డివిడెండ్

న్యూఢిల్లీ: ఎఫ్‌ఎంసీజీ రంగ దిగ్గజం హిందుస్తాన్ యూనిలీవర్(హెచ్‌యూఎల్) గత ఆర్థిక సంవత్సరం(2025-26) చివరి త్రైమాసికంలో పటిష్ట ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 21% ఎగసి రూ. 2,994 కోట్లను తాకింది. అమ్మకాల పరిమాణంలో వృద్ధి, న్యూట్రిషన్‌ల్యాబ్‌లో వాటా విక్రయంతో ఆర్జన ఇందుకు తోడ్పాటునిచ్చాయి. 2024-25 ఇదే కాలంలో రూ. 2,475 కోట్లు ఆర్జించింది. న్యూట్రిషన్‌ల్యాబ్‌లో వాటా విక్రయంతో రూ. 247 కోట్లు లభించింది. మొత్తం ఆదాయం 5% బలపడి రూ. 16,580 కోట్లను తాకగా.. ప్రకటనలు, ప్రమోషనల్ వ్యయాలు 6 శాతం పెరిగి రూ. 1,509 కోట్లను తాకాయి. వాటాదారులకు షేరుకి రూ. 22 చొప్పున తుది డివిడెండ్ ప్రకటించింది. ఇందుకు జూన్ 23 రికార్డ్ డేట్. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర లాభం 41 శాతం జంప్‌చేసి రూ. 15,059 కోట్లయ్యింది. మొత్తం ఆదాయం 5% వృద్ధితో రూ. 65,219 కోట్లను తాకింది. ఈ కాలంలో వేజలైన్, సన్‌సిల్క్ బ్రాండ్లు రూ. 1,000 కోట్ల వార్షిక టర్నోవర్ అందుకున్నట్లు పేర్కొంది.

విభాగాలవారీగా..

క్యూ4లో హెచ్‌యూఎల్ ఆదాయంలో గృహ సంరక్షణ విభాగం నుంచి 9 శాతం అధికంగా రూ. 6,344 కోట్లు లభించింది. ఇది గత 11 క్వార్టర్లలో అత్యధికంకాగా.. సౌందర్యం, వెల్‌బీయింగ్ 13 శాతం వృద్ధితో రూ. 3,697 కోట్లను తాకింది. ఇక వ్యక్తిగత సంరక్షణ నుంచి 5 శాతం అధికంగా రూ. 2,229 కోట్లు సమకూరింది. చమురు మంట కారణంగా ముడిసరుకుల ధరలు బలపడుతుండటంతో పెరిగిన వ్యయాలను సర్దుబాటు చేసేందుకు ఉత్పత్తుల ధరలను పెంచనున్నట్లు కంపెనీ సీఈవో, ఎండీ ప్రియా నాయిర్ పేర్కొన్నారు.

ఫలితాల నేపథ్యంలో హెచ్‌యూఎల్ షేరు 2.7 శాతం క్షీణించి రూ. 2,251 వద్ద ముగిసింది.

దక్షిణాదిపై ఇవానా జ్యువెల్స్ దృష్టి

హైదరాబాద్‌లో స్టోర్ ప్రారంభం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ల్యాబ్ గ్రోన్ డైమండ్స్ బ్రాండ్ ఇవానా జ్యువెల్స్ .. లగ్జరీ ఆభరణాల రంగంలో విస్తరిస్తోంది. దక్షిణాది మార్కెట్లో విస్తరణలో భాగంగా హైదరాబాద్‌లో తమ 11వ స్టోర్‌ను ఏర్పాటు చేసింది. బెంగళూరుతో పాటు తెలుగు రాష్ట్రాల్లోని ఇతర ప్రధాన నగరాల్లో కూడా మరిన్ని ఔట్‌లెట్స్ ప్రారంభించనున్నట్లు సంస్థ డైరెక్టర్ యోగిత్ జిందాల్ తెలిపారు. డిజిటల్ బ్రాండ్‌గా ప్రయాణం ప్రారంభించి ఫిజిటల్ (ఆన్‌లైన్, భౌతిక స్టోర్స్) మోడల్‌లోకి మారినట్లు ఆయన వివరించారు. ఇప్పటికే ఢిల్లీ, ముంబై, పుణె, సూరత్ తదితర నగరాల్లో కార్యకలాపాలు ఉన్నట్లు వివరించారు. ల్యాబ్ గ్రోన్ డైమండ్ పోల్కీ విభాగంలో మార్కెట్ లీడరుగా ఎదిగినట్లు సంస్థ డైరెక్టర్ ఆయుషి జిందాల్ పేర్కొన్నారు. ప్రముఖ నటి మౌనీ రాయ్ ఈ బ్రాండ్‌కి ప్రచారకర్తగా వ్యవహరిస్తున్నారు.

సాక్షి స్పోర్ట్స్

భారత్ ప్రత్యర్థి చైనీస్ తైపీ

హోర్‌సెన్స్ (డెన్మార్క్): థామస్ కప్ పురుషుల బ్యాడ్మింటన్ టీమ్ టోర్నమెంట్ సెమీఫైనల్ బెర్త్ కోసం నేడు చైనీస్‌తైపీ జట్టుతో 2022 చాంపియన్ భారత జట్టు తలపడనుంది. భారత కాలమానం ప్రకారం ఈ మ్యాచ్ మధ్యాహ్నం గం. 1:30 నుంచి జరుగుతుంది. జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తారు. సింగిల్స్‌లో ప్రపంచ ఆరో ర్యాంకర్ చౌ టియెన్ చెన్... ఎనిమిదో ర్యాంకర్ లిన్ చున్ యి ... 21వ ర్యాంకర్ చి యు జెన్... డబుల్స్‌లో ప్రపంచ 14వ ర్యాంక్ చియు సియాంగ్ చియె-వాంగ్ చి లిన్... ప్రపంచ 16వ ర్యాంక్ లీ జె హుయె-యాంగ్ పో సువాన్ జోడీలతో చైనీస్ తైపీ పటిష్టంగా కనిపిస్తోంది. మరోవైపు భారత బలగాన్ని తక్కువ అంచనా వేయలేము. ప్రపంచ 11వ ర్యాంకర్ లక్ష్య సేన్, ప్రపంచ 18వ ర్యాంకర్ ఆయుశ్ శెట్టి, సీనియర్ స్టార్స్ కిడాంబి శ్రీకాంత్, హెచ్‌ఎస్ ప్రణయ్... డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి ద్వయం సహజశైలిలో మెరిపిస్తే భారత్‌కు సెమీఫైనల్ బెర్త్ ఖాయమనుకోవాలి.

గుజరాత్ ప్రతీకార విజయం

ఆర్‌సీబీపై కీలక గెలుపు

- 4 వికెట్లతో నెగ్గిన టైటాన్స్
- రాణించిన హోల్డర్, అర్షద్, గిల్

గిల్, హోల్డర్, రబాడ, సిరాజ్ సంబరం

అహ్మదాబాద్: ఐపీఎల్‌లో గత శనివారం బెంగళూరు వేదికపై 205 పరుగులు చేసి కూడా గుజరాత్ టైటాన్స్ ఓటమిని ఎదుర్కొంది. ఇప్పుడు సొంతగడ్డపై 'రిటర్న్' మ్యాచ్‌తో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)ను ఓడించి సరైన రీతిలో ప్రతీకారం తీర్చుకుంది. గురువారం జరిగిన ఈ పోరులో టైటాన్స్ 4 వికెట్ల తేడాతో ఆర్‌సీబీపై విజయం సాధించింది. టాస్ ఓడి ముందుగా బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 19.2 ఓవర్లలో 155 పరుగులకు ఆలౌటైంది. దేవ్‌దత్ పడిక్కల్ (24 బంతుల్లో 40; 5 ఫోర్లు, 2 సిక్స్‌లు) టాప్ స్కోరర్ కాగా, విరాట్ కోహ్లి (13 బంతుల్లో 28; 5 ఫోర్లు, 1 సిక్స్) రాణించాడు. అనంతరం గుజరాత్ 15.5 ఓవర్లలో 6 వికెట్లకు 158 పరుగులు చేసి గెలిచింది. శుబ్‌మన్ గిల్ (18 బంతుల్లో 43; 4 ఫోర్లు, 3 సిక్స్‌లు), జోస్ బట్లర్ (19 బంతుల్లో 39; 2 ఫోర్లు, 4 సిక్స్‌లు) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. 12 పరుగులు చేయడంతోపాటు, 2 వికెట్లు పడగొట్టి, 3 క్యాచ్‌లు పట్టిన హోల్డర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు లభించింది.

పడిక్కల్ జోరు...

ఓపెనర్ జాకబ్ బెతెల్ (5) విఫలం కాగా... కోహ్లి మాత్రం రబాడ తొలి ఓవర్లో వరుసగా 4, 4, 4, 4తో చెలరేగాడు. అయితే రబాడ తన తర్వాతి ఓవర్లో కోహ్లిని అవుట్ చేసి ప్రతీకారం తీర్చుకున్నాడు. సిరాజ్ ఓవర్లో 2 ఫోర్లు, సిక్స్‌తో పడిక్కల్ జోరు ప్రదర్శించినా... మరోవైపు 17 పరుగుల వ్యవధిలో ఆర్‌సీబీ నాలుగు వికెట్లు కోల్పోయింది. పాటీదార్ (19) ఎక్కువసేపు నిలవలేకపోగా, జితేశ్ శర్మ (1), టిమ్ డేవిడ్ (9), కృనాల్ పాండ్యా (4) విఫలమయ్యారు. రబాడ ఓవర్లో వరుసగా 4, 6తో పడిక్కల్ ధాటిని కొనసాగించగా, రషీద్ ఖాన్ ఓవర్లో షెఫర్డ్ (17) రెండు సిక్స్‌లు బాదాడు. అయితే వీరిద్దరు ఒకే స్కోరు వద్ద వెనుదిరగ్గా... 'ఇంపాక్ట్ ప్లేయర్'గా వచ్చిన వెంకటేశ్ అయ్యర్ (12) ప్రభావం చూపలేకపోయాడు. చివర్లో భువనేశ్వర్ (15 నాటౌట్) స్కోరును 150 దాటించాడు.

గెలిపించిన తెవాటియా...

ఛేదనలో సాయి సుదర్శన్ (6) తొందరగానే అవుటైనా... గుజరాత్‌కు కెప్టెన్ శుబ్‌మన్ గిల్ శుభారంభం అందించాడు. భువీ వేసిన తొలి ఓవర్లో వరుసగా 4, 6 కొట్టిన అతను హాజల్‌వుడ్ వేసిన తర్వాత వరుసగా 4, 4, 0, 6, 4, 6 (మొత్తం 24 పరుగులు) చెలరేగిపోయాడు. గిల్ అవుటైన తర్వాత బట్లర్ కూడా దూకుడు కొనసాగించాడు. హాజల్‌వుడ్ తర్వాతి ఓవర్లో వరుసగా 4, 6 కొట్టిన బట్లర్... సుయాశ్ ఓవర్లో రెండు వరుస సిక్స్‌లు బాదాడు. అయితే భువీ చక్కటి బంతికి అతనూ వెనుదిరిగాడు. ఆపై షెఫర్డ్ ఒకే ఓవర్లో షారుఖ్ (8), సుందర్ (12)ను పెవిలియన్ చేర్చడంతో టైటాన్స్‌పై ఒత్తిడి పెరిగింది. అయితే రాహుల్ తెవాటియా (17 బంతుల్లో 27 నాటౌట్; 4 ఫోర్లు) చివరి వరకు పట్టుదలగా నిలబడి జట్టును గెలిపించాడు.

స్కోరు వివరాలు

రాయల్ చాలెంజర్స్ బెంగళూరు ఇన్నింగ్స్: బెతెల్ (సి) రషీద్ (బి) సిరాజ్ 5; కోహ్లి (సి) రషీద్ (బి) రబాడ 28; పడిక్కల్ (బి) రషీద్ 40; పాటీదార్ (సి) హోల్డర్ (బి) అర్షద్ 19; జితేశ్ (సి) బట్లర్ (బి) హోల్డర్ 1; డేవిడ్ (సి) హోల్డర్ (బి) రషీద్ 9; కృనాల్ (సి) హోల్డర్ (బి) అర్షద్ 4; షెఫర్డ్ (సి) సుదర్శన్ (బి) హోల్డర్ 17; వెంకటేశ్ (సి) సుదర్శన్ (బి) అర్షద్ 12; భువనేశ్వర్ (నాటౌట్) 15; హాజల్‌వుడ్ (రనౌట్) 0; ఎక్స్‌ట్రాలు 5; **మొత్తం (19.2 ఓవర్లలో ఆలౌట్) 155. వికెట్ల పతనం:** 1-34, 2-35, 3-79, 4-80, 5-91, 6-96, 7-126, 8-126, 9-155, 10-155. **బౌలింగ్:** సిరాజ్ 4-0-38-1, రబాడ 4-0-44-1, హోల్డర్ 4-0-29-2, అర్షద్ 3.2-0-22-3, రషీద్ 4-0-19-2.

గుజరాత్ టైటాన్స్ ఇన్నింగ్స్: సాయి సుదర్శన్ (సి) జితేశ్ (బి) భువనేశ్వర్ 6; గిల్ (సి) కోహ్లి (బి) భువనేశ్వర్ 43; బట్లర్ (బి) భువనేశ్వర్ 39; సుందర్ (ఎల్బీ) (బి) షెఫర్డ్ 12; షారుఖ్ (సి) హాజల్‌వుడ్ (బి) షెఫర్డ్ 8; తెవాటియా (నాటౌట్) 27; హోల్డర్ (సి) పడిక్కల్ (బి) సుయాశ్ 12; రషీద్ (నాటౌట్) 7; ఎక్స్‌ట్రాలు 4; **మొత్తం (15.5 ఓవర్లలో 6 వికెట్లకు) 158. వికెట్ల పతనం:** 1-42, 2-57, 3-92, 4-109, 5-111, 6-141. **బౌలింగ్:** భువనేశ్వర్ 4-0-28-3, హాజల్‌వుడ్ 4-0-56-0, సుయాశ్ 3.5-0-44-1, షెఫర్డ్ 4-0-30-2

ఐపీఎల్‌లో నేడు

రాజస్తాన్ × ఢిల్లీ ; వేదిక: జైపూర్

రాత్రి 7: 30 గంటల నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

బౌండరీ మీటర్

4	1317	765	6

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

ఐపీఎల్-2026 పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	ర	పా	ర.రే
పంజాబ్	8	6	1	1	13	1.043
బెంగళూరు	9	6	3	0	12	1.420
హైదరాబాద్	9	6	3	0	12	0.832
రాజస్తాన్	9	6	3	0	12	0.617
గుజరాత్	9	5	4	0	10	-0.192
చెన్నై	8	3	5	0	6	-0.121
ఢిల్లీ	8	3	5	0	6	-1.060
కోల్‌కతా	8	2	5	1	5	-0.751
ముంబై	8	2	6	0	4	-0.784
లక్నో	8	2	6	0	4	-1.106

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, ర-రద్దు పా-పాయింట్లు, ర.రే-నెట్ రన్‌రేట్

పాటీదార్ క్యాచ్‌పై వివాదం

ఆర్‌సీబీ ఇన్నింగ్స్‌లో అనూహ్య ఘటన చోటు చేసుకుంది. అర్షద్ బౌలింగ్‌లో ఆర్‌సీబీ కెప్టెన్ పాటీదార్ పుల్ షాట్ కొట్టగా... డీప్ స్క్వేర్‌లెగ్ నుంచి పరుగెత్తుతూ వచ్చిన హోల్డర్ ముందుకు దూకుతూ క్యాచ్ అందుకున్నాడు. అయితే హోల్డర్ క్యాచ్ పట్టిన తర్వాత బంతి నేలకు తాకినట్లు రీప్లేలో స్పష్టంగా కనిపించింది. తన ఎడమ చేతిలో బంతిని ఉంచుకున్న హోల్డర్ తనను తాను నియంత్రించుకునే క్రమంలో బంతిపైనే పూర్తిగా భారం వేసి మరీ పైకి లేచాడు. అయితే థర్డ్ అంపైర్ అభిజిత్ భట్టాచార్య మాత్రం బంతిని హోల్డర్ సరిగానే పట్టుకున్నాడని, బంతిని పూర్తి నియంత్రణలో ఉంచుకున్నాడని భావిస్తూ అవుట్‌గా ప్రకటించాడు. దీంతో తీవ్ర అసహనాన్ని ప్రదర్శిస్తూ విరాట్ కోహ్లి, కోచ్ ఆండీ ఫ్లవర్ రిజర్వ్ అంపైర్ పరాశర్ జోషితో తీవ్రంగా వాదించినా లాభం లేకపోయింది.

25 శాతం జరిమానాతో సరి!

రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌పై బీసీసీఐ చర్య

న్యూఢిల్లీ: డ్రెస్సింగ్ రూమ్‌లో ఇ-సిగరెట్‌తో పొగ తాగుతూ (వేపింగ్) పట్టుబడిన రాజస్తాన్ రాయల్స్ కెప్టెన్ రియాన్ పరాగ్‌పై బీసీసీఐ చర్య తీసుకుంది. అయితే మరీ కఠినంగా వ్యవహరించకుండా స్వల్ప స్థాయి శిక్షతో సరిపెట్టింది. పరాగ్ మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించడంతో పాటు ఒక డీమెరిట్ పాయింట్ కూడా అతని ఖాతాలో వేసింది. క్రికెట్ గౌరవాన్ని తగ్గించే ఘటనగా పేర్కొంటూ పరాగ్‌కు శిక్ష వేస్తున్నట్లు ప్రకటించింది. 'ఐపీఎల్ నియమావళిలో ఆర్టికల్ 2.21ను పరాగ్ ఉల్లంఘించాడు. ఇది క్రికెట్‌ను అగౌరవపర్చే చర్య. తన తప్పును అంగీకరిస్తూ పరాగ్ శిక్షకు సిద్ధమయ్యాడు' అని బోర్డు పేర్కొంది. అయితే ఇలాంటి చర్యకు అవకాశం కల్పించిన రాజస్తాన్ రాయల్స్ టీమ్‌పై కూడా చర్య తీసుకోవాలని బీసీసీఐ భావిస్తోందని కార్యదర్శి దేవజిత్ సైకియా వెల్లడించారు. 'ఐపీఎల్ గౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ఆటగాళ్లు, అధికారులతో పాటు టీమ్ మేనేజ్‌మెంట్‌పై కూడా ఉంది. ఈ నేపథ్యంలో సదరు టీమ్‌పై కఠిన చర్య తీసుకునే అవకాశాలు పరిశీలిస్తున్నాం' అని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం న్యూ చండీగఢ్‌లో పంజాబ్ కింగ్స్ మ్యాచ్ సందర్భంగా పరాగ్ ఘటన చోటు చేసుకుంది. అతను డ్రెస్సింగ్ రూమ్‌లో కూర్చొని 'వేపింగ్' చేస్తున్నట్లుగా వీడియోల్లో స్పష్టంగా కనిపించింది. ఐపీఎల్ 19వ సీజన్ కోసం రాజస్తాన్ రాయల్స్ జట్టు రూ. 14 కోట్లకు పరాగ్‌ను రీటెయిన్ చేసుకుంది. మ్యాచ్‌కు రూ. 1 కోటి చొప్పున అతనికి లభిస్తుంది. ఈ నేపథ్యంలో జరిమానా రూపంలో పరాగ్ రూ. 25 లక్షలు చెల్లించే అవకాశముంది.

'క్రీడా యూనివర్సిటీతో గొప్ప ఫలితాలు'

తెలంగాణ ప్రభుత్వ ఆశాభావం

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని, అందుకు తగిన వాతావరణం కల్పించేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ అన్నారు. ఈ క్రమంలోనే తొలిసారి 'యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని ఏర్పాటు చేసినట్లు ఆయన చెప్పారు. ఈ యూనివర్సిటీలో త్వరలోనే పూర్తి స్థాయిలో కార్యకలాపాలు ప్రారంభించనున్న నేపథ్యంలో క్రీడలకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేక సదస్సును నిర్వహించింది. గచ్చిబౌలి స్టేడియంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా క్రీడలు, దాని అనుబంధ రంగాలతో సంబంధం ఉన్న పలువురు ప్రముఖులు పాల్గొని తమ అభిప్రాయాలు వెల్లడించారు. 'అటు క్రీడలు, ఇటు చదువుకు సమ ప్రాధాన్యం ఇస్తూ రెండు రంగాల్లోనూ అత్యుత్తమ ఫలితాలు అందించడమే యంగ్ ఇండియా యూనివర్సిటీ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం. ఈ లక్ష్యంతో యూనివర్సిటీ సఫలం అవుతుందనే నమ్మకం ఉంది' అని జయేశ్ రంజన్ చెప్పారు. గత రెండేళ్లుగా తెలంగాణ ప్రభుత్వం క్రీడాభివృద్ధికి సంబంధించి పలు కార్యక్రమాలు నిర్వహించిందని స్పోర్ట్స్ అథారిటీ మేనేజింగ్ డైరెక్టర్ సోనీబాలా దేవి అన్నారు. స్పోర్ట్స్ ఎడ్యుకేషన్, ఒలింపిక్ వాల్యూస్, స్పోర్ట్స్ సైన్స్, స్పోర్ట్స్ టెక్నాలజీ, పారా స్పోర్ట్స్ వంటి ఐదు వేర్వేరు అంశాలపై చర్చా కార్యక్రమాలు జరిగాయి. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్, ద్రోణాచార్య అవార్డీలు ఇస్మాయిల్ బేగ్, నాగపురి రమేశ్, స్పోర్ట్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ కిషోర్ గోపినాథన్ తదితరులు సదస్సులో పాల్గొన్నారు.

మెరిసిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినులు

మంగళగిరి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం గురువారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో మంగళగిరి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రతిభ చాటారని మంగళగిరి మండల విద్యాశాఖ అధికారి–2 బాబు పేర్కొన్నారు. మండల పరిధి 12 ప్రభుత్వ పాఠశాలల్లోని 715 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని.. అందులో 548 మంది(76.22శాతం) విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని తెలియజేశారు. పట్టణంలోని వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని కె.మహ వెంకట నాగలక్ష్మి 600 మార్కులకు గాను 583 మార్కులు సాధించి మండలంలో మొదటిస్థానంలో నిలిచినట్టు తెలియజేశారు. పెదవడ్లపూడి జడ్పీ హైస్కూల్ విద్యార్థిని మద్దిక శ్రీప్రియ 580 మార్కులతో మండల ద్వితీయస్థానం.. 579 మార్కులతో నూతక్కి జడ్పీహెచ్ హైస్కూల్ విద్యార్థిని సింధు, మంగళగిరి వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని సీహెచ్ పవిత్ర తృతీయస్థానాల్లో నిలిచారని పేర్కొన్నారు. మొదటిస్థానంలో నిలిచిన నాగలక్ష్మి తండ్రి కిందిస్థాయి వ్యాపారి. తన జీవిత లక్ష్యం ఏపీ ఇంజినీరింగ్ చేయాలని ఉన్నట్లు విద్యార్థిని మీడియాకు తెలిపింది. శ్రీప్రియ తండ్రి ఓ సాధారణ పెయింటర్.. ఆమె జీవిత లక్ష్యం సివిల్ సర్వీసెస్ అని పేర్కొంది. తృతీయ స్థానంలో నిలిచిన సింధు తండ్రి ఓ రైతు. ఆమె లక్ష్యం ఐఏఎస్ అని తెలియజేసింది. పవిత్ర తండ్రి బంగారం పని.. ఆమె లక్ష్యం ట్రిపుల్ ఐటీలో ఏఏ ఇంజినీరింగ్ చేయాలని తెలియజేశారు. మంగళగిరి పట్టణ పరిధిలోని వీవర్స్ కాలనీ మున్సిపల్ హైస్కూల్‌లో 204 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 165 మంది ఉత్తీర్ణత సాధించారు.. 500 మార్కులకు పైగా మార్కులను 32 మంది విద్యార్థులు సాధించినట్టు ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వరరావు తెలియజేశారు. ఎం.సత్య 576 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. పెదవడ్లపూడి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో 32 మంది విద్యార్థులకు గాను 30 మంది ఉత్తీర్ణత సాధించి 94 శాతం ఫలితాలు సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ పేర్కొన్నారు. పాఠశాలలో ఎం.శ్రీప్రియ 580, బి.యోగ్యత 576, సయ్యద్ నసీమా 569 మార్కులు సాధించినట్లు తెలిపారు. నూతక్కి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని కావ్య 578, మానస 567 మార్కులు సాధించినట్లు ప్రధానోపాధ్యాయులు రాజశేఖర్‌రావు తెలిపారు. 56 మంది హాజరుకాగా 48 మంది ఉత్తీర్ణతతో 86 శాతం సాధించినట్లు ఆయన తెలియజేశారు.

చింతక్రింది కనకయ్య ఉన్నత పాఠశాలలో..

మంగళగిరి పట్టణ పరిధిలోని చింతక్రింది కనకయ్య ఉన్నత పాఠశాలలో 64 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 46 మంది ఉత్తీర్ణత సాధించారు. కుల్దా దీవెన 540, ఉష్రశ్రీ 499, భవానీ 495 మార్కులు సాధించారని ప్రధానోపాధ్యాయులు వర లక్ష్మి తెలియజేశారు. చింతక్రింది కనకయ్య బాలికల ఉన్నత పాఠశాలలో 22 మంది విద్యార్థులకు హాజరు కాగా 18 మంది ఉత్తీర్ణత పొంది 82శాతం సాధించారని.. విద్యార్థిని పి.సాహితి 513, సాయిలత 496, లోహిత 454 మార్కులతో ఉతీర్ణులయ్యారని ప్రధానోపాధ్యాయులు తెలియజేశారు.

మహావెంకట నాగలక్ష్మి | ఎం.శ్రీప్రియ | సింధు | సీహెచ్ పవిత్ర

కావ్య | ఎం.సత్య | బి.యోగ్యత | సయ్యద్ నసీమ

మానస

సెయింట్ ఫ్రాన్సిస్‌లో

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణంలోని సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో 10వ తరగతి పరీక్షలకు 76 మంది హాజరు కాగా 100 శాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల డైరెక్టర్ కె.వి.ఫ్రాన్సిస్, ప్రిన్సిపల్ షబానా ఫ్రాన్సిస్ తెలిపారు. జంజనం మోక్షజ్ఞ 589 మార్కులు సాధించి పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచారని.. శివ యశ్వంత్, గోలి సుమతి 581 మార్కులతో ప్రతిభ కనబరిచారని తెలియజేశారు.

జంజనం మోక్షజ్ఞ (589)

క్లుప్తంగా

శ్రీ భూ వరాహ లక్ష్మీ నరసింహునికి ప్రత్యేక పూజలు

తాడేపల్లి రూరల్: తాడేపల్లి పట్టణ పరిధిలోని పోలకంపాడులో వేంచేసియున్న శ్రీ భూ వరాహ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గురువారం స్వామివారి జయంతి, వార్షికోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్ సీపీ మంగళగిరి నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి ప్రత్యేక పూజలు జరిపారు. ఆయన రాకను పురస్కరించుకుని కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు గుడిపూడి ఆంజనేయులు, నరసింహారావు, కొప్పనాతి మురళి, లొడగల శ్రీను, లొడగల గణపతి, సైకం కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి లోకేష్ కార్మికుల హామీని అమలు చేయాలి

తాడేపల్లి రూరల్: ఎన్నికలకు ముందు నారా లోకేష్ కార్మికులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ డిమాండ్ చేశారు. గురువారం తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురంలో ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు నిర్వహిస్తున్న దీక్షలను నాయకులు సాంబశివరావు, సుభాని, అంకయ్య, సువర్ణరమాదేవితో కలిసి ప్రారంభించి కార్మికులు మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కార్మికులు గత 513 రోజులుగా దీక్షలు నిర్వహిస్తున్నా ప్రభుత్వంలో స్పందన రాలేదని విమర్శించారు. దీక్షల్లో దానయ్య, పిచ్చయ్య, మల్లె గురవయ్య, దామవరపు నాగేశ్వరరావు, అల్లం విజయశ్రీ కూర్చొన్నారు. కార్యక్రమంలో శారమ్మ, రిబ్కా, నాగమల్లేశ్వరి, అన్నమ్మ, కాసమ్మ, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

సత్తా చాటిన విజేత హైస్కూల్

విద్యార్థులను అభినందిస్తున్న ఉమా మహేశ్వరరావు

కారంపూడి హాసిని, (591)

ఐ.జయంత్, (587)

సాహితి, (586)

మంగళగిరి టౌన్: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో మంగళగిరి మండలం విజేత హైస్కూల్ విద్యార్థులు సత్తా చాటారని పాఠశాల డైరెక్టర్ ఉమా మహేశ్వరరావు గురువారం తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు పాఠశాలలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కారంపూడి హాసిని 600 మార్కులకు గాను 591 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని అన్నారు. ఐ.జయంత్ 587, ఎల్.సాహితి 586, ఎం.గురుప్రవీణ్ 579, పి.భారత సింహారెడ్డి, కె.కృష్ణ వర్షిత 577 మార్కులు సాధించినట్లు తెలియజేశారు. పాఠశాలలోని 132 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 100శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. వారిలో 77 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఇందిరాదేవి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మేడే వేడుకలను జయప్రదం చేయాలి

తాడేపల్లి రూరల్: తాడేపల్లిలో శుక్రవారం జరిగే మేడే వేడుకలను జయప్రదం చేయాలని సీపీఐ తాడేపల్లి ప్రాంత సహాయకార్యదర్శి ఈదులమోడి వెంకయ్య పిలుపునిచ్చారు. మేడేను పురస్కరించుకుని గురువారం సీపీఐ పార్టీ తాడేపల్లి కార్యాలయంలో సీపీఐ తోరణాలు, పార్టీ జెండాలను ఏర్పాటు చేసి మేడే వేడుకలకు సిద్ధం చేశారు.

డాక్యుమెంట్ పోయినవి

పోకల మల్లేశ్వరి W/o. శివన్నారాయణ చిర్రావూరు వాస్తవ్యులు యొక్క సర్వే నెం. 45–6బి/1 గల ఆస్తి యొక్క రిజిస్టర్ డాక్యుమెంట్ బెరింగ్ నెంబర్ 7604/2012 పోయినవి. కావున ఎవరైనా దొరికినవారు ఈ క్రింది ఫోన్ నెంబరుకు తెలియపరచగలరు. మరియు దొరికిన డాక్యుమెంట్స్ ద్వారా ఎవ్వరైనా లావాదేవీలు జరిపిన అవి చెల్లవు అని తెలియజేయుచున్నాము.

✆ 97043 95555

'పది'లో మెరిసిన ప్రతిభావంతులు

లుక్కా సాయిచందన (579) | లోకం హర్ష నందిని (579) | వెంకటషణ్ముక ప్రియ (576) | జె.నిహాల్, (593) | ఎం.అఖిల, (584)

దుగ్గిరాల: మండలంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పదో తరగతి పరీక్ష ఫలితాల్లో సత్తా చాటారని ఎంఈఓ కె.శ్రీనివాసరావు, బీవీ కృష్ణరావు అన్నారు. పెదపాలెం పాఠశాలలో నూరు శాతం ఫలితాలు చాటారని.. మండలంలో లుక్కా సాయి చందన (పెదపాలెం), లోకం హర్ష నందిని(ఈమని) విద్యార్థినులు 579 మార్కులతో ప్రథమ స్థానం సాధించారన్నారు. దుగ్గిరాల బాలికల పాఠశాలకు చెందిన పెనుగొండ వెంకటషణ్ముక ప్రియ 576 మార్కులతో ద్వితీయ స్థానం.. సీహెచ్ శ్రీవిద్య 571 మార్కులతో మండలంలో తృతీయస్థానం సాధించారని తెలిపారు.

తాడేపల్లి రూరల్: 'పది' ఫలితాల్లో తాడేపల్లిలోని కళ్లం వెంకటరెడ్డి ఉన్నత పాఠశాల జిల్లా రెండో స్థానంలో నిలిచిందని ఉపాధ్యాయులు గురువారం తెలియజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి మాట్లాడుతూ.. తాడేపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో 187 మంది పరీక్షకు హాజరు కాగా 127 మంది ఉత్తీర్ణత సాధించారని తెలిపారు. జె.నిహాల్ 593 మార్కులు సాధించి గుంటూరు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో 2వ స్థానంలో నిలిచారని అన్నారు. 584 మార్కులతో ఎం.అఖిల ద్వితీయ స్థానం, 577 మార్కులతో బి.భాగ్యశ్రీలక్ష్మి తృతీయ స్థానం సాధించారని అన్నారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను తాడేపల్లి మండల విద్యాశాఖ అధికారి, తెనాలి ఎడ్యుకేషన్ డివిజన్ డిప్యూటీ డీఈఓ జి.శాంతకుమారి, ఎంఈఓ నాగేశ్వరరావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతిరెడ్డి అభినందించారు.

బి.భాగ్యశ్రీలక్ష్మి, (577)

నిందితులను కఠినంగా శిక్షించాలి

దుగ్గిరాల: ఆంధ్రజ్యోతి విలేకరి కె.జగన్‌మోహన్‌రెడ్డిని హత్యచేసిన నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని కోరుతూ దుగ్గిరాల మండల జర్నలిస్టులు మండల ఆర్ఐ మల్లేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ.. నిందితులను వెంటనే అరెస్ట్ చేయాలని.. బాధిత కుటుంబ సభ్యులకు ప్రభుత్వం నష్ట పరిహారం అందించాలని.. కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ప్రజాప్రయోజనాలకు పాటుపడే పాత్రికేయులపై దాడులను నియంత్రించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో జర్నలిస్టులు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, రమేష్, రాంబాబు, మధుబాబు, ఖాన్, కనకరాజు, సీపీఎం నాయకుల జెట్టి బాలరాజు, వై.బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు. అలానే పాత్రికేయులపై దాడులను ఖండిస్తున్నట్లు ఏపీ ఎమ్మార్పీఎస్ స్టేట్ లీగల్ సెల్ అధ్యక్షులు చిలువూరు నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. జర్నలిస్టులపై హత్యాకాండ హేయమైన దుశ్చర్య అని వివరించారు.

ఓబీసీ మహిళలకు సబ్‌కోటా కేటాయించాలి

మంగళగిరి టౌన్: చట్టసభల్లో మహిళలకు ఉమ్మడిగా కేటాయిస్తున్న 33శాతం రిజర్వేషన్‌లో ఓబీసీ మహిళలకు సబ్‌కోటా కేటాయించాలని.. లేకుంటే జాతీయ, రాష్ట్ర స్థాయిలో సమరశీల పోరాటాలే శరణ్యమని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంగం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు హెచ్చరించారు. మంగళగిరి పట్టణ పరిధిలోని సంఘ రాష్ట్ర కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్త్రీ, పురుషుల మధ్య అసమానతలు, వివక్షతల కారణంగానే కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో ప్రత్యేకంగా రిజర్వేషన్లు కేటాయిస్తోందని అన్నారు. ఆధిపత్య, పెత్తందారి మహిళలతో పోలిస్తే ఓబీసీ మహిళలు కూడా తీవ్ర అసమానతలు, వివక్షలకు గురై ఉన్నారని విమర్శించారు. ఓబీసీలే పార్టీలకు వెన్నుముకలంటూ పోటీపడే నేటి రాజకీయ వ్యవస్థల్లోని అన్ని పార్టీలు ఓబీసీలకు అన్యాయం చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. తమ వాణిని బలంగా వినిపించేందుకు రాష్ట్ర వ్యాప్తంగా ఓబీసీ మహిళలు సమస్యల పోరాటాలకు శ్రీకారం చుట్టారని పిలుపునిచ్చారు. సమావేశంలో సంఘ నాయకులు శివరామ్ బాబాజీ, డోకిపర్తి శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

పరీక్ష ఫలితాల్లో తాడేపల్లి విద్యార్థుల సత్తా


పి.అజీజ్ ఖాన్, (573) | ఆర్.సంతోష్‌రెడ్డి, (581) | వేదుల భవ్య, (593)

తాడేపల్లి రూరల్: ప్రభుత్వం గురువారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తాడేపల్లి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు సత్తా చాటారు. పెనుమాక వందేమాతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 133 మంది విద్యార్థులకు గాను 96 మంది ఉత్తీర్ణత సాధించారు. 573 మార్కులలో పి.అజీజ్ ఖాన్ పాఠశాల టాపర్‌గా నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.అనంతశివ తెలియజేశారు. సుందరయ్యనగర్‌లోని గుడ్‌న్యూస్ హైస్కూల్ విద్యార్థి ఆర్.సంతోష్‌రెడ్డి 581 మార్కులు సాధించినట్లు కరస్పాండెంట్ రెవ.ఫాదర్ కె.ఆరోగ్యదాస్ తెలిపారు. ప్రతిభావంతులను పాఠశాల అడ్మినిస్ట్రేటర్ రెవ. ఫాదర్ సుగంధన్, క్యాంపస్ ఇన్‌చార్జి రెవ.సెబాస్టియన్, ఉపాధ్యాయులు అభినందించారు. ఉండవల్లి సెంటర్‌లోని వంశీ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటినట్లు స్కూల్ డైరెక్టర్ పాపిరెడ్డి తెలిపారు. వేదుల భవ్య 593 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచారు. పూజిత 590 మార్కులతో ద్వితీయ స్థానం సాధించినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ బెజ్జం ప్రసాద్‌మాట్లాడుతూ 30 మంది విద్యార్థులు 500లకు పైగా మార్కులు సాధించారని పేర్కొన్నారు.

సూర్యనారాయణ సేవలు ఎనలేనివి

ఫిరంగిపురం: మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న జి.వెంకట సూర్యనారాయణ పదవీ విరమణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంచాయతీ సిబ్బంది, పలువురు నాయకులు సూర్యనారాయణను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తూ అందరి మన్ననలు పొందారని చెప్పారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీలు వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్‌రావు, ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి షేక్.ఫిరోజ్, సిబ్బంది పాల్గొన్నారు.

సీఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

తాడికొండ: రాజధాని ఏపీ సీఆర్డీఏ భవనంలో నిర్వహించనున్న 'నిజమైన హీరోలతో విందు' కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉన్నతాధికారులు, రాజకీయ ప్రముఖులు, వీవీఐపీలు, వీఐపీలతో గురువారం రాత్రి హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో చేపట్టిన విస్తృత భద్రతా, బందోబస్తు ఏర్పాట్లను గుంటూరు రేంజ్ ఐజీ సర్వ శ్రేష్ఠ త్రిపాఠీ, జిల్లా కలెక్టర్ సీఎం సాయికాంత్ వర్మ, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్‌లు పలు శాఖల ఉన్నతాధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో శాఖల వారీగా చేపట్టాల్సిన చర్యలపై సమగ్రంగా చర్చించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ రవికుమార్ బందోబస్తులో పాల్గొన్న పోలీస్ సిబ్బందికి విధి నిర్వహణలో పాటించాల్సిన ముఖ్య సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ హనుమంతు, తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్బీ డీఎస్పీ అలహరి శ్రీనివాస్, సీఐలు కొంకా శ్రీనివాసరావు, వాసు, ట్రాఫిక్ సీఐలు కోటేశ్వరరావు, వెంకటరావు, ఎస్బీ సీఐ రాంబాబు, ఇతర పోలీస్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

నాగార్జున విద్యార్థుల ప్రతిభ

కె.జ్యోత్స్న శ్రీ, (593)

మంగళగిరి టౌన్: పెదవడ్లపూడిలో గల నాగార్జున హైస్కూల్ విద్యార్థులు 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటినట్లు పాఠశాల డైరెక్టర్ జొన్నలగడ్డ రాఘవరావు గురువారం తెలిపారు. పాఠశాలకు చెందిన విద్యార్థి కె.జ్యోత్స్న శ్రీ 593 మార్కులతో పాఠశాలలో ప్రథమస్థానం సాధించినట్లు పేర్కొన్నారు. కె.స్ఫూర్తి 587, ఆర్.వర్షిణి 586, శరణ్యారెడ్డి 585, కనకసాయి యోషిత 583, కె.దేవిశ్రీ 581, సిరివెన్నెల 581, చంద్రశేఖర్ 581, ద్యూహిత చౌదరి 577, కె.నహూషా 577 మార్కులు సాధించినట్లు తెలిపారు. విజయానికి సహకరించిన విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సిబ్బందికి పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

కొర్రపాడు విద్యార్థుల ప్రభంజనం

బి.భువన చంద్రిక, (584)

మేడికొండూరు: ప్రభుత్వం గురువారం విడుదల చేసిన పదో తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొర్రపాడు విద్యార్థులు నూరుశాతం ఉత్తీర్ణత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కడియం జయరావు తెలిపారు. బి.భువన చంద్రిక 584 మార్కులతో ప్రతిభ చూపారని అన్నారు. 500లకు పైగా మార్కులు ఏడుగురికి వచ్చాయని వివరించారు. విద్యార్థుల ప్రతిభకు కృషి చేసిన ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ కోట వెంకటశివ అభినందనలు తెలిపారు.

వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

మేడికొండూరు: మండల కేంద్రంలో ఇటీవల మృతిచెందిన వైఎస్సార్ సీపీ గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ కుటుంబ సభ్యులు పార్టీ మండల నాయకులు, స్నేహితులు, అభిమానుల సహకారంతో గురువారం చలివేంద్రం ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా మండల ప్రజలకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేసవి దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేడికొండూరు జెడ్పీటీసీ కందుల సిద్ధయ్య, చంటి బాజీ, జయరావు, సుబ్బారెడ్డి, సుభాని, రాజేంద్ర ప్రసాద్, రమేష్, ఆరిఫ్, ఖాజా జానీ, నాగుల్, రఫీ, మూస, ఖాసీం, మహబూబ్ జానీ, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు సొమ్మసిల్లిన కానిస్టేబుల్

తాడికొండ: ఎండ వేడికి తాళలేక వడదెబ్బ తగిలి కానిస్టేబుల్ సొమ్మసిల్లి పడిపోయిన ఘటన కొల్లూరు మండలం లింగయ్యపాలెం వద్ద ఏపీసీఆర్డీఏ కార్యాలయం సమీపంలో గురువారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం.. ఓ కానిస్టేబుల్ విధుల్లో భాగంగా రోడ్డుపై విధులు నిర్వహిస్తుండగా ఎండ వేడిమి తాళలేక మధ్యాహ్నం 3 గంటల సమయంలో ఒక్కసారిగా సొమ్మసిల్లి పడిపోయారు. స్థానికులు గమనించి ప్రథమ చికిత్స అందించి ఆసుపత్రికి తరలించారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ నర్సింగ్(MPHW), ల్యాబ్ టెక్నీషియన్ (MLT), అగ్రికల్చర్‌అసిస్టెంట్, వెటర్నరీఅసిస్టెంట్, జనరల్ నర్సింగ్(GNM), M.S.M కాలేజీ, గోరంట్ల, GNT. 7386706839, 7780494333, 7386406839

REAL ESTATE

PLOT FOR SALE

■ రెసిడెన్షియల్ జోన్‌గా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో ఇంటి స్థలాలు, చ.గ కేవలం రూ.1000/–లకే సంప్ర॥ 9398875236, 9493392375

TOLET WANTED

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ విద్యాసంస్థ వారికి 2027 విద్యా సంవత్సరానికి గాను పలకలూరు లేదా పరిసర ప్రాంతాలలో 50000 నుండి 60000 చదరపు అడుగుల బిల్డింగ్ నిర్మించి అద్దెకు ఇవ్వదలచిన సొంత స్థలం యాజమానులు లేదా బిల్డర్స్ సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 91541 52894

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

WANTED

■ రేపల్లె (మం), లంకవాని దిబ్బ(గ్రా) లోని పట్నం ఫిషరీస్ ఆక్వాఫామ్స్ నందు పనిచేయుటకు ఫీడ్ బాయ్స్, సూపర్‌వైజర్స్ కావలెను. వ: 18సం॥ ఆపైన, సంప్ర॥ 9493110775

■ తెనాలిలోని కృష్ణ చికెన్ పౌల్ట్రీ నందు క్యాషియర్ కలెక్షన్ చేయుటకు స్టాఫ్ కావలెను. అ: 10th-డిగ్రీ, జీతం: 15–18వేలు, తెనాలి పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర॥ 9866424243

■ కృష్ణసాయి క్లాత్ సారీస్ నందు పనిచేయుటకు సేల్స్‌మెన్, హెల్పర్స్ స్త్రీలు/పురుషులు కావలెను. మంచి జీతం. ఇంట్రెస్ట్ వారు మాత్రమే సంప్ర॥ నాయర్‌హోటల్‌సెంటర్,లక్ష్మీపురం.9885513844

■ మండలాల వారీగా మార్కెటింగ్ లీడర్స్ (M) 100, (F)100 కావలెను. నెలకు అత్యధికంగా సంపాదించుకునే అవకాశం. LIC ఏజెంట్స్, రిటైర్డ్ టీచర్స్, గృహిణులు. సంప్ర॥ 9398875236

■ పిడుగురాళ్ళలో ప్రముఖ విద్యాసంస్థలో పనిచేయుటకు మెస్ సూపర్‌వైజర్స్, మెస్ ఇంఛార్జ్‌లు, వంటవారు (కుక్స్) టిఫిన్ మాస్టర్, కర్రీమాస్టర్, రైస్ మాస్టర్ కావలెను. సెల్: 88856 70754

■ 1.ఛార్టెడ్ అకౌంటెంట్ కనీసం 3 సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలి. 2.జూనియర్ మేనేజర్ (ఫ్యాక్టరీ ఆపరేషన్స్) కనీసం 5సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలి. గుంటూరు నగరమందు ప్రముఖ సీడ్స్ కంపెనీ నందు అవకాశములు కలవు. rkv230262@gmail.com సంప్ర॥ 9133642223, (whatsapp)

■ తాడేపల్లి, కుంచనపల్లి, రేవేంద్రపాడు ఏరియాలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీ, 15-17 వేలు శాలరీ అర్హత: టెన్త్, 45 సం॥ లోపు వారు ✆ 88014 97437

■ డ్వాక్రా మహిళలకు, నిరుద్యోగులకు, ఇంట్లో ఉంటూ పెట్టుబడి మీరే పెట్టుకొని పెన్సిల్స్, కొవ్వొత్తులు, తయారు చేసి మాకు ఇవ్వండి. వీక్లీ పేమెంట్. Ph.9640729906

గుంటూరు
7075167663
7075167541

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు ...



వేసవి సంజీవని సబ్జా

ఈ సీజన్‌లో వేడి చేసిందని అంటే ఇంట్లో అమ్మమ్మలు, నానమ్మలు 'సబ్జా గింజలు నాన బెట్టిన నీళ్లు తాగు' అని సలహా ఇస్తుంటారు. నిజంగానే సబ్జా గింజలు నానబెట్టిన నీళ్లు, నన్నారి, మజ్జిగ, లస్సీ, ఫలూదా, కొబ్బరి నీళ్లు... ఇవన్నీ ఎంత చలువ చేస్తాయో చూస్తూనే ఉంటాం. కాని సబ్జా గింజలు ఉపయోగించాలని చెప్తే తప్ప గుర్తు చేసుకోము.

స్వీట్ బేసిల్

సబ్జా గింజలు తులసి జాతికి చెందిన 'కామన్ బేసిల్' మొక్క విత్తనాలు. వీటిని 'స్వీట్ బేసిల్' లేదా 'టూక్‌మరియా' అని కూడా అంటారు. నల్లగా, నువ్వు గింజలకన్నా చిన్నగా ఉంటాయి. తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రలో విరివిగా పండిస్తున్నారు. ఎండని తట్టుకుని పెరిగే పంట కాబట్టే చలువ గుణం జాస్తి. సబ్జా గింజల్లో 'మ్యుసిలేజ్' అనే జిగురు పదార్థం ఉంటుంది. నీళ్లలో వేయగానే 30 రెట్లు ఉబ్బి, చుట్టూ జెల్లీ లాంటి పొర ఏర్పడుతుంది. ఈ జెల్లీనే శరీరంలోకి వెళ్లాక అంతర్గత ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. అందుకే దీన్ని 'నేచురల్ కూలెంట్' అంటారు. దీనిలో ఫైబర్, ఐరన్, ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలం.

బాడీ హీట్ తగ్గిస్తుంది

కడుపులో మంట, కళ్లు మండటం, యూరిన్ ఇన్ఫెక్షన్ – అన్నీ శరీరం వేడెక్కడం వల్లే. సబ్జా లోపల్నుంచి చల్లబరుస్తుంది. డీహైడ్రేషన్ రాకుండా కాపాడుతుంది. నీళ్లను పీల్చుకుని జెల్లీగా మారి, ఆ నీటిని కొంచెం కొంచెంగా శరీరానికి అందిస్తుంది. అందుకే ఎండలో తిరిగినా నీరసం రాదు. బయట తిండి, మసాలాలు తిని కడుపు మండుతుంటే గ్లాస్ సబ్జా నీళ్లు తాగితే 10 నిమిషాల్లో రిలీఫ్ వస్తుంది. షుగర్, బీపీ ఉన్న వాళ్లకు కూడా మంచిది.

పిల్లలు, స్త్రీలు, వృద్ధులకు ఎలా వాడాలి?

పిల్లలకు అర టీస్పూన్ గింజలు నానబెట్టి ఇవ్వాలి. ఎక్కువ ఇస్తే కడుపు ఉబ్బరం. రోజ్ మిల్క్, పుచ్చకాయ జ్యూస్‌లో కలిపితే మారు మాట్లాడకుండా తాగేస్తారు. వేసవిలో చెమటకాయలు, మూత్రంలో మంట రాకుండా సబ్జా గింజలు కాపాడతాయి. స్త్రీలకు నెలసరి సమయంలో కడుపులో మంట, వేడి చేస్తుంటే సబ్జా మజ్జిగ చాలా మంచిది. బాలింతలకు పాలు పడతాయి. ఐరన్ ఉండటం వల్ల నీరసం తగ్గుతుంది. (గమనిక: గర్భిణులు మొదటి 3 నెలలు డాక్టర్‌ని అడిగి వాడాలి) వృద్ధులకు మలబద్ధకం, అసిడిటీ, నిద్రలేమిలకు సబ్జా మంచి మందు. రాత్రి పడుకునే ముందు గోరువెచ్చని పాలల్లో స్పూన్ నానిన సబ్జా వేసుకుని తాగితే సుఖ నిద్ర పడుతుంది.

వడ దెబ్బకు

ఎండలో బయటికి వెళ్లే అరగంట ముందు ఒక గ్లాస్ నిమ్మ సబ్జా షర్బత్ తాగి వెళ్లండి. సబ్జా శరీరంలో నీటిని నిలుపుతుంది కాబట్టి డీహైడ్రేట్ అవరు. తలకు టోపీ, కడుపులో సబ్జా – ఇక వడదెబ్బ మీ జోలికి రాదు.

వడదెబ్బ తగిలితే వాంతులు, విరోచనాలు, తల తిరగడం వస్తుంది. అప్పుడు వెంటనే నీడలోకి చేర్చి, తడి గుడ్డతో ఒళ్లు తుడవాలి. ఒక గ్లాస్ చల్లటి నీళ్లలో 2 స్పూన్ల నానిన సబ్జా + చిటికెడు ఉప్పు + చెంచాడు చక్కెర కలిపి తాగించాలి. ఇది ఓఆర్ఎస్ కంటే ఎక్కువ పని చేస్తుంది. తల మీద, అరికాళ్లకి నానిన సబ్జాని పట్టులా వేస్తే వేడి వెంటనే దిగుతుంది. ఇది మన బామ్మల చిట్కా.

సో... సబ్జాకి జిందాబాద్ అనండి. సూర్యనారాయణ బాబాయ్‌ని ఈ నల్ల గింజలతో శాంతింపచేసుకోండి.

ఎలా వాడాలి?

ముఖ్య నియమం ఏమిటంటే సబ్జా గింజల్ని ఎప్పుడూ నానబెట్టకుండా తినకూడదు. నేరుగా తింటే కడుపులో వెళ్లి ఉబ్బి నొప్పి వస్తుంది. 1 టీస్పూన్ సబ్జా గింజలకు ఒక గ్లాస్ నీళ్లు పోసి 15-20 నిమిషాలు నానబెట్టాలి. నల్ల గింజలు తెల్లటి జెల్లీతో ఉబ్బుతాయి. అప్పుడు వాడుకోవాలి.

పెరుగు అన్నంలో: అన్నంలో పెరుగు కలిపాక, 1 స్పూన్ నానబెట్టిన సబ్జా వేసుకుని తింటే కడుపుకి చలువ, రుచికి రుచి.

రాగి జావ/ అంబలిలో: వేసవిలో తాగే రాగి జావలో సబ్జా కలిపితే డబుల్ కూలింగ్.

ఫ్రూట్ సలాడ్‌లో: పుచ్చకాయ, ఖర్బూజా ముక్కల మీద సబ్జా చల్లుకుని తింటే పిల్లలు ఇష్టంగా తింటారు.

పానీయాలలో ఎలా వాడాలి?

నిమ్మ షర్బత్ + సబ్జా: ఒక గ్లాస్ చల్లటి నీళ్లలో నిమ్మరసం, కొద్దిగా బెల్లం, చిటికెడు ఉప్పు, 2 స్పూన్లు నానిన సబ్జా వేసి తాగితే - ఇదే వేసవి అమృతం.

రోజ్ మిల్క్/ ఫలూదా: పిల్లలు ఇష్టపడే ఫలూదాలో ప్రధానమైనది సబ్జానే. పాలల్లో రోజ్ సిరప్, సబ్జా, ఐస్ వేసుకుంటే సరిపోతుంది.

మజ్జిగ సబ్జా: మజ్జిగలో కరివేపాకు, కొత్తిమీరతో పాటు సబ్జా వేసి తాగితే వడదెబ్బ దరిచేరదు.

కొబ్బరి నీళ్లు సబ్జా: కొబ్బరి బోండాం నీళ్లలో సబ్జా వేసుకుంటే 'నేచురల్ ఎలక్ట్రోలైట్ డ్రింక్' రెడీ.

● నేడు బుద్ధ పూర్ణిమ

లిటిల్స్‌కు బుద్ధ స్టోరీస్

'సకల సౌకర్యాలూ ఉన్నాయి. మనఃశాంతి లేదు'
'ఎంత ప్రయత్నించినా కోపాన్ని తగ్గించుకోలేకపోతున్నాను'
'చిన్న చిన్న విషయాలకే ఆందోళన పడుతుంటాను'
'ఆత్మన్యూనతతో ఏ పనీ చేయలేకపోతున్నాను'...
ఇలాంటి మాటలు ఎక్కడో ఒకచోట వినబడుతుంటాయి. ఈ సమస్యలకు పరిష్కారాలు వ్యక్తిత్వ వికాసనిపుణులు, మోటివేషనల్ స్పీకర్స్ మాటల్లోనే వెదుక్కుంటాం. అయితే బుద్ధుడి కథల్లో ఎన్నో సమస్యలకు, ఎన్నో పరిష్కారాలు ఉన్నాయి. వాటిని పిల్లలతో చదివిస్తే... నైతిక విలువలతో కూడిన వారి భవిష్యత్‌కు ఆ కథలు పునాదిగా పనిచేస్తాయి. మచ్చుకు కొన్ని కథలు...

మనస్సుకు కొంత సమయం ఇవ్వు!

ధ్యానం ముగిసిన తరువాత బుద్ధుడి దగ్గరకు వచ్చిన ఒక శిష్యుడు ఆయనతో ఇలా అన్నాడు... 'ఈరోజు నాకు చాలా కోపంగా ఉంది. వృద్ధురాలైన మా తల్లిని చూసుకోవడానికి మా అన్న తిరస్కరిస్తున్నాడు. అతనికి ఏం చెప్పాలో నాకు తెలియడం లేదు' శిష్యుడు చెప్పింది విన్న బుద్ధుడు... 'దయచేసి దగ్గరలో ఉన్న చెరువు నుండి నా కోసం గిన్నెడు నీళ్లు తీసుకురాగలవా?' అని అడిగారు. అతడు వెంటనే చెరువు దగ్గరికి వెళ్లాడు. అక్కడ కొన్ని జంతువులు చెరువును దాటి వెళ్లడం వల్ల నీళ్లు మురికి అయ్యాయి. ఆ శిష్యుడు బుద్ధుడి దగ్గరకు వచ్చి 'చెరువు నీరు తాగడానికి యోగ్యంగా లేవు' అని చెప్పాడు. 'మనం ధ్యానం చేద్దాం' అన్నాడు బుద్ధుడు. కొద్దిసేపటి తరువాత...శిష్యుడిని నీళ్లు తీసురమ్మని అడిగాడు బుద్ధుడు. చెరువు దగ్గరికి వెళ్లాడు శిష్యుడు. నీళ్లు స్వచ్ఛంగా ఉండడంతో బుద్ధుడికి ఈసారి నీళ్లు తీసుకురాగలిగాడు. నీళ్లు తాగిన బుద్ధుడు ఇలా అన్నాడు... 'నీ మనసు ఒక చెరువులాంటిది. నీకు కోపపూరితమైన ఆలోచనలు వచ్చినప్పుడు బురద నీళ్లలాగే మనసు కూడా నిరూపయోగకరంగా మారుతుంది. మనస్సుకు కొంత సమయం ఇవ్వు. కోపం శాంతించనివ్వు. అప్పుడు నీ మనస్సే నీకు సమాధానం ఇస్తుంది'



సూత్రాలు కాదు... స్ఫూర్తి ముఖ్యం

బుద్ధుడు తన శిష్యుడితో కలిసి దట్టమైన అడవి గుండా ఒక గ్రామం నుండి మరో గ్రామానికి ప్రయాణిస్తున్నాడు. వారికి ఎదురుగా ఒక నది వచ్చింది. వారు నదిలోకి అడుగుపెట్టబోతుండగా ఒక యువతి పరుగెత్తుకుంటూ వచ్చి నది దాటడానికి సహాయం చేయాల్సిందిగా వేడుకుంది. బుద్ధుడు క్షణం కూడా సంకోచించకుండా ఆ యువతిని తన వీపుపై ఎత్తుకొని నదిని దాటాడు. ఆ తరువాత... తనను వేధిస్తున్న ప్రశ్నను బుద్ధుడిని అడిగాడు శిష్యుడు....

'ఓ మహర్షి! మనం బ్రహ్మచర్య దీక్ష తీసుకున్నాం. అయినా మీరు ఆ స్త్రీని మీతోపాటు నదిలోకి తీసుకెళ్లారు. ఇది మన సూత్రాలకు విరుద్ధం కాదా?'

బుద్ధుడు నవ్వి ఇలా అన్నారు: 'కుమారా! నేను అవసరంలో ఉన్న తోటి మనిషికి సహాయం చేయడానికి ఆ స్త్రీని ఒడ్డున వదిలి పెట్టాను. నువ్వే ఆమెను ఇంకా నీ మనసులో మోస్తున్నావు'

చివరకు శిష్యుడు గ్రహించాడు. దీక్షలోని పదాలు ముఖ్యం కాదు అందులోని స్ఫూర్తి ముఖ్యం అని. మనకు ఉండే భౌతిక భారం కన్నా మన ఆలోచనలే పెద్ద భారం అని.

వజ్రాల కంటె విలువైన సందేశం

ఒక శిష్యుడు బుద్ధుడి దగ్గరకు వచ్చి 'పేదరికంతో విసిగివేసారి పోయాను. నాకు సంపద కావాలి' అన్నాడు. అప్పుడు బుద్ధుడు 'ఈ చెట్ల వరుసను చూడు. ప్రతి చెట్టు కింద ఒక నిధి పెట్టె పాతిపెట్టి ఉంది. నువ్వు దానిని తీసుకొని ధనవంతుడివి కావచ్చు' అన్నారు. ఆ శిష్యుడు చాలా సంతోషించి తవ్వడానికి సిద్ధమయ్యాడు. మొదటి చెట్టును తవ్వడం మొదలు పెట్టిన కొద్దిసేపటికి వెండి ఉన్న నిధి పెట్టె దొరికింది. అతను కాసేపు ఆలోచించి ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. రెండవ చెట్టు కింద తవ్వగా బంగారంతో నిండిన ఒక పెట్టె దొరికింది. అతడు కాసేపు ఆలోచించి ఇంకా ముందుకు వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. ఆ చెట్టుకింద ఇప్పటివరకు చూసిన వాటిలోకెల్లా అతి పెద్ద పెట్టె ఉంది. తన జీవితంలో ఎన్నడూ చూడని విలువైన వజ్రాలు అందులో ఉన్నాయి. అయినా, అతనికి ఇంకా కావాలనిపించింది.

చివరి చెట్టు దగ్గరికి వెళ్లి తవ్వాడు. అతడికి ఆశ్చర్యం కలిగేలా ఒక చిన్నపెట్టె కనిపించింది. ఆ పెట్టెలో ఇలా రాసి ఉంది...'అవకాశాలు నీ దారిలోకి వస్తూనే ఉంటాయి. వాటిని నువ్వు అందిపుచ్చుకోవచ్చు. కానీ మితిమీరిన దురాశ ఎల్లప్పుడూ పతనానికి దారితీస్తుంది' ఈ సందేశంతో శిష్యుడు గుణపాఠం నేర్చుకున్నాడు. ఆ తరువాత ఎప్పుడూ దురాశకు లోనుకాలేదు.

యానిమేటెడ్ కథలు

బుద్ధుడి కథలు యానిమేటెడ్ వీడియోల రూపంలో యూట్యూబ్‌లో ఉన్నాయి. 'మ్యాజిక్‌బాక్స్ ఇంగ్లీష్ స్టోరీస్, 'గీతాంజలి–కార్టూన్ ఫర్ కిడ్స్'... మొదలైన యూట్యూబ్ చానల్స్‌లో బుద్ధ స్టోరీస్ ఫర్ కిడ్స్ విభాగాలు ఉన్నాయి. లిటిల్ బుద్ధ: ఏ పీస్‌ఫుల్ జర్నీ, బుద్ధా'స్ లెస్సన్స్, 28–లైఫ్ చేంజింగ్ బుద్దిస్ట్ స్టోరీస్(దట్ విల్ రీషేప్ యువర్ లైఫ్ ఫర్ ఎవర్), ది బుద్ధ అండ్ ది హోమ్‌లెస్ మ్యాన్ స్టోరీ, లెజెండ్ ఆఫ్ బుద్ధ...ఇలా ఎన్నో యానిమేటెడ్ వీడియోలు (యూట్యూబ్)లో, బుద్ధ విజ్‌డమ్ స్టోరీస్, బుద్ధ మోటివేషన్ స్టోరీ... మొదలైనవి ఇన్‌స్టాగ్రామ్‌లో అందుబాటులో ఉన్నాయి.

శంకర 'మంచి కథలు'



తెలుగులో రైటింగ్ స్కిల్స్ పెంపొందించుకోవడానికి ఉపయోగపడే పుస్తకం...అమరావతి కథలు. సత్యం శంకరమంచి రాసిన అమరావతి కథలు పెద్దలకే కాదు పిల్లలకూ బాగా నచ్చుతాయి. ఈ పుస్తకంలో 'కానుక' అనే అద్భుతమైన కథ ఉంది. రాకుమారుడు బుద్ధుడై తిరిగి వచ్చిన నాటి కథ ఇది. 'మంగళ వాద్యాలు మోగాయి. వీథుల్లో జనం కిక్కిరిసి ఉన్నారు. అల్లడుగో బుద్ధుడు! అల్లదే వెలుగు! వీథుల నిండా వెన్నెల!' 'రాజ్యమేలవలసిన రాజు లోకాన్నంతా ఏలుతున్నాడంట!' 'అంత సుకుమారుడు అడవుల ఏ ఎండకాసెనో, ఏ వాన తడిసెనో, ఏ ముళ్లబాట నడిచెనో, ఏ కసరుకాయ కొరికెనో...' 'రాజకుమారుడు సన్యాసి అయ్యాడు. రత్న కిరీటం లేదు. మణిహారాలు లేవు. కాషాయాంబరాలతో, చిరునవ్వుతో అందరి కళ్లలోకి చూస్తున్నాడు. ఆకాశంలోంచి కాంతిగోళం భూమిని తాకినట్టుంది'.. ఇలాంటి వాక్యాలెన్నో మనసుకు హత్తుకుపోతాయి.

సినిమా

సత్యవాన్ సావిత్రి

● కీర్తి సురేష్

ఓ సామాజిక అంశం కోసం కోర్టులో లాయర్‌గా వాదనలు వినిపించనున్నారట కీర్తి సురేష్. ఆమె ప్రధాన పాత్రలో నటించిన తమిళ సినిమా 'సత్యవాన్ సావిత్రి'. దర్శకుడు మిస్కిన్ ఈ సినిమాలో మరో లీడ్ రోల్ చేశారు. ప్రవీణ్ ఎస్. విజయ్ ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. గురువారం ఈ సినిమా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో కీర్తి సురేష్, మిస్కిన్ లాయర్స్‌గా నటించారని తెలిసింది. మరో వైపు తెలుగులో వెంకటేశ్–కల్యాణ్‌రామ్ హీరోలుగా నటిస్తున్న సినిమాలోను, విజయ్ దేవరకొండ 'రౌడీ జానర్దన'లోనూ కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్నారు.

భోగి లెక్క భగ్గుమంటది!


● అనుపమ

'ఇగో... మా కందులోళ్ల ఆడబిడ్డ... కందుల సులోచనా రాణిని కలువుర్రి... ఈమె మోదుగాకు లెక్క... అగ్గిపువ్వు లెక్క... బుగ్గ లెక్క ఉంటది కానీ... ముట్టుకుంటే భోగి లెక్క భగ్గుమంటది' అని చెబుతున్నారు దర్శకుడు సంపత్ నంది. ఆయన దర్శకత్వంలో శర్వానంద్ హీరోగా రూపొందుతున్న చిత్రం 'భోగి'. అనుపమా పరమేశ్వరన్, డింపుల్ హయతి హీరోయిన్లుగా నటిస్తున్నారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పణలో కేకే రాధా మోహన్ నిర్మిస్తున్నారు. 1960 కాలమానంలో తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దు నేపథ్యంలో సాగే ఈ సినిమాలో గంగ పాత్రలో శర్వానంద్ నటిస్తున్నారు. కందుల సులోచనా రాణి పాత్రలో అనుపమా పరమేశ్వరన్ నటిస్తున్నట్లుగా వెల్లడించి, ఆమె ఫస్ట్ లుక్‌ను విడుదల చేశారు. ''గంగా అనే తుఫాన్‌లాంటి పాత్రకు ఆత్మలా నిలిచే సులోచన పాత్ర కథలో కీలకంగా ఉంటుంది. మోదుగ ఆకులతో ఆకుపళ్లెం తయారు చేస్తూ జీవనం సాగించే పల్లెటూరి అమ్మాయి సులోచన పాత్రలో అనుపమా పరమేశ్వరన్ పూర్తిగా లీనమయ్యారు. ఈ పాత్రలో డైలాగ్ ఉచ్చారణ, భావోద్వేగాలను సహజత్వంగా పలికించడం కోసం అనుపమ బాగా సాధన చేశారు.'' అని యూనిట్ పేర్కొంది. ఈ సినిమా ఆగస్టు 28న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ కానుంది.

అమ్మోరే దిగినాది...


● విక్రమ్ సహిదేవ్

విక్రమ్ సహిదేవ్, సంధ్య వశిష్ట జంటగా నటించిన సినిమా 'అనకాపల్లి'. దర్శకుడు నక్కిన త్రినాథరావు ఈ సినిమాకు కథ, స్క్రీన్ ప్లే అందించి, ఓ కీలక పాత్రలో నటించారు. ఖగేష్ తమ్మినేని దర్శకత్వంలో భవ్య శ్రీ మూవీ మేకర్స్, నక్కిన నెరేటివ్స్ పతాకంపై కాండ్రేగుల నాయుడు, నక్కిన త్రినాథరావు నిర్మించిన ఈ చిత్రం జూన్ 5న విడుదల కానుంది. ఈ సినిమా నుంచి 'అమ్మోరు దిగినాది... అమ్మోరే దిగినాది..' అనే పాట లిరికల్ వీడియోను విడుదల చేశారు. ''కుంకాల పోగుంది... పసుపంటి నేలుంది... కాగడాల చమురు కాలుతూ నవ్వింది.... ఘల్లన్న ఈ గజ్జులు ఎవరంటూ చూశాము... చింతానిప్పుల వెనక నల్ల రాతిరిలాగా... నల్ల రాతిరిలాగా... అమ్మోరు దిగినాది... అమ్మోరే దిగినాది..'అంటూ సాగే ఈ జాతర పాటకు గణేష్ సలాది సాహిత్యం అందించగా, శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేశారు. సంగీత దర్శకుడు దేవ్ జండ్ స్వరకల్పనలో మంగ్లీ పాడారు. ''యూత్ ఎలిమెంట్స్, లవ్, కుటుంబ భావోద్వేగాల మేళవింపుతో ఈ సినిమా కథనం ఉంటుంది'' అని యూనిట్ పేర్కొంది.

గ్రాండ్ డాటర్ ఎంట్రీ

● జోవిక

తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో నటీనటులుగా తమకంటూ ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు మంజుల, విజయ్ కుమార్. వారి కుమార్తెల్లో ఒకరైన వనితను 'దేవి' (1999) మూవీ ద్వారా నటిగా పరిచయం చేశారు నిర్మాత ఎంఎస్ రాజు. ఇప్పుడు మంజుల, విజయ్ కుమార్‌ల మనవరాలు, వనిత కుమార్తె జోవికాను 'అగధ' చిత్రం ద్వారా తెలుగుకి పరిచయం చేస్తున్నారు ఎంఎస్ రాజు. కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి కీలక పాత్రలు పోషించిన చిత్రం 'అగధ'. ఎం.ఎస్. రాజు దర్శకత్వంలో శ్రీ ఆది వరాహ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై కాశీ విశాలాక్షి బలుసు నిర్మించారు. ఈ సినిమా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో త్వరలో విడుదల కానుంది. ఈ మూవీలో హరిణి పాత్రలో జోవిక నటించినట్లు పేర్కొని, ఆమె లుక్‌ని విడుదల చేశారు. ఈ చిత్రానికి సంగీతం: రాకేశ్ వెంకటాపురం, కెమెరా: నాని చమిడిశెట్టి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్‌వీఎన్ సుబ్బరాజు.

వాస్తవ ఘటనలతో డాక్టర్ కీర్తి

● గోపాలకృష్ణ, స్వర్ణకుమారి

'ఒంటరి', 'హీరో', 'మహాత్మ' వంటి తెలుగు చిత్రాల్లో నటించిన మలయాళ హీరోయిన్ భావన కొంత గ్యాప్ తర్వాత డాక్టర్ కీర్తిగా తెలుగు తెరపై కనిపించనున్నారు. షాజీ కైలాస్ దర్శకత్వంలో ఆమె నటించిన మలయాళ హిట్ మూవీ 'హంట్' తెలుగులో 'డాక్టర్ కీర్తి.. ఎంబీబీఎస్ ఎంఎస్' పేరుతో విడుదల కానుంది. గోపాలకృష్ణ దొండపాటి సమర్పణలో స్వర్ణ కుమారి దొండపాటి, ఎం. విశ్వనాథ్ రెడ్డి కలిసి పీవీఆర్ సినిమాస్ ద్వారా ఈ నెల 8న తెలుగులో రిలీజ్ చేయనున్నారు. ఈ చిత్రం టీజర్ లాంచ్ ఈవెంట్‌లో స్వర్ణ కుమారి, ఎం. విశ్వనాథ్ రెడ్డి మాట్లాడుతూ– ''కోల్‌కత్తాలో సంచలనం సృష్టించిన ఓ వైద్యురాలి అత్యాచారం నేపథ్యంలో వాస్తవ ఘటనలతో షాజీ కైలాస్ తెరకెక్కించిన సినిమా ఇది. డాక్టర్ పాత్రలో భావన అద్భుతంగా నటించారు'' అని చెప్పారు. ''ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాం'' అని నటి కవిత, నిర్మాత సాయివెంకట్, లీగల్ అడ్వొకేట్ ప్రభాకర్ అన్నారు.

● స్ఫూర్తి

అండగా నిలబడితే చాలు!

● జైనబ్ బిలాల్

వైకల్యం శరీరానికే తప్ప సంకల్పానికి కాదని నిరూపించింది శ్రీనగర్‌కు చెందిన జైనబ్ బిలాల్. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ 10వ తరగతి ఫలితాల్లో ఈ దృష్టి లోపం ఉన్న విద్యార్థిని ఏకంగా 95 శాతం మార్కులతో సత్తా చాటి అందరినీ ఆశ్చర్యపరిచింది. మొత్తం 500 మార్కులకు గాను జైనబ్ 475 మార్కులు సాధించింది. మరీ ముఖ్యంగా, ఆమెకు అత్యంత ఇష్టమైన సబ్జెక్ట్ అయిన కంప్యూటర్ సైన్స్‌లో 100కు 100 మార్కులు సాధించడం విశేషం. శ్రీనగర్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, లెర్నింగ్ రిసోర్స్ సెంటర్ విద్యార్థిని అయిన జైనబ్, ఈ విజయం ద్వారా ఎందరో విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. సాధారణంగా దృష్టి లోపం ఉన్న విద్యార్థులు పరీక్షలు రాయడానికి సహాయకునిపై ఆధారపడతారు. కానీ జైనబ్ ఎవరి సహాయమూ తీసుకోలేదు. నేరుగా ల్యాప్‌టాప్‌ను ఉపయోగించి పరీక్షలు రాసిన మొదటి అంధ విద్యార్థినిగా సరికొత్త చరిత్ర సృష్టించింది. అంతేకాదు జైనబ్ ఇతర రంగాల్లోనూ తన ప్రతిభను చాటుకుంది. తన 12వ ఏటనే రేడియో డీపీఎస్ కోసం మాజీ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా, బాలీవుడ్ స్టార్ అమీర్ ఖాన్ వంటి ప్రముఖులను ఇంటర్వ్యూ చేసి అందరి దృష్టిని ఆకర్షించింది. 'నేను సాధించగలిగినప్పుడు, ఎవరైనా సాధించగలరు. దివ్యాంగులైన పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లలపై నమ్మకం ఉంచి, వారికి అండగా నిలబడితే చాలు' అంటూ తన ఉత్తీర్ణత సందర్భంగా జైనబ్ ఇచ్చిన సందేశం ఎందరికో స్ఫూర్తిదాయకం.

బులియన్

(బంగారం 10 గ్రా.: వెండి కిలో)
ఏప్రిల్ 30న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,52,220	1,52,800	1,50,660	1,52,800	1,51,200	1,53,820
బంగారం (22 క్యారెట్లు)	1,40,438	1,38,100	1,38,100	1,42,240	1,38,920	1,41,000
వెండి	2,47,000	2,46,000	2,70,000	2,46,000	2,45,000	2,70,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ఈరోజు ఒక్కరోజు మాత్రమే
SATHYA
SPREADING HAPPINESS
FULL MOON SALE
1 MAY 2026 | 9 am to 12 midnight
ఉదయం 9 గంటల నుంచి
రాత్రి 12 గంటల వరకు!
SATHYA
SPREADING HAPPINESS
UP TO 70% OFF
UP TO ₹31000 CASH BACK
UP TO ₹15000 Instant Discount
SBI HDFC BANK Bank Card Offer
BUY AC WIN CAR
+100 FRIDGES
AC కొనండి – కారు గెలుచుకోండి!
AC కొనుగోలుపై 50%* వరకు తగ్గింపు
2026 AC Model
1.5 Ton 3 Star AC
₹32990* నుండి
2026 AC Model
1.5 Ton 5 Star AC
₹35990* నుండి
2026 AC Model
2.0 Ton AC
₹39990* నుండి
UP TO ₹7500 CASH BACK
UP TO ₹5000 CASH BACK
UP TO ₹4000 BRAND CASH BACK
EMI ₹1888 నుండి
Outdoor Unit Stand ₹399 ONLY
INSTALLATION FREE*
12 YEARS Compressor Warranty*
LG VOLTAS BLUE STAR DAIKIN Haier Carrier GENERAL SAMSUNG Godrej Panasonic HITACHI Whirlpool LLOYD IFB
Smartphone కొనుగోలుపై 60% వరకు తగ్గింపు
5G Mobile ₹11499 నుండి
UP TO ₹12000 BRAND CASH BACK
EARBUDS ₹299 లకు మాత్రమే!
SAMSUNG vivo oppo Pixel motorola POCO
LED TV కొనుగోలుపై 70% వరకు తగ్గింపు
55" Nano Cell LED TV ₹44999*
75" UHD TV ₹74999*
65" QLED TV ₹54999*
55" UHD TV ₹25999*
43" LED TV ₹14999*
32" LED TV ₹7999*
EMI ₹999* నుండి
₹25000* Cash Back
SONY SAMSUNG LG Haier Panasonic TCL Hisense
Refrigerator కొనుగోలుపై 60% వరకు తగ్గింపు
Washing Machine కొనుగోలుపై 44% వరకు తగ్గింపు
Single Door Direct Cool Fridge ₹11990* నుండి
Double Door Frost Free Fridge ₹21990* నుండి
Side by Side Dios Fridge ₹39990* నుండి
Top Load Washing Machine ₹14990* నుండి
Front Load Washing Machine ₹28990* నుండి
Dishwasher ₹19990* నుండి
LG SAMSUNG Haier Whirlpool Godrej IFB BOSCH Midea TOSHIBA
Air Coolers ₹4999* నుండి
Ceiling Fan ₹1637* నుండి
Table Fan ₹2295* నుండి
Laptop Computers ₹33700* నుండి
Home Theatre ₹4999* నుండి
Dispencer ₹7990* నుండి
Air Fryer ₹2999* నుండి
Wet Grinder / Mixi / Gas Stove 61% వరకు తగ్గింపు
Preethi Butterfly Prestige Hanbao morphy richards
acer ASUS SAMSUNG SONY LG IFB PHILIPS ZEBRONICS boAt Crompton Haier VOLTAS
BAJAJ FINSERV Scan this QR Code to check Pre-approved offer
IDFC FIRST Bank Scan the QR Code get your Approval Limit & exciting offers on EMI
Lowest EMI • 0% Interest • Longer Tenure • Instant Approval
BAJAJ FINSERV IDFC FIRST Bank HDB FINANCIAL SERVICES TVS CREDIT
Scan to find our Showrooms
Scan to know Prices, Offer details & to Shop Online
www.sathya.store
వివరాల కోసం కాల్ చేయండి!
99446 74985
T&C apply. Selected models only.

క్లుప్తంగా...

రేపు ఏపీ ఐసెట్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన ఏపీ ఐసెట్ ఈ నెల రెండో తేదీన నిర్వహించనున్నట్లు ఉన్నత విద్యామండలి గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 9 నుంచి 11.30 గంటలకు వరకు, మధ్యాహ్నం 2 నుంచి 4.30 గంటల వరకు రెండు సెషన్లలో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్(సీబీటీ) నిర్వహిస్తామని వెల్లడించింది. నిమిషం ఆలస్యమైనా అనుమతించబోమని స్పష్టం చేసింది.

ముగిసిన పీజీఈసెట్

ఏపీ పీజీఈసెట్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా ముగిసినట్లు ఉన్నత విద్యామండలి తెలిపింది.

ఓపెన్ టెన్త్, ఇంటర్ ఫలితాలు విడుదల

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం(ఏపీ ఓపెన్ స్కూల్) నిర్వహించిన టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. పదో తరగతిలో 24,949 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా.. 6,277 మంది ఉత్తీర్ణులయ్యారు. ఇంటర్‌లో 55,048 మంది హాజరవ్వగా 23,755 మంది పాస్ అయ్యారు. ఫలితాలను www.apopenschool.ap.gov.inలో చూడవచ్చు. రీ కౌంటింగ్ కోసం సబ్జెక్టుకు రూ.200, రీ వెరిఫికేషన్‌కు రూ.1,000 ఫీజును ఏపీ ఆన్‌లైన్ ద్వారా మే 2 నుంచి 11 వరకు చెల్లించవచ్చని ఓపెన్ స్కూల్ డైరెక్టర్ నరసింహారావు సూచించారు.

5 వరకు 'డీఈఈ సెట్' గడువు

సాక్షి, అమరావతి: డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (డీఈఈ సెట్–2026) దరఖాస్తు గడువును మరోసారి పొడిగించారు. దరఖాస్తు గడువు గురువారంతో ముగియగా, మే 5 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఇచ్చినట్లు సెట్ కన్వీనర్ లింగేశ్వర్‌రెడ్డి గురువారం తెలిపారు.

నీట్ అభ్యర్థులు తేలికపాటి దుస్తులు, స్లిప్పర్‌లే ధరించాలి

సాక్షి, అమరావతి: నీట్ యూజీ–2026 పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తేలికపాటి దుస్తులు ధరించడానికే ప్రాధాన్యతనివ్వాలని ఎన్‌టీఏ పేర్కొంది. పూర్తి చేతులు (ఫుల్ స్లీవ్స్), ఉన్ని దుస్తులు ధరించే వారు తనిఖీల కోసం పరీక్ష కేంద్రానికి నిర్ణీత సమయానికంటే ముందుగానే వెళ్లాలి. సంప్రదాయ, మతపరమైన విశ్వాసాలకు సంబంధించిన వస్తువులను ధరించేవారు క్షుణ్ణంగా తనిఖీలు చేయడానికి వీలుగా కేంద్రంలోకి చాలా ముందుగానే రిపోర్ట్ చేయాలి. స్లిప్పర్స్, ఎత్తు తక్కువ ఉన్న హీల్స్ మాత్రమే ధరించాలి. ట్రాన్స్‌పరెంట్ వాటర్ బాటిల్స్ మాత్రమే వెంట తెచ్చుకోవాలని ఎన్‌టీఏ తెలిపింది.

'సీపెట్'లో డిప్లొమా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

సాక్షి, అమరావతి: సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పెట్రో కెమికల్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (సీపెట్)–విజయవాడలో డిప్లొమా కోర్సులు అందిస్తున్నట్లు సీపెట్ డైరెక్టర్ సీహెచ్ శేఖర్ గురువారం తెలిపారు. మూడేళ్ల కాలవ్యవధి గల డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ టెక్నాలజీ, డిప్లొమా ఇన్ ప్లాస్టిక్స్ మౌల్డ్ టెక్నాలజీ కోర్సులకు పదో తరగతి పాసైనవారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. జూన్ 7న సీపెట్ అడ్మిషన్ టెస్ట్‌లో వచ్చిన ర్యాంకు ఆధారంగా 120 సీట్లను భర్తీ చేస్తామన్నారు. వివరాలకు 94405 31978 నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

'నో షార్ట్ కట్స్' ప్రారంభం

సాక్షి, అమరావతి: పాదరక్షల బ్రాండ్లలో ఒకటైన రెడ్ ఛీఫ్ ఏప్రిల్ 2న ఢిల్లీలో నటుడు ఆయుష్మాన్ ఖురానాతో కలిసి తన కొత్త బ్రాండ్ ఫిల్మ్, క్యాంపెయిన్‌ను ఆవిష్కరించింది. తన కొత్త బ్రాండ్ 'నో షార్ట్‌కట్స్'ను విడుదల చేసినట్లు రెడ్‌ఛీఫ్ లీయన్ గ్లోబల్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ మనోజ్ జ్ఞాన్‌చందాని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 28 ఏళ్లుగా తమ ఉత్పత్తులు, బ్రాండ్‌ను నిర్మించే విధానంలో భాగంగా 'షార్ట్‌కట్స్ తీసుకోకూడదు' అనే తత్వాన్ని అనుసరిస్తూ ఈ క్యాంపెయిన్‌ను ప్రారంభించినట్లు చెప్పారు. కార్యక్రమంలో కంపెనీ ఈడీ పార్థ్ జ్ఞాన్‌చందాని, సీనియర్ జీఎం రాహుల్‌శర్మ పాల్గొన్నారు.

ఉరేసుకుని మహిళా క్రికెటర్ ఆత్మహత్య

సాక్షి, చెన్నై: పుదుచ్చేరిలో శిక్షణ పొందుతున్న క్రికెటర్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్తాన్‌కు చెందిన కాశ్మీర్ కుమార్ చెన్నైలో జీఎస్టీ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఇతని కుమార్తె ఏంజెల్ కంగావి (19) పుదుచ్చేరిలోని ఓ ప్రైవేట్ క్రికెట్ అకాడమీలో శిక్షణ తీసుకుంటోంది. ఆమె టీ20 జట్టులో చోటుకోసం ప్రయత్నించింది. ఎంపిక కాకపోవడంతో మనస్తాపం చెందింది. బుధవారం రాత్రి ప్రాక్టీస్ ముగించుకుని ఇంటికి వచ్చిన ఏంజెల్ ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుంది. ఆమె రాసిన లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో 'చాలా కాలంగా నా జీవితాన్ని దేవుడే రాశాడు. నా చావుకు నేనే కారణం. నేను ఇతరులను నిందించాలనుకోవడం లేదు. అమ్మా, నాన్నా మీరు నాకు చాలా గుర్తొస్తున్నారు' అని రాసి ఉంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

భగ్గుమన్న భానుడు

గూడూరులో 45.8 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రత

- ఈ సీజన్లో ఇదే అత్యధిక ఉష్ణోగ్రత
- రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో వర్షాలు
- నేడూ పలు ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఎండల తీవ్రత పెరుగుతోంది. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా గూడూరులో గురువారం ఈ సీజన్లోనే అత్యధిక ఉష్ణోగ్రత 45.8 డిగ్రీలు రికార్డయింది. పల్నాడు జిల్లా పిడుగురాళ్లలో 45.2, మార్కాపురం జిల్లా నందనమారెళ్లలో 45, తిరుపతి జిల్లా రాయలచెరువులో 44.3, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా వలేటివారిపాలెంలో 43.6, బాపట్ల జిల్లా కారంచేడు, చిత్తూరు జిల్లా తవణంపల్లెలో 43.5, నంద్యాల జిల్లా సంజామలలో 43.2, వైఎస్సార్ కడప జిల్లా కోడూరులో 43 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 20 జిల్లాల పరిధిలోని 216 మండలాల్లో ఎండ తీవ్ర ప్రభావం చూపి 41 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కాగా.. కొన్ని ప్రాంతాల్లో పిడుగులతో వర్షాలు కురిశాయి.

నేడు తీవ్ర వడగాడ్పులు

శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా బలిజపేట, గరుగుబిల్లి, జియ్యమ్మవలస, కొమరాడ, పార్వతీపురం, సీతంపేట, సీతానగరం మండలాలు, పోలవరం జిల్లా చింతూరు, కూనవరం మండలాల్లో తీవ్ర వడగాడ్పులు వీస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. మరో 49 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. మరోవైపు కర్ణాటక నుంచి తమిళనాడు మీదుగా మన్నార్ గల్ఫ్ వరకు సముద్ర మట్టానికి సగటున 0.9 కి.మీ ఎత్తులో ద్రోణి విస్తరించి ఉంది. దీని ప్రభావంతో శుక్రవారం శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, పోలవరం, నెల్లూరు, అనంతపురం, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. రానున్న మూడు రోజులు అకాల వర్షాలకు ఆస్కారం ఉందని పేర్కొంది.

టెన్త్ ఉత్తీర్ణత 85.25%

▶ మొదటి పేజీ తరువాయి

పదోతరగతి పరీక్షలను ఇంగ్లిష్ మీడియంతో పాటు తెలుగు మీడియంలోనూ రాసేందుకు అవకాశం కల్పించారు. ఇంగ్లిష్ మీడియంలో 5,83,645 మంది హాజరవగా, 5,03,539 మంది పాసయ్యారు. తెలుగు మీడియంలోనూ పరీక్షలు రాసిన 30,129 మందిలో 19,834 మంది ఉత్తీర్ణులయ్యారు. ఈ రెండు మాధ్యమాలతో పాటు హిందీ, ఉర్దూ, కన్నడ, తమిళ్, ఒడియా భాషల్లోను స్వల్పసంఖ్యలో పరీక్షలు రాశారు. ఈ ఏడాది పరీక్షల్లో పాసైన వారిలో అత్యధికంగా 83.69 శాతం మంది ప్రథమ శ్రేణి సాధించారు. 11.87 శాతం మంది ద్వితీయ శ్రేణి సాధించగా 4.44 శాతం మంది విద్యార్థులు తృతీయ శ్రేణిలో పాసయ్యారు.

పార్వతీపురం మన్యం జిల్లాలో 96.07 శాతం ఉత్తీర్ణత

గతేడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా పదోతరగతి ఫలితాల్లో పార్వతీపురం మన్యం జిల్లా 96.07 శాతంతో టాప్‌లో నిలిచింది. ఈ జిల్లా టాప్‌లో నిలవడం ఇది వరుసగా నాలుగోసారి కావడం విశేషం. 57.12 శాతం ఉత్తీర్ణతతో అల్లూరి సీతారామరాజు జిల్లా చివరి స్థానంలో నిలిచింది. 96.07 శాతం ఉత్తీర్ణతతో అంబేడ్కర్ కోనసీమ జిల్లా రెండోస్థానంలోను, 91.08 శాతం ఉత్తీర్ణతతో విజయనగరం జిల్లా మూడోస్థానంలోను నిలిచాయి.

మూడో స్థానంలో ప్రైవేటు స్కూళ్లు

ఈ ఏడాది మొత్తం 12,089 ఉన్నత పాఠశాలల విద్యార్థులు పరీక్షలు రాశారు. ఇందులో 5,044 ప్రైవేటు పాఠశాలలుండగా మిగిలినవి వివిధ యాజమాన్యాల్లోని ప్రభుత్వ

పాఠశాలలున్నాయి. మొత్తం 2,161 స్కూళ్లు 100 శాతం ఫలితాలను సాధించాయి. మరో 16 పాఠశాలలు 'సున్నా' ఫలితాలను నమోదు చేశాయి. సున్నా ఫలితాలు వచ్చిన 16 పాఠశాలల్లో 11 ప్రైవేటు స్కూళ్లున్నాయి. రాష్ట్రంలోని 12 యాజమాన్య పాఠశాలల్లో.. ఏపీ రెసిడెన్షియల్ స్కూళ్లు 96.04 శాతం ఉత్తీర్ణతతో టాప్‌లో నిలిచాయి. తర్వాత బీసీ సంక్షేమశాఖ స్కూళ్లు 96.02 శాతం ఉత్తీర్ణతతో రెండోస్థానంలో నిలిచాయి. విద్యార్థుల సంఖ్య పరంగా రెండోస్థానంలో ఉన్న ప్రైవేటు స్కూళ్లు ఉత్తీర్ణతలో 95.29 శాతంతో మూడోస్థానంలో ఉన్నాయి.

వెనుకబడ్డ కీలక జిల్లాలు

రాష్ట్రంలో ఆది నుంచి కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాలు విద్యాకేంద్రాలుగా కొనసాగుతున్నాయి. టెన్త్ ఫలితాల్లో ఆ జిల్లాల మెరుపులు కనిపించలేదు. గుంటూరు జిల్లా 8వ స్థానంలో నిలవగా కృష్ణా జిల్లా 10, ఎన్టీఆర్ జిల్లా 11 స్థానాల్లో నిలిచాయి. ఇక ముఖ్యమంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న చిత్తూరు జిల్లా 24వ స్థానానికే పరిమితమైంది. కాగా, ఈ ఏడాది అత్యధిక మార్కులు 599 ఒకరికి రాగా, 598 మార్కులు 47 మంది సాధించారు.

కేజీబీవీల్లో సత్ఫలితాలు

సాక్షి, అమరావతి: పది ఫలితాల్లో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాల(కేజీబీవీ) విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. రాష్ట్ర సగటు ఉత్తీర్ణత 85.25 శాతం కాగా.. కేజీబీవీ విద్యార్థినులు 88.81 శాతం ఉత్తీర్ణులయ్యారు. 354 కేజీబీవీల్లో 54 స్కూళ్లు 100 శాతం ఫలితాలను సాధించాయి. దీనిపై కేజీబీవీ కార్యదర్శి దేవానందరెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. సమగ్ర శిక్ష ఎస్పీడీ శ్రీనివాసరావుకు కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి రీ కౌంటింగ్ దరఖాస్తులకు అవకాశం

పదోతరగతి పరీక్ష తప్పిన, మార్కులు తక్కువగా వచ్చిన విద్యార్థులు రీవెరిఫికేషన్, రీకౌంటింగ్‌కు శుక్రవారం నుంచి దరఖాస్తు చేసుకునేందుకు విద్యాశాఖ అవకాశమిచ్చింది. పాఠశాల విద్యాశాఖ వెబ్‌సైట్‌లో వారి స్కూల్ లాగిన్ ద్వారా శుక్రవారం నుంచి మే 7వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. రీకౌంటింగ్‌కు రూ.500, రీవెరిఫికేషన్‌కు రూ.1000 ఫీజు చెల్లించాలి.

అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ ఫీజు చెల్లింపునకు గడువు మే 9

పదోతరగతి తప్పిన విద్యార్థులకు అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నిర్వహించేందుకు విద్యాశాఖ షెడ్యూల్ ప్రకటించింది. మే 25 నుంచి జూన్ 4వ తేదీ వరకు నిర్వహించే ఈ పరీక్షలకు త్వరలో టైమ్‌టేబుల్ విడుదల చేయనున్నట్టు తెలిపింది. విద్యార్థులు శుక్రవారం నుంచి మే 9వ తేదీ వరకు ఫీజు చెల్లించవచ్చు. రూ.50 ఆలస్య రుసుంతో మే 24 వరకు ఫీజు చెల్లించవచ్చు. మూడు సబ్జెక్టుల వరకు రూ.110, మూడుకు పైగా సబ్జెక్టులకు రూ.125 ఫీజు చెల్లించాలి.

ఉత్తీర్ణత సాధించిన తండ్రి, కుమార్తె

మిఠాయిలు తినిపించుకుంటున్న తండ్రి, కుమార్తె

రెంటచింతల: టెన్త్ ఫలితాల్లో తండ్రి, కుమార్తె ఉత్తీర్ణత సాధించిన సంఘటన పల్నాడు జిల్లా రెంటచింతల మండలం మల్లవరంలో జరిగింది. పరాశక్తి సిమెంట్ కంపెనీలో రోజువారి కూలీ అయిన జిల్లా బాబూరావు ఈ ఏడాది ఓపెన్ స్కూల్ ద్వారా టెన్త్ పరీక్షలు రాసి 257 మార్కులు సాధించాడు. ఆయన కుమార్తె చిట్టి స్థానిక సెయింట్ జోసఫ్స్ ఉన్నత పాఠశాలలో చదువుకుని 448 మార్కులు తెచ్చుకుంది. తన కుమార్తె, తానూ ఒకేసారి టెన్త్ పాస్ కావడం సంతోషంగా ఉందని బాబూరావు తెలిపారు.

ఒకేసారి ఉత్తీర్ణులైన తల్లీకుమార్తెలు

తల్లీకుమార్తెలు కుమారి, సాత్విక

ఆలమూరు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పెదపళ్లకి చెందిన తల్లీకుమార్తెలు ఇంటర్మీడియెట్, పదో తరగతి పరీక్షల్లో ఒకేసారి ఉత్తీర్ణులయ్యారు. ఆలమూరులోని బొబ్బా జయశ్రీ ప్రాథమికోన్నత పాఠశాలలో చదువుతున్న కుమార్తె సలాది సాత్విక పదో తరగతిలో 543 మార్కులు సాధించింది. ఆమె తల్లి కుమారి గురువారం విడుదలైన ఓపెన్ స్కూల్ (సార్వత్రిక విద్యాపీఠం) ఇంటర్ పరీక్షల్లో 352 మార్కులతో ఉత్తీర్ణత పొందింది. పదో తరగతి పూర్తి కాగానే కుమారికి వివాహం కావడంతో చదువుకు ఫుల్‌స్టాప్ పడింది. చదువుపై ఆమెకున్న మక్కువను గుర్తించిన భర్త ప్రసాద్ ప్రోత్సహించారు. దీంతో, ఓపెన్ ఇంటర్ పరీక్షలు రాసి ఆమె విజయం సాధించింది.

పది ఫలితాల్లో సత్తా చాటిన తల్లి, కుమారుడు



పదో తరగతి పాసైన శిరీష

రేణిగుంట: తిరుపతి జిల్లా రేణిగుంటకు చెందిన ఓ తల్లీ, కుమారుడు పది ఫలితాల్లో సత్తా చాటారు. వివరాలు.. బుగ్గవీధికి చెందిన శిరీష పదో తరగతి చదువును మధ్యలోనే ఆపేశారు. ఆ తర్వాత బ్యూటీషియన్ కోర్స్ పూర్తి చేసి.. సొంతంగా బ్యూటీ పార్లర్ నడుపుతున్నారు. 20 ఏళ్ల తర్వాత తిరిగి చదువుకోవాలనే పట్టుదలతో ముందుకు అడుగు వేశారు. చదువుకు వయసుతో సంబంధం లేదని నిరూపించారు. తన చిన్న కుమారుడు హర్షతో పాటు ఈ ఏడాది పదో తరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించారు. 365 మార్కులు సాధించి అందరికీ ఆదర్శంగా నిలిచారు. దీనిపై ఆమె సంతోషం వ్యక్తం చేశారు.

ఓటర్ల జాబితా సవరణపై అప్రమత్తంగా ఉండాలి

- పార్టీలో బూత్ కమిటీలది కీలకపాత్ర
- ఎస్ఐఆర్‌పై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలి
- వైఎస్సార్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపు

సాక్షి, అమరావతి: ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణపై పార్టీ శ్రేణులు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని వైఎస్సార్‌సీపీ స్టేట్ కో–ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని మరింత జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో అధికార పక్షం చేసే అవకతవకలు, అక్రమాలను అడ్డుకోవడంతో పాటు, ఎక్కడా పార్టీ ఓట్లు తొలగించకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. తాడేపల్లి వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో గురువారం ఎస్ఐఆర్‌పై సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన సజ్జల మాట్లాడుతూ.. 'బూత్ కమిటీలు చేయబోయే పని చాలా కీలకం. ఇటీవల సాంకేతిక పరిజ్ఞానం చాలా పెరిగింది. అదే టెక్నాలజీ మోసం చేయడానికి కూడా ఉపయోగపడుతోంది. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మనం అప్రమత్తంగా పనిచేయాలి. వ్యవస్థలను మేనేజ్ చేయడంలో చంద్రబాబు దిట్ట. టక్కుటమారా విధానాలకు ఆయన పెట్టింది పేరు. 2019 ఎన్నికలకు ముందు 40–45 లక్షల ఓట్లు తొలగించారు. సేవా మిత్ర యాప్ ద్వారా వివిధ ప్రశ్నలు అడిగి లక్షలాది ఓట్లు తొలగించారు. ఆ సమయంలో వైఎస్ జగన్ నాయకత్వంలో ఢిల్లీకి వెళ్లి ఎన్నికల సంఘాన్ని కలిసి

ఫిర్యాదు చేశారు. ఇక 2002 నాటి ఓటర్ల జాబితాను ఆధారంగా తీసుకుని సవరణ జరుగుతోంది. 24 ఏళ్ల క్రితం ఓటర్ల జాబితాలో ఉన్నవారు, 1984 తర్వాత పుట్టి ఓటర్ల జాబితాలో ఉన్నవారు తిరిగి తమను తాము నిరూపించుకుంటేనే ఓటర్ల తుది జాబితాలో ఉంటారు. ఎస్ఐఆర్‌లో భాగంగా తమిళనాడులో 97 లక్షల మంది ఓటర్లను తొలగించారు' అని చెప్పారు

చురుకైన కార్యకర్తలకు శిక్షణ ఇవ్వాలి

'ఈ విషయంలో పార్టీ కేడర్ మొత్తం అప్రమత్తంగా ఉండాలి. ప్రస్తుతమున్న ఓట్లు కాపాడుకోవడంతో పాటు సానుభూతిపరుల ఓట్లు కూడా తొలగిపోకుండా చూడాల్సిన బాధ్యత అందరిది. బూత్ లెవల్‌లో సమన్వయంతో పనిచేయాలి. బూత్ లెవెల్ ఏజెంట్లు ప్రత్యేకంగా జాగ్రత్తలు తీసుకోవాలి. అవసరమైన డేటా మొత్తం సిద్ధంచేసుకోవాలి. జోన్ల వారీగా చురుకైన కార్యకర్తలను గుర్తించి వారికి శిక్షణ ఇవ్వాలి. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా టీమ్‌లను సిద్ధంచేసి, ఎస్ఐఆర్‌పై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలి' అని సూచించారు. ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి మాట్లాడుతూ.. ఎస్ఐఆర్ విషయంలో అందరూ సీరియస్‌గా పనిచేయాలని.. ఆషామాషీగా తీసుకోవద్దన్నారు. దీనిపై జిల్లా, నియోజకవర్గ స్థాయిలో సమావేశాలు నిర్వహించుకుని పార్టీ కేంద్ర కార్యాలయంతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ విషయంలో పార్టీ అధినేత వైఎస్ జగన్ ప్రత్యేక దృష్టి పెట్టారని చెప్పారు.

సిద్దార్థ లూథ్రాకు మరో రూ.55 లక్షల ఫీజు

ఇప్పటివరకు రూ.11.42 కోట్లు చెల్లించిన ప్రభుత్వం

సాక్షి, అమరావతి: సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రాకు ఇప్పటికే ఫీజుల రూపంలో రూ.10.87 కోట్లు ప్రజాధనాన్ని అడ్డగోలుగా దోచిపెట్టిన చంద్రబాబు ప్రభుత్వం తాజాగా మరో రూ.55 లక్షలు చెల్లించింది. దీంతో లూథ్రాకు ఇప్పటివరకు రూ.11.42 కోట్లు చెల్లించినట్లయింది. మద్యం అక్రమ కేసుల్లో సీఐడీ సిట్ తరఫున సిద్దార్థ లూథ్రా హైకోర్టులో వాదనలు వినిపిస్తున్నారు. ఇటీవల 3 రోజులు వాదనలు వినిపించినందుకు రోజుకు రూ.10 లక్షలు, 10 శాతం క్లర్కేజీ కలుపుకొని మొత్తం రూ.33 లక్షలు చెల్లించింది. ఇదే మద్యం కేసులో ఫిబ్రవరిలో రెండు రోజులు వాదనలు వినిపించినందుకు రోజుకు రూ.10 లక్షలు, 10 శాతం క్లర్కేజీ కలిపి రూ.22 లక్షలు చెల్లించింది. దీంతో మొత్తం రూ.55 లక్షలు చెల్లించింది.

మే 4న ఏపీ లాసెట్, పీజీఎల్‌సెట్

తిరుపతి రూరల్: ఏపీ లాసెట్, ఏపీ పీజీఎల్‌సెట్–2026 పరీక్షలను మే 4న నిర్వహిస్తున్నట్టు తిరుపతి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్, సెట్ చైర్‌పర్సన్ ఉమ వన్నెం, కన్వీనర్ సీతాకుమారి గురువారం మీడియాకు వెల్లడించారు. ఈ పరీక్షలకు 30,020 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని, వారి కోసం 13 జిల్లాల్లో 100 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్టు వివరించారు. మే 4న ఉదయం 9 గంటలకు 3 సంవత్సరాల ఎల్ఎల్‌బీ ప్రవేశ పరీక్ష, మధ్యాహ్నం 2 గంటలకు 5 సంవత్సరాల ఎల్ఎల్‌బీ, ఎల్ఎల్ఎం ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తామన్నారు. పరీక్ష ప్రారంభ సమయం తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైనా హాల్‌లోకి అనుమతి ఉండదనిస్పష్టం చేశారు. అభ్యర్థులు హాల్ టికెట్‌తోపాటు ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఓటర్ ఐడీ, పాస్‌పోర్ట్ లేదా డ్రైవింగ్ లైసెన్స్ వంటి గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. అభ్యర్థులు బ్లూ లేదా బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలన్నారు. పరీక్షకు కనీసం గంటన్నర ముందే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు.

టాప్ మార్కులతో నారాయణ విక్టరీ

సాక్షి, అమరావతి: పదో తరగతి ఫలితాల్లో నారాయణ విద్యా సంస్థలు ఘన విజయం సాధించాయని విద్యా సంస్థల డైరెక్టర్‌లు పి.సింధూర నారాయణ, పి.శరణి నారాయణ, కోర్ కమిటీ సభ్యురాలు రమా నారాయణ తెలిపారు. గురువారం వీరు విజయవాడలో మాట్లాడుతూ..తమ విద్యార్థుల్లో 10 మందికి 598 మార్కులు వచ్చాయన్నారు. ఉత్తీర్ణులైన వారంతా 520.7 సగటు మార్కులు సొంతం చేసుకున్నట్లు తెలిపారు. మొత్తం 119 బ్రాంచీల్లో 100% ఉత్తీర్ణత నమోదైనట్లు చెప్పారు. 9 మందికి 597 మార్కులు, 33 మందికి 596 మార్కులు, 37 మందికి 595 మార్కులు, 50 మందికి 594 మార్కులు వచ్చాయని పేర్కొన్నారు. 590, ఆపైన మార్కులు సాధించిన వారు 508 మంది ఉన్నట్లు తెలిపారు. తమ విద్యా సంస్థల నుంచి మొత్తం 14,186 మంది పరీక్షలు రాయగా 99.03% ఉత్తీర్ణత సాధించారని పేర్కొన్నారు.

సత్తాచాటిన 'శశి'వైజాగ్

తాడేపల్లిగూడెం (టీఓసీ): పదో తరగతి ఫలితాల్లో శశి నరేంద్ర విద్యా సంస్థలకు చెందిన అన్ని క్యాంపస్‌ల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ చూపినట్లు శశి విద్యా సంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకష్ణ, వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేకా క్రాంతి సుధ తెలిపారు. తమ విద్యార్థులు 1,440 మంది పరీక్షలకు హాజరుకాగా అందరూ ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. టి.హేమశ్రీ 597, డి.వైదేహి 596, సీహెచ్ సంపత్ తన్వీర్ 596, కె.రిషి 595, సీహెచ్ హెప్సిబా 595, ఐ.హరీష్ 595 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. 1,299 మందికి 500కు పైగా మార్కులు వచ్చినట్లు చెప్పారు.

శ్రీ విశ్వశాంతి విజయభేరి

ఉయ్యూరు: పది ఫలితాల్లో కృష్ణా జిల్లా ఉయ్యూరు శ్రీ విశ్వశాంతి విద్యార్థులు విజయభేరి మోగించారు. తమ విద్యార్థులు ఎస్కే షమీమ్ (596), సూరపనేని పావని (592), జీహెచ్ఎస్ నాగవెంకట్ (591), కె.శిరీష (590) సాధించినట్లు విద్యాసంస్థల చైర్మన్ మాదల సుబ్రమణ్యేశ్వరరావు చెప్పారు. 78 మంది విద్యార్థులు 500 పైగా మార్కులు సాధించారని, 87% మంది 75 శాతానికి పైగా మార్కులు సాధించారని వివరించారు.

'ఆదిత్య' ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న శృతిరెడ్డి

బాలాజీచెరువు (కాకినాడ సిటీ): పదో తరగతి పరీక్ష ఫలితాల్లో తమ విద్యార్థులు ప్రతిభ చూపారని ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.శృతిరెడ్డి తెలిపారు. కె.నిషితా మహాలక్ష్మి, పడవల శశిమేఘనలు 598 మార్కులతో రాష్ట్రస్థాయి 2వ ర్యాంక్ సాధించారన్నారు. 590కి పైగా 89 మంది, 550కి పైగా 826 మంది, 500కు పైగా 1,213 మంది విద్యార్థులు మార్కులు సాధించారని వివరించారు. తెలుగులో 180 మంది, మ్యాథ్స్‌లో 272, సైన్స్ 138, సోషల్ 180 మంది 100కు 100 మార్కులు సాధించారని తెలిపారు. ఆదిత్య గ్రూప్ నుంచి 1,480 మంది పరీక్షలు రాయగా 90% ఉత్తీర్ణత సాధించారన్నారు. వీరిని విద్యా సంస్థల చైర్మన్ శేషారెడ్డి తదితరులు అభినందించారు.

'తిరుమల' ప్రభంజనం

రాజమహేంద్రవరం రూరల్: పదో తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు అద్భుత ఫలితాలు సాధించారని తిరుమల విద్యా సంస్థల చైర్మన్ నున్న తిరుమలరావు తెలిపారు. సూరె సుచితానంద 597, రోళ్ల శశాంక్ శివసాయితేజ, పిన్నమరాజు కార్తీక్‌వర్మ, బర్నికల పూర్ణిత కీర్తి 596, తిర్రి కుషాల్, యెల్లిన కార్తీక్, కర్రా పూజితాదేవి, రెడ్డి విజయేంద్రనాయుడు, ఉప్పలపాటి పుష్పరాజశ్రీ షర్మిల 595 మార్కులు సాధించారని వివరించారు. 590 పైన 140 మందికి, 580 పైన 844 మందికి, 570 పైన 1,584 మందికి, 550 పైన 2,511 మందికి, 500 పైన 3,364 మందికి మార్కులు వచ్చాయని తెలిపారు. విద్యార్థులను డైరెక్టర్ నున్న సరోజినిదేవి అభినందించారు.

భాష్యం విద్యార్థి అద్భుత ప్రతిభ

దినేష్‌ను అభినందిస్తున్న భాష్యం రామకృష్ణ, విద్యార్థి తల్లి స్వర్ణ కుమారి

గుంటూరు ఎడ్యుకేషన్: టెన్త్ ఫలితాల్లో తమ విద్యార్థి జి.దినేష్ 600 మార్కులకుగాను 598 మార్కులు కైవసం చేసుకున్నట్లు భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ తెలిపారు. తమ విద్యార్థులు కె.సాయికార్తీక్ 597, ఎన్‌వీ.శ్రీశ్రావ్య 597, టి.లోకేష్ 597, బిఈ శార్వీ 596, బీవీ యశశ్రీ 596, ఎం. మనోజ్ఞ 596, జి.లోహితాశ్రీ 596, జేఎస్.సాయిఆదిత్య 596, కె. లాస్య 596 మార్కులు సాధించారని తెలిపారు. 590కుపైగా మార్కులను సాధించిన విద్యార్థులు 214 మంది ఉండగా, 580కు పైగా 1108, 570కు పైగా 2293, 550కు పైగా 4253, 500కు పైగా 7515 మంది విద్యార్థులు సాధించారన్నారు.

సత్తా చాటిన డాక్టర్ కేకేఆర్ గౌతమ్

హేమశ్రీరెడ్డి

మదీహ

గుడివాడ టౌన్: టెన్త్ ఫలితాల్లో తమ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను ప్రదర్శించారని గుడివాడలోని డాక్టర్ కేకేఆర్ గౌతమ్ స్కూలు ప్రిన్సిపాల్ ఎం.సత్యారామ్ తెలిపారు. ఆర్.హేమశ్రీరెడ్డి 598, డి.మదీహ 596, బి.నిహారిక 595, పి.ఆశ్రిత్ 595 మార్కులు సాధించారని పేర్కొన్నారు. 61 మందికి 580 మార్కులకు పైగా, 303 మందికి 500 మార్కులకు పైగా వచ్చాయని వివరించారు.

కేశవరెడ్డి విద్యార్థుల విజయవిహారం

సాక్షి, అమరావతి: పదోతరగతి ఫలితాల్లో కేశవరెడ్డి విద్యాసంస్థల విద్యార్థులు సత్తా చాటారు. జె.అభిషక్త్, ఆఫషీన్ ఫాతిమ 597 మార్కులు, బి.మోహిత్ రెడ్డి, ఎం.ప్రణీత, తనూజచిత్ర, ఎం.హారిక, పి.లక్ష్మీసౌమ్య, యు.సాఫియా ఫలక్, ఎ.వెంకటఫణీంద్రరెడ్డి 596 మార్కులు సాధించారు. తమ విద్యార్థులు 11 మంది 595 మార్కులకుపైన, 18 మంది 594కుపైన, 29 మంది 593కుపైన, 36 మంది 592కుపైన, 46 మంది 591కిపైన, 60 మంది 590 మార్కులకుపైన సాధించారని ఆ విద్యాసంస్థల ఫౌండర్ చైర్మన్ ఎన్.కేశవరెడ్డి చెప్పారు.

శ్రీచైతన్య స్కూల్ ఆల్‌టైమ్ రికార్డ్

సాక్షి, అమరావతి: టెన్త్ ఫలితాల్లో తమ పాఠశాల స్టేట్ టాప్ 599 మార్కులతో ఆల్‌టైమ్ రికార్డ్ సృష్టించినట్లు శ్రీచైతన్య స్కూల్ డైరెక్టర్ సీమ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కరికి 599 మార్కులు వచ్చినట్లు ప్రకటించిదని, ఆ మార్కులు సాధించింది తమ విద్యార్థి కావడం తమకెంతో గర్వంగా ఉందని పేర్కొన్నారు. తమ విద్యార్థులు 18 మంది 598 మార్కులకుపైన, 64 మంది 597కుపైన, 139 మంది 596కుపైన, 258 మంది 595కుపైన, 1,245 మంది 590కిపైన, 4,352 మంది 580 మార్కులకుపైన సాధించారని వివరించారు. తమ విద్యార్థులు సగటున 521 మార్కులు సాధించారని చెప్పారు. తమ స్కూల్‌కు చెందిన సుమారు వంద బ్రాంచ్‌లు వందశాతం ఉత్తీర్ణత సాధించాయన్నారు. రాష్ట్రంలో 28 జిల్లాలకుగాను 21 జిల్లాల్లో (75 శాతం) శ్రీచైతన్య స్కూల్ టాప్ మార్క్ సాధించినట్లు తెలిపారు. 64 శాతం మండలాల్లోను, 77 శాతం పట్టణాల్లోను తమ స్కూల్‌దే టాప్ మార్క్ అని ఆమె చెప్పారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at Survey No. 766/2, Ankireddypalem Village, Guntur Rural, Guntur District. Andhra Pradesh. and Printed at Jagati Publications Limited, D.No. 5 - 25, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, A.P. & Jagati Publications Limited, Sakshi Press, Sy.No. 766/2, Ankireddypalem Village, Guntur Rural, Guntur District. A.P. **EDITOR: Dhananjaya Reddy Rakkasi,** (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

సాగుబడి

భరణి కార్తె:
మే 11 వరకు

ప్రపంచ వ్యవసాయ కార్మిక శక్తిలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నప్పటికీ.. వారు భూమి హక్కులు, రుణం, సాంకేతిక శిక్షణ విషయంలో అవకాశాలను పరిమితంగా మాత్రమే అందుకుంటున్నారు. వ్యవసాయ-ఆహార వ్యవస్థలలో మహిళలను గుర్తించడం, వారికి సాధికారత కల్పించటం, మద్దతు ఇవ్వటం ఐక్యరాజ్య సమితికి చెందిన ఆహార-వ్యవసాయ సంస్థ (ఎఫ్ఏఓ) నేతత్వంలో అమలవుతున్న ఒక ప్రపంచ వ్యాప్త కార్యక్రమం లక్ష్యం. అలాగే, తీవ్రమైన లింగ అసమానతలను పరిష్కరించటం, వనరుల లభ్యతను మెరుగుపరచటంతో పాటు.. ఆహార భద్రత, ఆర్థికాభివృద్ధి కృషిలో.. వాతావరణ మార్పులను తట్టుకునే సామర్థ్యంలో గ్రామీణ మహిళల కీలక పాత్రను ప్రముఖంగా చాటిచెప్పటం కూడా ఉద్దేశాలలో భాగమే. గత సంవత్సరం అంతర్జాతీయ సహకార సంవత్సరం. ఇప్పుడు అంతర్జాతీయ మహిళా రైతు సంవత్సరం జరుపుకుంటున్న సందర్భంగా.. వ్యవసాయ సహకార రంగంలో మహిళల పాత్రను పరిశీలించటం సమంజసం.

సహకార మహిళా సేద్యం!

సేద్యంలో లింగ అంతరం తగ్గిస్తే 4.5 కోట్ల మందికి ఆహార భద్రత!

ప్రపంచవ్యాప్తంగా వ్యవసాయ కార్మిక శక్తిలో మహిళలు దాదాపు 50% ఉన్నారు. కానీ భూమి హక్కులు లేకపోవటం, రుణం చాలినంత అందకపోవటం, సాంకేతికత లభ్యత పరిమితంగానే దక్కటం కారణంగా మహిళా రైతులు పురుషులతో పోల్చినప్పుడు 24% వరకు తక్కువ ఉత్పాదకతతో సరిపెట్టుకోవాల్సిన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. ఎఫ్ఏఓ ప్రకారం, లింగ అంతరాలను తగ్గించడం ద్వారా ప్రపంచ స్థూల జాతీయోత్పత్తిని లక్ష కోట్ల డాలర్ల మేర పెంపొందించవచ్చు. అంతేకాదు, 4.5 కోట్ల మంది అన్నార్తుల ఆకలి బాధలను తగ్గించి ఆహార భద్రతను కల్పించవచ్చు.

గ్రామీణ మహిళా రైతులకు సాధికారత కల్పించడంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తాయి. వారి ఆదాయాన్ని పెంచుకోవడానికి, వనరులను పొందడానికి, సహాయపడే నెట్‌వర్క్‌లను నిర్మించుకోవడానికి సహకార సంఘాలు వీలు కల్పిస్తాయి. సహకార సంఘాల్లో చేరడం ద్వారా, మహిళలు వ్యవసాయ ఉత్పాదకతను 20-30% పెంచుకోగలుగుతారని అంతర్జాతీయ సహకార సంస్థలు చెబుతున్నాయి. అంతేకాదు, మార్కెట్ అవకాశాలను మెరుగుపరుచుకుంటారు. నాయకత్వ పాత్రలను పొందుతారు. తద్వారా వ్యవసాయంలో లింగ అంతరాన్ని తగ్గుతుంది. మహిళా రైతుల కోసం మహిళా రైతులే నడుస్తున్న ఆరు విదేశీ సహకార సంఘాల కృషిని తెలుసుకుందాం..

మాలి: బెంకాడి మహిళల షాలోట్ సహకార సంఘం

మాలి దేశంలోని సెగౌ ప్రాంతంలో బెంకాడి మహిళల ఉల్లిపాయల ఉత్పత్తిదారుల సహకార సంఘం అనుభవం సంఘటిత శక్తి ద్వారా మార్కెట్ అడ్డంకులను ఎలా అధిగమించవచ్చో వివరిస్తుంది. ప్రారంభంలో మహిళలు తక్కువ ధరలు, పరిమిత బేరసారాల శక్తితో ఇబ్బంది పడ్డారు. ఇది వారిని వ్యవసాయంలో తిరిగి పెట్టుబడి పెట్టకుండా నిరోధించింది.

ఇతర సంఘాలతో చేతులు కలపడం, పెద్దదైన ఫాసో జిగి సహకార సంఘంలో విలీనం కావడం ద్వారా, వారు ఉమ్మడి నిల్వ సౌకర్యాలు, సమన్వయ విపణి వ్యవస్థల సేవలు పొందారు. పంట కోత జరిగిన వెంటనే పంట దిగుబడులను తెగనమ్ముకోకుండా ధరలు అనుకూలంగా ఉన్నప్పుడు అమ్ముకోవడానికి వారికి ఈ మెరుగుదలలు వీలు కల్పించాయి. తద్వారా, సభ్యులు ఉల్లిపాయల ఉత్పత్తిని విస్తరించుకోవడానికి, తమ పొలాల్లో, కుటుంబాలపై పెట్టుబడి పెట్టడానికి అవకాశం లభించింది.

నిర్ణయాలు తీసుకునేటప్పుడు మహిళల అవసరాలను కూడా గుర్తించేలా ఈ సహకార సంఘం నిర్ణయించింది. తద్వారా, సమ్మిళిత పాలనా నిర్మాణాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలలో ఆహార భద్రతను, లింగ సమానత్వాన్ని ఎలా బలోపేతం చేయగలవో ఇది చూపించింది.

తుర్కియే: తపనేలి మహిళా రైతుల లావెండర్ కోఆపరేటివ్

కరువు, ఆర్థిక వివక్ష సమస్యలను పరిష్కరించటానికి గ్రామీణ మహిళలు తపనేలి మహిళా రైతుల సహకార సంఘం స్థాపించుకున్నారు. లావెండర్ పంట ద్వారా నూనె, తేయాకు, తేనెతో సహా అనేక ఉత్పత్తులను తయారు చేసి ఈ సొసైటీ విక్రయిస్తోంది. శిక్షణ, యంత్ర పరికరాల సహాయంతో సభ్యులు అభ్యున్నతి సాధించారు. వేతనం లేని కుటుంబ శ్రమ చేసే గుర్తింపు లేని పనిని వదిలి ప్రాసెసింగ్ – మార్కెటింగ్ వంటి విలువైన పనులు నిర్వహించే స్వతంత్ర ఉత్పత్తిదారులుగా మారారు. ఈ సహకార సంఘం భూసారం కోల్పోయిన భూములను పునరుజ్జీవింపజేసి, కొత్త ఆదాయ మార్గాలను సృష్టించటంతో పాటు, సమాజంలో మహిళా నాయకత్వాన్ని బలోపేతం చేసింది.

నిర్వహణ:
పంతంగి రాంబాబు
సాక్షి సాగుబడి డెస్క్

రువాండా: మహిళల కాఫీ సహకార సంఘాలు

ఆఫ్రికా దేశం రువాండాలో మహిళల నేతృత్వంలోని కాఫీ సహకార సంఘాలు వారి ఆర్థిక సాధికారతకు, సామాజిక అభివృద్ధికి శక్తివంతమైన సాధనాలుగా మారాయి. అబకుండకావా కాఫీ రైతుల సహకార సంఘం వంటి బృందాలు మహిళా రైతులను ఒకచోట చేర్చి కాఫీ నాణ్యతను మెరుగుపరచటం, మార్కెట్లను అందుబాటులోకి తీసుకురావటం, తోటి వారికి శిక్షణా వ్యవస్థలను అభివృద్ధి చేయటం వంటి పనులు చేస్తున్నాయి.

సమష్టిగా పనిచేయటం ద్వారా, సభ్యులు కొనుగోలుదారులతో ప్రత్యక్ష సంబంధాలను ఏర్పరచుకున్నారు, అనేక రకాల మార్గాల ద్వారా ఆదాయాలను పెంచుకున్నారు. లాభాలను స్థానిక సేవలు, విద్యలో తిరిగి పెట్టుబడిగా పెట్టారు. ఈ సహకార సంఘాలు సుస్థిర వ్యవసాయ పద్ధతులు, వైవిధ్యీకరణకు ప్రాధాన్యతనిస్తాయి. ఫలితంగా కుటుంబాలు, సమాజాలలో మరింత విశ్వాసం, నిర్ణయాధికారం పెంపొందాయి.

మొరాకో: ఆర్గాన్ ఆయిల్ మహిళా సహకార సంఘాలు

మొరాకో దేశంలోని సౌస్ లోయలో మహిళల ఆర్గాన్ గింజల నూనె సహకార సంఘాలు విశేష కృషి చేసి ఒక సాంప్రదాయ కార్యకలాపాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన విలువ గొలుసుగా మార్చాయి. సంఘటిత సమూహాలు గ్రామీణ మహిళలకు ఆర్గాన్ గింజలను అధిక విలువ గల సౌందర్య సాధనాలుగా, వంట నూనెలుగా తయారు చేసి, వాటిని అంతర్జాతీయంగా విక్రయించగలుగుతున్నాయి. ఈ సొసైటీలు సభ్యులకు సహకార శిక్షణ, అక్షరాస్యత కార్యక్రమాలు, న్యాయమైన వేతనాలను అందిస్తాయి. అదే సమయంలో సభ్యులను దోపిడీ చేసే మధ్యవర్తులను తప్పించుకోవడానికి తమ ఉత్పత్తులకు 'సామూహిక బ్రాండింగ్' కోసం కృషి చేస్తాయి. మారకేష్-సాఫీ వంటి ప్రాంతాల్లో మహిళలు వందలాది సహకార సంఘాలను నిర్వహిస్తూ, నాయకత్వ బాధ్యతలు చేపడుతూ, పరిపాలనలో పాల్గొంటున్నారు.

ఈ సంస్థలు ఆదాయాన్ని సంపాదించడమే కాకుండా, స్థానిక పర్యావరణ వ్యవస్థలకు కీలకమైన ఆర్గాన్ అడవులను పరిరక్షిస్తున్నాయి. అంతేకాకుండా, లింగ వివక్ష లేని సమ్మిళిత సహకార సంఘాల నిర్మాణానికి దోహదం చేస్తున్నాయి. జీవ వైవిధ్య పరిరక్షణను, మహిళల ఆర్థిక సాధికారతను, ఒడిదొడుకులను తట్టుకునేలా గ్రామీణులకు రక్షణ కల్పించటం ఎలాగో కూడా ఇవి నిరూపిస్తున్నాయి.

స్పెయిన్: వ్యవసాయ-ఆహార సహకార సంఘాల మహిళల సంఘం (ఏఎంసీఏఈ)

స్పెయిన్‌లో ఉన్న వ్యవసాయ–ఆహార సహకార సంఘాలలో వ్యవసాయ–ఆహార సహకార సంఘాల మహిళల సంఘం (ఏఎంసీఏఈ) ఒకటి. వ్యవసాయ సహకార సంఘాలలో మహిళలను నిర్ణయాధికార పాత్రలలోకి చేర్చి, వారికి సాధికారత కల్పించడం ద్వారా ఇది మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తుంది, అండగా నిలుస్తుంది. ఏఎంసీఏఈ గ్రామీణ ప్రాంతాలలో అసమానతలపై పోరాడుతుంది. శిక్షణ ఇప్పిస్తుంది. ఆవిష్కరణలను ప్రోత్సహిస్తుంది. వ్యవసాయ రంగం సామాజిక–ఆర్థిక అభివృద్ధిలో మహిళల పాత్రను బలోపేతం చేస్తుంది.

ఇది మహిళా రైతులకు నిజంగా మద్దతు ఇచ్చే సహకార సంఘాల కేస్ స్టడీలను కూడా సభ్యులతో పంచుకుంటుంది. ఉదాహరణకు.. బోడెగాస్ కాంపోస్ రియాలెస్ (ఒక వైన్ సహకార సంఘం), కూపరేటివా కొలివాల్ (ఆలివ్ నూనె) వంటి యాజమాన్య పదవులలో మహిళల సంఖ్య ఎక్కువగా ఉండే సహకార సంఘాల విజయ గాథలను ప్రచారం చేస్తుంది.

అయితే, ఇంకా చేయవలసిన పని చాలా ఉందని ఈ సొసైటీ భావిస్తోంది. ఎందుకంటే.. ప్రస్తుతం సహకార సభ్యత్వంలో మహిళలు కేవలం 28%, బోర్డు పదవులలో 10% మాత్రమే ఉన్నారు!

పరాగ్వే: మండువిరా చెరకు సహకార సంఘం

పరాగ్వే దేశంలోని మండువిరా చెరకు సహకార సంఘం చెరకు సాగులో మహిళలకు అధిక భాగస్వామ్యం కల్పిస్తోంది. రైతుల యాజమాన్యంలో ప్రాసెసింగ్ మౌలిక సదుపాయాలు కల్పించటంలో ఈ సహకార సంఘం ప్రత్యేకతను నిలుపుకుంది.

చిన్న రైతుల యాజమాన్యంలో దేశంలోనే మొట్టమొదటి చక్కెర మిల్లును నిర్మించడం ద్వారా ఈ సహకార సంఘం తన సభ్యులకు – వారిలో చాలా మంది మహిళలు – ఉత్పత్తి ఖర్చులను తగ్గించుకోవడానికి, ఎగుమతుల నుంచి అధిక విలువను పొందడానికి వీలు కల్పించింది. మండువిరా రుణ సేవలు, సామాజిక కార్యక్రమాలు, అంతర్జాతీయ ఫెయిర్‌ట్రేడ్ మార్కెట్లను అందుబాటులోకి తెస్తూ, తన చక్కెరలో అధిక భాగాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగుమతి చేస్తోంది.

మహిళా సభ్యులు మెరుగైన ఆదాయాలు పొందటం ద్వారా, సహకార పాలనలో భాగస్వామ్యం ద్వారా ప్రయోజనం పొందుతున్నారు. విలువ ఆధారిత ప్రాసెసింగ్–ఎగుమతి గొలుసులలో మహిళలను ఏకీకృతం చేయటం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థలను బలోపేతం చేయటంతో పాటు, వ్యవసాయ నాయకత్వం, సంస్థల అభివృద్ధిలో లింగ సమానత్వాన్ని ఎలా పెంపొందించవచ్చో ఈ సొసైటీ నిరూపిస్తోంది.

పెద్ద పండ్ల చెట్టుకు 150-240 లీటర్ల నీరు ఇవ్వాలి

- పశువులు, మేకలు, గొర్రెలు, కోళ్ల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి
- పీజేటీ ఏయూ ప్రధాన శాస్త్రవేత్త వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

గరిష్ఠ ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరిన నేపథ్యంలో రబీ పంటలు, తోటలు, పశువులు, కోళ్ళ పరిరక్షణకు రైతులు ప్రత్యేక శ్రద్ధతో తీసుకోవలసిన మెలకువలపై ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన వ్యవసాయ వాతావరణ పరిశోధన విభాగం అధిపతి, ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ లీలారాణి పలు సూచనలు చేశారు.

వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

- రాష్ట్రంలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే సూచనలున్నందున రైతులు చెట్ల కింద నిలబడకూడదు. పశువులు, గొర్రెలు, మేకలను చెట్ల కింద ఉంచకూడదు.
- ఉరుములు, మెరుపులతో కూడిన వర్ష సూచనలున్నందున రైతులు విద్యుత్ స్థంభాలు, విద్యుత్ తీగలు, చెరువులు, నీటి కుంటలకు దూరంగా ఉండాలి.
- తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే సూచనలున్నందున కోసిన పంటలను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించాలి. మార్కెట్‌కు తరలించిన ధాన్యం తడవకుండా టార్పాలిన్‌తో కప్పి వుంచాలి.
- వర్ష సూచనలున్నందున తాత్కాలికంగా పురుగు మందుల పిచికారీ వాయిదా వేసుకోవాలి. కోతకు సిద్ధంగా ఉన్న కూరగాయలను కోసుకోవాలి.
- వర్షసూచన ఉన్న ప్రాంతాలలో తక్కువ నీటి వసతి గల ప్రదేశాలలో పశుగ్రాస పంటలుగా సజ్జ, బొబ్బర్లు వంటి పంటలను వేసుకోవచ్చు. నీటి వసతి గల ప్రాంతాల్లో పచ్చిమేత కొరకు పశుగ్రాస పంటలుగా జొన్న, మొక్కజొన్న పంటలు వేసుకోవచ్చు.
- నీటి కొరత ఉన్న ప్రాంతాలలో వరిలో ఆరుతడి పద్ధతిలో వరికి నీరందించాలి. నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకొని వేసవి నువ్వులు, పెసర, మినుము పంటల దశ, నేల స్వభావాన్ని బట్టి నీటి తడులు ఇచ్చుకోవాలి.

పండ్ల తోటలు

- నీటి వసతి అధికంగా ఉన్న ప్రాంతాల్లో అధిక ఉష్ణోగ్రతలు తగ్గించడానికి తరచుగా నీరివ్వాలి.
- ఆరేళ్ల కన్నా పెద్ద పండ్ల తోటలకు 150–240 లీటర్ల నీరు ఒక రోజుకు ఒక చెట్టుకు అవసరం. అవకాశం ఉన్నచోట సేంద్రియ మల్చింగ్‌తో పాటు బిందు సేద్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి.
- మల్చింగ్ చేయడం వలన నేలలో తేమ ఎక్కువ కాలం నిలువ ఉండి మొక్కకు అందుబాటులో ఉంటుంది. వరి గడ్డి లేదా స్థానికంగా లభించే సేంద్రియ లేదా పాలిథిన్ షీట్లను మొక్కల మొదళ్ళ చుట్టూ కప్పాలి.
- మామిడి తోటలో ఏప్రిల్- మే మాసంలో 1% పొటాషియం నైట్రేట్ (13–0–45) మందును 15 రోజుల వ్యవధిలో రెండుసార్లు పిచికారీ చేయాలి.
- కూరగాయలపై అధిక ఉష్ణోగ్రత ప్రభావాన్ని తగ్గించడానికి తరచుగా నీటి తడులు ఇవ్వడం ద్వారా నేలలో తేమను సంరక్షించుకోవచ్చు.
- బిందు సేద్యం చేసే పంటల్లో ప్రతిరోజూ అరగంట రెండుసార్లు నీరివ్వాలి.
- 50% షేడ్ నెట్‌ను ఉపయోగించడం ద్వారా పంటలపై అధిక ఉష్ణోగ్రత ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు.

కోళ్ళు



- కోళ్ళ పొడి, వేడి వాతావరణాన్ని తట్టుకోవటానికి షెడ్లల్లో ఫ్యాన్లను, ఫాగర్స్‌ను అమర్చి షెడ్లపై వరిగడ్డితో కప్పి స్ప్రింక్లర్లు అమర్చాలి.
- కోళ్ళు ఎక్కువ మోతాదులో తినటానికి అనుగుణంగా మెత్తటి దాణా పెట్టి చల్లని నీటిని అందుబాటులో ఉంచాలి.

పశువులు

- ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో పశువులు, గొర్రెలు, మేకలను నీడలో ఉంచాలి. తగు విధంగా నీరు, మేత అందిస్తే అధిక ఉష్ణోగ్రత ఒత్తిడి తగ్గుతుంది.
- పాడి, అధిక ఉష్ణోగ్రతల వల్ల పాలలో వెన్న శాతం తగ్గకుండా ఉండాలంటే పాలిచ్చే ఆవులు, గేదెలకు పూత దశలో ఉన్న పశుగ్రాసాలను మేతగా వెయ్యాలి.
- పండ్ల చెట్టుకు 240 లీటర్ల నీరు ఇవ్వాలి.

ఎకానమీకి పశ్చిమాసియా సవాళ్లు

- ద్రవ్యోల్బణం పెరిగిపోయే రిస్క్
- ద్రవ్యలోటు, క్యాడ్‌పైనా ప్రభావం
- దేశీ వినియోగం, పెట్టుబడుల అండ
- భారత్ ముందు అవకాశాలూ ఉన్నాయ్
- కేంద్ర ఆర్థిక శాఖ నివేదిక

న్యూఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న ఘర్షణలు భారత ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపించొచ్చని కేంద్ర ఆర్థిక శాఖ పేర్కొంది. దీనివల్ల వస్తువుల సరఫరాలో ఆటంకాలు ఏర్పడి ధరలు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అలాగే, ఎగుమతులు, పెట్టుబడులపైనా ప్రభావం చూపించొచ్చని తెలిపింది. అయితే, బలమైన దేశీ వినియోగం, విధానపరమైన వెసులుబాట్లు, బలమైన ఆర్థిక వ్యవస్థలు, ప్రభుత్వ మూలధన వ్యయాలు ఆర్థిక వృద్ధికి మద్దతుగా నిలుస్తాయని తాజా నివేదికలో పేర్కొంది. అనిశ్చితులు ఎక్కువ కాలం పాటు కొనసాగితే.. ముఖ్యంగా ఇంధనం, ఎరువుల సరఫరాపై ప్రభావం పడితే అది దేశ స్థూల ఆర్థిక పరిస్థితుల బలాన్ని పరీక్షించొచ్చని తెలిపింది. ఎల్ నినో ప్రభావంతో ఈ ఏడాది నైరుతిలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందన్న వాతావరణ శాఖ అంచనాను ప్రస్తావించింది. ఇది వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం చూపించొచ్చని ఆర్థిక శాఖ నివేదిక అభిప్రాయపడింది. చమురు, ఎరువుల సరఫరాలో అనిశ్చితుల వల్ల ద్రవ్యోల్బణం పెరిగే అవకాశం ఉందని.. పెట్రోలియం ఉత్పత్తుల ధరలు పెరిగితే, ముడి సరుకుల కోసం వాటిపై ఆధారపడే ఇతర పరిశ్రమల ఉత్పత్తి వ్యయం పెరిగి సామాన్యులపై భారం పడుతుందన్న ఆందోళన వ్యక్తం చేసింది. దేశీ ద్రవ్యోల్బణానికి రూపాయి బలహీనత సైతం ఒత్తిళ్లను పెంచుతున్నట్టు తెలిపింది. కనుక ద్రవ్యోల్బణం, ద్రవ్యలోటు, కరెంటు ఖాతా లోటు పెరిగి, వృద్ధి తగ్గే రిస్కులు ఉన్నాయని వివరించింది. పశ్చిమాసియా సంక్షోభం ఇన్వెస్టర్ల విశ్వాసాన్ని దెబ్బతీసినట్టు వివరించింది. ఆర్థిక వృద్ధిని కొనసాగించేందుకు కృషి చేస్తూనే.. మధ్య కాలానికి ద్రవ్యలోటు, వెలుపలి స్థిరత్వాన్ని (కరెంట్ ఖాతా లోటు, బ్యాలన్స్ ఆఫ్ పేమెంట్స్ తదితర) కొనసాగించేందుకు విధానపరమైన చర్యలతో భరోసా అవసరమని పేర్కొంది.

బలమైన వృద్ధి..

ప్రస్తుత పరిస్థితుల్లో భారత వృద్ధి రేటు 7 నుండి 7.4 శాతం మధ్య ఉండవచ్చన్న అంచనాలు ఉత్సాహానిస్తున్నట్టు ఆర్థిక శాఖ నివేదిక పేర్కొంది. ప్రస్తుత పరిస్థితుల్లో ఇది ప్రపంచంలోనే అత్యుత్తమ వృద్ధి రేటుగా నిలుస్తుందని తెలిపింది. అంతర్జాతీయంగా భౌగోళిక ఉద్రిక్తతల వల్ల రూపాయి విలువ బలహీనపడితే, దిగుమతి చేసుకునే వస్తువుల ధరలు మరింత పెరగొచ్చని పేర్కొంది. ఆర్థిక స్థిరత్వం దిశగా ప్రభుత్వం ఇప్పటికే తీసుకున్న పలు చర్యలను ప్రస్తావించింది. ఎరువుల ఉత్పత్తికి సహజ వాయువు కేటాయింపులను పెంచడంతో పాటు ఖరీఫ్ సీజన్ కోసం ఎరువులపై ఇచ్చే రాయితీలను 12 శాతం పెంచడం, ఎగుమతులు, దిగుమతుల్లో జాప్యాన్ని తగ్గించేందుకు పరిపాలనాపరమైన చర్యలు తీసుకున్నట్టు గుర్తు చేసింది.

అవకాశాలు..

ప్రస్తుత అంతర్జాతీయ సంక్షోభం భారత్‌కు ఒక సవాలు మాత్రమే కాదని.. గొప్ప అవకాశమని ఈ నివేదిక అభిప్రాయపడింది. బలమైన దేశీయ మార్కెట్, స్థిరమైన బ్యాంకింగ్ వ్యవస్థ వల్ల భారత్ సురక్షితంగా ఉంటుందని పేర్కొంది. ప్రపంచ దేశాలు తమ సరఫరా వ్యవస్థలను వైవిధ్యం చేసుకోవాలని చూస్తున్న తరుణంలో, భారత్ ఒక నమ్మకమైన తయారీ, సేవల కేంద్రంగా ఎదిగే అవకాశం ఉందని ఆర్థిక శాఖ నివేదిక తెలిపింది. పునరుత్పాదక ఇంధన వనరులను పెంచుకోవడం, వ్యూహాత్మక ఇంధన నిల్వలను సిద్ధం చేసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఇటువంటి సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని అభిప్రాయపడింది.

బంగారం బౌన్స్

రూ.2,000 పెరుగుదల

న్యూఢిల్లీ: పసిడి ధర గురువారం ఢిల్లీ మార్కెట్లో పుంజుకుంది. 10 గ్రాములకు రూ.2,000 లాభపడి (1.31 శాతం) రూ.1,54,800 స్థాయికి చేరింది. వెండి ధర మాత్రం కిలోకి రూ.1,800 నష్టపోయి రూ.2,42,700 స్థాయికి పరిమితమైంది. ''నెల కనిష్ట స్థాయి నుంచి బంగారం కోలుకుంది. అమెరికా డాలర్ బలహీనపడడం, ట్రెజరీ బాండ్ ఈల్డ్స్ సైతం నిదానించడం బంగారం ధరలకు మద్దతునిచ్చింది''అని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ కమోడిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం స్పాట్ ధర ఔన్స్‌కు 91.80 డాలర్లు (2 శాతం) లాభపడి 4,635 డాలర్ల స్థాయికి, వెండి ఔన్స్‌కు 3 శాతానికి పైనే పెరిగి 73.69 డాలర్ల మార్క్‌ను చేరాయి. డాలర్ ఇండెక్స్ 0.27 శాతం తగ్గి 98.69కు రావడం గమనార్హం. అదనపు రేట్ల పెంపునను సెంట్రల్ బ్యాంక్ పరిశీలించడం లేదని యూఎస్ ఫెడ్ చైర్మన్ జెరోమ్‌పావెల్ చేసిన ప్రకటన సైతం బంగారం ధరలకు మద్దతునిచ్చింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

1-5-2026

విశాఖ	515-00
చిత్తూరు	583-00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	515-00
విజయవాడ	515-00
రిటైల్ ధర (డజను)	75.00
హైదరాబాద్	525-00
వరంగల్	527-00
రిటైల్ ధర	5.85

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
CIPLA	1,654.60	2.23
BAJFINANCE	7,210.00	2.07
M&M	2,812.00	1.97
DIVISLAB	5,105.00	1.84
NTPC	417.2	1.78

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
TATAMOTORS	1,109.00	-1.13
HDFCBANK	1,625.75	-0.78
TECHM	1,635.55	-0.72
COALINDIA	523.95	-0.68
RELIANCE	3,024.95	-0.56

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	10,446
ఎన్ఎస్ఈ	1,42,554
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	1,56,618
ఎఫ్ఐఐ	- 8,048
డీఐఐ	+ 3,487

ముడిచమురు... (బ్యారల్)

	రాత్రి 11.30కు	క్రితం ముగింపు
నైమెక్స్ లైట్ స్వీట్	104.72	$106.88
బ్రెంట్	109.76	$110.44

యూపీఐ లావాదేవీలు @రూ. 314 లక్షల కోట్లు

- గత ఆర్థిక సంవత్సరంలో నమోదు
- పదేళ్లలో 4,000 రెట్ల వృద్ధి

న్యూఢిల్లీ: యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలు గత ఆర్థిక సంవత్సరం (2025-26)లో రికార్డు స్థాయికి చేరాయి. రూ. 314 లక్షల కోట్ల లావాదేవీలు నమోదయ్యాయి. 2016-17లో కేవలం రూ. 0.07 లక్షల కోట్లుగా ఉన్న ఈ విలువ, పదేళ్లలో 4,000 రెట్లు పెరగడం విశేషం. ఈ వివరాలను కేంద్ర ఆర్థిక శాఖ విడుదల చేసింది.

- 2016-17లో 2 కోట్ల యూపీఐ లావాదేవీలు జరగ్గా.. 2025-26లో 24,162 కోట్లకు పెరిగాయి.
- 2025 ఆగస్టులో తొలిసారిగా నెలవారీ లావాదేవీలు 2,000 కోట్ల సంఖ్యను దాటాయి. 2025 డిసెంబర్‌లో గరిష్టంగా 2,163 కోట్ల లావాదేవీలు జరిగాయి.
- 2025 క్యాలెండర్ ఇయర్‌లో రోజుకు సగటున 60 కోట్ల లావాదేవీలు నమోదవగా.. ప్రస్తుతం ఈ సంఖ్య 66 కోట్లు దాటింది.
- ప్రారంభంలో యూపీఐ నెట్‌వర్క్ పరిధిలో 44 బ్యాంకులు మాత్రమే ఉండగా, 2025-26 నాటికి ఆ సంఖ్య 703 బ్యాంకులకు చేరింది.
- ప్రపంచవ్యాప్తంగా జరిగే రియల్ టైమ్ చెల్లింపుల్లో 49 శాతం వాటా యూపీఐదేనని అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ (ఐఎంఎఫ్) సైతం తన 2025 నివేదికలో పేర్కొనడం గమనార్హం.

రెండు ఐపీవోలకు సెబీ అనుమతి



న్యూఢిల్లీ: స్టాక్ మార్కెట్లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమవుతున్న రెండు కీలక సంస్థలకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. జెనెరిక్ ఔషధాల తయారీ సంస్థ హిందుస్థాన్ లాబరేటరీస్, స్టీల్ పైపుల ఉత్పత్తిదారు ఆర్‌కే స్టీల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు ప్రాథమిక పబ్లిక్ ఆఫర్ (ఐపీఓ) ద్వారా నిధులు సమీకరించేందుకు అనుమతి పొందాయి. గతేడాది సెప్టెంబర్‌లో ఈ సంస్థలు దాఖలు చేసిన ముసాయిదా పత్రాలను పరిశీలించిన సెబీ, ఏప్రిల్ 27న తుది అనుమతులు (అబ్జర్వేషన్స్) మంజూరు చేసింది.

హిందుస్థాన్ లాబొరేటరీస్: ఫార్మా రంగంలో సేవలందిస్తున్న హిందుస్థాన్ లాబొరేటరీస్ ఐపీఓలో భాగంగా 50 లక్షల కొత్త షేర్లను జారీ చేయనుంది. దీనికి అదనంగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా ప్రమోటర్లు మరో 91 లక్షల షేర్లను విక్రయానికి ఉంచనున్నారు. ఐపీఓ ద్వారా లభించే నిధులను కంపెనీ వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు, ఇతర సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం వినియోగించనుంది. ఈ సంస్థ ప్రధానంగా ప్రభుత్వ రంగ సంస్థలకు భారీ స్థాయిలో జెనెరిక్ మందులను సరఫరా చేసే (బీ2బీ) వ్యాపారంలో కొనసాగుతోంది.

ఆర్‌కే స్టీల్ మాన్యుఫ్యాక్చరింగ్: స్టీల్ ట్యూబ్‌లు, పైపుల తయారీలో ఉన్న ఆర్‌కే స్టీల్ సుమారు 2 కోట్ల కొత్త ఈక్విటీ షేర్లను పబ్లిక్ ఇష్యూ ద్వారా విక్రయించనుంది. ఈ ఐపీఓలో ప్రమోటర్ల వాటా విక్రయం (ఓఎఫ్ఎస్) ఏమీ లేదు. సేకరించిన నిధులను ప్రధానంగా సంస్థకున్న రుణాల చెల్లింపులకు, మూలధన నిర్వహణ, వ్యాపార విస్తరణ అవసరాలకు కేటాయించనుంది.

పబ్లిక్ ఇష్యూ ప్రక్రియ ముగిసిన అనంతరం, ఈ రెండు కంపెనీల షేర్లు బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ), నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)ల్లో లిస్ట్ కానున్నాయి.

హైసియా ప్రెసిడెంటుగా బిపిన్ పెండ్యాల

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: తెలంగాణ టెక్నాలజీ సంస్థల సమాఖ్య హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ (హైసియా) 2026-28 మధ్య కాలానికి ప్రెసిడెంటుగా బిపిన్ పెండ్యాల, వైస్ ప్రెసిడెంట్‌గా ఐజాక్ రాజ్‌కుమార్ (రియల్ పేజ్ ఇండియా ఎస్‌వీపీ) ఎన్నికయ్యారు. ప్రశాంత్ నాండెళ్ల స్థానంలో బిపిన్ బాధ్యతలు చేపడతారు. యాపెన్ ఇండియా జనరల్ మేనేజరుగా ఉన్న బిపిన్‌కి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా, ప్రొడక్ట్ ఇంజినీరింగ్ తదితర విభాగాల్లో దాదాపు రెండు దశాబ్దాల పైగా అనుభవం ఉంది. హైసియా సభ్య కంపెనీల్లోని సిబ్బందికి ఏఐలో శిక్షణనివ్వడం, తెలంగాణ ఐటీ పాలసీ రూపకల్పనలో తోడ్పాటు అందించడం తదితర అంశాలపై మరింతగా దృష్టి పెట్టనున్నట్లు బిపిన్ తెలిపారు.

రిలయన్స్ రిటైల్ చేతికి ప్రియాంక చోప్రా కంపెనీ

అనామలీ బ్రాండ్ కొనుగోలు

న్యూఢిల్లీ: బాలీవుడ్ నటి ప్రియాంక చోప్రా జోనాస్‌కి చెందిన అంతర్జాతీయ హెయిర్‌కేర్ బ్రాండ్ అనామలీని రిటైల్ దిగ్గజం రిలయన్స్ రిటైల్ కొనుగోలు చేసింది. ట్రేడ్‌మార్క్‌లు, డిజిటల్ అసెట్స్‌ని కొనుగోలు చేసినట్లు, తమ సౌందర్యసాధనాల ప్లాట్‌ఫాం టీరా ద్వారా ఉత్పత్తులను విక్రయించనున్నట్లు సంస్థ తెలిపింది. బ్యూటీ ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోను విస్తరించే క్రమంలో ఈ కొనుగోలు కీలకమని పేర్కొంది. క్రియేటివ్ డైరెక్టరుగా ప్రియాంక ఇకపైనా బ్రాండ్ అభివృద్ధిలో కీలకంగా కొనసాగుతారని వివరించింది. 2021లో ప్రియాంక అనామలీని ప్రారంభించారు. శిరోజాల సంరక్షణకు సంబంధించి వీగన్ ఉత్పత్తులను అందుబాటు ధరల్లో ఇది అందిస్తోంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ గ్రూప్‌లో భాగమైన రిలయన్స్ రిటైల్‌కి 38.7 కోట్లకు పైగా కస్టమర్లు ఉండగా, గత ఆర్థిక సంవత్సరంలో రూ. 3.70 లక్షల కోట్ల కన్సాలిడేటెడ్ టర్నోవరు సాధించింది.

అపార్ట్‌మెంట్ ధరలకు రెక్కలు

- ప్రధాన నగరాల్లో 8-20% పెరుగుదల
- మార్చి త్రైమాసికంపై జేఎల్ఎల్ నివేదిక

న్యూఢిల్లీ: దేశంలోని ప్రముఖ నగరాల్లో అపార్ట్‌మెంట్ల ధరలు 8-20 శాతం మధ్య మార్చి త్రైమాసికంలో పెరిగాయి. నిర్మాణంలోకి వినియోగించే మెటీరియల్స్ ధరలు పెరిగిపోవడం ఇందుకు దారితీసినట్టు రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ జేఎల్ఎల్ ఇండియా తెలిపింది. అంతర్గతంగా డిమాండ్ కూడా బలంగా ఉండడం, భూముల ధరలు, నిర్మాణవ్యయాలు పెరుగుదల, ప్రీమియం ఇళ్ల వైపు మొగ్గు చూపించడం కూడా ధరల పెరుగుదలకు కారణాలుగా పేర్కొంది. ఈ సంస్థ విడుదల చేసిన తాజా నివేదిక ప్రకారం.. మార్చి త్రైమాసికంలో హైదరాబాద్ సహా టాప్-7 నగరాల్లో 70,631 యూనిట్ల అపార్ట్‌మెంట్ల అమ్మకాలు నమోదయ్యాయి. క్రితం ఏడాది ఇదే కాలంలో విక్రయాలు 65,222 యూనిట్లుగా ఉన్నాయి. కొత్త సరఫరా (నిర్మాణం పూర్తయి అందుబాటులోకి రావడం) 13 శాతం పెరిగింది. 90,023 యూనిట్ల కొత్త అపార్ట్‌మెంట్లు (ఫ్లాట్లు) అందుబాటులోకి వచ్చాయి. హైదరాబాద్‌తోపాటు ఢిల్లీ ఎన్‌సీఆర్, ముంబై, బెంగళూరు, పుణె, చెన్నై, కోల్‌కతా నగరాల డేటా ఆధారంగా ఈ వివరాలను జేఎల్ఎల్ ఇండియా విడుదల చేసింది. ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఇళ్లు, వ్యయాల ఒత్తిళ్లను పరిగణనలోకి తీసుకుని చూస్తే.. ఇళ్ల ధరలు ఇక ముందూ పెరగొచ్చని, కాకపోతే ఈ పెరుగుదల కాస్త నిదానించొచ్చని అంచనా వేసింది.

ప్రీమియం ఫ్లాట్లకు పటిష్ట డిమాండ్

అందుబాటు ధరల ఇళ్లకు డిమాండ్ పడిపోగా, ప్రీమియం ఇళ్లకు మాత్రం పటిష్టంగా కొనసాగుతున్నట్టు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. రూ.50 లక్షల్లోపు అపార్ట్‌మెంట్ల విక్రయాలు మార్చి త్రైమాసికంలో 24 శాతం తగ్గి 20,269 యూనిట్లకు పరిమితమయ్యాయి. రూ.కోటికి పైగా ధరల శ్రేణిలోని అపార్ట్‌మెంట్ల అమ్మకాలు మాత్రం క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 30 శాతం పెరిగి 50,362 యూనిట్లకు చేరాయి. ''కొనుగోలుదారుల సెంటిమెంట్ ఆధారంగా కొత్త సరఫరా వస్తోంది. కొత్త ప్రాజెక్టుల ఆరంభం 13 శాతం పెరగడం, విక్రయాల్లో 8 శాతం వృద్ధి అన్నవి ఆర్థిక అనిశ్చితుల్లో కస్టమర్లు అప్రమత్త ధోరణితో వ్యవహరిస్తున్నట్టు తెలుస్తోంది'' అని జేఎల్ఎల్ సీనియర్ ఎండీ శివ కృష్ణన్ తెలిపారు.

క్యూ4 ఫలితాలు

అదానీ పోర్ట్స్ లాభం ప్లస్

రూ. 3,308 కోట్లు

షేరుకి రూ. 7.5 డివిడెండ్

న్యూఢిల్లీ: సమీకృత పోర్టుల నిర్వాహక దిగ్గజం అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ గత ఆర్థిక సంవత్సరం (2025-26) చివరి త్రైమాసికంలో ప్రోత్సాహకర ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 9 శాతం ఎగసి రూ. 3,308 కోట్లను తాకింది. ఆదాయం పుంజుకోవడం ఇందుకు దోహదపడింది. అంతక్రితం ఏడాది(2024-25) ఇదే కాలంలో రూ. 3,023 కోట్లు ఆర్జించింది. వాటాదారులకు షేరుకి రూ. 7.5 చొప్పున డివిడెండ్ చెల్లించేందుకు కంపెనీ బోర్డు అనుమతించింది. కాగా.. మొత్తం ఆదాయం మరింత అధికంగా రూ. 8,770 కోట్ల నుంచి రూ. 11,849 కోట్లకు జంప్‌చేసింది. అయితే మొత్తం వ్యయాలు సైతం రూ. 5,382 కోట్ల నుంచి రూ. 7,938 కోట్లకు పెరిగాయి. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర లాభం రూ. 11,061 కోట్ల నుంచి రూ. 12,782 కోట్లకు బలపడింది. పోర్టుల నిర్వాహక ప్రయివేట్ రంగ దిగ్గజం మొత్తం ఆదాయం సైతం 26 శాతం ఎగసి రూ. 38,736 కోట్లను తాకింది. 2024-25 రూ. 31,079 కోట్ల టర్నోవర్ మాత్రమే సాధించింది. కాగా.. ఒకే ఏడాదిలో 500 ఎంఎంటీ కార్గో హ్యాండ్లింగ్ సాధించిన తొలి దేశీ దిగ్గజంగా నిలిచినట్లు అదానీ పోర్ట్స్ పేర్కొంది.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో స్వల్ప నష్టంతో రూ. 1,655 వద్ద ముగిసింది.

బజాజ్ ఫిన్‌సర్వ్ లాభం రూ.2,539 కోట్లు

షేరుకు రూ.1.50 డివిడెండ్

న్యూఢిల్లీ: బజాజ్ ఫిన్‌సర్వ్ మార్చితో ముగిసిన త్రైమాసికానికి రూ.2,529 కోట్ల కన్సాలిడేటెడ్ లాభాన్ని ప్రకటించింది. క్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ.2,417 కోట్లతో పోల్చి చూస్తే 5 శాతం పెరిగింది. ఆదాయం సైతం క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూసినప్పుడు 5.7 శాతం పెరిగి రూ.38,508 కోట్లకు చేరింది. ప్రతీ షేరుకు రూ.1.50 చొప్పున డివిడెండ్ ఇవ్వాలని కంపెనీ బోర్డు నిర్ణయించింది. బజాజ్ గ్రూప్ ఏర్పాటై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకుని 0.20 ప్రత్యేక డివిడెండ్ సైతం ఇందులో కలసి ఉంది. ఇక గత ఆర్థిక సంవత్సరం మొత్తానికి సంస్థ లాభం అంతక్రితం ఆర్థిక సంవత్సరంతో పోల్చి చూస్తే 10.5 శాతం పెరిగి రూ.9,801 కోట్లకు చేరింది. ఆదాయం 13.2 శాతం వృద్ధితో రూ.1,50,530 కోట్లుగా నమోదైంది. నిర్వహణ ఆస్తులు రూ.7,05,800 కోట్లకు చేరాయి.

ఫలితాల నేపథ్యంలో బీఎస్ఈలో కంపెనీ షేరు 1 శాతం తగ్గి రూ.1,747 వద్ద ముగిసింది.

అదానీ ఎంటర్‌ప్రైజెస్‌కు నష్టాలు

రూ. 4,271 కోట్లు

పూర్తి ఏడాది లాభం రూ. 9,339 కోట్లు

న్యూఢిల్లీ: ప్రయివేట్ రంగ డైవర్సిఫైడ్ దిగ్గజం అదానీ ఎంటర్‌ప్రైజెస్ గత ఆర్థిక సంవత్సరం (2025-26) చివరి త్రైమాసికంలో లాభాల నుంచి నష్టాలలోకి ప్రవేశించింది. కన్సాలిడేటెడ్ ప్రాతిపదికన జనవరి-మార్చి(క్యూ4)లో రూ. 221 కోట్ల నికర నష్టం ప్రకటించింది. నవీముంబై ఎయిర్‌పోర్ట్‌సహా ఇటీవల ప్రారంభమైన కాపర్ ప్లాంట్ తదితరాల తరుగుదల లాభాలను దెబ్బతీసింది. 2024-25 ఇదే కాలంలో రూ. 3,845 కోట్ల నికర లాభం ఆర్జించింది. మొత్తం ఆదాయం మాత్రం 20 శాతం ఎగసి రూ. 33,187 కోట్లను తాకింది. ఇక మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి నికర లాభం 31 శాతం జంప్‌చేసి రూ. 9,339 కోట్లకు చేరింది. మొత్తం ఆదాయం 3 శాతం పుంజుకుని రూ. 1.03 లక్షల కోట్లను తాకింది. కాగా.. 2024-25 క్యూ4 లాభాల్లో అదానీ విల్మర్‌లో వాటా విక్రయం కారణంగా రూ. 3,946 కోట్ల వన్‌టైమ్ ఆర్జన కలిసివచ్చిన విషయం విదితమే.

ఫలితాల నేపథ్యంలో కంపెనీ షేరు బీఎస్ఈలో 1 శాతం నీరసించి రూ. 2,404 వద్ద ముగిసింది.

ఏసీసీ మిశ్రమ పనితీరు

68 శాతం డౌన్

ఆదాయంలో 15 శాతం వృద్ధి

న్యూఢిల్లీ: అదానీ గ్రూప్ సంస్థ ఏసీసీ మార్చి త్రైమాసికంలో మిశ్రమ పనితీరు నమోదు చేసింది. కన్సాలిడేటెడ్ లాభం క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 68 శాతం తగ్గి రూ.238 కోట్లకు పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే కాలంలో లాభం రూ.751 కోట్లుగా ఉండడం గమనార్హం. ఆదాయం మాత్రం 18 శాతం పెరిగి రూ.7,124 కోట్లకు చేరింది. ఒక త్రైమాసికంలో అత్యధిక ఆదాయం ఇది. విక్రయాల్లో ప్రీమియం సిమెంట్ వాటా 41 శాతం నుంచి 45 శాతానికి చేరడం ఇందుకు దోహదం చేసింది. సిమెంట్ విక్రయాల రూపంలో ఆదాయం రూ.6,656 కోట్లుగా ఉంటే, రెడీ మిక్స్ కాంక్రీట్ అమ్మకాల ఆదాయం 36 శాతం పెరిగి రూ.574 కోట్లుగా ఉంది. ఇక 2025-26 ఆర్థిక సంవత్సరానికి లాభం 11 % తగ్గి రూ.2,137 కోట్లుగా నమోదైంది. ఆదాయం 15% పెరిగి రూ.26,363 కోట్లుగా ఉంది. ప్రతీ షేరుకు రూ.7.50 చొప్పున డివిడెండ్ ఇవ్వాలని కంపెనీ బోర్డు సిఫారసు చేసింది.

బీఎస్ఈలో ఏసీసీ షేరు ధర ఒక శాతం నష్టంతో రూ.1,423 వద్ద ముగిసింది.

ఐడీబీఐ బ్యాంక్ లాభం డౌన్

రూ. 1,943 కోట్లు

న్యూఢిల్లీ: పీఎస్‌యూ బీమా దిగ్గజం ఎల్ఐసీకి మెజారిటీ వాటాగల ఐడీబీఐ బ్యాంక్ గత ఆర్థిక సంవత్సరం(2025-26) చివరి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు సాధించింది. జనవరి-మార్చి(క్యూ4)లో నికర లాభం 5 శాతం క్షీణించి రూ. 1,943 కోట్లకు పరిమితమైంది. అంతక్రితం ఏడాది(2024-25) ఇదే కాలంలో రూ. 2,051 కోట్లు ఆర్జించింది. నిర్వహణ లాభం రూ. 3,195 కోట్ల నుంచి రూ. 3,043 కోట్లకు తగ్గడం లాభాలను ప్రభావితం చేసింది. మొత్తం ఆదాయం మాత్రం రూ. 9,035 కోట్ల నుంచి రూ. 9,409 కోట్లకు బలపడింది. నికర వడ్డీ ఆదాయం సైతం రూ. 3,290 కోట్ల నుంచి రూ. 3,851 కోట్లకు ఎగసింది. వార్షికంగా స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 2.98 శాతం నుంచి 2.32 శాతానికి దిగివచ్చాయి. నికర ఎన్‌పీఏలు నిలకడను చూపుతూ 0.15 శాతంగా నమోదయ్యాయి. మార్చితో ముగిసిన పూర్తి ఏడాదికి బ్యాంక్ నికర లాభం 27 శాతం జంప్‌చేసి రూ. 9,513 కోట్లను తాకింది. 2024-25లో రూ. 7,515 కోట్లు మాత్రమే ఆర్జించింది. మొత్తం ఆదాయం రూ. 33,826 కోట్ల నుంచి రూ. 35,744 కోట్లకు బలపడింది. కనీస మూలధన నిష్పత్తి 25 శాతం నుంచి 26.65 శాతానికి మెరుగుపడింది.

ఫలితాల నేపథ్యంలో బ్యాంక్ షేరు బీఎస్ఈలో 1 శాతం నీరసించి రూ. 76 వద్ద ముగిసింది.

సెంట్రల్ బ్యాంక్ లాభం నేలచూపు

రూ. 746 కోట్లు

ముంబై: ప్రభుత్వ రంగ సంస్థ సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ఈసీ గత ఆర్థిక సంవత్సరం (2025-26) చివరి త్రైమాసికంలో ఆసక్తికర ఫలితాలు ప్రకటించింది. జనవరి-మార్చి(క్యూ4)లో కన్సాలిడేటెడ్ నికర లాభం 33 శాతం క్షీణించి రూ. 746 కోట్లకు పరిమితమైంది. వన్‌టైమ్ పన్ను ప్రొవిజన్ల కారణంగా లాభాలు ప్రభావితమయ్యాయి. డిఫర్డ్ ట్యాక్స్ కేటాయింపులు రూ. 632 కోట్లమేర దెబ్బతీసినట్లు బ్యాంక్ ఎండీ, సీఈవో కల్యాణ్ కుమార్ పేర్కొన్నారు. వెరసి మొత్తం ప్రొవిజన్లు 42 శాతం పెరిగి రూ. 1,372 కోట్లను తాకాయి. దీనిలో రూ. 868 కోట్లు ఆదాయపన్ను కేటాయింపులుగా బ్యాంక్ వెల్లడించింది. అయితే నికర వడ్డీ ఆదాయం 18 శాతం ఎగసి రూ. 4,002 కోట్లకు చేరింది. అంతక్రితం ఏడాది(2024-25) ఇదే కాలంలో రూ. 3,399 కోట్ల వడ్డీ ఆదాయం లభించింది. వార్షికంగా నికర వడ్డీ మార్జిన్లు 3.22 శాతం నుంచి 3.25 శాతానికి మెరుగుపడ్డాయి. స్థూల మొండిబకాయిలు(ఎన్‌పీఏలు) 3.18 శాతం నుంచి 2.67 శాతానికి, నికర ఎన్‌పీఏలు 0.55 శాతం నుంచి 0.49 శాతానికి దిగివచ్చాయి. కనీస మూలధన నిష్పత్తి 17.91 శాతంగా నమోదైంది.

ఫలితాల నేపథ్యంలో బ్యాంక్ షేరు బీఎస్ఈలో 0.3 శాతం లాభంతో రూ. 36.4 వద్ద ముగిసింది.

అంచనాలు లేకపోవడంతో...

వరుసగా రెండో వరల్డ్ బిలియర్డ్స్ చాంపియన్‌షిప్ టైటిల్‌పై సౌరవ్ కొఠారి వ్యాఖ్య

కోల్‌కతా: మనసులో ఎలాంటి ఆలోచనలు లేకపోవడం... అంచనాలు కూడా లేకపోవడమే తన విజయానికి కారణమని... వరుసగా రెండో ఏడాది ప్రపంచ బిలియర్డ్స్ చాంపియన్‌షిప్ టైటిల్ సాధించిన భారత ప్లేయర్ సౌరవ్ కొఠారి అన్నాడు. ఐర్లాండ్ వేదికగా జరిగిన ఈ టోర్నీ ఫైనల్లో 19 సార్లు ప్రపంచ చాంపియన్, భారత్‌కే చెందిన పంకజ్ అద్వానీపై విజయం సాధించిన సౌరవ్... ప్రస్తుతం తన మెదడు మొద్దుబారిందని అన్నాడు. సౌరవ్ కొఠారి తండ్రి మనోజ్ కొఠారి ఇటీవల మృతిచెందగా... ఆ బాధ నుంచి కోలుకున్న అనంతరం సౌరవ్ ఈ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచాడు. 'గెలుపోటములు నాకు ముఖ్యం కాదు. ప్రస్తుతం నా పరిస్థితి అలాంటిది. జీవితంలో ఇంత పెద్ద సంఘటన జరిగింది. దాని ముందు మిగతావన్నీ చాలా చిన్నవి. మీరు దేనికీ ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వనప్పుడు అవేవీ మీపై ప్రభావం చూపలేవు. అచ్చం ఇలాగే ఒత్తిడి కూడా ఉండదు. సాధారణంగా ఆటల్లో ఒత్తిడిని జయించిన వారు విజయం సాధించడం పరిపాటి. కానీ నేను ప్రస్తుతం ఆ స్థితిలో లేను. నా మనసు మొద్దుబారిపోయింది. కాబట్టి పెద్దగా ఆందోళన చెందలేదు. దాని వల్లే సునాయాసంగా గెలిచానని భావిస్తున్నా. నామీద ఎలాంటి అంచనాలు లేవు. నా వరకు నేను కూడా ఈ టోర్నీలో గెలుస్తానని ఆశలు పెట్టుకోలేదు. అవన్నీ నాకు వరుసగా రెండో టైటిల్ సాధించడంలో సాహాయపడ్డాయి' అని సౌరవ్ వెల్లడించాడు. ఏది ఏమైనా ప్రపంచ టైటిల్ నిలబెట్టుకోవడం సంతోషంగా ఉందని సౌరవ్ అన్నాడు. 'వరల్డ్ టైటిల్ గెలవడం ఒక గొప్ప ఘనత. అలాంటిది దాన్ని కాపాడుకోవడం అంటే మాటల్లో చెప్పలేం. కానీ ఒకే ఒక్క బాధ ఏంటంటే నేను ఇది సాధించినప్పుడు చూసేందుకు మా నాన్న లేరు' అని సౌరవ్ తండ్రితో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేస్తుకున్నాడు. తండ్రి చనిపోయిన బాధలో ఉన్నప్పుడే అమ్మ ప్రోత్సాహంతో జాతీయ చాంపియన్‌షిప్‌లో పాల్గొని విజేతగా నిలిచిన అంశాన్ని కూడా సౌరవ్ గుర్తుచేశాడు. 2030లో అహ్మదాబాద్ వేదికగా జరగనున్న కామన్వెల్త్ గేమ్స్‌లో బిలియర్డ్స్, స్నూకర్‌ను చేర్చితే... భారత్‌కు మేలు జరుగుతుందని ఈ క్రీడలో మనకు ఎక్కువ పతకాలు వచ్చే అవకాశం ఉందని సౌరవ్ అన్నాడు. ఆసియా క్రీడల బిలియర్డ్స్‌లో భారత్‌కు మంచి రికార్డు ఉందని అతడు పేర్కొన్నాడు. భారత క్రీడా సమాఖ్య, క్రీడా మంత్రిత్వ శాఖ నుంచి మరింత ప్రోత్సాహం లభించాల్సిన అవసరముందని సౌరవ్ అన్నాడు. మౌలిక వసతులు పెంపొందిస్తే ఫలితాలు వాటంతటవే వస్తాయని వెల్లడించాడు.

'సాయ్' ఆర్థిక సాయం

సౌరవ్ కొఠారి వినతిపై తక్షణమే స్పందించిన స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్)... ఆటగాళ్లకు ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసింది. ప్రయాణం, వసతి, భోజనం ఇతరాత్ర ఖర్చుల కింద... స్నూకర్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బీఎస్ఎఫ్ఐ)కి 'సాయ్' వెంటనే రూ. 6.46 లక్షలను అందించింది.

పట్టుదలే పెట్టుబడిగా...

- భారత జూడోలో కొత్త కెరటం ఇనున్‌గన్‌బీ తఖెల్లంబం
- 13 ఏళ్ల నిరీక్షణకు తెరదించిన మణిపూర్ జూడో స్టార్
- ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకం సొంతం
- తదుపరి లక్ష్యం కామన్వెల్త్ గేమ్స్, ఏషియన్ గేమ్స్

విశ్వ వేదికపై ఆసియా దేశాల ఆధిపత్యం ఉన్న క్రీడల్లో జూడో ఒకటి. జపాన్, ఉజ్బెకిస్తాన్, దక్షిణ కొరియా, మంగోలియా దేశాలు ఈ క్రీడలో ఎంతోమంది ప్రపంచ చాంపియన్‌లను అందించాయి. భారత్ విషయానికొస్తే ప్రాతినిధ్యమే తప్ప పతకాల గురించి ఆలోచిస్తే అత్యాశే అవుతుంది. కానీ ప్రతిభావంతులకు వెన్నుతట్టి ప్రోత్సహిస్తే ఈ క్రీడలోనూ భారత ప్లేయర్లు మెరిపిస్తారని మణిపూర్ అమ్మాయి ఇనున్‌గన్‌బీ తఖెల్లంబం నిరూపించింది. ఇటీవల చైనాలో జరిగిన ఆసియా సీనియర్ జూడో చాంపియన్‌షిప్‌లో ఇనున్‌గన్‌బీ 13 ఏళ్ల నిరీక్షణకు తెరదించింది. ఈ మెగా ఈవెంట్‌లో భారత్‌కు కాంస్యం రూపంలో పతకాన్ని అందించింది.

-సాక్షి క్రీడా విభాగం

భారత్ నుంచి చివరిసారి అనితా చాను రూపంలో ఆసియా జూడో చాంపియన్‌షిప్ మెడలిస్టను చూశాము. 2013లో జరిగిన ఆసియా పోటీల్లో ఆమె కూడా కాంస్య పతకం సాధించింది. 13 ఏళ్ల తర్వాత అనితా చాను కోచ్ హోదాలో హాజరైన ఆసియా చాంపియన్‌షిప్‌లో భారత్‌కు మళ్లీ పతకం లభించింది. మహిళల 70 కేజీల విభాగంలో ఏమాత్రం అంచనాలు లేకుండా బరిలోకి దిగిన ఇనున్‌గన్‌బీ కాంస్య పతకం చేజిక్కించుకుంది. కాంస్య పతక పోరులో మంగోలియా జూడోకాపై ఇనున్‌గన్‌బీ నెగ్గింది. ఇక ఈ ఏడాది జరగనున్న కామన్వెల్త్ గేమ్స్, ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించడమే తన తదుపరి లక్ష్యమని మణిపూర్‌కు చెందిన 27 ఏళ్ల ఇనున్‌గన్‌బీ వెల్లడించింది. చాన్నాళ్లుగా జాతీయ జట్టు బ్లేజర్ వెంట తీసుకెళ్తున్న అనిత ఎట్టకేలకు ఈ టోర్నీలో తొలిసారి దానిని ధరించింది. 'కోచ్ అనిత మొదటి టోర్నీ నుంచి బ్లేజర్ వెంట పెట్టుకొని వస్తున్నారు. కానీ, ఇప్పటి వరకు దాన్ని వేసుకునే సందర్భం రాలేదు. ఈ టోర్నీ ఆరంభానికి ముందే ఆమె నన్ను అడిగారు. ఈ సారైనా బ్లేజర్ వేసుకోనిస్తావా అని. నేను అప్పుడే చెప్పా తప్పకుండా అని. ఎట్టకేలకు 13 ఏళ్ల తర్వాత నేను కాంస్యం సాధించడం ద్వారా పతక ప్రదానోత్సవం సందర్భంగా ఆమె బ్లేజర్ వేసుకున్నారు' అని వెల్లడించింది. జూడోలో సాధారణంగా కోచ్‌లు ట్రాక్ సూట్‌లే ధరిస్తారు. పతక ప్రదానోత్సవంలో బ్లేజర్ వేసుకుంటారు. 'భారత్ తరపున చివరిసారిగా అనిత మేడమ్ ఈ పతకం నెగ్గారని నాకు తెలియదు. ఆమె 2013 కంటే చాలా ముందే మెడల్ గెలిచి ఉంటారని అనుకున్నా. ఆమె తర్వాత పతకం నెగ్గిన తొలి భారతీయురాలిని నేనే అని కోచ్‌లు చెప్పినప్పుడు నా ఆనందరం రెట్టింపు అయింది. 2021 నుంచి భారత సీనియర్ జట్టులో ఉన్నా. ఇప్పటి వరకు పాల్గొన్న ఏ టోర్నమెంట్‌లోనూ తొలి రౌండ్ దాటి ముందుకు వెళ్లలేకపోయా. ఇది నా కెరీర్‌లోనే అతి పెద్ద విజయం. ఈ ఫలితం నాలో ఆత్మవిశ్వాసం పెంపొందించింది' అని ఇనున్‌గన్‌బీ చెప్పింది.

గాయాల నుంచి కోలుకొని...

దిగ్గజ బాక్సర్ మేరీకోమ్, మేటి వెయిట్‌లిఫ్టర్ కుంజారాణి దేవి వంటి సూపర్‌స్టార్స్ వచ్చిన నేల మణిపూర్ నుంచే ఇనున్‌గన్‌బీ వెలుగులోకి వచ్చింది. ఇతర ప్లేయర్ల లాగే ఆమె కూడా కెరీర్ తొలి నాళ్లలో అనేక ఆటలు ప్రయత్నించి చివరకు జూడోను ఎంచుకుంది. 'చిన్నప్పటి నుంచి కుంజారాణి దేవి, మేరీకోమ్ వంటి వారు సాధించిన ఘనతల గురించి చాలా విన్నాను. వాళ్లలాగే దేశానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని అనుకునేదాన్ని. వారి బాటలోనే క్రీడలను ఎంచుకోవాలని ముందే భావించా. ఫుట్‌బాల్ సహా చాలా ఆటలు ఆడా... కానీ జూడో నా దృష్టిని ఆకర్షించింది' అని ఇనున్‌గన్‌బీ చెప్పింది. కెరీర్ ఆరంభంలో మణిపూర్‌లోని జాతీయ స్పోర్ట్స్ అకాడమీలో శిక్షణ పొందిన ఆమె... ఆ తర్వాత జాతీయ స్థాయిలో పతకాలు సాధించి సత్తా చాటింది. 2018లో ప్రాక్టీస్ సమయంలో తీవ్రంగా గాయపడిన ఇనున్‌గన్‌బీ... శస్త్రచికిత్స అనంతరం ఏడాది పాటు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది. ఆ సమయంలో ఆమె పూర్తిగా చిక్కిపోయింది. 'నా శరీరం పెన్సిల్ లాగా అయిపోయింది' అని ఒక సందర్భంలో ఈ మణిపూర్ జూడోకా తెలిపింది. ఆ తర్వాత 2024లో అదే కాలికి మరోసారి గాయం కావడంతో చాన్నాళ్ల పాటు ఆటకు దూరమైంది. అయితే కిందపడ్డ ప్రతిసారీ పైకి లేవడం అలవర్చుకున్న ఈ మణిపూర్ ముత్యం... ఆసియా జూడో చాంపియన్‌షిప్‌లో అద్వితీయ ప్రదర్శనతో చరిత్ర లిఖించింది. క్వార్టర్ ఫైనల్లో ఉజ్బెకిస్తాన్ ప్లేయర్ షిరిన్‌జోన్ యుల్డోషోవా చేతిలో ఇనుంగాన్బి పరాజయం పాలైంది. అయితే ఉజ్బెకిస్తాన్ ప్లేయర్ ఫైనల్‌కు చేరడంతో... మన బాక్సర్‌కు రెపిచాజ్ అవకాశం దక్కింది. 'క్వార్టర్‌లో ఓడి నిరాశగా ఉన్నప్పుడు మరో అవకాశం వచ్చింది. కాంస్య పతక పోరుకు ముందు ఈ చాన్స్ వదిలిపెట్టకూడదని బలంగా నిర్ణయించుకున్నా' అని ఇనున్‌గన్‌బీ వెల్లడించింది.

ఫుట్‌బాల్ వద్దనడంతో...

నిరుపేద కుటుంబంలో జన్మించిన ఇనున్‌గన్‌బీకి బాక్సింగ్, రెజ్లింగ్‌లో కూడా ప్రవేశం ఉంది. తండ్రి ఫుట్‌బాల్ ఆడేందుకు నిరాకరించడంతో ఆమె తన దృష్టిని ఇండోర్ గేమ్స్ వైపు మరల్చుకుంది. రెజ్లింగ్ ప్రాక్టీస్ సమయంలో పక్కనే జూడో శిక్షణ సాగుతుంటే దాన్ని నిశితంగా పరిశీలించేంది. అందులో కొందరు ప్లేయర్లు నల్ల బెల్ట్‌లు, కొందరు తెల్ల బెల్ట్‌లు వేసుకునే వారు. అది ఆమెను బాగా ఆకర్షించింది. అందులోనూ తన ప్రత్యేకత చాటుకోవాలని భావించిన ఇనున్‌గన్‌బీ చివరకు జూడోలో అడుగుపెట్టి అంచెలంచెలుగా ఎదిగింది. ఆరంభంలో నాలుగేళ్ల పాటు ప్రాథమిక దశను దాటలేకపోయిన ఇనున్‌గన్‌బీ... ఆ తర్వాత నిలకడ కనబర్చింది. తొలిసారి 2021 ఆసియా జూడో చాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ఈ మణిపూర్ ప్లేయర్ మొదటి రౌండ్‌లోనే పరాజయం పాలై ఇంటిబాట పట్టింది. ఆ తర్వాత గాయాలు వేధించినా... పట్టుదలే పెట్టుబడిగా పెట్టి... మొక్కవోని దీక్షతో ముందుకు సాగి... తాజాగా కాంస్య పతకం ఖాతాలో వేసుకుంది. గతేడాది జోర్డాన్‌లో జరిగిన ఆసియా ఓపెన్ జూడో పోటీల్లో ఇనున్‌గన్‌బీ పసిడి పతకం సాధించింది. ఈ జోరు ఇలాగే కొనసాగిస్తూ అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని పతకాలు సాధించాలనుకుంటున్న ఇనున్‌గన్‌బీకి మనమూ ఆల్ ద బెస్ట్ చెబుదాం!

ఎవరికో ఆతిథ్య భాగ్యం!

ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ నిర్వహణకు 'బిడ్'లు ఆహ్వానించిన 'ఫిడే'

చెన్నై: ఈ ఏడాది జరగనున్న ప్రతిష్టాత్మక పురుషుల క్లాసికల్ చెస్ ప్రపంచ చాంపియన్‌షిప్ మ్యాచ్ ఆతిథ్య ప్రక్రియను అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) ప్రారంభించింది. నవంబర్ 23 నుంచి డిసెంబర్ 17 వరకు జరగనున్న ఈ టోర్నమెంట్ ఆతిథ్య హక్కులు పొందేందుకు ప్రాథమిక నిబంధనలను 'ఫిడే' గురువారం విడుదల చేసింది. ప్రస్తుత ప్రపంచ చాంపియన్, భారత గ్రాండ్ మాస్టర్ దొమ్మరాజు గుకేశ్, ఉజ్బెకిస్తాన్ గ్రాండ్‌మాస్టర్ జవోఖిర్ సిందరోవ్ మధ్య టైటిల్ పోరు జరగనుంది. చెస్ ప్రపంచ చాంపియన్‌షిప్ చరిత్రలో ఇదే అత్యంత పిన్న వయస్కుల మధ్య అంతిమ సమరం కానుంది. ఈ ఈవెంట్ ప్రారంభమయ్యే సమయానికి ఈ ఇద్దరు ప్లేయర్ల వయసు 20 ఏళ్లు మాత్రమే. టోర్నీ నిబంధనలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

➤ ఈవెంట్ వ్యవధి 25 రోజులు కాగా... ఈ ఏడాది జూలై ఒకటి నాటికి నిబంధనలకు ఆమోదం లభించాలి. ➤ ఈ టోర్నీ అంచనా బడ్జెట్ 85 లక్షల డాలర్లు (రూ. 80.67 కోట్లు). ➤ కనీస బహుమతి నిధి 25 లక్షల డాలర్లు (రూ. 23.72 కోట్లు). ➤ 'ఫిడే' రుసుము 11 లక్షల డాలర్లు (రూ. 10.44 కోట్లు). ➤ వాణిజ్య, ప్రసార, స్పాన్సర్‌షిప్‌ల చెల్లింపులు బిడ్డర్ల ప్రతిపాదనలో పేర్కొనాలి. ➤ నిర్వాహకులు 'ఫిడే' ప్రసార హక్కులను గౌరవించాలి. ➤ దరఖాస్తుదారు పొందుపరిచే బిడ్డింగ్ ఫారమ్‌లో బడ్జెట్ వివరాలను అంశాల వారిగా పొందుపరచాలి. స్పాన్సర్‌షిప్ హక్కులతో పాటు 'ఫిడే' చెల్లింపుల ప్రతిపాదనలు కూడా చేర్చాలి. ➤ పూర్తి చేసిన దరఖాస్తును ఈ నెల 31లోగా 'ఫిడే' కార్యాలయానికి మెయిల్ ద్వారా పంపించాలి. బిడ్‌తో పాటు సంబంధిత పత్రాలు జతచేయడం తప్పనిసరి.

యూరోపియన్ టి20 లీగ్‌లో క్లాసెన్ టీమ్

డుప్లెసిస్, జాంటీ రోడ్స్‌తో కలిసి కొనుగోలు

న్యూఢిల్లీ: ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున అదరగొడుతున్న దక్షిణాఫ్రికా క్రికెటర్ హెన్రిచ్ క్లాసెన్ ఇప్పుడు మరో లీగ్‌లో ఒక టీమ్‌కు యజమాని అవుతున్నాడు. యూరోపియన్ టి20 ప్రీమియర్ లీగ్ (ఈటీపీఎల్)లో భాగంగా ఉన్న రోటర్‌డామ్ ఫ్రాంచైజీని క్లాసెన్ సొంతం చేసుకున్నాడు. దక్షిణాఫ్రికాకే చెందిన ఫాఫ్ డుప్లెసిస్, జాంటీ రోడ్స్ కూడా ఈ టీమ్‌లో సహభాగస్వాములుగా ఉన్నారు. వచ్చే ఆగస్టు 26 నుంచి సెప్టెంబర్ 20 వరకు యూరోప్‌లోని ఆరు నగరాల్లో ఈ టోర్నీ జరుగుతుంది. గ్లాస్గో, ఆమ్‌స్టర్‌డామ్, ఎడిన్‌బర్గ్, డబ్లిన్, బెల్‌ఫాస్ట్ టోర్నీలో ఇతర ఫ్రాంచైజీ నగరాలుగా ఉన్నాయి. రోటర్‌డామ్ టీమ్ తరపున డుప్లెసిస్ బరిలోకి దిగడంతో పాటు కెప్టెన్‌గా కూడా వ్యవహరిస్తానని ప్రకటించాడు. 'ప్రపంచ వ్యాప్తంగా నేను క్రికెట్ లీగ్‌లు ఆడుతున్నాను. సరైన రీతిలో నిర్వహిస్తే లీగ్‌కు విజయవంతం అవుతాయనడంలో సందేహం లేదు. పైగా ఇప్పుడు యూరోప్‌లో క్రికెట్ ప్రాచుర్యం కూడా బాగా పెరిగింది. ఈ నేపథ్యంలో నేనూ ఒక జట్టులో భాగస్వామిని అవ్వాలని ముందుకొచ్చాను' అని క్లాసెన్ వ్యాఖ్యానించాడు. యూరోపియన్ లీగ్‌లో ఉన్న జట్లను ఇప్పటికే భాగస్వాములతో కలిసి పలువురు ప్రముఖులు స్టీవ్ వా, గ్లెన్ మ్యాక్స్‌వెల్, క్రైస్ మిల్స్, నాథన్ మెకల్లమ్ కొనుగోలు చేశారు. గ్లాస్గో టీమ్‌కు క్రిస్ గేల్, భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ యజమానులు కావడం విశేషం.

సెమీఫైనల్లో తొలిసారి 'లక్కీ లూజర్'

ఆస్ట్రియా ప్లేయర్ పొటపోవా ఘనత

మాడ్రిడ్: మూడు పుష్కరాల చరిత్ర ఉన్న మహిళల టెన్నిస్ సంఘం (డబ్ల్యూటీఏ)-1000 టోర్నీల్లో ఇప్పటి వరకు చోటు చేసుకోని అద్భుతం మాడ్రిడ్ ఓపెన్‌లో నిజమైంది. 'లక్కీ లూజర్' హోదాలో మెయిన్ 'డ్రా'లో అడుగు పెట్టిన ఆస్ట్రియా ప్లేయర్ అనస్తాసియా పొటపోవా ఏకంగా సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. తద్వారా 1990 నుంచి జరుగుతోన్న డబ్ల్యూటీఏ-1000 సిరీస్ టోర్నీల్లో సెమీఫైనల్ బెర్త్‌ను దక్కించుకున్న తొలి 'లక్కీ లూజర్'గా పొటపోవా గుర్తింపు పొందింది. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 56వ ర్యాంకర్ పొటపోవా 6-1, 6-7 (4/7), 6-3తో ప్రపంచ మాజీ నంబర్‌వన్, 2016 యూఎస్ ఓపెన్, 2021 వింబుల్డన్ టోర్నీ రన్నరప్ కరోలినా ప్లిస్కోవా (చెక్ రిపబ్లిక్)పై సంచలన విజయం సాధించింది.

'లక్కీ లూజర్' ఎవరంటే...

ఏదైనా టోర్నీ మెయిన్ 'డ్రా' ఖరారయ్యాక అందులోని ప్లేయర్లు గాయాల కారణంగా చివరి నిమిషంలో వైదొలుగుతారు. దాంతో నిర్వాహకులు క్వాలిఫయింగ్ ఫైనల్ రౌండ్‌లో ఓడిపోయిన అత్యుత్తమ ర్యాంక్ ఉన్న ప్లేయర్లకు 'లక్కీ లూజర్స్' హోదాలో మెయిన్ 'డ్రా'లో ఆడే అవకాశం కల్పిస్తారు. మాడ్రిడ్ ఓపెన్‌లో పొటపోవాకు ఈ అనుభవమే ఎదురైంది. రష్యాలో జన్మించి ప్రస్తుతం ఆస్ట్రియా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్న పొటపోవా ఈ టోర్నీ సింగిల్స్ క్వాలిఫయింగ్ ఫైనల్ రౌండ్‌లో ఓడిపోయింది. మెయిన్ 'డ్రా'కు అర్హత సాధించలేకపోయింది. అయితే మెయిన్ 'డ్రా'లో చోటు పొందిన నలుగురు ప్లేయర్లు గాయాల కారణంగా చివరి నిమిషంలో వైదొలిగారు. దాంతో నిర్వాహకులు క్వాలిఫయింగ్ ఫైనల్ రౌండ్‌లలో ఓడిపోయిన నలుగురు అత్యుత్తమ ర్యాంక్ ఉన్న ప్లేయర్లకు మెయిన్ 'డ్రా'లో ఆడే అవకాశం కల్పించారు. పొటపోవాతోపాటు పన్నా ఉడ్వార్డి (హంగేరి), అన్నా బ్లింకోవా (రష్యా), యులియా (ఉక్రెయిన్)లకు 'లక్కీ లూజర్స్'గా మెయిన్ 'డ్రా'లో చోటు కల్పించారు. ఉడ్వార్డి, బ్లింకోవా రెండో రౌండ్‌లో ఓడిపోగా... యులియా తొలి రౌండ్‌లో వెనుదిరిగింది. పొటపోవా మాత్రం ఒక్కో రౌండ్‌ను దాటుకుంటూ సెమీఫైనల్‌కు దూసుకొచ్చింది.

హైదరాబాద్ జట్టులో సుమీత్ రాయ్

రగ్బీ ప్రీమియర్ లీగ్ వేలం

సాక్షి, హైదరాబాద్: రగ్బీ ప్రీమియర్ లీగ్ రెండో సీజన్ కోసం గురువారం వేలం జరిగింది. బెంగాల్‌కు చెందిన సుమీత్ కుమార్ రాయ్ అత్యధిక విలువ దక్కించుకున్న ఆటగాడిగా గుర్తింపు పొందాడు. వేలంలో అతడిని రూ. 3.75 లక్షలకు హైదరాబాద్ హీరోస్ జట్టు సొంతం చేసుకుంది. మోహిత్ ఖత్రీని చెన్నై బుల్స్ రూ.3.50 లక్షలకు తమ జట్టులోకి తీసుకుంది. గత ఏడాది తొలి రగ్బీ ప్రీమియర్ లీగ్ విజయవంతంగా ముగిసిన నేపథ్యంలో ఈ ఏడాది మహిళల లీగ్‌ను కూడా నిర్వహిస్తుండటం విశేషం. మహిళల విభాగంలో శిఖా యాదవ్‌ను ఢిల్లీ రెడ్స్ జట్టు రూ.2.40 లక్షలకు ఎంచుకుంది. గచ్చిబౌలి స్టేడియంలో జూన్ 16 నుంచి 28 వరకు రగ్బీ లీగ్ జరుగుతుంది. పురుషుల విభాగంలో ఆరు జట్లు (హైదరాబాద్ హీరోస్, చెన్నై బుల్స్, బెంగళూరు బ్రేవ్‌హార్ట్స్, ఢిల్లీ రెడ్స్, ముంబై డ్రీమర్స్, కోల్‌కతా బంగా టైగర్స్) జట్లు బరిలోకి దిగుతుండగా... మహిళల లీగ్‌లో నాలుగు టీమ్‌లు (చెన్నై బుల్స్, ఢిల్లీ రెడ్స్, ముంబై డ్రీమర్స్, కోల్‌కతా బంగా టైగర్స్) తమ సత్తాను చాటేందుకు సిద్ధమయ్యాయి. జీఎంఆర్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో ఈ టోర్నీ జరుగుతుండగా... హెచ్‌ఎస్‌బీసీ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరిస్తోంది.

గురువారం మున్‌స్టర్‌లోని ఆర్మీ బేస్‌లో సాయుధ వాహనం బాక్సర్‌లో ప్రయాణిస్తున్న జర్మనీ చాన్స్‌లర్ ఫ్రెడరిక్ మెర్జ్(ఎడమ వైపు వ్యక్తి)

అమెరికాలో అల్బనీలోని వేర్‌హౌస్ డిస్ట్రిక్ట్‌లో ఓ భవనంపై ఏర్పాటు చేసిన 28 అడుగుల ఎత్తైన నిపా(హెచ్‌ఎంవీ మస్కట్) అనే శునకం భారీ విగ్రహం

స్వీడన్ రాజు చార్లెస్ గుస్తాఫ్‌కు 80వ పుట్టిన రోజు సందర్భంగా గురువారం రాయల్ ప్యాలెస్‌లో పూలబొకేను అందజేస్తున్న ఓ చిన్నారి

ఉగ్రవాదంపై మాటలుండవ్ ఇక చేతలే!

దుస్సాహసానికి దిగితే ప్రకటనలతో సరిపెట్టబోం

- ఆపరేషన్ సింధూర్ మన సత్తాకు నిదర్శనం
- జాతీయ భద్రతా సదస్సులో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ వ్యాఖ్యలు
- ఇంటర్నేషనల్ టెర్రరిజానికి కేంద్రమంటూ పాక్‌పై ధ్వజం
- భద్రత, రక్షణ రంగానికి ఏఐ ఎంతో కీలకమని వెల్లడి



సాక్షి, న్యూఢిల్లీ: ఉగ్రదాడులు జరిగినప్పుడు దౌత్య ప్రకటనలతో సరిపెట్టే పాత ధోరణికి భారత్ పూర్తిగా స్వస్తి పలికిందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం మాటలతో సరిపెట్టుకోదని, కఠినమైన చర్యల ద్వారా ఉగ్రవాదంపై చిత్తశుద్ధిని ఇప్పటికే నిరూపించుకుందన్నారు. ఇందుకు 'ఆపరేషన్ సింధూర్'ప్రత్యక్ష నిదర్శనమని ఆయన ఉద్ఘాటించారు. గురువారం న్యూఢిల్లీలో జరిగిన జాతీయ భద్రతా సదస్సులో రాజ్‌నాథ్ సింగ్ కీలక ఉపన్యాసం చేశారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదన్న ప్రభుత్వ కఠిన వైఖరిని ఆయన నొక్కిచెప్పారు.

ఉగ్రవాదానికి మతం రంగు ప్రమాదకరం

ఉగ్రవాదం అనేది వక్రీకరించిన, వికృత మనస్తత్వం నుంచి పుడుతుందని రాజ్‌నాథ్ వ్యాఖ్యానించారు. దానికి మతం రంగు పులమడం, నక్సలిజం లాంటి హింసాత్మక భావజాలంతో ముడిపెట్టి సమర్థించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. పాకిస్తాన్ తీరుపై ఆయన పరోక్షంగా మండిపడ్డారు. 'భారత్, పాకిస్తాన్ ఒకేసారి స్వాతంత్ర్యం పొందాయి. నేడు భారత్ ఐటీ(ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) రంగంలో ప్రపంచ గుర్తింపు పొందగా, పాక్ మాత్రం మరో ఐటీ (ఇంటర్నేషనల్ టెర్రరిజం)కి కేంద్ర బిందువుగా మారింది'అని ఎద్దేవా చేశారు.

మన షరతుల మేరకే ఆపరేషన్ సింధూర్

'ఆపరేషన్ సింధూర్'భారత త్రివిధ దళాల సమన్వయానికి, శక్తికి అద్దం పడుతుందని రక్షణ మంత్రి అభివర్ణించారు. ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్ కలిసి ఒకే ప్రణాళికతో పనిచేశాయని తెలిపారు. కేవలం 72 గంటల్లోనే ముగిసిన ఈ ఆపరేషన్‌ను భారత్ పూర్తిగా తన సొంత నిర్ణయం, షరతుల మేరకే ప్రారంభించి, ముగించిందని స్పష్టం చేశారు. మనపై దాడి చేసిన వారిని మాత్రమే కచ్చితత్వంతో లక్ష్యంగా చేసుకున్నామని చెప్పారు. అణుదాడి బెదిరింపులకు భారత్ భయపడలేదని, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించిందని ఆయన వివరించారు.

సైన్యంలో ఏఐ.. సుదర్శన్ అద్భుతం

ఆధునిక యుద్ధతంత్రంలో ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కేంద్ర బిందువుగా మారిందని మంత్రి వెల్లడించారు. ఆపరేషన్ సింధూర్‌లో వాడిన బ్రహ్మోస్ క్షిపణి వ్యవస్థల నుంచి నిఘా ఆపరేషన్ల వరకు ఏఐని సమర్థవంతంగా వినియోగిస్తున్నట్లు చెప్పారు. ఏఐను 'ఆగ్మెంటెడ్ ఇన్‌ఫాంట్రీ'గా అభివర్ణించిన ఆయన, ఇదిసైనికుల సామర్థ్యాన్ని ఎన్నో రెట్లు పెంచుతోందన్నారు. ఆధునిక ముప్పులను ఎదుర్కొనేందుకు వీలుగా సైన్యం 'రుద్ర'బ్రిగేడ్లు, 'భైరవ్'బెటాలియన్లు, 'శక్తిబాణ్'ఆర్టిలరీ రెజిమెంట్లు, 'దివ్యాస్త్ర'బ్యాటరీలను ఏర్పాటు చేసిందని చెప్పారు. ఏఐ వినియోగానికి 'సుదర్శన్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్'ఒక గొప్ప ఉదాహరణ అని వివరించారు. రక్షణ రంగ పెన్షనర్ల కోసం రూపొందించిన 'స్పర్శ్'పోర్టల్‌లోనూ ఏఐ ఆధారిత చాట్‌బాట్‌ల ద్వారా సేవలను సులభతరం చేశామన్నారు.

ఏఐతో ముప్పూ ఎక్కువే

ఏఐతో ప్రయోజనాలతో పాటు డీప్‌ఫేక్‌లు, సైబర్ దాడులు, స్వయంప్రతిపత్తి కలిగిన ఆయుధ వ్యవస్థల రూపంలో ప్రమాదకరమైన సవాళ్లు కూడా వస్తున్నాయని రాజ్‌నాథ్ హెచ్చరించారు. ఏఐ నియంత్రణ తప్పితే వినాశనానికి దారితీస్తుందని, అంతర్జాతీయ సహకారంతోనే దీనిని సమర్థవంతంగా వినియోగించుకోగలమని స్పష్టం చేశారు. 'ఏఐ ఫర్ ఆల్'అనే మంత్రంతో భారత్ ముందుకెళ్తోందని, ఇటీవలే 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'ను సైతం విజయవంతంగా నిర్వహించిందని చెప్పారు సదస్సులో రక్షణ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్, డీఆర్‌డీవో చైర్మన్ డాక్టర్ సమీర్ వి. కామత్, చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్ ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్ పాల్గొన్నారు.

రక్షణ ఎగుమతుల్లో ఆల్ టైమ్ రికార్డ్

ఆపరేషన్ సింధూర్ తర్వాత స్వదేశీ ఆయుధాలు, రక్షణ ఉత్పత్తులపై ప్రపంచ దేశాల దృక్పథంలో సానుకూల మార్పు వచ్చిందని రాజ్‌నాథ్ వెల్లడించారు. 2025–26లో దేశ రక్షణ ఎగుమతులు రికార్డు స్థాయిలో రూ.38,424 కోట్లకు చేరుకున్నాయని, గత ఏడాదితో పోలిస్తే ఇది 62.66 శాతం ఎక్కువని వివరించారు. యూరప్‌లోని ప్రధాన కంపెనీలు సైతం భారతీయ ప్రైవేట్ రక్షణ సంస్థలతో కలిసి పనిచేసేందుకు ముందుకు వస్తున్నాయన్నారు.

విమాన ఛార్జీల అఫిడవిట్ జాప్యం కేంద్రంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

న్యూఢిల్లీ: విమాన ప్రయాణ ఛార్జీల్లో అనూహ్య మార్పులను నియంత్రించాలన్న పిటిషన్‌పై అఫిడవిట్ వేయనందుకు కేంద్ర ప్రభుత్వంపై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇప్పటి వరకు అఫిడవిట్ వేయకపోవడానికి కారణాలు తెలపాలని గురువారం జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం ఆదేశించింది. ఇప్పటికే మూడు పర్యాయాలు దీనిపై వాయిదా వేసిన విషయాన్ని గుర్తు చేసింది. మరో మూడు వారాలు గడువివ్వాలని కేంద్రం కోరగా, కుదరదని ధర్మాసనం కుండబద్దలు కొట్టింది. మే 8వ తేదీకల్లా అన్ని వివరాలతో అఫిడవిట్ వేయాల్సిందేనని స్పష్టం చేసింది. మే 11వ తేదీన తదుపరి విచారణ చేపడతామంది. దేశంలోని ప్రైవేట్ విమానయాన సంస్థలు ఎలాంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా చార్జీలను పెంచడంతోపాటు అనుబంధ రుసుములను వసూలు చేస్తున్నాయని, చార్జీల నిర్ణయంపై తగు మార్గదర్శకాలను రూపొందించేలా కేంద్రాన్ని ఆదేశించాలంటూ సామాజిక కార్యకర్త లక్ష్మీనారాయణన్ పిటిషన్ వేశారు. టికెట్ల ధరల్లో పారదర్శకతను పాటించాలని, విమానయాన రంగంలో వినియోగదారుల హక్కులను పరిరక్షించాలని కూడా ఆయన అందులో కోరారు.

ఈ ఏడాది ఏవోఆర్ పరీక్ష ఉండదు: సుప్రీం

న్యూఢిల్లీ: 2026లో అడ్వొకేట్స్ ఆన్ రికార్డ్(ఏవోఆర్) పరీక్ష నిర్వహించరాదని నిర్ణయించినట్లు సుప్రీంకోర్టు గురువారం తెలిపింది. మొత్తమ్మీ ఇప్పటికే ఏఓఆర్‌లు సరిపోను సంఖ్యలో ఉన్నారని వివరించింది. 2027లో నిర్వహించాల్సిన తదుపరి పరీక్ష షెడ్యూల్, తేదీల వివరాలను తర్వాత ప్రకటిస్తామని తెలిపింది. సుప్రీంకోర్టు గుర్తింపు పొందిన ప్రత్యేక అర్హత కలిగిన న్యాయవాది హోదాయే ఏవోఆర్. అత్యున్నత న్యాయస్థానంలో క్లయింట్ల తరఫున వాదించడానికి, పిటిషన్లను దాఖలు చేయడానికి వీరికి మాత్రమే అధికారం ఉంటుంది. దీనివల్ల న్యాయస్థానంలో కార్యకలాపాలు, ఇతర ప్రక్రియలు నిబంధనల ప్రకారం జరిగేందుకు వీలవుతుంది. ఈ ఏడాది ఏప్రిల్ 13వ తేదీ నాటికి సుప్రీంకోర్టు ఏవోఆర్‌లు 3,791 మంది ఉన్నారు.

ఖేరా ముందస్తు బెయిల్‌పై తీర్పు రిజర్వు

న్యూఢిల్లీ: అస్సాం సీఎం హిమంత బిశ్వ శర్మకు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యల క్రిమినల్ కేసులో ముందస్తు బెయిల్ కోసం కాంగ్రెస్ సీనియర్ నేత పవన్ ఖేరా వేసిన పిటిషన్‌పై తీర్పును సుప్రీంకోర్టు రిజర్వు చేసింది. బెయిల్ పిటిషన్‌ను గౌహతి హైకోర్టు కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ ఖేరా వేసిన పిటిషన్‌పై గురువారం జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ ఏఎస్ చందూర్కర్‌ల ధర్మాసనం విచారణ చేపట్టింది. ఆయన తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి వాదనలు వినిపించారు. సీఎం శర్మను రాజ్యాంగబద్ధమైన కౌబాయ్, రాంబో అంటూ పోల్చుతూ ఆయన రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్నారంటూ ఆరోపించారు. పవన్ ఖేరాపై సీఎం శర్మ చేసిన వ్యాఖ్యలు ప్రచురించేందుకు కూడా వీల్లేని విధంగా ఉన్నాయన్నారు. ఈ కేసులో ఖేరా అరెస్ట్‌కు అనుమతించిన పక్షంలో ఆయనకు న్యాయం జరగనట్లేనని పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వు చేస్తున్నట్లు ప్రకటించింది.

ధార్‌లో ప్రమాదంలో ధ్వంసమైన పికప్‌వ్యాన్‌ను పరిశీలిస్తున్న పోలీసు అధికారులు

మధ్యప్రదేశ్‌లో ధార్‌లో ఘోర ప్రమాదం

కారును ఢీకొన్న వ్యాన్, 16 మంది మృతి

- 30 మందికి పైగా గాయాలు

ధార్: మధ్యప్రదేశ్‌లో ధార్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కూలీలతో వెళ్తున్న వ్యాన్, కారును ఢీకొంది. ఈ ప్రమాదంలో 16 మంది మృతి చెందారు. 30 మందికి పైగా గాయపడ్డారు. ఈ విషాద ఘటన ఇండోర్–అహ్మదాబాద్ జాతీయ రహదారిపై బుధవారం రాత్రి జరిగింది. ధార్ జిల్లాలోని బగ్గడ్ ప్రాంతం నుంచి కూలీలు వ్యాన్‌లో తమ ఇళ్లకు తిరిగి వెళ్తుండగా చిక్లియా కూడలి వద్ద ప్రమాదం జరిగింది. కూలీలను తీసుకెళ్తున్న వ్యాన్ అదుపుతప్పి, బోల్తా పడి, ఎదురుగా వస్తున్న ఎస్‌యూవీని ఢీకొట్టింది. ప్రమాద సమయంలో వ్యాన్‌లో 46 మంది ఉన్నారు. ఈ ఘటనలో 15 మంది అక్కడికక్కడే మృతి చెందారు. ప్రమాదం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారమిచ్చి క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా మారడంతో గాయాలతో మరొకరు ఆస్పత్రిలో మరణించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. తీవ్రంగా గాయపడిన ఏడుగురిని చికిత్స నిమిత్తం ఇండోర్‌కు తరలించారు. పరిమితికి మించిన ప్రయాణికులు, వాహనాల అతి వేగం ప్రమాదానికి కారణంగా పోలీసులు ప్రాథమిక అంచనా వేశారు. ప్రమాదం పట్ల ప్రధాని మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, గాయపడిన వారికి రూ. 50,000 ఆర్థిక సాయం ప్రకటించారు. ఘటనపై మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మరణించిన వారి కుటుంబాలకు రూ.4లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.లక్ష, స్వల్పంగా గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున సాయం అందించనున్నట్లు తెలిపారు.

ప్రధాని యూరప్ పర్యటన 15 నుంచి

న్యూఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీ వచ్చే నెలలో యూరప్‌లో పర్యటించనున్నారు. మే 15 నుంచి 20 వరకు ఆయన నార్వే, స్వీడన్, నెదర్లాండ్స్, ఇటలీలలో పర్యటించనున్నారు. ఇంధన సరఫరాలను పరిరక్షించడం, పశ్చిమ ఆసియా సంక్షోభం వల్ల కలిగే వాణిజ్య అంతరాయాలను తగ్గించడం, కీలక సాంకేతికతలలో సహకారం బలోపేతం ఈ పర్యటనలో ప్రధాన అజెండాగా ఉండనున్నాయి. ప్రధానమంత్రి నెదర్లాండ్స్ పర్యటన సెమీకండక్టర్లు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ హైడ్రోజన్, వాణిజ్యం, రక్షణ రంగాల్లో ద్వైపాక్షిక భాగస్వామ్యాన్ని పెంపొందించడానికి ఒక అవకాశంగా నిలుస్తుందని భావిస్తున్నారు. అలాగే, స్వీడన్ పర్యటన సందర్భంగా ఆవిష్కరణల రంగంలో సహకారాన్ని పెంపొందించుకోవడంపై ఇరుపక్షాలు దృష్టి సారించనున్నాయి. ప్రధాని ఇటలీ పర్యటన వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ రంగాలతో సహా ద్వైపాక్షిక సంబంధాలను వేగవంతం చేయనుంది. ఇరు దేశాలు సైనిక పరికరాలను సంయుక్తంగా ఉత్పత్తి చేసేందుకు వీలుగా ఒక రక్షణ పారిశ్రామిక చట్రాన్ని రూపొందించే లక్ష్యంతో ఇటలీ రక్షణ మంత్రి గైడో క్రోసెట్టో ప్రస్తుతం భారత్ పర్యటనలో ఉన్నారు. ప్రధాని యూరప్ పర్యటనపై ఇంకా అధికారిక ప్రకటనేదీ వెలువడలేదు. అయితే, పర్యటనకు వెళ్లే లేదా వచ్చే మార్గంలో ప్రధాని మోదీ నాలుగు గంటలపాటు యూఏఈలో ఆగే అవకాశం ఉంది.

ఇకనైనా హింస ఆపాలి

పాకిస్తాన్‌కు ఫరూక్ అబ్దుల్లా పిలుపు

శ్రీనగర్: జమ్మూకశ్మీర్‌లో హింసకు అంతం పలకాలని నేషనల్ కాన్ఫరెన్స్ అధ్యక్షుడు ఫరూక్ అబ్దుల్లా పాకిస్తాన్‌కు పిలుపునిచ్చారు. ఇప్పటివరకు జరిగిన నష్టం జరిగిందని, ఇకనైనా హింసను ఆపాలని సూచించారు. 'మేం ఉగ్రవాదాన్ని ఎప్పటికీ ప్రోత్సహించం. భవిష్యత్తులో అలాంటి ఏ యుద్ధంలోనూ భాగం కాబోం. పాకిస్తాన్ ఈ విషయాన్ని గ్రహించిందని ఆశిస్తున్నాను. మేం శాంతిని ప్రేమించే ప్రజలం. శాంతి నెలకొనాలని కోరుకుంటున్నాం. ఇక చాలు... ఈ హింసకు ముగింపు పలకండి'అని ఫరూక్ అబ్దుల్లా విజ్ఞప్తి చేశారు. అప్పుడే రెండు ప్రాంతాల ప్రజలు గౌరవంగా, హుందాగా జీవించడానికి సాధ్యమవుతుందన్నారు. ఇప్పటికే ఉగ్రవాదం చాలా తగ్గినప్పటికీ, జమ్మూకశ్మీర్‌ను భారత్‌లో అంతర్భాగంగా పాక్ అంగీకరించకపోవడమే నానాటికి హింసను పెంచుతోందని మాజీ ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. గతేడాది పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఈ శాంతి పునరుద్ధరణ ప్రయత్నాలకు పెద్ద ఎదురుదెబ్బన్నారు. ఈ బాధను ఆత్మీయులను కోల్పోయిన కుటుంబాలు మాత్రమే కాదు, జమ్మూకశ్మీర్ ప్రజలు కూడా అనుభవించారని ఫరూక్ అబ్దుల్లా గుర్తు చేశారు. ఈ దాడికి నిరసనగా స్థానిక ప్రజలు స్వచ్ఛందంగా వీధుల్లోకి రావడం జమ్మూకశ్మీర్ ఉగ్రవాదాన్ని తిరస్కరిస్తుందని చెప్పడానికి సంకేతమని, హింసకు అంతం కావాలని పాకిస్తాన్‌కు కశ్మీర్ లోయ ప్రజలు సందేశం పంపారని చెప్పారు. ఇరు దేశాలు హింసను విడిచి పెట్టి, శాంతిమార్గాన్ని అన్వేషించడానికి సమయం ఆసన్నమైందన్నారు.

భిన్నత్వంలో ఏకత్వమే మన బలం..

దేశంలో పెరిగిన మతతత్వ ధోరణులపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ అధికారం కోసం మత ప్రాతిపదికన ప్రజలను విభజించే ధోరణి జమ్మూకశ్మీర్‌కే కాదు, యావత్ దేశ స్థిరత్వానికి కూడా ప్రమాదకరమని ఆయన హెచ్చరించారు. జమ్మూకశ్మీర్ నుంచి తమిళనాడు వరకు ప్రాంతాల మధ్య భాష, సంస్కృతిలో అపారమైన వ్యత్యాసాలు ఉన్నాయని, భిన్నత్వంలో ఏకత్వమే దేశ బలమని ఆయన గుర్తు చేశారు. దేశ ప్రజలు ఐక్యంగా ఉంటేనే విశ్వగురువులం అవుతామని, ఒకరికొకరు సాయం చేసుకోవాలనే సామూహిక సంకల్పమే దేశాన్ని కలిపి ఉంచుతుందని ఫరూక్ అబ్దుల్లా నొక్కి చెప్పారు. యుద్ధాలు సమస్యలకు పరిష్కారం కాదని, అవి సమస్యను మరింత పెంచుతాయని అభిప్రాయపడ్డారు. రష్యా–ఉక్రెయిన్, పశ్చిమ ఆసియా యుద్ధం వంటి ప్రపంచ సంఘర్షణలు ద్రవ్యోల్బణాన్ని విపరీతంగా పెంచి, పేదరికాన్ని మరింత తీవ్రతరం చేస్తాయని హెచ్చరించారు.

బ్రెజిల్ అధ్యక్షుడు లులాకు సెనేట్ షాక్

సావోపాలో: బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లులా డ సిల్వాకు ఊహించని షాక్ తగిలింది. సుప్రీంకోర్టు జడ్జి పదవికి ఆయన నామినేట్ చేసిన వ్యక్తిని సెనేట్ తిరస్కరించింది. బ్రెజిల్ 130 ఏళ్ల చరిత్రలో ఇలాంటిది జరగడం ఇదే మొదటిసారి. సొలిసిటర్ జనరల్ పదవికి లులా బలపర్చిన జోర్జి మెస్సియాస్‌కు అనుకూలంగా 34 మంది సెనేటర్లు మాత్రమే ఓటేయగా మిగతా 42 మంది తిరస్కరించారు. సెనేట్ ఆమోదం పొందాలంటే కనీసం 41 ఓట్లు అవసరం. వచ్చే అక్టోబర్‌లో వరుసగా నాలుగో విడత అధ్యక్షుడిగా ఎన్నికయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్న లులాకు ఇది గట్టి ఎదురుదెబ్బగా భావిస్తున్నారు.

పాలస్తీనా అనుకూల ప్రదర్శన చేపట్టినందుకు

భారత సంతతి మహిళకు సింగపూర్ కోర్టు జరిమానా

సింగపూర్: పాలస్తీనా వాసులకు సంఘీభావంగా అధ్యక్ష భవనం వెలుపల ప్రదర్శన చేపట్టినందుకు భారత సంతతి మహిళ సహా ముగ్గురు ఉద్యమకారులకు సింగపూర్ హైకోర్టు 2,341 అమెరికా డాలర్ల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. మలేసియా సంతతికి చెందిన మొస్సమ్మద్ సొబికున్ నహర్(26), సిటి అమిరాహ్ మొహ్మద్ అస్రోరి(30), భారత సంతతికి చెందిన అన్నామలై కోకిల పార్వతి(37)లు 2024 ఫిబ్రవరిలో ప్రదర్శన చేపట్టారు. అధ్యక్ష భవనం వెలుపల నిషేధిత ప్రాంతంలో వీరు నిరసనకు దిగినందుకు ఈ శిక్ష విధించింది. అంతకుముందు, వీరు ముగ్గురిని జిల్లా కోర్టు నిర్దోషులుగా విడుదల చేసింది. దీనిపై ప్రభుత్వ న్యాయవాదులు హైకోర్టుకు వెళ్లారు. నిషేధిత ప్రాంతమని తెలిసినప్పటికీ వీరు ఉద్దేశపూర్వకంగానే నిరసనకు దిగారని స్పష్టం చేసింది.

రిజర్వాయర్‌లో పడవ బోల్తా

నలుగురు మృతి, 10 మంది గల్లంతు

జబల్పూర్: మధ్యప్రదేశ్‌లోని జబల్పూర్‌లో విషాదం చోటుచేసుకుంది. నర్మదా నదిపైని బార్గి జలాశయంలో గురువారం 29 మంది పర్యాటకులతో కూడిన పడవ అకస్మాత్తుగా ఈదురుగాలులు వీయడంతో బోల్తా పడింది. సాయంత్రం 6 గంటల సమయంలో చోటుచేసుకున్న ఈ ఘటనలో నలుగురు చనిపోయారు. లైఫ్ జాకెట్లు ధరించిన 15 మందిని స్థానికులు కాపాడారు. జాడ తెలియకుండా పోయిన మరో పది మంది జాడ కోసం తీవ్రంగా అన్వేషిస్తున్నారు.

లోయలో పడిన జీపు 20 మంది దుర్మరణం

కఠ్మాండు: నేపాల్‌లోని రొల్పా జిల్లాలో జీపు లోయలో పడిన ఘటనలో 20 మంది మృత్యువాత పడ్డారు. థవాంగ్ మున్సిపాలిటీలోని జల్‌జలా ప్రాంతంలో గురువారం ఈ విషాదం చోటుచేసుకుంది. కొండప్రాంతంలోని బురదతో కూడిన రహదారిపై వెళ్తున్న జీపు అదుపుతప్పి 700 మీటర్ల లోతైన లోయలోకి జారిపడింది. బాధితులంతా స్థానికులేనని, జల్‌జలాలో జరుగుతున్న బైశాఖ్ పూర్ణిమ వేడుకకు వెళ్తూ ఇలా మృత్యువాతపడ్డారని అధికారులు తెలిపారు.

కోహినూర్‌ను భారత్‌కు తిరిగివ్వాల్సిందే

- ఈ విషయంలో చార్లెస్–3ని అభ్యర్థిస్తా
- న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ వెల్లడి

న్యూయార్క్: ప్రపంచ ప్రఖ్యాత కోహినూర్ వజ్రాన్ని భారతదేశానికి తిరిగి ఇవ్వాల్సిందేనని న్యూయార్క్ మేయర్ జోహ్రాన్ మమ్దానీ స్పష్టం చేశారు. ఈ విషయంలో బ్రిటిన్ రాజు చార్లెస్–3ని తాను అభ్యర్థిస్తానని చెప్పారు. రాజుతో ప్రత్యేకంగా సంభాషించే అవకాశం వస్తే కోహినూర్ అంశాన్ని కచ్చితంగా ప్రస్తావిస్తానని, భారత్‌కు తిరిగి అప్పగించాలంటూ కోరుతానని తెలిపారు. మమ్దానీ తాజాగా మీడియా సమావేశంలో మాట్లాడారు. కోహినూర్ వజ్రం భారత్‌లోనే దొరికినట్లు గుర్తుచేశారు. బుధవారం న్యూయార్క్ పర్యటనకు వచ్చిన చార్లెస్–3ని మమ్దానీ కలిశారు. 9/11 స్మారకం వద్ద వారిద్దరూ కలుసుకున్నారు. కొద్దిసేపు మాట్లాడుకున్నారు. అయితే, కోహినూర్ అంశాన్ని బ్రిటన్ రాజు వద్ద మమ్దానీ ప్రస్తావించారో లేదో తెలియరాలేదు. న్యూయార్క్‌లో సెప్టెంబర్ 11 ఉగ్రవాద దాడిల్లో మృతి చెందినవారికి చార్లెస్–3, కెమిల్లా దంపతులు నివాళులర్పించారు. కోహినూర్ వజ్రం భారతదేశంలోని గోల్కొండ సంస్థానంలో దొరికినట్లు చెబుతుంటారు. 1849లో మహారాజా దులీప్‌సింగ్ ఈ వజ్రాన్ని అప్పటి బ్రిటిష్ రాణి విక్టోరియాకు అందజేశారు. 1937లో రాణి కిరీటంలోకి చేరింది. కోహినూర్‌ను తిరిగి ఇచ్చేయాలంటూ భారత ప్రభుత్వం పలుమార్లు బ్రిటిన్‌ను అభ్యర్థించింది. బాలీవుడ్ దర్శకురాలు మీరా నాయర్, కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ మహమూద్ మమ్దానీల కుమారుడైన జోహ్రాన్ మమ్దానీ(34) న్యూయార్క్ తొలి ముస్లిం మేయర్‌గా రికార్డుకెక్కిన సంగతి తెలిసిందే.

తమిళనాడు, కేరళలో కాంగ్రెస్ కూటమిదే మెజారిటీ

- అసోంలో పార్టీకి సీట్లు పెరుగుతాయి
- ఎగ్జిట్ పోల్స్ అంచనాపై ఖర్గే

కలబురగి: తమిళనాడు, కేరళల్లో కాంగ్రెస్ భాగస్వామిగా ఉన్న కూటమే మెజారిటీ సీట్లు సాధిస్తుందని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధీమా వ్యక్తం చేశారు. అసోంలో ఎగ్జిట్ పోల్స్ అంచనా వేసిన దానికంటే ఎక్కువ సీట్లను కాంగ్రెస్ గెలుచుకుంటుందన్నారు. పుదుచ్చేరిలో తమ పార్టీ గట్టి పోటీ ఇచ్చిందని, పశ్చిమ బెంగాల్‌లో పార్టీని ఎదుగుదలకు పోరాడామని తెలిపారు. గురువారం స్థానిక మీడియాతో ఖర్గే మాట్లాడారు. 'కొన్ని చోట్ల ఎగ్జిట్ పోల్ ఫలితాలు స్పష్టంగా ఉన్నాయి. మరికొన్ని గందరగోళం సృష్టించాయి. తమిళనాడులో డీఎంకే స్పష్టమైన మెజారిటీ సాధిస్తుంది. కేరళలో యూడీఎఫ్ కూటమికి మెజారిటీ లభిస్తుంది. అసోంలో మేం ఆశించినన్ని సీట్లు రావని ఎగ్జిట్ పోల్స్ చెబుతున్నాయి. కానీ, అవి చెప్పిన దానికంటే ఎక్కువ సీట్లు వస్తాయనే నమ్మకం నాకుంది. పుదుచ్చేరిలో బీజేపీ, ఎన్.ఆర్.కాంగ్రెస్‌లకు మేం గట్టి పోటీ ఇచ్చాం. అక్కడా మాకు ఆశలున్నాయి. పశ్చిమ బెంగాల్‌లో పోటీ బలంగా ఉందని ఎగ్జిట్ పోల్స్ చెప్పాయి. మా అంతర్గత సమాచారం కూడా అదే 'అని పేర్కొన్నారు.

స్పృహతప్పిన ప్రయాణికురాలు

ఇండిగో విమానం అత్యవసర ల్యాండింగ్

రాయ్‌పూర్: ఓ ప్రయాణికురాలికి వైద్యసాయం అందించాల్సి రావడంతో కోల్‌కతా–పుణే విమానం గురువారం ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండయ్యింది. విమానంలోని ఓ ప్రయాణికురాలు అస్వస్థతకు గురై స్పృహతప్పి పడిపోయారు. దీంతో, విమాన సిబ్బంది ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్(ఏటీఎస్)కు సమాచారం అందించారు. అత్యవసర వైద్యసాయం ఉందని తెలిపారు. ఏటీఎస్ ఇచ్చిన సూచనల మేరకు విమానాన్ని దారి మళ్లించి మధ్యాహ్నం 12 గంటల సమయంలో రాయ్‌పూర్‌లో స్వామి వివేకానంద ఎయిర్‌పోర్టులో ల్యాండ్ చేశారు. అధికారులు అక్కడ వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచారు. బాధిత ప్రయాణికురాలికి అత్యవసర చికిత్స అందించి, వెంటనే సమీపంలోని ఆస్పత్రికి అంబులెన్స్‌లో తీసుకెళ్లారు. తిరిగి ఒంటి గంట సమయంలో విమానం పుణెకు తిరిగి టేకాఫ్ తీసుకుంది.

గుండెపోటుతో 'ఆకాశ' పైలట్ మృతి

న్యూఢిల్లీ: బెంగళూరులోని శిక్షణ పొందుతున్న ప్రైవేట్ విమానయాన సంస్థ ఆకాశకు చెందిన పైలట్ ఒకరు గుండెపోటుకు గురై గురువారం చనిపోయారు. 44 ఏళ్ల పైలట్ గుండెపోటుకు గురైన వెంటనే సమీపంలోకి ఆస్పత్రికి తరలించామని, అయితే ఆయన అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారని ఆకాశ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఇందుకు మించి వివరాలను వెల్లడించలేదు. ఎయిరిండియా పైలట్ ఒకరు బుధవారం బాలిలో గుండెపోటుకు గురై చనిపోవడం తెల్సిందే.

భారతదేశంలో వర్ణ వ్యవస్థను ఎవరు ప్రవేశపెట్టారు?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ హిస్టరీ

వైదిక నాగరికత - 2

తొలి వేద కాలంలో ఆర్యులు ప్రధానంగా సప్త సింధూ ప్రాంతానికే పరిమితమయ్యారు. తూర్పున యమునా నదిని దాటి విస్తరించలేదు. అందుకే తొలి వేద కాలానికి చెందిన రుగ్వేదంలో సింధూ, దాని ఐదు ఉపనదులతోపాటు సరస్వతిని అధికంగా ప్రస్తావించారు. కానీ మలివేద కాలానికి ఆర్యులు యమునను దాటి గంగామైదాన ప్రాంతానికి విస్తరించారు.ఈ భౌగోళిక విస్తరణతో పాటే మలివేద కాలం నాటికి ఆర్యుల ఆర్థిక, సామాజిక, రాజకీయ, మత వ్యవస్థల్లో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి.

వైదిక నాగరికత లక్షణాలు

సామాజిక వ్యవస్థ: ఆర్యులు భారతదేశంలో వర్ణ వ్యవస్థను ప్రవేశపెట్టారు. సమాజాన్ని నాలుగు వర్ణాలుగా విభజించారు. ఇందులో మొదటి మూడు వర్ణాలైన బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులను ద్విజులుగా పరిగణించారు. నాలుగో వర్ణమైన శూద్రులు రుగ్వేద కాలం చివరలో కనిపిస్తారు. అయితే ఈ వర్ణ వ్యవస్థ అంత కఠినంగా లేదు. ఏ వర్ణం వారైనా ఏ వృత్తినైనా చేపట్టవచ్చు. వర్ణాంతర వివాహాలు అధికంగానే జరిగేవి. అయితే అనులోమ వివాహాల సంఖ్య అధికంగా ఉంది. ఆనాటి సమాజంలో పైన పేర్కొన్న నాలుగు వర్ణాలతో పాటు దస్యులు అనే మరొక వర్గం కూడా ఉంది. వీరు ఆర్యుల చేతిలో ఓడిపోయిన స్థానిక ప్రజలు. వాస్తవంగా 'వర్ణం'అనే పదానికి రంగు అని అర్థం. నలుపు వర్ణంలో ఉన్న స్థానిక ప్రజలను సూచించేందుకు దీన్ని వాడారు. నాటి సమాజంలో స్త్రీలకు గౌరవప్రదమైన స్థానం ఉండేది. పాలనా సభల్లో కూడా మహిళలకు ప్రాతినిధ్యం ఉంది. స్త్రీలు భర్తతోపాటు యజ్ఞ యాగాది క్రతువుల్లో పాల్గొనేవారు. తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకోవడంలోనూ స్వేచ్ఛ ఉండేది. వీరికి విద్యా హక్కు కూడా ఉండేది. ఉన్నత విద్యను అభ్యసించిన 20 మంది మహిళా మేధావుల ప్రస్తావన రుగ్వేదంలో కనిపిస్తోంది. బాల్య వివాహాలు, సతీ సహగమనం వంటి దురాచారాలకు తావు లేదు. వితంతు పునర్వివాహాలకు,నియోగ వివాహాలకు అవకాశముండేది. అపాల, విశ్వవర,ఘోష మొదలైన బ్రహ్మవాదినులు.. జీవితాంతం వివాహం లేకుండా విద్యార్జనకే తమ జీవితాలను అంకితం చేసినట్లు తెలుస్తోంది. రుగ్వేదంలోని చాలా శ్లోకాలను మహిళలే రచించారని చరిత్రకారుల అభిప్రాయం. బృహదారణ్యక ఉపనిషత్‌లో గార్గి అనే బ్రహ్మవాదినికి యజ్ఞవల్క్య మహర్షికి మధ్య జరిగిన తాత్విక చర్చల ప్రస్తావన ఉంది.

మలివేద కాలం నాటికి చాతుర్వర్ణ వ్యవస్థ బాగా స్థిరపడింది. వర్ణ వ్యవస్థ కఠినంగా మారింది. దీనికి తోడు వర్ణాశ్రమ ధర్మ సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. దీని ప్రకారం జీవితాన్ని బ్రహ్మచర్యం, గృహస్తం, వానప్రస్థం, సన్యాసం అనే నాలుగు దశలుగా విభజించారు. ఒకే వర్ణానికి చెందిన వారి మధ్య మాత్రమే వివాహాలను అనుమతించేవారు. గోత్ర సంప్రదాయం అమల్లోకి వచ్చింది. ఒకే గోత్రానికి చెందిన వారి మధ్య వివాహాలను అనుమతించేవారు కాదు. వర్ణాంతర వివాహాలు నిషేధించినా అవి ఆగలేదు. అందుకే వర్ణ సంకర సిద్ధాంతాన్ని రూపొందించారు. ఈ కాలంలోనే అష్ట వివాహ పద్ధతి ప్రాచుర్యంలోకి వచ్చింది. ఇందులో బ్రహ్మ, దైవ, అర్ష, ప్రజాపత్య, గాంధర్వ, అసుర, రాక్షస, పైశాచ అనే 8 రకాల పద్ధతులున్నాయి. వీటిలో గాంధర్వ, రాక్షస వివాహాలకు క్షత్రియులను అనుమతించారు. వర్ణాంతర వివాహాల వల్ల సమాజంలో అనేక మిశ్రమ కులాలు వచ్చి చేరాయి. రుగ్వేద కాలంతో పోలిస్తే స్త్రీల గౌరవ మర్యాదలు క్షీణించాయి. వారిపై అనేక రకాలైన ఆంక్షలను విధించారు. స్త్రీలకు సంబంధించి అనేక సామాజిక దురాచారాలు ప్రారంభమయ్యాయి. బాల్య వివాహాలు, సతీ సహగమనం, వితంతు వివాహాలను నిషేధించారు. వేదాధ్యయనం చేసే అవకాశం స్త్రీలకు లేదు. పున్నామ నరకాన్ని తప్పించేవాడు అని పుత్ర సంతానానికి ప్రాధా న్యం పెరిగింది. సభ, సమితి వంటి వాటిలోనూ స్త్రీలకు సభ్యత్వం లేకుండా పోయింది.

ఆర్థిక వ్యవస్థ: రుగ్వేద ఆర్యుల ప్రధాన వృత్తి పశుపోషణ. కాబట్టి గోవులకు అమిత ప్రాధాన్యతనిచ్చారు. రుగ్వేదంలో 'గోవ్' అనే పదాన్ని 176సార్లు ప్రస్తావించారు. వీరి సంపదకు మూలం పశువులే. కాబట్టి పశువుల దొంగతనాలను ఘోరాపరాధంగా పరిగణించేవారు. ఈ నేరానికి కఠినమైన శిక్షలుండేవి. ఆ కాలంలో 'పాణిలు' అనేవారు పశువుల దొంగతనాలకు పాల్పడేవారు. పశు సంపదను రక్షించడం రాజన్ ముఖ్య విధి. కాబట్టి రాజన్‌ను 'గోప, గోపతి' అనే పేర్లతో పిలిచేవారు. సంపన్నమైన వ్యక్తిని 'గోమత్' అనేవారు. 'గవిష్టి' అంటే గోవుల కోసం చేసే యుద్ధం లేదా గోవుల కోసం వెదకడం అని అర్థం. ఈ విధంగా వీరి ఆర్థిక వ్యవస్థలో సమస్త పదాలు గోవులతో ముడిపడి ఉండడాన్ని బట్టి చూస్తే పశువులు రుగ్వేదార్యుల ఆర్థిక వ్యవస్థలో ముఖ్య స్థానం ఆక్రమించినట్లు తెలుస్తోంది. పశుపోషణ తర్వాత ఆర్యుల ప్రధాన వృత్తి వ్యవసాయం. ఇంకా స్థిర జీవనం ఏర్పడనందున వ్యవసాయాన్ని పరిమితంగానే చేపట్టారు. వీరి ముఖ్య పంటలు గోధుమ, బార్లీ. తొలివేద కాలంలో అనేక రకాల చేతివృత్తుల వారు ఉన్నారు. చేతివృత్తుల్లో రథాలను తయారు చేసే రథకారులకు (వడ్రంగులు) ప్రముఖ స్థానముండేది.

ఇంకా ఇతర వృత్తుల్లో వస్త్రాలు, కుండలు, చర్మ వస్తువుల తయారీ మొదలైనవి పేర్కొనదగినవి. లోహాన్ని 'ఆయాస్' అని పిలిచారు. లోహ వస్తువులను తయారు చేసేవారిని 'కర్మార' అనేవారు. ఆ కాలంలో రాగి లేదా కంచును అధికంగా ఉపయోగించారు. తొలివేద కాలంలో పరిమిత స్థాయిలో వ్యాపార, వాణిజ్యాలు జరిగాయి. రుగ్వేదంలో 'నిష్క' అనే నిర్దిష్ట విలువ కలిగిన బంగారు ఆభరణం గురించి ప్రస్తావన ఉంది. దీన్ని నాణెంగా ఉపయోగించారని కొందరి అభిప్రాయం. అయినప్పటికీ వాణిజ్యం ప్రధానం వస్తు మార్పిడి పద్ధతిలోనే జరిగేది. వేదాల్లో 'ఫణి' అనే అనార్య జాతికి చెందిన వ్యాపారస్థుల ప్రస్తావన ఉంది.

మలివేద కాలానికి ఆర్యుల ఆర్థిక జీవనంలో పెనుమార్పులు సంభవించాయి. దీనికి ప్రధాన కారణం వీరు సప్త సింధూ నుంచి ప్రపంచంలోనే అత్యంత సారవంతమైన గంగా మైదానానికి విస్తరించడమే. ఈ విస్తరణకు ఇనుప పరిజ్ఞానం తోడై ఆర్యుల ఆర్థిక వ్యవస్థ వ్యవసాయాధార ఆర్థిక వ్యవస్థగా మారడానికి కారణమైంది. ఇనుమును వీరు 'కృష్ణ ఆయా' లేదా 'శ్యామ ఆయా' అని పిలిచారు. ఇనుప నాగళ్ల ఉపయోగం ప్రారంభమైంది. శతపథ బ్రాహ్మణంలో వివిధ రకాలైన వ్యవసాయ కార్యకలాపాల గురించిన ప్రస్తావన ఉంది. గోధుమ, బార్లీతోపాటు వరి ప్రధాన పంటగా రూపొందింది. ఈ వ్యవసాయాభివృద్ధి వల్ల ఆర్యుల సంచార జీవితం అంతమై స్థిర జీవనం ప్రారంభమైంది. తొలివేద కాలంతో పోలిస్తే వృత్తుల సంఖ్య కూడా పెరిగింది. లోహకారులకు ప్రాధాన్యం పెరిగింది. ఈ అభివృద్ధి అంతా కలిసి చిన్న చిన్న పట్టణాలు ఏర్పడటానికి దారి తీసింది. మలివేద గ్రంథాల్లో కనిపించే 'నగరం' అనే పదాన్ని ఈ పట్టణాలకు సంకేతంగా భావించవచ్చు. అయితే వాస్తవంగా పట్టణాలు ఏర్పడింది మాత్రం మలివేద యుగం చివరలో మాత్రమే. మలివేద గ్రంథాల్లో పేర్కొన్న కొన్ని ముఖ్య పట్టణాలు.. కాశీ, కౌశాంబి, వైదేహ, అయోధ్య, హస్తినాపూర్, ఇంద్రప్రస్థ మొదలైనవి. విస్తృత వ్యవసాయం, స్థిరమైన జీవన విధానం, పట్టణ జీవితం, చేతి వృత్తులు ఇవన్నీ కలిసి వ్యాపార వాణిజ్యాల అభివృద్ధికి దోహదపడ్డాయి. దీంతో వ్యాపార నిర్వహణకు వ్యాపారస్తులు 'శ్రేణులు' లేదా 'గణ' లుగా ఏర్పడ్డారు. రుగ్వేద కాలపు నిష్కతోపాటు అనేక రకాలైన నాణేలు వచ్చాయి. అవి.. శతమాన, క్రిష్ణాల, సువర్ణ, హిరణ్య పిండ మొదలైనవి. బృహదారణ్యక ఉపనిషత్‌లో 'పడ' అనే నాణెం ప్రస్తావన ఉంది. అయితే వాస్తవంగా ఇవన్నీ నిర్ణీత విలువ కలిగిన ఆభరణాలు మాత్రమే. అసలైన నాణేలు వాస్తవంగా క్రీ.పూ. 6వ శతాబ్దంలో ప్రారంభమయ్యాయి. అవే విద్ధాంక నాణేలు. అథర్వణ వేదం సంతల గురించి, అక్కడి సందడిని గురించి ప్రస్తావిస్తోంది. ఈ కాలంలో వడ్డీ వ్యాపారం కూడా ఒక వృత్తిగా గుర్తింపు పొందింది. వడ్డీ వ్యాపారిని 'కుసిదిన్' అని పిలిచేవారు.

రాజకీయ వ్యవస్థ: రుగ్వేద కాలంలో పూర్తిస్థాయి రాచరిక వ్యవస్థ ఏర్పడలేదు. పాలక వర్గాలను రాజన్య అని పిలిచేవారు. ఈ వర్గాల నుంచే రాజన్‌ను ఎన్నుకునేవారు. రాజన్‌ను రాజుగా కంటే తెగ నాయకుడిగా పరిగణించడమే సబబుగా ఉంటుంది. రాజన్ ముఖ్య విధి ప్రజలను కాపాడడంతో పాటు వారి ప్రధాన సంపద అయిన గోవులను దొంగిలింపకుండా కాపాడటం. దీని కోసం గూఢచారులను నియమించేవారు. ఇంకా పురోహితుడు, సేనాపతి, ప్రజాపతి మొదలైన వారు రాజుకు సహాయకులుగా ఉండేవారు. 'ప్రజాపతి' ముఖ్య విధి గడ్డి మైదానాల పర్యవేక్షణ. రుగ్వేద కాలంలో వశిష్ఠుడు, విశ్వామిత్రుడు ప్రసిద్ధి చెందిన పురోహితులు. దశరాజ యుద్ధానికి వీరు పరోక్ష కారకులు. రుగ్వేద కాలంలో కుటుంబాన్ని 'కుల' అన్నారు. కుటుంబ పెద్దను 'కులప' అని పిలిచేవారు. కొన్ని కులాల కలయికతో ఏర్పడేదే గ్రామం. దీనికి 'గ్రామణి' అధిపతిగా ఉండేవాడు. కొన్ని గ్రామాల సమూహాన్ని 'విస్' అనేవారు. దీనికి విస్పతి అధిపతిగా ఉండేవాడు. ఇలాంటి విస్‌ల సముదాయంతో 'జన' లేదా 'తెగ' ఏర్పడుతుంది. దీని నాయకుడే 'రాజన్'. అయితే రుగ్వేద కాలంలో రాజన్ అధికారం అపరిమితమైంది కాదు. సభ, సమితి, విధాత, గణ అనే ప్రజా సభలు రాజన్ అధికారాన్ని నియంత్రించేవి. రుగ్వేదంలో బలి, భాగ అనే పన్నుల ప్రస్తావన ఉంది. ఇవి వాస్తవంగా పన్నులు కావు. 'బలి' అనేది ప్రజలు రాజుకు ఇచ్చే కానుక. 'భాగ' అనేది యుద్ధంలో కొల్లగొట్టిన సంపదలో రాజు వాటా.

మలివేద కాలానికి ఆర్యులు స్థిర జీవనానికి అలవాటు పడ్డారు. కాబట్టి రుగ్వేద కాలం నాటి తెగల ఆధారిత పాలనా వ్యవస్థ స్థానంలో ప్రదేశం ఆధారిత పాలనా వ్యవస్థ ఏర్పడింది. వీటినే 'జనపదాలు' అంటారు. ఈ కాలంలో రాజన్ కేవలం గోవులను రక్షించే గోపతి మాత్రమే కాదు.. సుశిక్షిత సైన్యాన్ని కలిగి ఉండి పక్క రాజ్యాలను ఆక్రమించే స్థాయికి ఎదిగాడు. దీనికోసం రాజసూయ, అశ్వమేధ, వాజపేయ వంటి యజ్ఞ, యాగాలూ ప్రారంభమయ్యాయి. రాజుపై నియంత్రణాధికారమున్న సభలు క్షీణించి సభ, సమితులు మాత్రమే మిగిలాయి. అవి కూడా నామమాత్రపు సలహా మండళ్లుగా మారిపోయాయి. దీనివల్ల సభలతో ఎంపికయ్యే రాజన్ పదవి వంశపారంపర్య పదవిగా మారిపోయింది. ఈ కాలంలో రాజుకు సహాయ సహకారాలు అందించేందుకు 'ద్వాదశ రత్నిన్' అనే మంత్రి మండలి ఏర్పడింది. వీరిలో ప్రధాన పురోహితుడు, పట్టమహిషి, సేనాని, సూత, సంగ్రహిత్రి, భాగదుఘ, అక్షావాప, గోవికర్తన, గ్రామణి మొదలైనవారు సభ్యులుగా ఉండేవారు. బలి, భాగ అనేవి పూర్తిస్థాయి పన్నులుగా మారాయి. వాటి వసూలుకు బాగదుఘ అనే అధికారి ఉండేవాడు. అయినప్పటికీ ఈ కాలానికి పూర్తిస్థాయి అధికార యంత్రాంగం మాత్రం ఏర్పడలేదు.

మత వ్యవస్థ: రుగ్వేద కాలపు ఆర్యులు ప్రకృతి శక్తులను అర్థం చేసుకోలేకపోవడంతో వాటికి దైవత్వాన్ని ఆపాదించారు. మానవ రూపమిచ్చి పూజించారు. రుగ్వేదంలో మొత్తం 33 మంది దేవతల ప్రస్తావన ఉంది. వీరందరిలో అతిముఖ్య దైవం ఇంద్రుడు లేదా పురంధరుడు. ఇతడు యుద్ధ దేవత. రెండో ముఖ్య దైవం అగ్ని. ఇతడిని మానవులకు, దేవతలకు మధ్య వారధిగా భావించారు. వరుణుడు ప్రకృతిని క్రమబద్ధీకరించే దేవత. ఇంకా సోమ, ఉషస్, అదితి, పృథ్వీ, అరణ్యాని మొదలైన దేవతల ప్రస్తావన ఉంది. వీరి పూజా విధానంలో భక్తికి ప్రాధాన్యముండేది. భక్తి శ్లోకాలను ఆలపించడం, కానుకలను సమర్పించడం ద్వారా దేవతలను ప్రసన్నం చేసుకునేందుకు ప్రయత్నించారు. తమకు ప్రీతిపాత్రమైన సోమ, సుర అనే పానీయాల్ని నైవేద్యంగా సమర్పించేవారు. వీరు ప్రధానంగా సంతానం, పశు సంపద కోసం దేవతలను ప్రార్థించారు.

మలివేద కాలానికి రుగ్వేదపు ప్రధాన దేవతల ప్రాధాన్యత తగ్గిపోయింది. ఇంద్రుడు, అగ్ని వంటి దేవతల స్థానాన్ని త్రిమూర్తులు ఆక్రమించారు. రుగ్వేదపు ప్రధాన దేవతలు అష్టదిక్పాలకులుగా మారిపోయారు. సృష్టికర్త అయిన ప్రజాపతి ప్రధాన దేవతగా, రుద్రుడు, విష్ణువు మొదలైనవారు ఇతర ముఖ్య దేవతలుగా అవతరించారు. ఈ కాలంలో వచ్చిన మరొక ముఖ్యమైన మార్పు వర్ణాల వారీగా దేవతలు ఏర్పడటం. ఈ విధంగా ఏర్పడిన దేవతే 'పుషాన్' అనే శూద్రుల దేవత. ఆర్యుల పూజా విధానంలోనూ మార్పులు సంభవించాయి. భక్తి ప్రాధాన్యత తగ్గి యజ్ఞ యాగాలు, బలిదానాలకు ప్రాధాన్యత పెరిగింది. విపరీతమైన జంతు బలుల వల్ల పశు సంపదకు పెద్ద నష్టం వాటిల్లింది. మోక్ష మార్గం సంక్లిష్టం, వ్యయభరితం అవడమే కాకుండా శూద్రులు, స్త్రీలు వంటి కొన్ని వర్గాలకు మోక్ష మార్గాన్ని నిరాకరించారు. మలివేద కాలంలో మత వ్యవస్థలో చోటు చేసుకున్న ఈ పరిణామాలన్నీ కలిసి వైదిక యుగం చివరినాటికి అంటే క్రీ.పూ. 6వ శతాబ్దం నాటికి వైదిక మతంపై తిరుగుబాటుగా అనేక మత ఉద్యమాలు రావడానికి కారణమయ్యాయి.

మాదిరి ప్రశ్నలు

1. వేద కాలం నాటి 'పాణిలు' అంటే?
   1) నాణేలు 2) సైనిక వర్గం
   3) వ్యాపారులు 4) పశువుల దొంగలు
2. రుగ్వేదంలో వ్యవసాయదారుడిని ఏ పేరుతో సూచించారు?
   1) కినాస 2) శూద్ర 3) క్షేత్రక 4) కర్షక
3. వీటిలో తప్పుగా జతపర్చిన దాన్ని గుర్తించండి?
   1) గోఘన – అతిథి
   2) దౌహిత్రి – కూతురు
   3) గోప – పశుకాపరి
   4) గవిష్టి – యుద్ధం
4. వీరిలో పురోహితుల దైవం?
   1) ఇంద్రుడు 2) అగ్ని
   3) వరుణుడు 4) సూర్యుడు
5. వైదిక యుగంలోని ఏ సభలను ప్రజాపతి (బ్రహ్మ) పుత్రికలుగా భావిస్తారు?
   1) సభ, సమితి 2) సమితి, విధాత
   3) విధాత, గణ 4) గణ, పరిషత్
6. వేద కాలంలో ఏ వృత్తి వారికి ఉపనయనం ధరించే అర్హతను కల్పించారు?
   1) స్వర్ణకారులు 2) రథకారులు
   3) చర్మకారులు 4) లోహకారులు
7. వీటిలో సరైన జతను గుర్తించండి?
   1) కులాల–కుండలు తయారు చేసేవారు
   2) నిషాద – చేపలు పట్టేవారు
   3) కైవర్త – బుట్టలు అల్లేవారు
   4) వేణ – వేటాడేవారు
8. కింద ఇచ్చిన జాబితాల నుంచి సరైన సమాధానాన్ని గుర్తించండి?

జాబితా -1	జాబితా-2
ఎ) సూత	1) మంగలి
బి) దౌహిత్రి	2) వధించరానిది (ఆవు)
సి) గోఘన	3) రథకారుడు
డి) అఘన్య	4) కూతురు
ఇ) వాప్త	5) అతిథి

కోడ్స్:	ఎ బి సి డి ఇ
1	5 4 1 2 3
2	3 4 5 2 1
3	3 4 1 2 5
4	1 2 3 4 5

9. దశరాజ యుద్ధానికి కారకుడైన పురోహితుడు?
   1) దుర్వాసుడు 2) విశ్వామిత్రుడు
   3) యజ్ఞవల్క్య 4) సుదాసు
10. వైదిక యుగ పాలనా విభాగాలను సరైన ఆరోహణ క్రమంలో అమర్చండి?
   1) రాష్ట్ర, జన, విశ్, గ్రామ, కుల
   2) జన, రాష్ట్ర, గ్రామ, కుల, విశ్
   3) కుల, గ్రామ, విశ్, జన, రాష్ట్ర
   4) కుల, గ్రామ, విశ్, రాష్ట్ర, జన

సమాధానాలు

1) 4; 2) 1; 3) 3; 4) 2; 5) 1; 6) 2; 7) 1; 8) 2; 9) 2; 10) 3.

మనదేశంలో నైరుతి రుతుపవన కాలం?

1. భారతదేశం ఏ రకమైన శీతోష్ణస్థితిని కలిగి ఉంది?
జ. ఉష్ణమండల రుతుపవన శీతోష్ణస్థితి
2. మన దేశంలో పశ్చిమ దిశగా ప్రవహించి అరేబియా సముద్రంలో కలుస్తున్న నదులేవి?
జ. నర్మద, తపతి, మహి, సబర్మతి
3. దేశంలో అత్యల్ప వర్షపాతం నమోదయ్యే ప్రాంతం?
జ. రాజస్థాన్‌లోని జైసల్మీర్
4. మనదేశంలో నైరుతి రుతుపవన కాలం?
జ. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు
5. ఈశాన్య రుతుపవనాలు (తిరోగమన రుతుపవనాలు) వీచే కాలం?
జ. సెప్టెంబర్ నుంచి డిసెంబర్ వరకు
6. నైరుతి రుతుపవనాల వల్ల మొదటగా ఏ రాష్ట్రంలో వర్షాలు కురుస్తాయి?
జ. కేరళ
7. ఈశాన్య రుతుపవనాలు మొదటగా ఏ రాష్ట్రంలో ప్రవేశిస్తాయి?
జ. పంజాబ్
8. ప్రస్తుతం హిమాలయాలున్న భూభాగంపై మధ్య మహాయుగంలో ఉన్న సముద్రం?
జ. టెథిస్
9. భారత ద్వీపకల్ప పీఠభూమిని పూర్వం ఏమని పిలిచేవారు?
జ. గోండ్వానా పీఠభూమి
10. హిమాలయాలు ఏ రకమైన పర్వతాలు?
జ. నవీన ముడుత పర్వతాలు
11. సిమ్లా పట్టణం ఏ పర్వత శ్రేణిలో ఉంది?
జ. ధౌల్‌దార్ శ్రేణి
12. అరుణాచల్‌ప్రదేశ్‌లోని బాహ్య హిమాలయాలను ఏమని పిలుస్తారు?
జ. మిష్మి కొండలు
13. ప్రముఖ వేసవి విడిది కేంద్రమైన డెహ్రాడూన్ ఏ రాష్ట్రంలో ఉంది?
జ. ఉత్తరాఖండ్
14. ప్రపంచంలో రెండో అతి ఎత్తైన శిఖరం ఏ పర్వత శ్రేణిలో ఉంది?
జ. కారకోరం శ్రేణి
15. మడ అడవులు (సుందర వనాలు) ఏ రాష్ట్రంలో ఎక్కువగా ఉన్నాయి?
జ. పశ్చిమ బెంగాల్
16. ఆరావళి పర్వతాల్లో ఎత్తైన శిఖరం?
జ. గురుశిఖర్ పర్వతం (1722 మీటర్లు)
17. ఆరావళి పర్వతాలు ఏ రకాని చెందినవి?
జ. అతి పురాతన ముడుత పర్వతాలు
18. ఛోటా నాగపూర్ పీఠభూమి ఏ రాష్ట్రంలో ఉంది?
జ. జార్ఖండ్
19. ఆరావళి పర్వత శ్రేణి ఏ రాష్ట్రంలో ఉంది?
జ. రాజస్థాన్
20. ఊటీ ఏ కొండల్లో ఉంది?
జ. నీలగిరి కొండలు (తమిళనాడు)
21. సింధు నది ముఖ్య ఉపనదులు?
జ. జీలం, చీనాబ్, బియాస్, సట్లెజ్, రావి
22. బ్రహ్మపుత్ర నదిని అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏమని పిలుస్తారు?
జ. ది హాంగ్
23. అసోం దుఃఖదాయనిగా పేరొందింది?
జ. బ్రహ్మపుత్రా నది
24. కృష్ణా నది జన్మస్థానం?
జ. మహాబలేశ్వర్ (మహారాష్ట్ర)
25. సింధు నది జన్మస్థానం?
జ. మానస సరోవరం (టిబెట్)

26. అమర్ కంటక్ వద్ద జన్మించిన నది?
జ. నర్మద
27. తపతి నది జన్మస్థానం?
జ. ముల్టాయి (బేటల్, మధ్యప్రదేశ్)
28. కోరమండల్ తీరంలో ఏ రుతుపవనాల వల్ల అధిక వర్షం కురుస్తుంది?
జ. ఈశాన్య రుతుపవనాలు
29. కరువుకు గురయ్యే ప్రాంతాల ప్రణాళిక(DPAP)ను ఏ సంవత్సరంలో ప్రవేశ పెట్టారు?
జ. 1973
30. మహానది ఏ రాష్ట్రంలో ఎక్కువ దూరం ప్రవహిస్తోంది?
జ. ఒడిశా
31. బెంగాల్ దుఃఖదాయని అని ఏ నదిని పిలుస్తారు?
జ. దామోదర్ నది
32. సుగంధ నూనెలను తయారుచేయడానికి ఉపయోగపడే రూసా గడ్డిని ఏ జిల్లాలో పండిస్తున్నారు?
జ. నిజామాబాద్
33. భారతదేశ సగటు అటవీ శాతం?
జ. 20.55%
34. అడవుల విస్తీర్ణం పరంగా మధ్యప్రదేశ్ మొదటి స్థానంలో ఉండగా, చివరిస్థానంలో ఉన్న రాష్ట్రం?
జ. హర్యానా
35. వైశాల్యం పరంగా అత్యధిక శాతం అడవులు ఉన్న రాష్ట్రం?
జ. అరుణాచల్ ప్రదేశ్
36. మృత్తికా క్రమక్షయం అంటే?
జ. సహజ కారణాల వల్ల సారవంతమైన నేలల పైపొర కొట్టుకొని పోవడం
37. ఉష్ణమండల చెర్నోజెమ్ మృత్తికలుగా పేరొందినవి?
జ. నల్లరేగడి నేలలు
38. మౌసమ్ అనేది ఏ భాషా పదం?
జ. అరబిక్ (అర్థం–రుతువు)
39. మన దేశంలో ఇప్పటి వరకూ అత్యల్ప ఉష్ణోగ్రత (–40°C) ఎక్కడ నమోదైంది?
జ. ద్రాస్ (కార్గిల్– కశ్మీర్)
40. అత్యధిక వర్షపాతం(1141సెం.మీ.) నమోదయ్యే మాసిన్‌రామ్ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
జ. మేఘాలయ
41. తమిళనాడులో అత్యధిక వర్షపాతం సంభవించడానికి కారణమయ్యే రుతుపవనాలు?
జ. తిరోగమన రుతుపవనాలు
42. పత్తి పంటకు అత్యంత అనుకూలమైన నేలలు?
జ. నల్లరేగడి నేలలు
43. భంగర్, ఖాదర్ మృత్తికలుండే నేలలు?
జ. ఒండ్రు నేలలు
44. మృత్తికా పరిరక్షణ పద్ధతులేవి?
జ. కాంటూర్ బండింగ్, ఫిర్రోయింగ్, స్ట్రిప్ క్రాసింగ్
45. దక్కన్ లావా నేలలుగా పేరుగాంచినవి?
జ. నల్లరేగడి నేలలు
46. జనసాంద్రత అంటే?
జ. చదరపు కిలోమీటరుకు నివసించే సగటు జనాభా
47. ప్రపంచ జనాభా దినోత్సవాన్ని ఏ రోజున జరుపుకుంటాం?
జ. జూలై 11
48. తెలంగాణలో అక్షరాస్యత ఎక్కువగా ఉన్న జిల్లా హైదరాబాద్ కాగా తక్కువగా ఉన్న జిల్లా?
జ. మహబూబ్‌నగర్ (55.4%)
49. తెలంగాణ రాష్ట్ర మొత్తం జనాభా?
జ. 3 కోట్ల 52 లక్షలు
50. రాష్ట్రంలో ఎక్కువ జనాభా ఉన్న జిల్లా రంగారెడ్డి. కాగా, అతి తక్కువ జనాభా ఉన్న జిల్లా?
జ. నిజామాబాద్
51. తెలంగాణలో ఎస్సీ జనాభా తక్కువగా ఉన్న జిల్లా హైదరాబాద్. కాగా, ఎక్కువగా ఉన్న జిల్లా?
జ. కరీంనగర్
52. తెలంగాణలో ఎస్టీ జనాభా అధికంగా ఉన్న జిల్లా ఖమ్మం కాగా, తక్కువగా ఉన్న జిల్లా ఏది?
జ. హైదరాబాద్
53. దేశంలో ఎక్కువగా వ్యవసాయానికి తోడ్పడే నీటి పారుదల వనరు?
జ. బావులు
54. పెరియార్, మెట్టూరు కాలువలు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
జ. తమిళనాడు
55. చెరువుల ద్వారా సాగయ్యే భూమి ఏ రాష్ట్రంలో ఎక్కువగా ఉంది?
జ. తెలంగాణ
56. కాలువలు, బావుల ద్వారా సాగయ్యే భూమి అత్యధికంగా ఉన్న రాష్ట్రం?
జ. ఉత్తరప్రదేశ్
57. ఏ రాష్ట్రంలో చాలా వరకు వ్యవసాయమంతా నీటిపారుదల వసతుల కిందే జరుగుతుంది?
జ. పంజాబ్
58. భారీ నీటిపారుదల పథకాల ఆయకట్టు ప్రాంతం ఎంత ఉంటుంది?
జ. 10,000 హెక్టార్ల కంటే ఎక్కువ
59. చిన్నతరహా నీటిపారుదల పథకాల ఆయ కట్టు ప్రాంతం ఎన్ని హెక్టార్లలోపు ఉం టుంది?
జ. 2000
60. తెల్లబొగ్గుగా పిలిచేది?
జ. జలవిద్యుచ్ఛక్తి
61. దేశంలో ఉత్పత్తయ్యే మొత్తం విద్యుచ్ఛక్తిలో జలవిద్యుచ్ఛక్తి వాటా?
జ. 22 శాతం
62. మనదేశంలో జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తికి అత్యంత అనువైన ప్రాంతం?
జ. హిమాలయ పర్వతపాద ప్రాంతం
63. ఏ బహుళార్థసాధక పథకం వల్ల అధికంగా జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతుంది?
జ. భాక్రానంగల్
64. మనదేశంలోని ఏకైక అంతర్జాతీయ బహుళార్థసాధక ప్రాజెక్టు
జ. కోసి ప్రాజెక్టు
65. భాబర్ అంటే?
జ. గులకరాళ్లతో కూడిన సచ్ఛిద్ర మండలం
66. టెరాయి అంటే?
జ. చిత్తడి ప్రాంతం
67. భంగర్ అంటే?
జ. ప్రాచీన కాలంలో ఏర్పడిన ఒండలి మైదానం.
68. ఖాదర్ అంటే?
జ. నూతనంగా ఏర్పడిన ఒండలి మైదానం
69. రే/ కల్లార్ అంటే?
జ. చవుడు, లవణీయ, స్ఫటికీయ భూభాగం

బహుళార్థసాధక ప్రాజెక్టు	నది	నిర్మించిన ప్రదేశం	లబ్ధి పొందుతున్న రాష్ట్రాలు
భాక్రానంగల్ ప్రాజెక్టు	సట్లెజ్	భాక్రానంగల్ (హిమాచల్ ప్రదేశ్)	పంజాబ్, హర్యానా, రాజస్థాన్
బియాస్ ప్రాజెక్టు	బియాస్	పాంగ్ (పంజాబ్)	పంజాబ్, హర్యానా, రాజస్థాన్
దామోదర్ ప్రాజెక్టు	దామోదర్	జార్ఖండ్	పశ్చిమ బెంగాల్, జార్ఖండ్
హిరాకుడ్ ప్రాజెక్టు	మహానది	సంబల్‌పూర్	ఒడిశా
నాగార్జునసాగర్ ప్రాజెక్టు	కృష్ణా	నందికొండ (నల్గొండ, తెలంగాణ)	తెలంగాణ, ఆంధ్రప్రదేశ్
తుంగభద్ర ప్రాజెక్టు	తుంగభద్ర	మల్లాపూర్ (బళ్లారి)	కర్ణాటక, ఆంధ్రప్రదేశ్
కోసి ప్రాజెక్టు	కోసి నది	హనుమాన్ నగర్ (బిహార్)	బిహార్, నేపాల్ (అంతర్జాతీయ పథకం)
చంబల్ ప్రాజెక్టు	చంబల్	మధ్యప్రదేశ్	మధ్యప్రదేశ్, రాజస్థాన్
గండక్ ప్రాజెక్టు	గండక్	వాల్మీకి నగర్ (బిహార్)	బిహార్, ఉత్తరప్రదేశ్, నేపాల్
రామ్‌గంగా ప్రాజెక్టు	రామ్‌గంగా	కాలాగర్	ఉత్తరాఖండ్

పర్వతాలు	రాష్ట్రం
మహాదేవ్ కొండలు	మధ్యప్రదేశ్
రాజ్‌మహల్ కొండలు	జార్ఖండ్
మిష్మి కొండలు, డాప్లా కొండలు	అరుణాచల్‌ప్రదేశ్
కచార్ కొండలు	అసోం
పాట్‌కాయ్ కొండలు	నాగాలాండ్, అరుణాచల్‌ప్రదేశ్
ఖాసీ కొండలు, జాంతియా కొండలు, గారో కొండలు	మేఘాలయ
పళని కొండలు, నీలగిరి కొండలు, షేవరాయ్ కొండలు	తమిళనాడు
యాలకుల (కార్డమమ్) కొండలు, అన్నామలై కొండలు	కేరళ
లూషాయ్ కొండలు	మిజోరాం
గిర్ కొండలు	గుజరాత్

తీరప్రాంత మైదానం	విస్తరించిన రాష్ట్రం
సర్కార్ తీరం	ఆంధ్రప్రదేశ్
ఉత్కల్ తీరం	ఒడిశా
కోరమండల్ తీరం	తమిళనాడు
మలబార్ తీరం	కేరళ
కెనరా తీరం	కర్ణాటక
కొంకణ్ తీరం	గోవా, మహారాష్ట్ర

2011 జనాభా లెక్కల ప్రకారం భారత్‌లో	
మొత్తం జనాభా	121 కోట్లు
జనాభా పెరుగుదల రేటు (దశాబ్దంలో)	17.7%
అక్షరాస్యత	74%
లింగనిష్పత్తి	1000 : 943
జనసాంద్రత	382
పట్టణ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం	గోవా (62.2%)
గ్రామీణ జనాభా అధికంగా ఉన్న రాష్ట్రం	హిమాచల్ ప్రదేశ్ (90%)

కాకతీయుల కాలంలో ప్రసిద్ధిగాంచిన నృత్యం ఏది?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

తెలంగాణ సంస్కృతి-కళలు

జానపద కళలు - కళాకారులు

తెలంగాణ రాష్ట్రంలో అనేక రకాల జానపద కళాకారులు ఉన్నారు. వీరు తమ కళలనే కులవృత్తులుగా చేసుకొని వాటి ద్వారా జీవనం సాగిస్తున్నారు. టీజీపీఎస్సీ సిలబస్‌లో వీటన్నింటినీ ప్రత్యేక అధ్యాయంగా పేర్కొన్నారు. అందువల్ల అభ్యర్థులు తెలంగాణ సంస్కృతి, జానపద కళలు, కళారూపాలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలి.

కొలనుపాక భాగవతులు

కొలనుపాక భాగవతులనే గంటె భాగవతులుగా పేర్కొంటారు. వీరికి, ఆంధ్ర ప్రాంతంలో ఉండే గంటె భాగవతులకూ వ్యత్యాసం ఉంది. తెలంగాణలో గంటె భాగవతులు ఎక్కువగా కరీంనగర్ జిల్లా కొలనుపాకలో ఉన్నారు. వీరు రాత్రి వేళల్లోనే ప్రదర్శన చేస్తారు. వీరి ప్రదర్శనలకు సాహిత్యపరంగా అంతగా ప్రాముఖ్యం లేదు. వీరు ప్రదర్శనల్లో ప్రధానంగా గరిటెలను ఉపయోగిస్తారు. అందువల్ల వీరిని గరిటె భాగవతులు, గంటె భాగవతులుగా వ్యవహరిస్తారు. ప్రతి పాత్రధారి చేతిలోనూ ఒక గరిటె ఉంటుంది. అందులో చమురు పోసి, వత్తి వేసి వెలిగిస్తారు. ప్రతి పాత్ర హావభావాలూ, ఆంగిక చలనాలు ఈ గరిటె వెలుతురు వల్ల ప్రేక్షకులకు విశదంగా వెల్లడవుతాయి. ప్రదర్శనలో భాగంగా మధ్య మధ్య నటనను సాగిస్తూ, గరిటెలలోని వత్తిని ఎగదోస్తూ ఉంటారు. గరిట ప్రాముఖ్యంతోనే నాటకాలను ప్రదర్శిస్తారు.

శారదకాండ్రు

శారదకాండ్రు అనే జానపద కళాకారులు కేవలం తెలంగాణాలోనే కనిపిస్తారు. వీరు ఎక్కువగా వరంగల్ ప్రాంతంలో ఉన్నారు. బుర్రకథ వాయిద్యకారులు, శారద కథకులకు మధ్య పెద్ద వ్యత్యాసమేమీ కనిపించదు. బుర్రకథకుల మాదిరిగానే వీరు కూడా డక్కీలను ఉపయోగిస్తారు. వీరు ఉపయోగించే తంబురాను 'శారద' అంటారు. అందువల్ల వీరికి శారదకాండ్రు అనే పేరు వచ్చింది.

గంగిరెద్దులాట

ఇది తెలంగాణ రాష్ట్రంలో ఒక చక్కని జానపద కళ. సాధారణంగా పూజగొల్ల కులానికి చెందినవారు గంగిరెద్దులను ఆడిస్తారు. వీరు ఎద్దును చక్కగా అలంకరించి, ఊళ్లలో తిరుగుతూ దాన్ని ఆడిస్తారు. వీరు ప్రధానంగా భిక్షాటన ద్వారా జీవనం సాగిస్తారు. ఒక గంగిరెద్దుతో పాటు ముగ్గురు వ్యక్తులు ఉంటారు. వీరిలో ఒకరు గంగిరెద్దును ఆడిస్తే.. మరో వ్యక్తి డోలు వాయిస్తాడు. మూడో వ్యక్తి సన్నాయి వాయిస్తాడు. ఇది గ్రామస్థులకు మంచి వినోదం. సాధారణంగా వీరు డిసెంబర్, జనవరి, ఫిబ్రవరి నెలల్లో ఎక్కువగా కనిపిస్తారు.

ఒగ్గుకథ

ఒగ్గుకథ ఒక కళారూపం. కురు కులానికి చెందినవారు దీన్ని ప్రదర్శిస్తారు. 'ఒగ్గు' అంటే త్రినేత్రుడైన శివుడిని ప్రార్థించడం. వీరశైవారాధకుల్లో పురోహితులైనవారు శైవ దీక్ష తీసుకుంటారు. ఒగ్గు దీక్ష తీసుకున్నవారు మల్లన్న, వీరన్న కథలను వల్లె వేస్తారు. కోయతెగకు చెందిన ఒక వంశస్థులు సమ్మక్క కథ చెబుతూ పాటలు పాడతారు.

బుడబుక్కల వాళ్లు

వీరు తెలంగాణ రాష్ట్రంలో సంచార జాతికి చెందినవారు. వీరు ఊరూరా తిరుగుతూ ఉంటారు. సాధారణంగా వీరు క్షుద్రదేవతలను పూజిస్తారు. తెల్లవారుజామున విచిత్ర వేషధారణతో ఢమరుకం వాయిస్తూ గ్రామాల్లో వీధుల వెంట తిరుగుతారు. జ్యోతిషం చెబుతూ, తాయత్తులు కడుతూ యాచిస్తారు.

బుడగ జంగాలు

బుడగ జంగాలు శివభక్తులు. ఒక చేతిలో గంట వాయిస్తూ, శివుడి గురించి యక్షగానం చేస్తూ భిక్షాటన చేస్తారు. వినసొంపైన జానపద పాటలు పాడుతారు. ప్రజలకు విభూతిని పంచుతారు. అందువల్ల వీరిని 'జంగమదేవర' అని పిలుస్తారు. వీరు వాయించే గంటపై చిన్న 'నంది' విగ్రహం ఉంటుంది.

భిక్షుక కుంట్లు

వీరు కూడా తెలంగాణా ప్రాంతానికి చెందిన సంచారజాతివారే. వీరు సత్యహరిచ్చంద్ర, మార్కండేయ, భక్త ప్రహ్లాద కథలను ఎంతో రమ్యంగా చెబుతారు. ప్రదర్శనలో నలుగురు కళాకారులు ఉంటారు. ప్రధాన కథకుడు చేతిలో 'పన్నుకర్ర' పట్టుకొని అటూ ఇటూ ఊపుతూ కథ చెబుతాడు. మిగిలినవారు మద్దెల, హార్మోనియం, తాళాలు వాయిస్తూ అతడిని అనుకరిస్తారు.

రంజు కళాకారులు

విశ్వ బ్రాహ్మణులపై ఆధారపడి రంజు, పవన, సమయాలు ఇచ్చే ప్రదర్శనలు ఎంతో రమ్యంగా ఉంటాయి. వీరు 'రంజు' అనే వాయిద్యాన్ని వాయిస్తారు. వీర బ్రహ్మేంద్ర స్వామి కథ, విశ్వకర్మ పురాణం చెబుతారు. వీరు శైవ మతాన్ని అనుసరిస్తారు.

డోలి కళాకారులు

కోయ జాతికి చెందిన వీరు అడవుల్లో, పర్వత ప్రాంతాల్లో నివసిస్తారు. డోలి కళాకారులు వారి జాతికి చెందిన ఆదిపురుషుల గురించి కథల రూపంలో చెబుతారు. కోయజాతిలో మూడో తరానికి చెందిన 'పేరంబోయరాజు' కథను వల్లె వేస్తారు.

బండారు కళాకారులు

వీరు పెరిక [illegible] ఆధారపడి ఉంటారు. బండారు కళాకారులు పెరిక [illegible] గొప్పతనం గురించి [illegible] ప్రత్యేకమైన వాయిద్యాలను [illegible] ప్రధాన కథకుడు కథ చెబుతూ ఉంటే మరో ఇద్దరు వంత పాడతారు.

డాఢీల ప్రదర్శన

వీరు లంబాడీ తండాలకు వెళ్లి అక్కడి పెద్దలను కలిసి ప్రదర్శనలు ఇస్తారు. వీరిని 'భట్టు' అనే పేరుతో కూడా పిలుస్తారు. వీరు తమ జాతిలో మూలపురుషుల కథలను పాడుతూ సంచారం చేస్తూ భిక్షాటన చేస్తారు. వీరు ఒక బృందంగా ఏర్పడి పాటలు పాడతారు. ఒక్కో బృందంలో అయిదు నుంచి 15 మంది సభ్యులు ఉంటారు.

అసాదులు

తెలంగాణా ప్రజలకు అనేక గ్రామ దేవతలను పూజించే ఆచారం ఉంది. వీరు ప్రకృతి దేవతలను కూడా పూజిస్తారు. ఎల్లమ్మ, పోచమ్మ, నల్లపోచమ్మ, పెద్దమ్మ పేర్లతో దేవతలను పూజిస్తారు. రాష్ట్రంలో అడుగడుగునా ఇలాంటి దేవాలయాలు కనిపిస్తాయి. ఈ దేవాలయాల్లో అన్ని రకాల శూద్ర కులాలకు చెందినవారు అర్చకులుగా ఉంటారు. వీరినే 'అసాదులు' అంటారు. ఈ అసాదులు అమ్మవార్లను 'తాంత్రిక' పద్ధతిలో పూజిస్తారు. మాల కులంలో మాలదాసరులు ఉన్నట్లుగానే.. మాదిగ కులంలో అసాదులనే తెగకు చెందినవారు ఉంటారు. అసాదులంటే మాల, మాదిగ కులాల్లో పూజారి వర్గానికి చెందినవారని 'ఆరుద్ర' పేర్కొన్నారు. వీరు ప్రధానంగా ఎల్లమ్మ కథను గానం చేస్తూ చిందులు వేస్తారు.

కప్పతల్లి

అత్యంత ప్రాచీనమైన జానపద కళ ఇది. నృత్యం, పాట, తప్పెట, లయతో ఈ జానపద కళ ఎంతో రమ్యంగా ఉంటుంది. తప్పెటను ఎదురు రొమ్ముపై పెట్టుకొని వాయిస్తారు. తెలంగాణలో ఈ కళను 'కప్పతల్లి'గా వ్యవహరిస్తారు.

కాటి కాపరులు

వీరు దహన కార్యక్రమాల్లో పాలు పంచుకొంటారు. శ్మశానంలో అన్ని ఏర్పాట్లు చేస్తారు.

మరణించిన వారి గురించి కీర్తిస్తూ పాటలు పాడటం ద్వారా యాచిస్తారు. చనిపోయిన వ్యక్తి దుస్తులను కూడా వీరు స్వీకరిస్తారు.

మాయాజాల కళాకారులు

వీరిని 'విప్ర వినోదులు'గా పేర్కొంటారు. వీరు గారడి ద్వారా అనేక మాయలను ప్రదర్శించి, యాచిస్తారు.

మందెచ్చు కళాకారులు

వీరు యాదవ కులానికి చెందినవారు. ఈ జానపద కళాకారులు 'ఒల్లమాదేవి' కథను పాడుతూ యాచిస్తారు. వీరిలో ప్రధాన కళాకారుడు ఒక చేతిలో కత్తి, మరో చేతిలో చిరుతలు పట్టుకొని కథకు సంబంధించిన పాటలు పాడతాడు. మరో ఇద్దరు.. ఒకరు కత్తి, మరొకరు కర్ర పట్టుకొని ఇతడికి వంత పాడతారు.

తోటి కళాకారులు

గిరిజన, అడవి జాతులకు చెందిన కోయ, గోండు, నాయకపోడు కులాలకు ఆశ్రిత కులం తోటివారు. గిరిజన జాతులన్నీ లక్ష్మీదేవి జాతికి చెందినవి. తోటి కళాకారులు కురువంశానికి చెందినవారిగా, వారికి వారసులుగా భావిస్తారు. వీరు కురువంశ మూలపురుషుల కథలు చెబుతారు.

పెద్దమ్మ కళాకారులు

వీరు సంచార జాతికి చెందిన మహిళా కళాకారులు. సాధారణంగా ముగ్గురు లేదా నలుగురు కలిసి ప్రదర్శనలు ఇస్తారు. పెద్దమ్మ దేవత విగ్రహాన్ని ఒకరి చేతిలో ఉంచుతారు. మరో కళాకారిణి డోలు వాయిస్తుంది. చేతిలో పెట్టిన విగ్రహాన్ని కళాకారిణి తలపై పెట్టుకొని డోలు శబ్దానికి అనుగుణంగా లయబద్ధంగా నృత్యం చేస్తుంది. వీరు నిజాం ప్రభుత్వాన్ని ఎదిరించిన విప్లవ వీరుడు 'పండుగ శాయన్న' గాథను పాడుతూ ప్రదర్శన నిర్వహిస్తారు.

యానాది భాగవతం

యానాది కులానికి చెందినవారు చెప్పే భాగవతాన్ని 'యానాది భాగవతం' అంటారు. వీరు చెంచులక్ష్మీ కథను ఎంతో రమ్యంగా చెబుతారు. దీన్నే 'గరుడాచల భాగవతం'గా వ్యవహరిస్తారు. వీరు నృత్యం చేస్తూ, పాటలు పాడుతూ కథను వల్లె వేస్తారు.

పర్ధాన్ కళాకారులు

ఇది గోండు జాతి పుట్టు పుర్వోత్తరాలకు సంబంధించిన జానపద కళ. ఆదిమవాసీలైన పర్ధాన్‌లు 'దేవాల్ పులాక్' పురాణగాథను ఆలపిస్తూ ప్రదర్శనలు ఇస్తారు. వీరు డక్కి, తాళాలు అనే వాయిద్యాలను ఉపయోగిస్తారు.

జముకులవారు

పోచమ్మ, ఎల్లమ్మ, అక్కమ్మ, సారంగధర మొదలైన గ్రామ దేవతల కథలను వీరు ఎంతో మనోరంజకంగా చెబుతారు. వీరు ఉపయోగించే వాయిద్యాల్లో 'జమిడిక' లేదా 'బవనిక' ముఖ్యమైంది.

వీరముష్టివారు

వీరు వైశ్యులకు అనుయాయులు. వైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీకన్యకాపరమేశ్వరి గురించి పాటలు పాడతారు. వీరు 'జంగాల' దగ్గర కూడా యాచిస్తారు.

సాతాను వైష్ణవులు

వీరు వైష్ణవ భక్తులు. విష్ణువును ఆరాధిస్తారు. విష్ణువు గురించి పాటలు పాడుతూ యాచిస్తారు.

పిట్టల దొర

తెలంగాణాలో ఆదరణ ఉన్న మరో ముఖ్యమైన జానపద కళాకారుడు 'పిట్టల దొర'. ఈ వేషాన్నే 'లత్కోర్ సాబ్', 'బుడ్డర్ ఖాన్', 'తుపాకి రాముడు'గా పేర్కొంటారు. ఇది పగటి వేషాల్లో ఒక రకానికి చెందింది. వీరు ప్రధానంగా గ్రామాల్లో ప్రదర్శనలు ఇస్తారు. పిట్టల దొర వేషగాళ్లు సమాజంలోని లోపాలు, కుతంత్రాలను హాస్యాత్మకంగా, వ్యంగ్య రూపంలో చెబుతారు. ఖాకీ ప్యాంటు లేదా నిక్కరు, చిరిగిన ఖాకీ షర్టు, తలపై దొర టోపి, కాళ్లకు బూట్లు ధరిస్తారు. టోపిపై ఒక పక్కన తెల్లటి ఈక, చేతిలో కట్టె తుపాకీ, మెడలో రుమాలు ఉంటుంది. వీరు ముఖానికంతా తెల్ల రంగు పూసుకుని, ఫ్రెంచ్‌కట్ మీసంతో దొరలా హంగామా చేస్తూ విరామం లేని వాగ్ధోరణితో ప్రజలను అలరిస్తారు.

మాదిరి ప్రశ్నలు

1. తెలంగాణలో మాయాజాల కళాకారులుగా ఎవరిని పిలుస్తారు?
   1) మందెచ్చు కళాకారులు
   2) విప్ర వినోదులు
   3) ఒగ్గుకథ కళాకారులు
   4) శారదకాండ్రు
2. మిద్దె రాములు, చుక్క సత్తయ్య ఏ కళలో ప్రసిద్ధి చెందిన వ్యక్తులు?
   1) ఒగ్గుకథ
   2) బుర్రకథ
   3) హరికథ
   4) గుస్సాడి నృత్యం
3. ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో గిరిజనులు చేసే నృత్యం పేరు?
   1) సిద్ధీ నృత్యం
   2) గుస్సాడి నృత్యం
   3) గరగల నృత్యం
   4) పేరిణీ తాండవం
4. కాకతీయ ప్రభువుల కాలంలో ప్రసిద్ధిగాంచిన నృత్యం ఏది?
   1) సిద్దీ నృత్యం
   2) రేల నృత్యం
   3) కోలాటం
   4) పేరిణీ తాండవం
5. తెలంగాణ రాష్ట్రంలో గ్రామ దేవతలను పూజించే శూద్ర కుల అర్చకులను ఏమంటారు?
   1) శారదకాండ్రు
   2) వీరముష్టివారు
   3) అసాదులు
   4) బండారు కళాకారులు

సమాధానాలు

1) 2; 2) 1; 3) 2; 4) 4; 5) 3..

High-Scoring English Practice Questions



BANK EXAMS

ENGLISH

1. The girl in the pink frock is my daughter.
(**Use:** wearing)
1) Wearing pink frock is my daughter.
2) The girl wearing in the pink frock is my daughter.
3) My daughter is wearing pink frock.
4) The girl wearing the pink frock is my daughter.

2. She said that she had gone there the night before.
1) She said, "I went there the night before."
2) She said "she went there the previous night."
3) She told that 'she had gone there last night.'
4) She said, "I went there last night."

3. Join the following simple sentences into a single sentence.
He was tired of work. He lay down to rest.
1) He was tired of work; he was lay down to rest.
2) Being tired of work, he lay down to rest.
3) So tired of work, to lay down to rest.
4) Too tired of work he was laid down to rest.

4. She buys milk and butter from the ____
1) Dairy
2) diary
3) daily
4) dairies

5. ____ being fined he was sent to prison.
1) beside 2) in
3) besides 4) always

6. I have been in this office ____ six years.
1) since 2) from
3) for 4) last

7. All laughed at her. (Change into Passive)
1) Everyone laughed at her
2) Everybody laughed at her
3) She was laughed at by all
4) All were laughed at by her

8. You will never be hurt by him. (Change into Active)
1) Nobody hurts you
2) He will never hurt you
3) He may not hurt you
4) He may be hurting you

9. I cannot lift this box, I need ____ help.
1) few 2) a few
3) a little 4) little

10. Which sentence is correct?
1) Bread and butter are a wholesome food.
2) The captain, with all his men, were drowned.
3) Either Ramu or Anil were absent.
4) The jury were divided in their opinion.

11. In which sentence the verb is used in past continuous and simple past?
1) We were playing when you came.
2) The boys are doing their homework when the bell rang.
3) She was dancing and playing.
4) She was singing when I meet her.

12. There is ____ hotel in ____ centre of ____ town.
1) the, the, the 2) the, a, the
3) a, the, the 4) a, a, the

13. I met him ____ hour ago.
1) a 2) an
3) the 4) no article

14. They have gone to a movie. (Use an appropriate question tag)
1) Have they?
2) Had they?
3) Hadn't they?
4) Haven't they?

15. Raju rides a bicycle. ____?
1) is he
2) does he
3) was he riding
4) doesn't he

16. He flatters her whenever he meets her. The meaning of flatter is ____.
1) prays
2) preys 3) prize
4) praise

17. Keep him at arm's length, means
1) keep him close
2) keep him in front
3) keep him near
4) keep him away

18. Which of the sentence is correct?
1) "I have seen a tiger", Ravi said.
2) Ravi said "I seen tiger?"
3) "I am seeing a tiger" Ravi said
4) Ravi said, "I have saw a tiger?"

19. Identify the sentence with correct use of punctuation.
1) "try and try again," said the teacher.
2) "Try and Try again," said the Teacher.
3) "Try and try again," said the teacher.
4) The teacher said, "try and try again".

20. The police found him guilty. The structure of the sentence is
1) S+V+ pronoun + complement
2) S + V + O1 + O2
3) S + V + IO + DO
4) S + V + O + complement

21. Identify the silent letters in 'phlegm'
1) P, l
2) P, h, g
3) H, g, m
4) G, m, l

22. 'My Dear' is an expression used in ____
1) formal letters
2) semi formal letters
3) personal letters
4) official letters

23. Usually informal letters will be written to ____.
1) Colleagues 2) Boss
3) Editor 4) Near & dear

24. You have been <u>summoned</u>. The opposite of the underlined word is ____.
1) Call for 2) Said for
3) Dismiss 4) Call upon

25. He has ____ a lot of weight.
1) Put in
2) Put on
3) Put through
4) Put off

PASSAGE

We are living in the midst of a great chemical experiment, and some serious consequences are becoming apparent to scientists. More than two billion pounds of chemicals are spewed into the air each year which are brewing a disastrous stew. The greatest consequences of the atmosphere crisis may be global warming and the ozone depletion. The Earth appears to be warming due to greenhouse effect. Scientists estimate that average temperature could climb about 2 degrees Celsius in 20 years. Global warming is the predict result of the greenhouse effect, created by the greenhouse gases, such as carbon dioxide and methane, in the atmosphere. This change in the global climate would have disastrous results, including drought, coastal flooding and increased species extinction. Also, the scientists have discovered a hole in the ozone layer. The ozone layer is the only protection for life on Earth against deadly ultraviolet radiation from the sun. Once the ozone layer is completely destroyed, all life on Earth will cease exist, killed by the deadly radiation. The planet will become a barren rock devoid of all life. And when this happens the process of industrialization would have to take the blame which has resulted in increased use of fossil fuels such as coal, petroleum and diesel.

26. Which of the following can be inferred from the given passage?
1) The use of all chemical products should be immediately stopped.
2) Scientists will have a hard time to estimate the rate of change of temperature in the years to come due to enormous changes in environment.
3) The environmental disaster in the future will happen as a result of increased usage of fossil fuels.
4) All of the above

27. Greenhouse effect envisages___.
1) Carbon dioxide and methane
2) Harmful gases
3) Global warming
4) Chemicals

28. The scientists have discovered a hole in the ozone layer. Hole means ____.
1) complete 2) partial
3) fissure
4) comprehensive

29. This is really helping us from the ultraviolet radiation____.
1) global warming
2) green house gases
3) ozone layer
4) industrialization

30. This pen is yours, isn't it?
1) this is a statement
2) request
3) interrogation
4) asking for information

Key

1) 4	2) 4	3) 2	4) 1	5) 3
6) 3	7) 3	8) 2	9) 3	10) 4
11) 1	12) 3	13) 2	14) 4	15) 4
16) 4	17) 4	18) 1	19) 3	20) 4
21) 2	22) 3	23) 4	24) 3	25) 2
26) 4	27) 3	28) 3	29) 3	30) 4